అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 19-09-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 261 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

ఎంఎస్ఎంఈలకు రూ. 4 వేల కోట్లు

దళిత, మహిళా పారిశ్రామికవేత్తలకు చేయూత



యువతలో ఉపాధి నైపుణ్యాలను పెంపొందిస్తాం

చంద్రబాబు, వైఎస్ వల్లే రాష్ట్రంలో ఐటీ పరుగులు

మంచి విధానాలు ఎవరివైనా అమలు చేస్తాం

బీఆర్ఎస్ హయాంలోని బకాయిలను చెల్లిస్తాం :

సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

తెలంగాణ ఎంఎస్ఎంఈ - 2024 పాలసీ ఆవిష్కరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమ (ఎంఎస్ఎంఈ)లకు రానున్న ఐదేండ్లలో రూ.4,000 కోట్లు కేటాయిస్తాం. దేశ ఆర్థిక వ్యవస్థలో ఈ రంగానిది కీలకమైన పాత్ర. గత సర్కార్ హయాంలో చిన్న పరిశ్రమలకు బకాయి పడ్డ రాయితీలు, సబ్సిడీలను దశల వారీగా చెల్లిస్తాం. రాష్ట్రంలో ఐటీ విప్లవానికి ఆద్యుడు చంద్రబాబు. అ తర్వాత దాన్ని వైఎస్ మరింత పరుగులు పెట్టించారు. ఫలితంగా రాష్ట్రానికి తలమానికంగా ఉన్న హైటెక్ సిటీ పెద్ద పెద్ద ఐటీ కంపెనీలకు వేదికైంది. వాటికి తోడు లైఫ్ సైన్స్, ఫార్మా రంగాల్లో రాష్ట్రం గణనీయమైన వృద్ధి సాధించింది. కోవిడ్ కాలంలో దేశంలో నాలుగు వ్యాక్సిన్లు తయారైతే అందులో మూడు హైదరాబాద్ కేంద్రంగానే తయారయ్యాయి. పాలకులు మారినా వారి విధానాలు మంచివైతే అమలు చేస్తాం" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం హైదరాబాద్‌లోని శిల్పాకళా వేదికలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తదితరులతో కలిసి "ఎంఎస్ఎంఈ పాలసీ 2024'ని సీఎం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నప్పుడు పివి నరసింహారావు చేసిన కృషిని మర్చిపోలేమని చెప్పారు. విధానాలు రూపొందించకుండా రాష్ట్రాలు అభివృద్ధి చెందవని పేర్కొన్నారు. విద్యార్థులు, యువతలో నైపుణ్యాల పెంపునకు టాటా గ్రూపునతో కీలక ఒప్పందం కుదర్చుకున్నామని అన్నారు. రాష్ట్రంలోని 64 ఐటీఐలను రూ.2400 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చుతున్నామని తెలిపారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.300 కోట్లు వెచ్చిస్తుంటే, టాటా గ్రూపు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా రూ.2,100 కోట్లు అందించడానికి ముందుకొచ్చిందని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ...13లో

పాలసీని చట్టబద్ధం చేయాలి

పరిశ్రమలశాఖలో ఖాళీలు భర్తీ చేయాలి : ఎఫ్ఎస్ఎంఈ జాతీయ అధ్యక్షులు ఏపీకే రెడ్డి

వివరాలు 13లో

జమిలీకి పచ్చజెండా

కేంద్ర మంత్రివర్గం ఆమోదం

మాజీ రాష్ట్రపతి రామనాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ సిఫారసు మేరకు 'ఒకే దేశం...ఒకే ఎన్నిక' ప్రతిపాదనకు కేంద్ర క్యాబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. కోవింద్ కమిటీ మార్చిలోనే ప్రభుత్వానికి తన నివేదికను అందజేసింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశం అనంతరం కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ విలేకరులతో మాట్లాడారు. జమిలీ ఎన్నికలకు విస్తృత మద్దతు లభించిందని, వీటిని రెండు దశలలో నిర్వహిస్తామని ఆయన చెప్పారు. తొలిదశలో లోక్‌సభకు, రాష్ట్రాల శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని అన్నారు. జమిలీ ఎన్నికల నిర్వహణపై ఎన్డీఏ ప్రభుత్వం ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్న దని, వాటి అమలుకు ఓ బృందాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు.

2029 నుంచే

'ఒకే దేశం - ఒకే ఎన్నిక' విధానం

పదవీకాలానికి ముందే

రద్దవనున్న అనేక రాష్ట్ర ప్రభుత్వాలు

రాజ్యాంగ సవరణలు అవసరమన్న

కోవింద్ కమిటీ

ఫెడరల్ స్ఫూర్తికి

విరుద్ధమంటున్న రాజకీయ నిపుణులు

ఇండియా బ్లాక్ నుంచి ప్రతిఘటన


ఎదురయ్యే అవకాశం

రెండు దశల్లో ఎన్నికలు

న్యూఢిల్లీ : న్యాయ మంత్రిత్వ శాఖ 110 రోజుల ఎజెండాలో భాగంగా క్యాబినెట్ ముందు జమిలీ ఎన్నికల నివేదికను ఉంచారు. లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని, ఆ తర్వాత 100 రోజులలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని ఉన్నత స్థాయి కమిటీ సిఫారసు చేసింది. సిఫారసులను అమలు చేసే విషయాన్ని పరిశీలించేందుకు ఓ గ్రూపును ఏర్పాటు చేయాలని ఉన్నత స్థాయి కమిటీ ప్రతిపాదించింది. కాగా జమిలీ ఎన్నికల నిర్వహణకు రాజ్యాంగ సవరణ అవసరమవుతుంది. ఇందుకు పార్లమెంటు ఆమోదం తప్పనిసరి. పార్లమెంటు ఆమోదించాక ఇక సవరణలకు రాష్ట్రాలు ఆమోదం తెలపాల్సిన అవసరం ఉండదు. అయితే లోక్‌సభ ఎన్నికలలో కేవలం 240 స్థానాలు మాత్రమే గెలుచుకున్న బీజేపీ మెజారిటీ కోసం మిత్రపక్షాలైన జేడీయూ, టీడీపీ, లోక్ జనశక్తి పార్టీల మద్దతుపై ఆధారపడాల్సి వచ్చింది. కాగా జమిలీ ఎన్నికలకు ఈ పార్టీలు మద్దతు ఇస్తాయా లేదా అనే అనుమానాలు తలెత్తుతుండగా.. ఈ మూడు పార్టీలు జమిలీ ఎన్నికల ప్రతిపాదనను సమర్థించాయని బీజేపీ వర్గాలు తెలిపాయి.

ప్రక్రియ ప్రారంభించాల్సిందే

2029లో జమిలి ఎన్నికలు జరిపిన పక్షంలో ఆ ప్రక్రియను ఇప్పటి నుండే ప్రారంభించాల్సి ఉంటుంది. లోక్‌సభ, శాసనసభల పదవీకాలంపై రాజ్యాంగ నిబంధనలను ...3లో



రబీలో ఎరువులపై సబ్సిడీ



చంద్రయాన్ మిషన్‌కు లైన్‌క్లియర్

2028 డిసెంబర్ నాటికి బీఎఎస్ మొదటి మాడ్యూల్

పీఎం ఆశా పథకాలు కొనసాగింపు :

పది కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు 3లో

నాలుక కోస్తే రూ.11 లక్షల రివార్డు

రాహుల్ గాంధీపై శివసేన షిండే వర్గం ఎమ్మెల్యే

బీజేపీ నేతల వ్యాఖ్యలు 13లో



రాహుల్ హత్యకు కుట్ర

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అజయ్ మాకెన్

బీజేపీ నేతలపై పోలీసులకు ఫిర్యాదు 13లో

కార్మిక సంక్షేమ స్కీంలను ప్రయివేటుకు ఇవ్వొద్దు

సంక్షేమ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించాలి

- కార్మికుల సంక్షేమానికే నిధులు ఖర్చు చేయాలి
- తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు
- అధికారులకు వినతిపత్రాలు



నవతెలంగాణ -రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి/విలేకరులు

భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేస్తున్న స్కీంలను ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ...13లో



కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం

బూర్జువా పార్టీలతో ప్రజల ఆకాంక్షలు నెరవేరవు

- పేదరికం, నిరుద్యోగం పెరుగుతోంది
- అందరికీ విద్యా వైద్యం దక్కడం లేదు

సావిత్రమ్మ స్ఫూర్తితో భూ పోరాటాలు : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

- మహబూబాబాద్‌లో ఐద్వా నాయకులు సూర్ణపు సావిత్రమ్మ సంస్మరణ సభ

నవతెలంగాణ-మహబూబాబాద్

దేశంలో రోజురోజుకూ పేదరికం, నిరుద్యోగం పెరుగుతోందని, దాంతో అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోతున్నదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. స్వార్థ ప్రయోజనాలు, సంపన్నుల లబ్ది కోసం పనిచేసే బూర్జువా పార్టీలు.. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చలేవని, దేశ రాజకీయాలకు ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులేనని స్పష్టం చేశారు. బుధవారం మహబూబాబాద్ పట్టణంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ...5లో

గాడ్సే వారసుల చేతుల్లో భారత్

తీవ్రవాదుల్లా బీజేపీ నాయకుల వ్యాఖ్యలు

రాహుల్‌ది దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన కుటుంబం


ఆయనకు వస్తున్న ఆదరణ ఓర్వలేకే

ఆరోపణలు : హన్మకొండలో టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్



నవతెలంగాణ -హన్మకొండ చౌరస్తా

బీజేపీ నాయకులు తీవ్రవాదుల్లా మాట్లాడుతున్నారని, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబం రాహుల్ గాంధీదని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలకు నిరసనగా హన్మకొండ జిల్లా అంబేద్కర్ సెంటర్ వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు ...5లో



వరదల్లో వారాణాసి

బయటపడిన స్మార్ట్‌సిటీ డొల్లతనం

మునిగిన ఘాట్‌లు.. ఆలయాల మూత

భక్తులు, స్థానికులపై ప్రభావం

ప్రమాదస్థాయికి దిగువనే నది ప్రవాహం

అయినా.. చేజారిన పరిస్థితులు

ప్రధాని మోడీ సొంత నియోజకవర్గంలో ఇదీ తీరు

లక్నో : ప్రధాని మోడీ సొంత నియోజకవర్గం వారణాసి 'స్మార్ట్‌సిటీ' పని తీరును గంగా నది బయటపెట్టింది. ప్రమాదకరస్థాయి కంటే తక్కువగానే నది ప్రవహించినా.. వరదలతో నగరం ప్రభావితమైంది. అక్కడి ఆలయాలు మూతపడ్డాయి. స్థానికులు, భక్తులు వేల సంఖ్యలో వరదలకు ప్రభావితమయ్యారు. వారిని ఇతర సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి వచ్చింది. మణికర్ణిక, హరిశ్చంద్ర ఘాట్‌లకు తీసుకువస్తున్న మృతదేహాలను.. వారణాసిలోని మోడీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా ప్లాట్‌ఫారమ్‌లపై దహనం చేయాల్సిన పరిస్థితి వచ్చింది. దగ్గరలోని ఘాట్‌ల పరిసర ప్రాంతాలు నీటితో మునిగిపోవటంతో మృతదేహాలను పడవలపై తరలిస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి.

గంగా నదిలో నీటి మట్టం ప్రమాదకరస్థాయి కంటే 48 సెంటీమీటర్ల దిగువన ప్రవహిస్తున్నప్పటికీ ఇలాంటి పరిస్థితులు స్మార్ట్‌సిటీ వారణాసిలో కనిపించటం గమనార్హం. "మణికర్ణిక, హరిశ్చంద్ర ఘాట్‌లు, ఇతర ప్రాంతాలు వరద నీటిలో మునిగిపోయాయి. రామ్‌నగర్ ఖిలా, సుజాబాద్, దొమ్రి లలోకి నీరు వచ్చి చేరాయి. పలు ఆలయాలు మూతపడ్డాయి" అని స్థానిక మునిసిపల్ అధికారి ఒకరు తెలిపారు. ఇక్కడ ఎప్పుడూ వరద సమస్య కొంత వరకు ఉండేది. అయితే గంగానది చుట్టూ కాంక్రీట్ నిర్మాణం కారణంగా ఇది మరింత తీవ్రమైంది" అని అన్నారు.

కేంద్రం, యూపీ ప్రభుత్వాలు కలిసి పర్యాటకుల వినోదం కోసం గంగానది పొడవునా ప్లాట్‌ఫారమ్‌లు నిర్మించాయి. ఇందులో నమో ఘాట్(అంతకుముందు ఖిర్కియా ఘాట్ అనేవారు) కూడా ఉన్నది. ఇది ప్రధాని నరేంద్ర మోడీకి సంక్షిప్త రూపమనీ, అయితే శివుడిని సూచించే ఉద్దేశంతో పెట్టినట్టు చెప్తారు. "వరదల కారణంగా లంక, రాంసాహేని ఘాట్, సాకేత్‌నగర్, బటువాపూర్, కాశీపూర్‌లో మురుగు కాలువలు పొంగిపొర్లుతున్నాయి. పెద్ద ఎత్తున స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి" అని అధికారి ఒకరు తెలిపారు. వారణాసి పట్టణంలో దాదాపు 4461 మంది వరదల కారణంగా ప్రభావితమయ్యారని జిల్లా మేజిస్ట్రేట్ ఎస్. రాజలింగం అన్నారు. "బాధిత ప్రజలను రక్షించటానికి 22 పడవలను మోహరించాం. పోలీసులు కూడా రంగంలో దిగారు. జిల్లాలో 14 సహాయక శిబిరాల్లో 229 కుటుంబాలు నివసిస్తున్నాయి" అని చెప్పారు.నదీ ప్రవాహాల్లో నిర్మాణాలు, నిర్మాణ సామగ్రిని నదిలో పడేయటం, పాత మురుగుకాలువలను రక్షించకుండా ఇటీవల కాలంలో ఘాట్‌ల పునరుద్ధరణ వంటివి వరదలకు కారణమని నదీ శాస్త్రవేత్త సౌరభ్‌సింగ్ తెలిపారు. తిరిగి వస్తున్న రుతుపవనాలు సంక్షోభాన్ని మరింత పెంచాయని చెప్పారు. "వారణాసిలోని గంగలో వందల టన్నుల చెత్తను ప్రభుత్వ సంస్థలు, ప్రయివేటు బిల్డర్లు డంప్ చేశారు. దీంతో నదిలో నీటి నిల్వ సామర్థ్యం తగ్గి నివాస ప్రాంతాల్లోకి పొంగిపొర్లుతుంది. ఆక్రమణలూ ఎక్కువగానే ఉన్నాయి. కొన్ని ...6లో



ఏడు గ్యారంటీలు

హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ

వివరాలు 3లో..

జమ్మూకాశ్మీర్‌లో ప్రశాంతంగా పోలింగ్

తొలి విడతలో 59 శాతం ఓటింగ్

24 అసెంబ్లీ స్థానాలు.. 13లో..

ఈవీఎంలలో 219 మంది అభ్యర్థుల భవితవ్యం



13లో జానీ మాస్టర్‌పై పోక్సో కేసు నమోదు



13లో 2,050 స్టాఫ్‌నర్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

విదేశాల్లో విద్యకు ఆర్థిక సాయం

- బీసీ ఓవర్సీస్ విద్యానిధికి

అక్టోబర్ 15 వరకు గడువు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే బీసీ, ఓబీసీ విద్యార్థులకు తమ దరఖాస్తులను అక్టోబర్ 15 వరకు సమర్పించాలని బీసీ సంక్షేమ కమిషనర్ బుధవారరం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 నుంచి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్టు తెలిపారు. అర్హులైన బీసీ, ఈబీసీలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జులై ఒకటి నాటికి 35 ఏండ్లు నిండకుండా, ఏడాదికి కుటుంబ ఆదయం రూ.ఐదు లక్షల లోపున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

స్వాధీనతా ప్రకటన

ఎగువైన, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) ("ద యాక్ట్") క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("సంబంధిత రూల్స్") లోని రూల్ 3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ట్రస్టీ సామర్థ్యంలో అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్ ("ఆర్సిల్") (ఇప్పటి నుంచి దీన్ని "ఆర్సిల్" గా రిఫర్ చేయాలి) యొక్క అధీకృత అధికారి వారు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు /సహ-రుణగ్రహీత/హామీదారుడు(లు) మరియు తనఖాపెట్టినవారికి బకాయిలను చెల్లించాలని కోరుతూ డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది. రుణగ్రహీత/సహ రుణగ్రహీత మరియు లోన్ అకౌంట్ నెంబర్‌కు సంబంధించిన బకాయిల వివరాలు దిగువ పట్టిక రూపంలో చూపబడినవి.

రుణగ్రహీత/హామీదారుడు(లు)/తనఖాపెట్టినవారు బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఇందుమూలంగా రుణగ్రహీత/హామీదారుడు(లు)/తనఖాపెట్టినవారికి మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా దిగువ పేర్కొన్న సంతకందారు దిగువ పేర్కొన్న స్థిరాస్తిని తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13, సబ్‌సెక్షన్ (4)తో పాటుగా చదవబడిన రూల్ 8 ప్రకారం సదరు ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నదో& ఏదైతే ఉన్నదో అదే విధంగా" ప్రాతిపదికన దిగువ పేర్కొన్న తేదీలో అతడు/ఆమె తమ స్వాధీనంలోకి తీసుకున్నారు.

క్ర. సం.	రుణగ్రహీత పేరు మరియు హామీదారుల పేరు/ విక్రయించే బ్యాంక్/ లోన్ అకౌంట్ నెంబర్/ ట్రస్ట్ పేరు	డిమాండ్ నోటీసు/ ప్రస్తుత తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం	స్వాధీనతా తేదీ/ స్వాధీనతా రకం
6	రమేష్ బాబు ఎస్/ స్వరూపా రాణి సూకమంచి, శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ట్రస్ట్ పేరు: ఆర్సిల్ రిటైల్ లోన్, పోర్ట్‌ఫోలియో-45సి ట్రస్ట్. LAN No: SHLHHYDE0000100	డిమాండ్ నోటీసు తేది:02-05-2023 రూ.17,97,351/- (రూపాయలు పదిహేడు లక్షల తొంభై ఏడు వేల మూడు వందల యాభై ఒకటి మాత్రమే) తేది:30,ఏప్రిల్,2023 నాటికి ఇన్సిడెంటల్ వ్యయాలు,కాస్ట్, చార్జీలను కలుపుకొని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. తేది:31-08-2024 నాటికి మొత్తం బకాయి: రూ.20,24,496/-	13-09-2024/ లాంఛనప్రాయంగా స్వాధీనం
ఆస్తి యొక్క వివరాలు: ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం.108లోని నివాసం, దీని యొక్క ప్లింత్ ఏరియా 800చ.అ. స్థలం యొక్క విస్తీర్ణం 167చ.గ. సర్వే నెం.76/ఎ, తట్టిఅన్నారం గ్రామం, హయాత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తట్టిఅన్నారం గ్రామ పంచాయతీ, సరూర్‌నగర్ రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్, హైదరాబాద్. హద్దులు: ఉత్తరం:ప్లాట్ నెం.107, దక్షిణం: ప్లాట్ నెం.109, తూర్పు: ప్లాట్ నెం.93, పడమర:30' వెడల్పు రోడ్డు.			
7	శ్రీమతి ఎస్ ప్రియామాధురి/ శ్రీ సూతన్ కుమార్ నాయుడు, డీబీఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్, LAN No: 0612791000000050. ట్రస్ట్ పేరు: ఆర్సిల్ రిటైల్ లోన్, పోర్ట్‌ఫోలియో-73బి ట్రస్ట్.	డిమాండ్ నోటీసు తేది:12-07-2022 రూ.21,16,726/- (రూపాయలు ఇరవై ఒకటి లక్షల పదహారు వేల ఏడు వందల ఇరవై ఆరు మాత్రమే) తేది: 06,జులై,2022 నాటికి ఇన్సిడెంటల్ వ్యయాలు,కాస్ట్, చార్జీలను కలుపుకొని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. తేది:31-08-2024 నాటికి మొత్తం బకాయి: రూ.24,99,405/-	13-09-2024/ లాంఛనప్రాయంగా స్వాధీనం
ఆస్తి యొక్క వివరాలు: ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.101, మొదటి అంతస్తు, రామచంద్ర రెసిడెన్సీ, దీని యొక్క నిర్మిత విస్తీర్ణం 970చ.అ. కామన్ ఏరియా మరియు కారు పార్కింగ్‌తో పాటుగా అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా40చ.గ. మొత్తం విస్తీర్ణం 635చ.గ. ప్లాట్ నెం.66, సర్వే నెం.12 భాగం& 28భాగం, బ్లాక్ నెం.4, జిల్లెలగూడ గ్రామం, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా మరియు హద్దులు: తూర్పు: కారిడార్ మరియు లిఫ్ట్, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.102.			
8	శ్రీ కొల్లూరి రవికుమార్/ శ్రీమతి కొల్లూరి శాలిని, బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, Lan No's: H400HHL0270645 & H400HLT0279095 ట్రస్ట్ పేరు: ఆర్సిల్ రిటైల్ లోన్, పోర్ట్‌ఫోలియో-042- ఇ ట్రస్ట్.	డిమాండ్ నోటీసు తేది:19-01-2021 రూ.31,99,236.60/- (రూపాయలు ముప్పై ఒకటి లక్షల తొంభై తొమ్మిది వేల రెండు వందల ముప్పై ఆరు మరియు అరవై పైసలు మాత్రమే) తేది: 19, నవంబర్, 2021 నాటికి ఇన్సిడెంటల్ వ్యయాలు,కాస్ట్, చార్జీలను కలుపుకొని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. తేది:31-08-2024 నాటికి మొత్తం బకాయి: రూ.36,60,792/-	13-09-2024/ లాంఛనప్రాయంగా స్వాధీనం
ఆస్తి యొక్క వివరాలు: ఆస్తికి సంబంధించి ఫ్లాట్ నెం.202, రెండో అంతస్తు, బ్లాక్ నెం.4(సమిత), విస్తీర్ణం 877చ.అ. అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 61చ.గ. గేటెడ్ కమ్యూనిటీ "కృషి డిఫెన్స్ కాలనీ", సర్వే నెం.229, 249,250, 251,264 నుండి 274,276,277,294 నుంచి 298, 299/ఏ2, 302 నుంచి 305, 308 నుంచి 310, పటాన్‌చెరు గ్రామం, పట్టణం& మండలం, సంగారెడ్డి జిల్లా (ఇంతకుముందు మెదక్ జిల్లా). హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.201, దక్షిణం: ఫ్లాట్ నెం.203, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్.			

పైన పేర్కొన్న రుణగ్రహీత/హామీదారుడు/లు/తనఖాపెట్టినవారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా ఆర్సిల్ వారు చట్టబద్ధంగా పైన పేర్కొన్న స్థిరాస్తిని తమ స్వాధీనంలోకి తీసుకున్నారు మరియు సర్ఫేసి యాక్ట్,2002లోని సెక్షన్ 13(13)ప్రకారం రుణగ్రహీత/హామీదారుడు(లు)/ తనఖా పెట్టినవారు లేదా ఎవరైనా వ్యక్తి నోటీసు పొందిన తర్వాత విక్రయం, లీజు లేదా మరేఇతర మార్గాల ద్వారా ఆస్తిని బదిలీ చేసేందుకు ప్రయత్నించడం వంటి కార్యకలాపాలు చేపట్టరాదు. ఒకవేళ పైన పేర్కొన్న స్థిరాస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలను చేపట్టాలని భావించినట్టయితే ఆర్సిల్‌కు పైన పేర్కొన్న స్థిరాస్తి ఛార్జ్ చేయబడిందని గమనించాలి మరియు పైన పేర్కొన్న మొత్తాన్ని భవిష్య వడ్డీ, కాంట్రాక్చువల్ వడ్డీ, ఇన్సిడెంటల్ వ్యయాలు, కాస్ట్, [illegible]

ప్రదేశం: [illegible] సం/- అధీకృత అధికారి

తేది: 19-09-2024 అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్

అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్

CIN No.: U65999MH2002PLC134884. Website: www.arcil.co.in; [illegible]

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Home Finance

[illegible]

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు/ లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	[illegible] LHNDH00001402933.	403 ఎస్ఎంఆర్ [illegible] కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, / స్వాధీనతా తేది: 13-సెప్టెంబర్-24.	12-09-2023 Rs. 23,67,675/-	అమీన్‌పేట్ ఎస్‌బి ఎంఎ-బి
2.	హరీష్‌నాయుడు ఐండి (రుణగ్రహీత), ఐండి ప్రతిభ (సహ-రుణగ్రహీత), LHNDH00001403124.	403 ఎస్ఎంఆర్ అపార్ట్‌మెంట్స్, నీలాద్రి బ్లాక్ 3, సర్వే నెం. 139 పార్ట్, అమీన్‌పూర్ గ్రామం మరియు మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, అమీన్‌పూర్ 139 పార్ట్, హైదరాబాద్, తెలంగాణ-502138., సరిహద్దులు:- ఉత్తరం: ఫ్లాట్ నెం. 404, దక్షిణం: సైయిరేషేప్, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, / స్వాధీనతా తేది: 13-సెప్టెంబర్-24.	12-09-2023 Rs. 1,01,721.46/-	అమీన్‌పేట్ ఎస్‌బి ఎంఎ-బి

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: సెప్టెంబర్ 19, 2024 ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోం ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవవలగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	పూంగవనం రాశి / పూంగవనం నారాయణమ్మ / పూంగవనం విజయ్‌కుమార్ / పూంగవనం పుష్ప / LBVPM00004426707	మొత్తం ఆస్తి / షెడ్యూల్ ఆస్తి :- భూమి యొక్క మొత్తం మరియు భాగం, విస్తీర్ణం : 80 (ఎనభై) ఎకరాలు, కలిగియున్న ఆస్తులు :- సర్వే నెంబర్ : 1/పి, యెందాద గ్రామంలో, విస్తీర్ణం : 62 (అరవై రెండు) ఎకరాలు మరియు 70 (డెబ్బై) సెంట్లు మరియు సర్వే నెంబర్ : 386/పి, మధురవాడ గ్రామంలో, విస్తీర్ణం : 17 (పదిహేడు) ఎకరాలు మరియు 30 (ముప్పై) సెంట్లు, చినగదిలి మండలం యొక్క, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు సరిహద్దులు :-సర్వే నెంబర్ : 1/పి, యెందాద గ్రామంలో, సర్వే నెంబర్ : 386/పి, మధురవాడ గ్రామంలో., యొక్క సరహద్దులు:- తూర్పు: ప్రైవేట్ ఆస్తి, పడమర: ప్రైవేట్ ఆస్తి, దక్షిణం : ప్రైవేట్ ఆస్తి, ఉత్తరం : 100 అడుగుల రోడ్, ఎన్‌హెచ్-5 మరియు బీచ్ రోడ్‌ను కనెక్ట్ చేస్తుంది. ప్రైవేట్ ఆస్తి, షెడ్యూల్ "ఎ1" ఆస్తి : భూమి యొక్క మొత్తం మరియు భాగం, విస్తీర్ణం : 62 (అరవై రెండు) ఎకరాలు మరియు 70 (డెబ్బై) సెంట్లు, సర్వే నెంబర్ : 1/పి కలిగియున్నది, యెందాద గ్రామం వద్ద ఉన్నది,, చినగదిలి మండలం యొక్క, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు సరిహద్దులు :-తూర్పు: ప్రైవేట్ ఆస్తి, పడమర: ప్రైవేట్ ఆస్తి, ఉత్తరం : 100 అడుగుల రోడ్, ఎన్‌హెచ్-5 మరియు బీచ్ రోడ్‌ను కనెక్ట్ చేస్తుంది., దక్షిణం : ప్రైవేట్ ఆస్తి., షెడ్యూల్ ఎ 1 యొక్క ఎ1 ఏరియా :- భూమి యొక్క మొత్తం మరియు భాగం, విస్తీర్ణం : 38 (ముప్పై ఎనిమిది) ఎకరాలు మరియు 8 (ఎనిమిది) సెంట్లు,సర్వే నెంబర్ : 1/పి కలిగియున్నది, యెందాద గ్రామం వద్ద ఉన్నది., చినగదిలి మండలం యొక్క, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు సరిహద్దులు :-తూర్పు:సర్వే నెంబర్ : 1/పి యొక్క మిగతా భాగం, పడమర: ప్రైవేట్ ఆస్తి, ఉత్తరం : 100 అడుగుల రోడ్, ఎన్‌హెచ్-5 మరియు బీచ్ రోడ్‌ను కనెక్ట్ చేస్తుంది., దక్షిణం : ప్రైవేట్ ఆస్తి.,షెడ్యూల్ "బి" ఆస్తి :- షెడ్యూల్ ఎ1 ఆస్తి యొక్క ఎ1 ఏరియా యొక్క మొత్తం మరియు భాగం, ఆస్తి నెంబర్ ఆర్‌వి-88 కలిగియున్నది, ప్లాట్ నెంబర్ ఓఆర్-86, మొత్తం విస్తీర్ణం : 444.44 చదరపు గజాలు మరియు తూర్పు నుంచి పడమరకు కొలత : 50 అడుగులు మరియు ఉత్తరం నుంచి దక్షిణానికి : 80 అడుగులు మరియు సరిహద్దులు:- తూర్పు: ఓఆర్-87 (ఆర్కిడ్ విల్లా) & బహిరంగ స్థలం, పడమర: బహిరంగ స్థలం, ఉత్తరం : 12 మీటర్ల రోడ్, దక్షిణం :బహిరంగ స్థలం., షెడ్యూల్ "సి" ఆస్తి :- ఒక ఆర్కిడ్ విల్లా, కలిగియున్న ఆస్తి : ఆర్‌వి.88 విల్లా, ఓఆర్.86, షెడ్యూల్ "బి" ఆస్తిపై నిర్మించనున్నారు, (దాదాపు) 3374 చ.అడుగుల సూపర్ బిల్ట్-అప్ ఏరియా కలిగియున్నది, 4 బెడ్ రూంలు కలిగియున్నది, కిచెన్, బాత్‌రూం, వగైరా., రెసిడెన్షియల్ విల్లా ప్రాజెక్ట్‌లో, ప్రాజెక్ట్‌లో షెడ్యూల్ ఎ1 ఆస్తి యొక్క ఎ1 ఏరియాపై నిర్మించాల్సి ఉన్నది.,/ లాంఛనప్రాయ స్వాధీనత: 13.09.2024.	17.04.2024 Rs. 82,58,213.00/-	విశాఖపట్నం

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : సెప్టెంబర్ 19, 2024 నిజాయితీగా, అధీకృత సంతకందారు,

ప్రదేశం : హైదరాబాద్ ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహళ్లి హెసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవవలగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	దేవరకొండ ఇంద్రాణి / కామంచి లవరాజు/ LBGTR00004701535	ఆస్తి యొక్క షెడ్యూల్ "ఎ" :- సైట్ యొక్క మొత్తం ఆస్తి మరియు భాగం, గుంటూరు జిల్లాలో ఉన్నది, నల్లపాడు ఉప-జిల్లా, నల్లపాడు పంచాయతీ లిమిట్స్, ప్రస్తుతం గుంటూరు మున్సిపాలిటీ లిమిట్స్, డోర్ నెం. 404 కలిగియున్నది, ఎక. 7-94 సెంట్లు, నల్లపాడు గ్రామం యొక్క వి.జి.టి.ఎం. ఉడా ఫైల్ నెం. ఇ--384/11, ఎల్. పి. నెం. 01/2012 (ఎల్. పి. నెం. 01/ 2011), సీతారామ్ టౌన్‌షిప్, ప్లాట్ నెం.1, దేనిలోనైతే 894 చ.గజాల సైట్ యున్నదో "సాయి తేజ హాబ్" సరిహద్దులు : (ఎల్. పి. నెం. 01/2011), సీతారామ్ టౌన్‌షిప్, ప్లాట్ నెం.1, దేనిలోనైతే 894 చ.గజాల సైట్ యున్నదో "సాయి తేజ హాబ్" సరిహద్దులు : తూర్పు : ప్లాట్ నెంబర్లు : 8,9,10, -77-9", దక్షిణం : 40 అడుగుల వెడల్పు రోడ్, -103'-6", పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్,-77-9", ఉత్తరం : బహిరంగ స్థలం, -103'-6", దీని సరిహద్దుల్లోనే 894 చ.గజాలు లేదా 747.50 చ.మీటర్ల సైట్ మరియు దేనిలోనైతే సౌకర్యాలు మరియు ఉపకరణాలు, వగైరా ఉన్నాయో వాటన్నిటిపై హక్కులతో కలిపి., షెడ్యూల్-బి:- అవిభాజ్య మరియు ప్రత్యేకంగా పేర్కొనని వాటా విస్తీర్ణం : 40 చ.గజాలు, మొత్తం విస్తీర్ణం : 894 చ.గజాల నుంచి, "ఎ" షెడ్యూల్ సైట్ యొక్క మరియు పాక్షికంగా పూర్తయిన ఒక ఫ్లాట్‌తోపాటు, నెం.జి2 కలిగినది, "సాయి తేజ హాబ్" యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్నది, 1114.56 చ.అడుగుల ప్లింత్ ఏరియాతోపాటు,(కామన్ ఏరియాలు మరియు ఒక కారు పార్కింగ్ ఏరియాతో కలిపి), పైన పేర్కొన్న సైట్ యొక్క వాటా కొరకు ఏదైతే మొత్తం నిర్మాణంలో అలాట్ చేయబడినదో దాని సరిహద్దులు :- తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై, ఈయొక్క సరిహద్దుల్లో పాక్షికంగా పూర్తయిన ఒక ఫ్లాట్, నెం.జి2, గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్నది, చెప్పబడిన "సాయి తేజ హాబ్" యొక్క స్టిల్ట్ ఫ్లోర్ పైన మరియు అన్ని సాధారణ మరియు సంయుక్త హక్కులతోపాటు, సౌకర్యాలు, ఉపకరణాలు, వగైరా హక్కులతో కలిపి., మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో ఒక కారు పార్కింగ్ ఏరియా అలాట్ చేయబడినది., / లాంఛనప్రాయ స్వాధీనత: 13-09-2024.	21/03/2024 Rs. 25,89,890.00/-	గుంటూరు

పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/హామీదారు(లు), మొత్తాన్ని తిరిగి చెల్లించేందుకు 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్లయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది : సెప్టెంబర్ 19, 2024 నిజాయితీగా, అధీకృత సంతకందారు,

ప్రదేశం : హైదరాబాద్ ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు.

బాలికపై బాలుడి లైంగిక దాడి

- నిందితునిపై పోక్సో కేసు

నవతెలంగాణ-రామచంద్రాపురం

ఏడేండ్ల బాలికపై మైనర్ బాలుడు లైంగికదాడికి పాల్పడిన ఘటన సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం బొంబాయి కాలనీకి చెందిన 17ఏండ్ల బాలుడు.. చదువు మానేసి జులాయిగా తిరుగుతున్నాడు. కాగా, అతని ఇంటి పక్కనే అద్దెకుంటున్న మరో కుటుంబానికి చెందిన ఏడేండ్ల బాలికపై సోమవారం లైంగిక దాడికి పాల్పడ్డాడు. అధిక రక్తస్రావానికి గురైన బాలిక.. ఏడుస్తూ తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో మంగళవారం రామచంద్రాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టిన పోలీసులు.. అతనిపై పాక్సో కేసు నమోదు చేశారు.

KGR INSTITUTE OF TECHNOLOGY & MANAGEMENT

(Approved by AICTE &PCI and Affiliated to Osmania University)

Sy. No. 419, Rampally (V), Keesara (M), Medchal Malkajgiri(Dist), Hyderabad – 501302

Contact: 9848022014, 9347470703

email: principalkgritm@gmail.com, website: www.kgrinstitutes.com

MBA, B. Pharmacy & M.Pharmacy

'B' CATEGORY ADMISSION NOTIFICATION 2024-2025

Course	Code	Intake	"B" Category		
MBA	KGRM	240		72	
B.Pharmacy	KGRR	60		18	
M.Pharmacy	KGRR1	45	4 (Ph.Ceutics)	4 (Ph.Analysis)	4 (Ph.Cology)

MBA-TGICET, B.Pharmacy-TGEAPCET& M.Pharmacy-TGPGECET. Interested candidates may apply along with original certificates. Sd/- Chairman

IN THE SUPREME COURT OF INDIA

EXTRA-ORDINARY APPELLATE JURISDICTION

SPECIAL LEAVE PETITION (CIVIL) No. 24820 OF 2023 WITH PRAYER FOR INTERIM RELIEF

WITH

KHADAR BABA (DEAD) THR. LRS. ...Petitioner(s)/Appellant(s)

VERSUS

SK. MASTAN AND OTHERS ... Respondent(s)

1. MAHABOOB BEE W/O M.A. RAHAMAN, RETIRED EMPLOYEE R/O BESIDE H. NO.11-2-140/1, OPP. BHATKHA RAMADASU KALAKHESTRAM, KHAMMAM TOWN AND KHAMMAM DISTRICT- KHAMMAM, TELANGANA — PID:205482/2024 FOR R[2] IN SLP(C) NO. 24820/ 2023 (SEC XII- A)

2 AMEENA BEE W/O LATE KHAJA MOINUDDIN, R/O Q NO. F1-114, A COLONY, INTERMEDIATE COLONY, PALVONCHA TOWN, DISTRICT, BHADRADRI KOTHAGUDEM, TELANGANA — PID: 205483/2024 FOR R[3] IN SLP(C) NO. 24820/2023 (SEC XII- A)

WHEREAS the Petition for Special Leave to Appeal with prayer for interim relief along with application for **CONDONATION OF DELAY IN FILING, APPLICATION FOR SUBSTITUTION, APPLICATION FOR SUBSTITUTION, SUBSTITUTED SERVICE** above mentioned filed in the Registry by **Mr.SADINENI RAVI KUMAR**, Advocate on behalf of the Petitioner(s) above named was listed for hearing before this Court on **30th October, 2023,** when the Court was pleased to pass the following order:-

"Delay condoned.

Issue notice.

Corrected cause title be given in the petition."

AND WHEREAS, the matter above-mentioned was listed before **Hon'ble Court (In Chambers)** on **04th September, 2024,** When the following order was passed:-

"I.A. No.71504/2024

1. Learned counsel for the petitioners submit that pursuant to the order of ld. Registrar dated 25.01.2024, the present application is filed for substituted service by way of paper publication in respect of respondent Nos.1 to 3. Learned counsel further submits that subsequent to filing of the application, respondent No.1 handed over his appearance through the learned counsel of his choice. As such, he is not pressing the application insofar as respondent No.1 is concerned. Insofar as respondent Nos. 2 and Signature Not Verified 3 are concerned, the paper publication for substituted service of respondent Nos.2 and 3 in two newspapers, namely; "Nava Telangana (Telugu daily newspaper), and "Capital Information 1 (English daily newspaper), having wide circulation in the State of Telangana are made.

2. Accordingly, the Interlocutory Application is allowed, subject to compliance of necessary formalities".

NOW, THEREFORE, TAKE NOTICE that the above petition with prayer for interim relief will be posted for hearing before this Court in due course and you may enter appearance before this Court either in person or through an advocate on record of this Court duly appointed by you in that behalf within 30 days from the date of service of notice. You may thereafter show cause to the Court on the day that may subsequently be specified as to why delay in filing SLP delay in filing SLP be not condoned and Special Leave Petition and interim relief as prayed be not granted and the resultant appeal be not allowed.

Take Further Notice that the prayer for interim relief after notice will also be listed before the Court in due course.

You may file your affidavit in opposition to the petition as provided under Rule 14(1) of Order XXI, S.C.R.2013 within 30 days from the date of receipt of notice or not later than 2 weeks before the date appointed for hearing, whichever be earlier, but shall do so only by setting out the grounds in opposition to the questions of law or grounds set out in the SLPs and may produce such pleadings and documents filed before the Court/Tribunal against whose order the SLP is filed and shall also set out the grounds for not granting interim order or for vacating interim order if already granted.

TAKE FURTHER NOTICE that if you fail to enter appearance as aforesaid, no further notice shall be given to you even after the grant of special leave for hearing of the resultant appeal and the matter above mentioned shall be disposed of in your absence.

Dated:**10th September, 2024**

ASSISTANT REGISTRAR

మానసిక వికలాంగురాలిపై లైంగికదాడి

- కేసు నమోదు చేసిన పోలీసులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మానసిక వికలాంగురాలిపై ఓ వ్యక్తి లైంగికదాడికి పాల్పడిన సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో బుధవారం ఆలస్యంగా వెలుగులోకొచ్చింది. రూరల్ ఎస్ఐ వి.సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చందుపట్ల గ్రామంలో మానసిక వికలాంగురాలైన యువతిపై సమీప బంధువు లైంగికదాడి చేశాడు. మంగళవారం మధ్యాహ్నం బాధితురాలి బంధువులు 100 పోన్ చేసి సమాచారం ఇచ్చారు.

బుధవారం పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలికి వైద్య పరీక్షలు చేయిస్తున్నారు. కాగా నిందితునిపై గతంలో కూడా లైంగికదాడి ఆరోపణలు ఉన్నాయి.

నల్లగొండ నడిబొడ్డున దారుణం

- మున్సిపల్ వర్కర్‌పై లైంగికదాడి
- పోలీసుల అదుపులో నిందితుడు..!

నవతెలంగాణ -నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా కేంద్రం నడిబొడ్డున బుధవారం తెల్లవారుజామున దారుణం జరిగింది. విధుల్లో ఉన్న మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికురాలిపై ఓ యువకుడు లైంగికదాడికి ఒడిగట్టాడు. వన్‌టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ మున్సిపల్‌లో పారిశుధ్య కార్మికురాలుగా పని చేస్తున్న 60ఏండ్ల మహిళ విధుల్లో భాగంగా తెల్లవారుజామున పట్టణంలోని హిందూపూర్ కాలనీ ప్రాంతంలో రోడ్లను శుభ్రం చేస్తోంది. ఆ సమయంలో అక్కడికి మద్యం మత్తులో వచ్చిన కృష్ణ అనే యువకుడు ఆమెకు మాయమాటలు చెప్పి పక్కనే ఉన్న శ్మశాన వాటికకు తీసుకెళ్లాడు. ఆమెపై లైంగికదాడి చేసి పారిపోయాడు. తీవ్ర గాయాలతో ఉన్న బాధితురాలిని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. ఆమెను ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు కృష్ణపై గతంలో కూడా అనేక కేసులు నమోదైనట్టు సీఐ చెప్పారు. కాగా, అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం.

మోడల్ స్కూళ్ల టీచర్లకు ఉద్యోగోన్నతి కల్పించాలి

- బదిలీలు చేపట్టినందుకు విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి, డైరెక్టర్‌కు కృతజ్ఞతలు : టీఎమ్ఎస్‌టీఏ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మోడల్ స్కూళ్ల టీచర్లకు ఉద్యోగోన్నతి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ (టీఎమ్ఎస్‌టీఏ)రాష్ట్ర అధ్యక్షులు భూతం యాకమల్లు, ప్రధాన కార్యదర్శి కొంతం నగేష్ కోరారు. రాష్ట్రంలో 11 ఏండ్ల తర్వాత మోడల్ స్కూళ్ల టీచర్ల బదిలీ చేపట్టినం దుకు బుధవారం హైదరాబాద్‌లో విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం, డైరెక్టర్ నరసింహా రెడ్డిలను వారు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మోడల్ స్కూళ్ల టీచర్లకు ఉద్యోగోన్నతులు కూడా కల్పించాలనీ, మ్యూచు వల్ ట్రాన్స్ ఫర్‌లకు అవకాశం కల్పించా లని విజ్ఞప్తి చేశారు. కార్యనిర్వాహక అధ్యక్షులు రాజేందర్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, స్వామి, జాని ,కుమార్, జి. రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం

GHMC హైదరాబాద్ మహానగర పాలక సంస్థ

నిట్ నెం: 04/ఎస్ఇ(ఎస్ఎన్‌డిపి-1)/జిహెచ్ఎంసి/ 2024-25, తేది.18.09.2024

పని పేరు: 1) నల్లగండ్ల సర్‌ప్లస్ నుండి నేతాజీ నగర్‌కు ఆర్‌సిసి బెడ్ మరియు సైడ్ వాల్స్‌తో ఓపెన్ డ్రైన్ నిర్మాణం. 2) గురునాథ్ చెరువు నుండి పటేల్ చెరువు వరకు ఆర్‌సిసి బాక్స్ డ్రైన్ నిర్మాణం. 3) మిల్లట్ నగర్ నుండి బిస్మిల్లా కిరాణ స్టోర్ వరకు బాక్స్ టైప్ డ్రైన్ నిర్మాణం. 4) అరోరా కాలేజీ వెనుక నుండి మన్నణి కుంట వరకు ఎస్‌డబ్ల్యుడి నిర్మాణం. **అంచనా మొత్తం (రూ.కోట్లలో):** 1)28.45, 2) 6.80, 3) 2.54, 4) 4.62 మొత్తం: **42.41.** బిడ్ స్వీకరణకు ప్రారంభ తేదీ/ చివరి తేదీ& సమయం: ప్రారంభ తేది: **21.09.2024**న ఉ.**11.00**గం.ల నుండి బిడ్ల స్వీకరణ చివరి తేది: **09.10.2024**న ఉ.**11.45** గం.ల వరకు. అధికారి పేరు &చిరునామా, సెల్ నెం: సూపరింటెం డింగ్ వారి కార్యాలయం, (ఎస్ఎన్‌డిపి-1)/జిహెచ్ఎంసి, **9154768793.** తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @www.tender.telangana.gov.in లో సందు చూడవచ్చును లేదా సూపరింటెండింగ్ వారి కార్యాలయం, (ఎస్ఎన్‌డిపి-1)/ జిహెచ్ఎంసిలో కార్యాలయపు పనివేళల్లో సంప్రదించండి.

సం/- సూపరింటెండింగ్ ఇంజనీరు, (SNDP-1), జిహెచ్ఎంసి

DIPR R.O.No.4260-PP/CL/ADVT/1/2024-25, Dt:18.09.2024

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ (Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK))

CIN NO. L85110KA1987PLC008699

బ్రాంచ్ ఆఫీస్: ప్లాట్ నెం. 28, భ్రమరాంబిక కాలనీ, జీరంగూడ, ఆర్‌సి పురం, హైదరాబాద్-502032. ఫోన్ నెం.: 08455-280777

ఇ-మెయిల్: ramachandrapuram@canfinhomes.com

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (నెం.54 యొక్క 2002) లోని సెక్షన్ 13(2) క్రింద

వీరికి,

శ్రీ బల్లంకి రామ కృష్ణ భార్య (రుణగ్రహీత), లేట్ బల్లంకి సుధారాణి యొక్క ప్రతినిధి & లేట్ బల్లంకి సుధారాణి యొక్క చట్టపరమైన వారసులందరు, నివాసం: ఫ్లాట్ నం.102, ద్వారకా సాయి రెసిడెన్సీ, చందానగర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్.

దిగువ తెలిపిన ఆస్తి/లు తనఖా ఉంచి, మీరు లేట్ బల్లంకి సుధారాణితో కలసి మా శాఖ నుండి ఋణంను [illegible] 02-09-2024 [illegible] రూ.25,82,707/- [illegible]

[illegible] 02-09-2024 నుండి అంగీకరించిన రేటు వంతున వడ్డీతో తిరిగి చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది, విఫలమైనచో దిగువసంతకందారు పైన తెలిపిన సెక్యూరిటీని అమలు చేయుటకు SARFAESI చట్టము క్రింద తగిన చర్యలు తీసుకొనుటకు ముందుకుసాగెదరు. తదుపరిగా సెక్యూర్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను/హామీదారులను కోరడమైనది.

తేది: 18-09-2024, సం/- అధీకృత అధికారి,

ప్రదేశం: హైదరాబాద్, ఆర్‌సి పురం కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

TCI EXPRESS — LEADER IN EXPRESS

టిసిఐ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్

CIN: L62200TG2008PLC061781

రిజిస్టర్డ్ కార్యాలయం: ఫ్లాట్ నెంబర్లు 306 &307, 1-8-271 నుండి 273, 3వ అంతస్తు, అశోకా భూపాల్ ఛాంబర్స్, ఎస్.పి. రోడ్డు, సికింద్రాబాద్-500 003, తెలంగాణ

కార్పొరేట్ కార్యాలయం: టిసిఐ హౌస్, 69, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, సెక్టర్-32, గురుగ్రామ్-122 001, హర్యానా

Tel.: + 91 124 2384090-94, E-mail: secretarial@tciexpress.in, Website: www.tciexpress.in

ప్రకటన

ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ (ఐఇపిఎఫ్)కు ఈక్విటీ వాటాల బదలాయింపునకు సంబంధించి (ఐఇపిఎఫ్)

కంపెనీ యొక్క ఈక్విటీ వాటాదారులు శ్రద్ధ వహించడం కోసం

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013 ('ద యాక్ట్') లోని నిబంధనలు మరియు ఐఇపిఎఫ్ అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, ట్రాన్స్‌ఫర్ అండ్ రీఫండ్) రూల్స్, 2016 ('ఐఇపిఎఫ్ రూల్స్'). సభ్యుల యొక్క ఈక్విటీ వాటాల బదలాయింపునకు సంబంధించి ఏడేండ్ల కాలపరిమితి వరకు చెల్లింపుజరగని/ క్లెయిమ్ చేసుకోనటువంటి డివిడెండ్ల బదలాయింపునకు సంబంధించి ప్రకటన ఇవ్వడమైనది. దీని ప్రకారం, 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మధ్యంతర డివిడెండ్ (మొదటిది) ప్రారంభం నుంచి కంపెనీ యొక్క డీమాట్ అకౌంట్‌కు సంబంధించి ఐఇపిఎఫ్ అథారిటీకి బదలాయింపు చేయబడతాయి.

దీనికి సంబంధించి ఐఇపిఎఫ్ రూల్స్ యొక్క అవసరాలకు సంబంధించి సంబంధిత వాటాదారులందరికీ కంపెనీ వద్ద అందుబాటులో ఉన్న వారి యొక్క ప్రస్తుత చిరునామాలకు వ్యక్తిగతంగా నోటీసులు మరియు రిమైండర్లు పంపడం జరిగింది మరియు సంబంధిత వాటాదారుల యొక్క వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.tciexpress.in వద్ద కూడా అందుబాటులో ఉన్నవి. ఇందుమూలంగా వాటాదారులందరికీ తెలియజేయునది ఏమనగా ఎవరైతే తమ యొక్క డివిడెండ్లను క్లెయిమ్ చేసుకోలేదో వారంతా దయచేసి క్లెయిమ్ చేసుకోనటువంటి డివిడెండ్లను **07, డిసెంబర్,2024 తేదీన** లేదా అంతకంటే ముందుగా కంపెనీకి దరఖాస్తు చేసుకొని పొందవచ్చును. ఇందుమూలంగా వాటాదారులకు అభ్యర్థించునది ఏమనగా డివిడెండ్ క్లెయిమ్ చేసుకొనుటకు మరియు ఈక్విటీ వాటాలకు అన్ని రకాల ప్రయోజనాలను కలుపుకొని వాటాలకు సంబంధించి **30,నవంబర్,2024 తేదీన లేదా అంతకంటే ముందుగా** కంపెనీ వారికి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరడమైనది.

పైన పేర్కొన్న తేదీల తర్వాత క్లెయిమ్ చేయదలచినవి చెల్లుబాటు కాకుండా పరిగణించబడును మరియు రికార్డుపై తీసుకోబడవు మరియు కంపెనీ వారితో ఎలాంటి క్లెయిమ్ ఉండదని తెలియజేయనైనది, పైన పేర్కొన్న ఐఇపిఎఫ్ రూల్స్‌కు సమ్మతిగా కంపెనీ వారు క్లెయిమ్ చేసుకోనటువంటి డివిడెండ్‌ను (డివిడెండ్ యొక్క సంబంధిత ఈక్విటీ వాటాలతో పాటుగా) ఐఇపిఎఫ్ అథారిటీ యొక్క డీమాట్ అకౌంట్‌కు సంబంధిత రూల్స్ ప్రకారం బదిలీ చేయబడునని తెలియజేయనైనది.

వాటాదారులంతా గమనించాల్సిన విషయం ఏమిటంటే, పైన పేర్కొన్న సంబంధిత డివిడెండ్ యొక్క క్లెయిమ్ చేసుకోనటువంటి డివిడెండ్ మరియు లింక్ చేయబడిన ఈక్విటీ వాటాలు ఐఇపిఎఫ్ అథారిటీ నుంచి మళ్లీ క్లెయిమ్ చేసుకోవచ్చును, ఈమేరకు ఐఇపిఎఫ్ రూల్స్‌లోని నిబంధనలకు తలొగ్గి చేయాల్సి ఉంటుంది.

ఒకవేళ వాటాదారులకు పైన పేర్కొన్న విషయానికి ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే వారు కంపెనీ వారిని సంప్రదించవచ్చును మరియు దిగువ పేర్కొన్న వివరాలకు అనుగుణంగా రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్స్ (ఆర్టీఏ) వారిని సంప్రదించవచ్చును.

పేరు	టిసిఐ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ (కంపెనీ)	కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆర్టీఏ)
చిరునామా	టిసిఐ హౌజ్, 69, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, సెక్టర్-32, గుర్‌గ్రామ్-122.	సెలీనియం టవర్-బి, ప్లాట్ నెం.31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్-32.
సంప్రదించాల్సిన నెంబర్	Tel: 91-124-238-4090-94	Tel: 040 - 67161500 Fax: 040 - 23001153
ఇ-మెయిల్	secretarial@tciexpress.in	einward.ris@kfintech.com

టిసిఐ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ కొరకు

ప్రియాంక

ప్రదేశం: గురుగ్రామ్ కంపెనీ సెక్రెటరీ & కాంప్లియన్స్ అధికారి

తేది:18, సెప్టెంబర్,2024

HDFC BANK We understand your world

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్

బ్రాంచ్ ఆఫీస్: 50-96-6, 2వ అంతస్తు, ప్లాట్ నం.175, సీతమ్మధార, పాత ఎస్‌బిహెచ్ ఎదురుగా, విశాఖపట్నం-530013.

3)Ref : HDFC / 12828271 / AP / 13(2) / AUG24 Dated : 28-08-2024

టు,

1) శ్రీ లోకేష్ విమ్మనపల్లి, తండ్రి ఎస్.ఆదినారాయణ, డోర్ నెం.20/1025-8, కో-ఆపరేటివ్ కాలనీ, కడప, కడప హెచ్.ఓ.-516001. .... (దరఖాస్తుదారు)

2) శ్రీ విమ్మనపల్లి ఆదినారాయణ, తండ్రి ఎస్.గంగప్ప, ప్లాట్ నెం.146, ఫ్లాట్ నెం.404, రాజీవ్ నగర్, మోతీ నగర్, బాలా నగర్, మూసాపేట్, రంగారెడ్డి-500018. ...(సహ-దరఖాస్తుదారు-1)

3) శ్రీమతి పల్లా హారిత భర్త పల్లా నాగేంద్రకుమార్, ప్లాట్ నెం.146, ఫ్లాట్ నెం.404, రాజీవ్ నగర్, మోతీ నగర్, బాలా నగర్, మూసాపేట్, రంగారెడ్డి 500018. ...(సహ-దరఖాస్తుదారు2)

4) శ్రీ పల్లా నాగేంద్ర కుమార్, తండ్రి పి.నాగభూషణం నాయుడు, ప్లాట్ నెం.146, ఫ్లాట్ నెం.303, శ్రీనివాస టవర్స్, రాజీవ్ నగర్, ఖైరతాబాద్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్ 500045 ....(సహ దరఖాస్తుదారు-3)

5) శ్రీ పల్లా శేషేంద్ర కుమార్ తండ్రి పల్లా భూషణం నాయుడు, డోర్ నెం.45/197, బాలాజీ నగర్, వెమ్మిమియాపేట, రవీంద్ర నగర్, కడప-516003 ....(హామీదారు)

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట 'చట్టం'గా పేర్కొనబడును)లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన.

డియర్ సర్/ మేడం,

దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట 'చట్టం'గా పేర్కొనబడును) లోని నిబంధనల మేరకు బ్యాంక్ ద్వారా అధీకృత అధికారిగా నియమించబడ్డారు, దీని ద్వారా మీకు ఈ క్రింది నోటీసును జారీ చేస్తారు.

చిరునామాదారులు నెం.1,2,3,4& 5 వారి అభ్యర్థన మేరకు కిసాన్ గోల్డ్ కార్డ్ లిమిట్ క్రింద రూ.70,00,000/- (రూపాయలు డెబ్బై లక్షలు మాత్రమే) కోసం ఆర్థిక సహాయం అందించబడింది, వాటిని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌లిమిటెడ్, దీని రిజిస్టర్డ్ ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్ (వెస్ట్) ముంబయి-400013 వద్ద కలిగియుండి, దాని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, కడప బ్రాంచ్, కడప జిల్లా-516001 ద్వారా మంజూరుచేసిన షెడ్యూల్ ఆస్తిలోని పేర్కొన్న ఆస్తిపై ఇవ్వబడినది అది దిగువ పట్టికలో ఇవ్వబడినది.

రుణ నెం	ప్రాడక్ట్	పంపిణీ తేదీ	రుణ మొత్తం	ఫోర్‌క్లోజర్ మొత్తం	ఫోర్‌క్లోజర్ తేదీ
50200082825283	OD	04-07-2023	35,00,000	35,90,879.05	26-08-2024
50200082828622	DOD	05-07-2023	30,00,000	26,39,845.00	26-08-2024
50200082833612	CC	04-07-2023	5,00,000	4,99,717.00	26-08-2024
పూర్తి మొత్తం			70,00,000/-	67,30,441.05	

మీ చిరునామాదారులందరూ ఆమోదించిన మరియు సంతకం చేసిన రుణ ఒప్పందాల మంజూరు లేఖ మరియు షెడ్యూల్‌లో పేర్కొన్న నిబంధనలు మరియు షరతుల ప్రకారం రుణం తిరిగిచెల్లించబడుతుంది. చిరునామాదారులు పొందిన సదరు రుణాన్ని తిరిగిచెల్లించుటకు సెక్యూరిటీగాను హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ వారిపేరున ఈ నోటీసు యొక్క షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తిని చిరునామాదారు నెం.2 & 3 వారు తనఖాపెట్టినారు.

షెడ్యూల్ ఆస్తికి సంబంధించి రుణఒప్పందాలతోకలిపి వివిధ పత్రాలను మీరందరూ నిర్వహించిన తరువాతనే ఆఫర్ లేఖ ప్రకారం రుణం నియమ నిబంధనలు ఆమోదించబడ్డాయి.

వాయిదాలు/ వడ్డీని తిరిగిచెల్లించని కారణంగా మీ ఖాతా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని ఎస్.2(0)లో వివరించినట్లు 29.06.2024న నాన్-పర్ఫార్మింగ్ అసెట్‌గా మారింది.

ఈ పరిస్థితుల్లో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) నియమాలను అనుసరించి మీకు మంజూర్తి రుణాన్ని రీకాల్ చేయుటకు బ్యాంకు నిర్ణయించింది.

కావున, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, ఇందుమూలంగా ఈ నోటీసు తేది నుండి 60రోజుల్లోపు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ వారికి దిగువ పేర్కొన్న మీ పూర్తి బకాయిలను చెల్లించుటకు ఈనోటీసు జారీచేస్తూ సదరు చట్టంలోని సెక్షన్ 13(2)క్రింద మీ దృష్టికి తీసుకురావడమైనది. మీరు బాకీపడిన మొత్తం రూ.67,30,441.05/- (రూపాయలు అరవైఏడు లక్షల ముప్పైవేల నాలుగువందల నలభై ఒకటి&ఐదు పైసలు మాత్రమే), దీనితో పాటుగా ఇన్సిడెంటల్ వ్యయాలతోకలిపి పై మొత్తాలను తదుపరి వడ్డీని కాంట్రాక్చువల్ రేటుతో చెల్లించుటకు మీరందరూ బాధ్యులు.

చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు నియమాలను అనుసరించి పై పేర్కొన్న తదుపరి వడ్డీ& ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులతో సదరు మొత్తం 26.08.2024 నాటికి రూ.67,30,441.05/- (రూపాయలు అరవైఏడు లక్షల ముప్పైవేల నాలుగువందల నలభై ఒకటి&ఐదు పైసలు మాత్రమే)లను హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ వారికిమీరు చెల్లించుటలో విఫలంమైతే, సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (4)మరియు ఇతర వర్తించు ప్రొవిజన్స్ క్రింద అన్ని లేదా ఏదేని హక్కును హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ వినియోగిస్తుంది. చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్ 13 నియమాలను అనుసరించి మీ దృష్టికి తీసుకురాడమేమనగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ వారి వ్రాతపూర్వక అనుమతి లేకుండా దిగువ వివరించిన సెక్యూర్డ్ అసెట్‌ను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా విధానంచే బదిలీ నుండి మీరు నిషేధించబడినారు. ప్రస్తుతానికి అమలులో ఉన్న ఏదైనా ఇతర చట్టంలోని నిబంధనల ప్రకారం లేదా ఇప్పటికే కొనసాగించడానికి తగినట్లుగా మరియు అవసరమైనట్లుగా భావించే ఏదైనా ఇతర చట్టపరమైన చర్యలు/చర్యను ప్రారంభించడానికి సురక్షితమైన రుణదాతకు అందుబాటులో ఉన్న ఇతర చట్టపరమైన హక్కు /నివారణలకు పక్షపాతం లేకుండా నోటీసు జారీ చేయబడింది. సాధారణ కోర్టులో చట్టపరమైన చర్యలను ప్రారంభించింది. పేర్కొన్న చట్టం కింద అందించబడిన ఈ చట్టబద్ధమైన నిషేధం/నిగ్రహం యొక్క ఏదైనా ఉల్లంఘన నేరం అని కూడా మీరు నోటీసులో ఉంచబడ్డారు.

మీరు సెక్యూర్డ్ రుణాన్ని చెల్లించని పక్షంలో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ద్వారా అమలు చేయడానికి ఉద్దేశించిన సెక్యూర్డ్ అసెట్ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి:

ఆస్తుల యొక్క షెడ్యూలు:

ఐటం నెం.1: ఆస్తి & సరిహద్దుల వివరాలు: పల్లా హారిత:

బి-బ్లాక్‌లోని విన్యాస్ కాంప్లెక్స్‌లోని 4వ అంతస్తులోని నివాసిత ఫ్లాట్ నెం.503 ఐటి కడప జిల్లా, కడప అర్బన్ సబ్ డిస్ట్రిక్ట్ కడప సిటీ, కడప మునిసిపల్ కార్పొరేషన్ లిమిట్స్‌లోపు, కార్పొరేషన్ డివిజన్ నెం.83, పుట్లంపల్లి ఏరియా, రిమ్స్ హాస్పిటల్ &మెడికల్ కాలేజ్ దగ్గర 15391.2 చగలు లేదా ఎక 3.18 సెంట్లలో 66.66 చ.గల విస్తీర్ణం మరియు ఆ 1530 చ.అ.ల నివాస ఫ్లాట్‌లో, పుట్లంపల్లి గ్రామం పిల్డ్‌లోని సర్వే నెం.132/3లో 132/3బిగా విభజించబడింది.

[illegible]

తేది: 18-09-2024 అధీకృత అధికారి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరపున

ఎక్కడ చూసినా రాజకీయాలే

అధికారం ఉంటే ఏదైనా చేయొచ్చు | ప్రధాని మౌనం నిరుత్సాహం కలిగించింది

- ఫైనల్ చేరినా ఆయన ఫోన్ చేయలేదు
- దర్పం ప్రదర్శించడమే ఆయన అభిమతం
- మా నిరసన ప్రజా ఉద్యమంగా మారలేదు
- పతకం చేజారడంతో అంతా శూన్యం
- 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ప్రతినిధులతో వినేశ్ ఫోగట్

రాజకీయ ప్రవేశం చేసి, హర్యానా శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రముఖ రెజ్లర్ వినేష్ ఫోగట్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. తాను బరిలో నిలిచిన జులానా నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేస్తూ రోజుకు పది ర్యాలీలలో ప్రసంగిస్తున్నారు. ప్రజల నుంచి అనూహ్య మద్దతు లభిస్తున్నప్పటికీ ఒలింపిక్స్‌లో పతకం రాలేదన్న బాధ ఆమెను ఇప్పటికీ వెంటాడుతూనే ఉంది. ఫైనల్ పోరుకు ముందు శరీర బరువు కేవలం వంద గ్రాములు అధికంగా ఉన్న దన్న కారణం చూపి ఆమెపై అనర్హత వేటు వేసిన విషయం తెలిసిందే. ఎన్నికల ప్రచారంలో తలమునకలై ఉన్నప్పటికీ 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక ప్రతినిధులకు ఫోగట్ ఇంటర్వ్యూ ఇస్తూ పలు అంశాలను





ఒలింపిక్స్‌లో చేదు అనుభవం ఎదురైన తర్వాత మీ రాజకీయ జీవితం ఎలా సాగుతోంది?

రాజకీయాలలో ప్రవేశించకూడదని నిర్ణయించుకున్నాను. కానీ నిరసన పోరులో తలపడినప్పుడు పరిస్థితులను మార్చాలంటే రాజకీయాలలో ఉండాల్సిన అవసరం ఉన్నదని అర్థం చేసుకున్నాను. రాజకీయాలలో చేరడం ఓ పెద్ద నిర్ణయం. ప్రజలు నన్ను తమ కూతురిగా, సోదరిగా ఆదరిస్తున్నారు. నాపై వారి ప్రేమ, గౌరవం పెరిగాయి. ముఖ్యంగా మహిళలు ఎంతగానో మద్దతు ఇస్తున్నారు. వారు నన్ను ఆలింగనం చేసుకొని ఆశీర్వదిస్తున్నారు.

పతకం చేజారింది. బ్రిజ్ భూషణ్ సింగ్ వంటి శక్తివంతమైన రాజకీయ నాయకుడు, అధికారికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ప్రజలతో ఎలా మమేకం అవుతున్నారు?

మా నిరసనలు తమ కుమార్తెలు, కుటుంబాల కోసమని ప్రజలు భావించారు. ఒలింపిక్స్‌లో సాధించేవి వ్యక్తిగతమైనవి. మనం ఇతరుల కోసం ఏదైనా చేస్తే వారు ప్రతిగా ప్రేమను అందిస్తారు. ఇంత ప్రేమను, మద్దతును నేను ఊహించలేదు. మేము నిరసన తెలిపినప్పుడు ప్రజలు వస్తూ పోతూ ఉండేవారు. కానీ అది రైతుల పోరాటం మాదిరిగా ప్రజా ఉద్యమం రూపు తీసుకోలేదు. రైతులు పెద్ద ఎత్తున రెండు సంవత్సరాల పాటు నిరసన తెలిపారు. మా పోరాటం ప్రజలందరి పోరు కాదని గ్రహించాము. ప్రజలకు సొంత అవసరాలు ఉంటాయి. ఉద్యోగాలు ఉంటాయి. వ్యక్తిగత విషయాలు ఉంటాయి.

మీరు వీధులలో నిరసన తెలుపుతుంటే ఇతర రెజ్లర్లు ఒలింపిక్స్‌కు సన్నద్ధమయ్యారు. అయినప్పటికీ మీరు ఎదురు లేని జపాన్ రెజ్లర్ యూ సుసాకీని మట్టికరిపించి ఫైనల్ చేరారు...

ఒకటి సాధించాలని నా మనసులో నిర్ణయించుకుంటే నన్ను ఎవరూ ఆపలేరు. ఒకే ఒక వినేష్ ఉంటుంది. నేను నిరసన తెలుపుతున్నప్పటికీ రెజ్లింగ్‌కు స్వస్తి చెబుతానని ఎప్పుడూ అనుకోలేదు. గాయం తగిలినా ఆ ఆలోచనే రాలేదు. ఒలింపిక్స్‌కు వెళ్లాలని దృఢంగా నిర్ణయించుకున్నాను.

వంద గ్రాముల బరువు ఎక్కువ ఉన్నారని స్కేల్ చూపించినప్పుడు మీ స్పందన ఏమిటి?

అంతా శూన్యం అనిపించింది. వారిని ప్రాధేయపడడం, వేడుకోవడం మొదలు పెట్టాను. మరోసారి పరీక్షించమని కోరాను. అక్కడ ఒక హంగరీ బాలిక నాకు స్నేహితురాలైంది. ఆమె కళ్ల వెంట నీరు వచ్చింది. నేను ఏమైనా చేయగలనా అని అడిగింది. కానీ అకస్మాత్తుగా నా శరీరం చైతన్యాన్ని కోల్పోయింది.

అంతర్జాతీయ రెజ్లింగ్ సమాఖ్య యూడబ్ల్యూడబ్ల్యూ రెండో రోజు కనీసం ఒక కిలో బరువుకు అనుమతిస్తుందని అనుకున్నారా?

కచ్చితంగా. ఫైనల్ చేరిన వారి బరువును మరోసారి పరీక్షించాల్సిన అవసరం లేదని నేను అనుకున్నాను. లేదా రెండో రోజు బరువును పరీక్షించవచ్చు. దానివల్ల మరింత సమయం లభిస్తుంది. పురుషులతో పోలిస్తే మహిళల శరీర నిర్మాణం భిన్నంగా ఉంటుంది. కాబట్టి అనుమతించి ఉండాల్సింది. ఫిట్‌నెస్ గరిష్ట స్థాయిలో ఉన్నప్పుడు మహిళలు రోజుకు మూడు కిలోల కంటే ఎక్కువ బరువును కోల్పోలేరు. ఎందుకంటే మీ కొవ్వు శాతం అప్పటికే చాలా తగ్గుతుంది. పురుష రెజ్లర్లు బరువు తగ్గగలరు కానీ మేము తగ్గలేము. ఎందుకంటే మా శరీరం నీటిని నిలుపుకుంటుంది. రెండో రోజు బరువును తగ్గించుకోవడంపై మహిళా అథ్లెట్లు అందరూ ఆందోళన చెందుతూనే ఉంటారు. క్రీడా గ్రామంలో వేర్వేరు ఆటలకు సంబంధించి కనీసం యాభై మంది అథ్లెట్లు ఉంటారు. వారంతా నన్ను ఆలింగనం చేసుకున్నారు. తప్పు జరిగిందని అన్నారు.

జంతర్‌మంతర్ వద్ద మీరు నిరసన తెలిపినప్పుడు ప్రధాని మౌనం వహించడంపై ఏమంటారు?

అది నాకు చాలా నిరుత్సాహాన్ని కలిగించింది. ఆయన అథ్లెట్లతో మాట్లాడు తుంటారు. అదీ ఇదీ చేస్తుంటారు. ఆయనకు క్రీడల పట్ల నిజాయితీ ఉంటే, క్రీడాకారుల పట్ల ప్రేమ ఉంటే అంత పెద్ద ఘటన (నిరసన) జరుగుతున్నప్పుడు మా వద్దకు రాకుండా ఉండే వారు కాదు. ఆయనకు అన్నీ తెలిసినా ఏమీ జరగలేదని చెప్పి ఉండే వారు. ఆయనకు క్రీడాకారులంటే అభిమానం లేదు. తన అధికారాన్ని ప్రదర్శించాలని ఆయన అనుకుంటారు. అంతే.

మీరు పతకాన్ని చేజార్చుకున్నప్పుడు ప్రధాని ట్వీట్ చేశారు. ఛాంపియన్లలో ఛాంపియన్ అని ప్రశంసించారు...

ఆయన ఏం ట్వీట్ చేశారు? నేను ఫైనల్ చేరిన రోజు ఏ ట్వీటూ లేదు. ఆయన అథ్లెట్లందరికీ వెంటనే ఫోన్ చేశారు. ఆ మరునాడు బరువు సమస్య వచ్చింది. ఫైనల్ చేరినప్పుడు నాకు ప్రధాని ఎందుకు ఫోన్ చేయలేదు? కారణం అందరికీ తెలిసిందే.

మీరు స్వర్ణ పతకానికి చాలా చేరువయ్యారు. కానీ వెంటనే రిటైర్‌మెంట్ ప్రకటించారు. జీవితంలో మంచి ఫామ్‌లో ఉన్నప్పుడు రిటైర్ కావడం ఎందుకు?

కానీ ఒలింపిక్స్ ఫైనల్‌కు చేరి శూన్యహస్తాలతో వెనుదిరిగిన అథ్లెట్ ఎవరున్నారు? ఆ తర్వాత దాని చుట్టూ రాజకీయాలు...నా నుంచి పతకం లాక్కున్న విధానం....భారత ప్రభుత్వం, అంతర్జాతీయ సంస్థ ఐఓసీ...ఎక్కడ చూసినా రాజకీయాలే. ఏ ఆశతో కొనసాగాలి? ఎవరి కోసం కొనసాగాలి? ప్రయాణం అంత తేలిక కాదు. బయట నుంచి చూస్తే వేరేలా కన్పిస్తుంది. కానీ ప్రభుత్వంపై జరిపిన పోరాటాల గురించి నాకు తెలుసు. పానీయంలో ఎవరో ఏదో కలిపారని భయం ఉండేది. నేను చాలా భావోద్వేగంతో గడిపాను. ఒక్క పతకం కూడా లేకుండానే మూడు ఒలింపిక్స్ వెళ్లిపోయాయి. నా మనసు గాయపడింది. నేను ఏం ఇవ్వగలనో అది ఇచ్చాను. నా శక్తికి మించి ఇచ్చాను కూడా. ఇతర పతకాలన్నింటినీ గెలిచాను. అంతా మరచిపోదామని అనుకున్నాను. ఒలింపిక్ పతకం నా నుదుటన రాసి లేదు.

ఒలింపిక్ రజత పతక విజేతకు ఎంత సొమ్ము లభిస్తుందో అంత మొత్తాన్ని మీకు అందించేందుకు హర్యానా ప్రభుత్వం సిద్ధపడిందని తెలిసింది...

నేను స్వర్ణ పతకం గెలుస్తానని దేశమంతా ఆశ పెట్టుకుంది. స్వర్ణ పతక విజేతకు ఎంత సొమ్ము వస్తుందో అంత ఇస్తానని ప్రభుత్వం చెబితే ఆ హామీ గుండె లోతుల నుండి వచ్చిందని భావించవచ్చు. అయితే ఇదంతా రాజకీయమే. ప్రజల భావోద్వేగాలతో ఆడుకోవడాన్ని నేను అనుమతించను. నాకు సన్మానం ఉంటుందని విన్నాను. చెక్కు వాపసు చేయాలని చెప్పారు. సొమ్మును నా ఖాతాలో జమ చేస్తానని అన్నారు. కానీ ఏమీ జరగలేదు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఈ మాటలన్నీ వచ్చాయి. భాగస్వామిని అయినందుకు కేవలం పదిహేను లక్షల రూపాయలు మాత్రమే అందాయి.

అనేక పార్టీలు మీ నిరసనకు హాజరయ్యాయి. వామపక్షాలు, కాంగ్రెస్, ఆప్ వచ్చాయి. మరి మీరు కాంగ్రెస్‌నే ఎందుకు ఎంచుకున్నారు?

నాకు ఏ పార్టీతోనూ సంబంధం లేదు. దీపేందర్ హూడా కానివ్వండి. అరవింద్ కేజ్రీవాల్ కానివ్వండి. మమతా బెనర్జీ కానివ్వండి. హర్యానాలో దీపేందర్ క్రీడలను ప్రోత్సహించారు. టోక్యో ఒలింపిక్స్ నుంచి వచ్చిన తర్వాత నాకు వచ్చిన మొదటి కాల్స్‌లో ఆయనదీ ఉంది. దేశంలోనూ, హర్యానాలోనూ రెండు పెద్ద పార్టీలు ఉన్నాయి. బీజేపీ, కాంగ్రెస్. మీరు రాజకీయ ప్రపంచంలో అడుగు పెడుతుంటే మీకు మద్దతు ఇచ్చే పార్టీతోనే పయనించాల్సి ఉంటుంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన పెద్ద పెద్ద నాయకులను కలిశాను. ఓ వ్యక్తితో వారు మాట్లాడే విధానం, సంప్రదించే పద్ధతి భిన్నంగా ఉంది. మా అమ్మతోనో, నాన్నతోనూ మాట్లాడినట్టు ఉంది. మేము ధర్నా చేసినప్పుడు కాంగ్రెస్ నుంచి ఎంతో గౌరవం పొందాము. ధర్నా సందర్భంగా ప్రియాంక గాంధీ మాకు పెద్ద టిఫిన్ బాక్సులు పంపారు. వాటిలో పాయసం, మంచి కూరగాయలు ఉన్నాయి. నిరసన సమయంలో ఆమె భర్త మూడూ నాలుగు సార్లు వచ్చారు. మేము ఎలా ఉన్నామో వాకబు చేశారు. ఇదంతా ఎలాంటి ప్రచారం లేకుండానే జరిగింది. వారు నిశ్శబ్దంగానే పనిచేశారు.

నిరసన సమయంలోనూ, ఇప్పుడు ఇతర క్రీడాకారులు మీకు మద్దతు ఇచ్చేందుకు విముఖత చూపారు. వారు ఏమైనా కోల్పోయారా?

అవును. అత్యాశ కావచ్చు. భయం కావచ్చు. ఇది జీవించే పద్ధతి అని నేను అనుకోవడం లేదు. స్వార్థంగా ఉండడం మంచిది కాదు. ఓటమిని అంగీకరించాలని, విజయాన్ని వినమ్రంగా స్వీకరించాలని క్రీడలు మనకు బోధిస్తాయి. అది గొప్పదనం. అయితే దీనిని మనం రోజువారీ జీవితంలో ఉప యోగించలేము. 10 లేక 20 సంవత్సరాలు ఆటలు ఆడతావు. కానీ ఆ తర్వాత? ఓ చురుకైన అథ్లెట్‌గా నీ రోజులు ముగిసిన తర్వాత ప్రజలు నిన్ను ఎలా గుర్తుంచుకుంటారు? నేను ఓ పతకాన్ని గెలుచుకున్నాను...నన్ను గౌరవించండి అని మీ జీవితాంతం చెప్పుకోలేరు. మీరు ప్రజల వద్దకు వెళ్లాలి లేదా వారి కోసం ఏదో ఒకటి చేయాలి. లేకుంటే ఒక దశ దాటిన తర్వాత మీ గౌరవం కేవలం కుటుంబానికే పరిమితం అవుతుంది. ప్రజల నుంచి ప్రేమ, గౌరవం పొందాలంటే వారి కోసం ఏదో ఒకటి చేయాలి. ప్రతి వ్యక్తికీ ధైర్యం ఉండదు. జూనియర్ అథ్లెట్లకు ధైర్యం ఉండదన్న విషయాన్ని నేను అర్థం చేసుకోగలను. కానీ మీరు ఓ ఒలింపియనో లేదా ఒలింపిక్ పతక గ్రహీతతో అయితే మీలో విశ్వాసం కలుగుతుంది. మీకు బలం చేకూరుతుంది.

మీరు పునరాలోచిస్తారా? మీ ఊరికి వెళ్లినప్పుడు తిరిగి రెజ్లింగ్‌లో ప్రవేశిస్తానని చెప్పారు...

నేను అలా భావిస్తే చేస్తాను. శరీరానికి అదో పెద్ద విషయం కాదు. కానీ హృదయాన్ని ఎవరు సమాధానపరుస్తారు? అది పరిస్థితిని అంగీకరించలేనప్పుడు చేసేదేమీ లేదు. నేను అనుకుంటే మరో రెండు ఒలింపిక్స్‌లో పోటీ పడగలను. నా మనసు లోతుల నుంచి అనుకుంటే ఎలాంటి అవరోధాన్ని అయినా జయించగలను. అది ఇవాళ జరగదు. కాబట్టి ఏమీ చెప్పలేను. 2028 ఒలింపిక్స్‌కు పోటీ పడగలనని మాత్రం 200 శాతం గట్టిగా చెప్పగలను. నా శరీరం బాగుంటే 2032లో కూడా. కానీ జీవితం 360 డిగ్రీలు తిరుగుతుంటుంది.

రాజకీయాలు మిమ్మల్ని కొత్త మలుపు తిప్పాయి. అది పూర్తి కాలపు ఉద్యోగం....

అవును. అంతే. రాజకీయాలలో విశ్రాంతి అనేదే ఉండదు. కాని రెండు సంవత్సరాల క్రితమే అందులో ప్రవేశించి ఉండాల్సింది. అధికారంలో లేకపోతే ఏమీ చేయలేము. ఒలింపిక్స్‌లో వంద పతకాలు గెలుచుకోగలం. కానీ రాజకీయ బలం ముందు వాటికి విలువ లేదు. రాత్రికి రాత్రే పెద్ద నోట్ల రద్దును ప్రకటించారు. దేశం మొత్తం అతలాకుతలమైంది. అధికారం చేసే పని అదే.

మీరు రాజకీయ నాయకులైతే మీ ఎజెండా ఏమిటి? మహిళల భద్రత, క్రీడా మౌలిక సదుపాయాలు...

క్రీడా సమాఖ్యలలో జరుగుతున్నది ఏమిటి? అవే విషయాలు. బజరంగ్ పునియా, సాక్షి మాలిక్‌కు శక్తి ఉంది. ఏదైనా తప్పు జరిగితే యువ అథ్లెట్లు మాకు తెలియజేస్తారు. వారికి సాయం చేసే స్థితిలోనే ఉన్నాము. అది ప్లస్ పాయింట్ అవుతుంది. స్వచ్ఛంద సంస్థను ప్రారంభించమని ప్రజలు నాకు చెప్పారు. నాకు కోట్లాది రూపాయల స్పాన్సర్‌షిప్ ఆఫర్లు వచ్చాయి. డబ్బుంటే కుటుంబాన్ని చూసుకోగలను. కానీ నేను కోరుకునే స్థాయికి ఇతరులను తీసుకొని వెళ్లలేను. డబ్బు తీసుకున్న తర్వాత ఇంటి వద్ద కూర్చోవడం నాకు ఇష్టం లేదు. ఇతర బాలికల సంగతేమిటి? నిరసనలో భాగస్వాములైన ఇతర రెజ్లర్లకు ఒకదాని తర్వాత మరొక అడ్డంకి సృష్టిస్తూ ఫెడరేషన్ వారిని పోటీకి అనుమతించలేదు. దీనిని నేను ఎలా పరిష్కరించగలను? అది డబ్బు ద్వారా జరగదు. మాకు అధికారం కావాలి. మనం వ్యవస్థలో ప్రవేశించాలి. శక్తివంతమైన రాజకీయ నాయకుడు అయినందునే బ్రిజ్ భూషణ్ తప్పించు కున్నారు. కాబట్టి మనం కూడా శక్తివంతులం కావాలి. మనకు అధికారం లేకపోతే రెండు సంవత్సరాల పోరాటం బూడిదలో పోసిన పన్నీరవుతుంది.

ఇటీవల రాహుల్ గాంధీని కలిసినప్పుడు ఆయన ఎలా మాట్లాడారు?

ఆయన చాలా నిష్కల్మషమైన వ్యక్తి. నేరుగా, నిర్మొహమాటంగా మాట్లాడతారు.

మరి మీరు...

నేను కూడా నిర్మొహమాటంగానే మాట్లాడతా. రాజకీయాలు నాకు కొత్తగా ఉన్నాయి. నేను నా రేఖ గీసుకున్నాను. కష్టపడి పనిచేయడానికి సిద్ధంగా ఉండాలి. ఇది సుదీర్ఘ ప్రయాణం.



ఏడు గ్యారంటీలు


హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ

చండీగఢ్ : హర్యానా అసెంబ్లీ ఎన్నికలు వచ్చేనెలలో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఏడు హామీలను ప్రకటించింది. ఈ హామీల్లో ఎంఎస్‌పీకి మద్దతు ధర, కులగణన సర్వే కూడా ఉన్నాయి. మంగళవారం ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో ఏడు హామీలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఖర్గేతో పాటు, కాంగ్రెస్ హర్యానా చీఫ్ ఉదయ్ భాన్, ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, హర్యానా ఎన్నికల ఏఐసీసీ పరిశీలకులు అశోక్‌గెహ్లాట్, అజయ్ మాకెన్, ప్రతాప్‌సింగ్ బజ్వాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే మీడియాతో మాట్లాడుతూ.. 'ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రటించిన ఈ హామీలకు 'సాత్ వాదే, పక్కే ఇరాదే' అనే పేరుపెట్టాం. మేము ప్రకటించిన ఈ హామీలను కచ్చితంగా అమలు చేస్తాం. అందుకే ఈ హామీలకు ఈ పేరు పెట్టాం' అని ఆయన అన్నారు. కాగా, మహిళా సాధికారిత కింద గ్యాస్ సిలిండర్ రూ. 500లకే కాంగ్రెస్ ఇవ్వనుంది. ప్రతినెలా 18-60 ఏండ్ల లోపు ఉన్న మహిళలందరికీ రూ. 2000 ఇస్తామని ఆ పార్టీ వాగ్దానం చేసింది.

- సామాజిక భద్రతను బలోపేతం చేయడానికి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ప్రతినెలా రూ.6 వేలు పెన్షన్. అలాగే ఉద్యోగులకు ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది.
- 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్.
- 25 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స.
- రైతుల సంక్షేమం కోసం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కి చట్టపరమైన హామీ.
- కులగణన చేపడతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కులగణనలో సర్వేలో క్రీమీ లేయర్ పరిమితిని రూ.6 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చారు.
- హర్యానా అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్ 5వ తేదీన ఒక దశలో పోలింగ్ జరగనుండగా, 8వ తేదీన ఎన్నికల ఫలితాలు వెలవడనున్నాయి. 90 అసెంబ్లీ స్థానాలకు కాంగ్రెస్, బీజేపీ, జేజేపీ పార్టీల మధ్య హోరాహోరీ పోటీ నెలకొంది.

21న ఢిల్లీ సీఎంగా అతిశి ప్రమాణం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



ఢిల్లీ : ముఖ్యమంత్రిగా నియమితులైన ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు అతిశి మార్లినా సింగ్ ఈ నెల 21న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ప్రమాణ స్వీకారంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమాచారం ఇచ్చారు. అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం సీఎం పదవికి రాజీనామా చేయడం, అతిశిని కొత్త సీఎంగా ఎన్నుకోవడం తెలిసిందే. అయితే, ప్రమాణ స్వీకార తేదీని మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించలేదు. మరో వైపు కొత్త ప్రభుత్వంలో ఎవరికి క్యాబినెట్‌లో చోటు దక్కుతుందనే చర్చ జోరుగా సాగుతోంది. క్యాబినెట్‌లో పాత మంత్రులతో పాటు కొత్త ముఖాలకు సైతం ఛాన్స్ దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. క్యాబినెట్‌లో ఖాళీగా ఉన్న పదవులపై ప్రాంతీయ, కుల సమీకరణల సమతూకంపై పార్టీ కసరత్తు చేస్తున్నది. షెడ్యూల్డ్ కులానికి చెందిన మరొకరికీ అవకాశం దక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.


జమిలీకి పచ్చజెండా

(మొదటిపేజీ తరువాయి)

పార్లమెంట్ సవరించిన తర్వాత అనేక రాష్ట్ర ప్రభుత్వాలు 2029లో...అంటే ఐదు సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేసుకోవడానికి ముందే రద్దవుతాయి. జమిలి ఎన్నికలకు సిద్ధమా కాదా అనేది తేల్చుకోవాల్సింది కేంద్ర ప్రభుత్వమేనని కోవింద్ కమిటీ తెలిపింది.

ఇవి 2-3 ఏండ్లు అధికారంలో ఉంటాయి

ఉత్తరప్రదేశ్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలు ఏ పార్టీకి స్పష్టమైన ఆధిక్యత ఇచ్చినప్పటికీ ఆ ప్రభుత్వాలు రెండు సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ కాలం మాత్రమే మనుగడలో ఉంటాయి. ఈ రాష్ట్రాల శాసనసభలకు 2027లో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇక పశ్చిమ బెంగాల్, తమిళనాడు, అస్సాం, కేరళ రాష్ట్రాలకు 2026 ఎన్నికలు జరుగుతాయి కాబట్టి ఆ ప్రభుత్వాలు మూడు, అంతకంటే తక్కువ సంవత్సరాలు అధికారంలో ఉంటాయి. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిషా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా ప్రభుత్వాలు మాత్రమే ఐదు సంవత్సరాలు అధికారంలో ఉంటాయి.



వీటి పదవీకాలం ఏడాదే

గత సంవత్సరం పది రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగాయి. వీటికి 2028లో మళ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. అయితే అప్పుడు ఏర్పడే ప్రభుత్వాలు ఒక సంవత్సరమో లేదా అంతకంటే తక్కువ సమయమో మాత్రమే అధికారంలో ఉంటాయి. హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్నాటక, తెలంగాణ, మిజోరం, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఈ పరిస్థితి ఉంటుంది.

కమిటీ ఏం చెప్పింది?

లోక్‌సభ పదవీకాలానికి సంబంధించిన ఆర్టికల్ 83, శాసనసభల పదవీకాలానికి సంబంధించిన ఆర్టికల్ 172ను సవరించాల్సి ఉంటుందని కోవింద్ కమిటీ సూచించింది. సవరణలకు ముందు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ అవుతుంది. సవరణలకు పార్లమెంట్ ఆమోదం లభించకపోతే నోటిఫికేషన్ చెల్లదు. ఒకవేళ జమిలి ఎన్నికలకు ముందే లోక్‌సభ కానీ, ఏదైనా రాష్ట్ర శాసనసభ కానీ రద్దయితే తాజాగా ఎన్నికలు జరపాలని కమిటీ సిఫార్సు చేసింది. అవి మధ్యంతర ఎన్నికలు అవుతాయి. మిగిలిన పదవీకాలానికి మాత్రమే కొత్త ప్రభుత్వాలు అధికారంలో ఉంటాయి.

ప్రతిఘటన తప్పదు

ప్రస్తుత లోక్‌సభ, రాజ్యసభలో అధికార, ప్రతిపక్ష కూటముల సంఖ్యా బలాన్ని బట్టి చూస్తే రాజ్యాంగ సవరణలకు ఆమోదం పొందే విషయంలో మోడీ ప్రభుత్వం గట్టి ప్రతిఘటననే ఎదుర్కోవాల్సి ఉంటుంది. జమిలి ఎన్నికలను ప్రతిపక్ష ఇండియా బ్లాక్ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. రాజ్యాంగ మార్పులు, ఫెడరలిజంపై వాటి ప్రభావంపై ఆందోళన వ్యక్తం చేస్తోంది.

రబీలో ఎరువులపై సబ్సిడీ

కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రబీ సీజన్ (2024 అక్టోబర్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు)లో ఫాస్ఫాటిక్ అండ్ పొటాసిక్ ఎరువులపై (పిఅండ్‌కె) రూ.24,475 కోట్ల సబ్సిడీని కేటాయించేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు. మధ్యప్రాచ్యం, రష్యా-ఉక్రెయిన్‌లో నెలకొన్న ఘర్షణతో రైతులు సవాళ్ల బారిన పడకుండా ఉండేందుకు సబ్సిడీని కేటాయిస్తూ నిర్ణయం తీసుకుందన్నారు.

పీఎం అన్నదాత ఆయ్ సంరక్షణ్ అభియాన్, పీఎం ఆశా పథకాలను కొనసాగించ డానికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదించిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ పథకాల కోసం 15వ ఫైనాన్స్ కమిషన్ నిర్ణయించిన మేరకు 2025-26 వరకు రూ.35వేలకోట్లు ఖర్చు చేయనున్నారు. రైతులకు లాభదాయకమైన ధరలను అందించడానికి, వినియోగదారులకు నిత్యావసర వస్తువుల ధరల అస్థిరతను నియంత్రించడానికి ఈ పథకాలు అమలు చేస్తున్నట్టు మంత్రి పేర్కొన్నారు.

యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ అండ్ ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (ఏవీజీసీ-ఎక్స్‌ఆర్) కోసం నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఎన్‌సీఓఈ) ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు.

బయోటెక్నాలజీలో అత్యాధునిక పరిశోధన, అభివృద్ధికి తోడ్పడేందుకు 'బయో-రైడ్' పథకానికి, డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ (డీబీటీ) రెండు పథకాల కొనసాగింపునకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. బయో మ్యానుఫ్యాక్చరింగ్ అండ్ బయో ఫౌండ్రీ అనే కొత్త భాగంతో 'బయోటెక్నాలజీ రీసెర్చ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (బయో-రైడ్)' అనే పథకాన్ని విలీనం చేయనున్నట్టు తెలిపారు. 2021-22 నుంచి 2025-26 వరకు 15వ ఆర్థిక సంఘం కాలంలో ఏకీకృత పథకం 'బయో-రైడ్' అమలుకు ప్రతిపాదిత వ్యయం రూ.9,197 కోట్లు అంచనా వేసిందన్నారు.

ప్రధాన మంత్రి జంజాతి ఉన్నత్ గ్రామ్ అభియాన్ కింద గిరిజన సంక్షేమానికి రూ.79,156 (కేంద్ర వాటా: రూ. 56,333 కోట్లు, రాష్ట్ర వాటా: రూ. 22,823 కోట్లు) కోట్ల పథకానికి ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. 2024-25 బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించిన విధంగా 5 కోట్ల మందికి పైగా గిరిజనులకు ప్రయోజనం చేకూర్చే 63,000 గ్రామాలకు ఇది వర్తిస్తుందన్నారు. ఇది 30 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 549 జిల్లాల్లోని అన్ని గిరిజన మెజారిటీ గ్రామాలలో విస్తరించి ఉన్న 2,740 బ్లాక్‌లను కవర్ చేస్తుందని అన్నారు.

చంద్రయాన్ మిషన్‌కు లైన్‌క్లియర్

చంద్రునిపై విజయవంతంగా దిగిన తరువాత భూమిపైకి తిరిగి రావడానికి సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి, ప్రదర్శించడానికి, చంద్రుని నమూనాలను సేకరించి వాటిని విశ్లేషించడానికి చంద్రయాన్-4 పేరుతో చంద్రయాన్ మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. చంద్రయాన్-4 మిషన్‌కు రూ.2,104.06 కోట్లు ఖర్చు చేయనుందని తెలిపారు. అలాగే వీనస్ ఆర్బిటర్ మిషన్ (వీఓఎం) అభివృద్ధికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఇది చంద్రుడు, అంగారక గ్రహాలను దాటి శుక్రుడిని అన్వేషించి, అధ్యయనం చేస్తుందని పేర్కొన్నారు. దీనికి మొత్తం నిధులు రూ.1,236 కోట్లు ఖర్చు చేయగా, అందులో రూ. 824.00 కోట్లు వ్యోమనౌక కోసం ఖర్చు చేయనున్నట్టు తెలిపారు.

నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికల్ (ఎన్‌జీఎల్‌వీ) అభివృద్ధికి కేంద్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఇది భారతీయ అంతరిక్ష్ స్టేషన్‌ను స్థాపించడం, ఇండియన్ క్రూడ్ ల్యాండింగ్ సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడం వంటివి చేస్తుందని అన్నారు. దీనికి రూ.8,240 కోట్లు ఖర్చు చేయనున్నట్టు తెలిపారు. మూడు అభివృద్ధి విమానాలు, అవసరమైన సౌకర్యాల ఏర్పాటు, ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ అండ్ లాంచ్ క్యాంపెయిన్ వంటివి ఇందులో భాగంగా ఉన్నాయన్నారు. గగన్‌యాన్ కార్యక్రమ పరిధిని విస్తరించడంతో భారతీయ అంతరిక్ష్ స్టేషన్ మొదటి యూనిట్ భవనానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. భారతీయ అంతరిక్ష్ స్టేషన్ (బిఎఎస్-1) మొదటి మాడ్యూల్ అభివృద్ధికి మంత్రివర్గం ఆమోదం ఇచ్చిందని, బీఎఎస్‌ని నిర్మించడానికి, నిర్వహించడానికి వివిధ సాంకేతికతలను ప్రదర్శించడానికి, ధ్రువీకరించడానికి మిషన్లను చేపట్టిందని తెలిపారు. ఇస్రో గగన్‌యాన్ ప్రోగ్రామ్‌లో నాలుగు మిషన్‌లను చేపడుతుందని, 2028 డిసెంబర్ నాటికి బీఎఎస్ మొదటి మాడ్యూల్, బీఎఎస్ కోసం వివిధ సాంకేతికతల ప్రదర్శన, ధ్రువీకరణకు నాలుగు మిషన్లను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఇప్పటికే ఆమోదించబడిన ప్రోగ్రామ్‌లో రూ.11,170 కోట్ల నుంచి సవరించిన పరిధితో గగన్‌యాన్ ప్రోగ్రామ్ కోసం మొత్తం నిధులు రూ.20,193 కోట్లకు పెంచినట్లు తెలిపారు.

సంపాదకీయం

ఇంకానా..!



'ఉన్నత చదువులు చదివినంత మాత్రానా డప్పు కొట్టడం మానేస్తారా..? డప్పు కొట్టకపోతే సర్కారిచ్చిన ఇనాం భూమిని తిరిగిచ్చేయండీ.. ఊర్లో చావు, పెండ్లిండ్లు, పండుగలాంటి శుభ, అశుభ కార్యమేదైనా సరే మీరు వచ్చి డప్పులు కొట్టాల్సిందే.. కాదంటే ఊరి నుంచి బహిష్కరిస్తం.. మీతో ఎవ్వరూ మాట్లడరు. ఎలాంటి సహాయం చేయరు. ఎవరైనా మాట్లాడితే వారికి ఇరవైఐదు చెప్పుదెబ్బలతో పాటు ఐదువేల రూపాయల జరిమానా తప్పదు' అంటూ ఊరంతా కలిసి తీర్మానించింది. తండ్రి బతికున్నంత కాలం ఊర్లో శుభమైనా, అశుభమైనా డప్పు కొట్టేవాడు. ఆయన తదనంతరం పెద్ద కొడుకు సైతం కొంత కాలం డప్పు కొట్టాడు. పట్టణంలో ఉద్యోగం చేసే అతనికి ఊర్లో డప్పు కొట్టాల్సి వస్తే సెలవు దొరకడం కష్టంగా మారింది. దీంతో అనేక ఇబ్బందులు పడ్డాడు. మొన్నటికి మొన్న ఊరి వాళ్ల ఒత్తిడితో ఇబ్బంది పడుతూ డప్పు కొట్టేందుకు మూడు రోజులు ఊర్లో ఉండటంతో ఉన్న కాస్త ఉద్యోగం ఊడి పోయిం ది. ఒక పక్క ఉద్యోగం వదిలొచ్చి ఊర్లో డప్పు కొట్టడం వీలుకాకపోవడం, మరో పక్క ఉన్నత చదువులు చదివి చావు, పండుగలు, పెండ్లిండ్లకు డప్పు కొట్టి చిన్నచూపునకు గురికావడం ఇష్టంలేని అన్న దమ్ములు కొంత కాలంగా డప్పు కొట్టేందుకు వెళ్లడం లేదు. ఈనెల మొదటి వారంలో ఊర్లో ఓ వ్యక్తి చని పోయాడు. అంత్యక్రియలకు డప్పుకొట్టేందుకు వీళ్లు వెళ్లలేదు. దాంతో ఊరికి కోపం వచ్చింది. పంచాయితీ పెట్టి వీరిని నిలదీశారు. ఊర్లో ఎలాంటి కార్యమైనా తప్పని సరిగా డప్పు కొట్టేందుకు మీరు రావాలని పెద్ద మనుషులు హుకుం జారీ చేశారు.

> దేశం ఆధునికతను సంతరించుకునే కొద్దీ అంతరించపోవాల్సిన కులం మన రాజకీయ వ్యవస్థ పుణ్యమా అని వెర్రితలలు వేస్తోంది. మర్రి ఊడల్లాగా వేళ్లూనుకుంటోంది. మానవ సంబంధాలను ప్రేమానురాగాలను దునుమాడుతున్నది. ఈ ఉదంతాలన్నిటినీ చూస్తుంటే నిజంగా మనం ఆధునిక ప్రపంచంలోనే ఉన్నామా..? లేక మధ్యయుగాల్లో ఉన్నామా అనే అనుమానం కలుగక మానదు. కుల దురహంకార హత్యలు, కుల బహిష్కరణలు వంటి ఈ ఆకృత్యాలకు బాధ్యత ఎవరిది? ఇలాంటి చర్యలకు పాల్పడే వ్యక్తులదే కాదు, ఈ వ్యవస్థది. నేటి ఆధునిక యుగంలో కూడా తమ స్వార్థ రాజకీయాల కోసం ఈ సనాతన భావజాలాన్ని పెంచి పోషిస్తున్న పాలకవర్గాలది. ప్రభుత్వాలది కూడాను.

'కులగోత్రాలు మలమూత్రాలు/ ఒకలాంటివే / అలాంటివి విసర్జిస్తేనే ఆరోగ్యం/ ఒకటి దేహానికి, మరొకటి దేశానికి' అంటాడో కవి. సాంకేతకంగా మానవుడు ఎంత అభివృద్ధి చెందుతున్నా.. ప్రత్యేకంగా మన దేశంలో కులమతాలు అడ్డు గోడల్లా నిలుస్తున్నాయి. 75 ఏండ్ల స్వాతంత్ర్య భారతంలో ఇప్పటికీ చాలా ఊర్లలో కుల బహిష్కరణ ఓ కట్టుబాటుగా సాగిపోతోంది. ఊరి కట్టుబాట్లు, కులపంచాయితీలు, వీడీసీ(గ్రామాభివృద్ధి కమిటీ) వ్యవస్థ గ్రామాలను ఉక్కిరిబిక్కిరి చేస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో చోటుచేసుకునే హింసాత్మక సంఘటనలు సరేసరి. బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం ఇదేనా? సాయుధ పోరాట మూలాలతో చైతన్యవంతమైన తెలంగాణ నేలపై ఇలాంటి వెలి ఘటనలు సమాజాన్ని కలవరపెడుతున్నాయి. ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగం చేసుకుంటున్న దళిత యువకులు ఉద్యోగాలు వదులుకోలేం అని చెప్పడమే పెద్ద నేరమైంది. పెద్ద మనుషులు, మాజీ ప్రజాప్రతినిధులు కుల ఆధిపత్య భావజాలాన్ని ప్రదర్శించారు. ఇది ఎక్కడో మారుమూల పల్లెలో కాదు హైదరాబాద్‌కు కూతవేటు దూరంలోని మనోహరాబాద్‌లో డప్పు కొట్టడం వీలు కాదని చెప్పినందుకు ఒక దళిత కుటుంబాన్ని సాంఘిక బహిష్కరణ చేశారు.

మన సమాజాన్ని పట్టి పీడిస్తున్న భయంకరమైన జబ్బు కులవ్యవస్థే. కుల ప్రభావం లేని రంగం లేదంటే అతిశయోక్తి కాదు. అందుకే దేశం వివిధ రంగాల్లో అభివృద్ధి చెందకపోవడానికి కుల వ్యవస్థే కారణమన్న సామాజిక శాస్త్రవేత్తల మాటలు అక్షర సత్యాలు. ఇప్పటికీ దాదాపు 30కోట్ల మంది అంటరానితనం, కులవివక్షతో అణచివేయబడుతున్నారంటే ఆ జాడ్యం దేశంలో ఎంతగా వేళ్ళూనుకుందో అర్థం చేసుకొవచ్చు. మనదేశంలో కులం కొందరికి వరమైతే...ఎందరికో శాపంగా మారుతోంది. కులాల చిచ్చుతో నిత్యం గాయపడుతున్న మన సమాజానికి శస్త్ర చికిత్స తక్షణ అవసరం. ' ప్రతి ఏటా వందల సంఖ్యలో యువకులు కులానికి బలైపోతున్నారు. దేశంలో కుల దురహంకార జాడ్యం ప్రమాదకర సమస్యగా మారిందని' స్వయంగా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఆందోళన వ్యక్తం చేశారంటే దేశంలో పరిస్థితి ఎలా ఉందో చెప్పడానికి ఇంతకంటే ఉదాహరణలు ఇంకేం కావాలి?

దేశం ఆధునికతను సంతరించుకునే కొద్దీ అంతరించ పోవాల్సిన కులం మన రాజకీయ వ్యవస్థ పుణ్యమా అని వెర్రితలలు వేస్తోంది. మర్రి ఊడల్లాగా వేళ్లూను కుంటోంది. మానవ సంబంధాలను ప్రేమానురాగాలను దునుమాడుతున్నది. ఈ ఉదంతాల న్నిటినీ చూస్తుంటే నిజంగా మనం ఆధునిక ప్రపంచంలోనే ఉన్నామా..? లేక మధ్యయుగాల్లో ఉన్నామా అనే అనుమానం కలుగక మానదు. కుల దురహంకార హత్యలు, కుల బహిష్కరణలు వంటి ఈ ఆకృత్యాలకు బాధ్యత ఎవరిది? ఇలాంటి చర్యలకు పాల్పడే వ్యక్తులదే కాదు, ఈ వ్యవస్థది. నేటి ఆధునిక యుగంలో కూడా తమ స్వార్థ రాజకీయాల కోసం ఈ సనాతన భావజాలాన్ని పెంచి పోషిస్తున్న పాలకవర్గాలది. ప్రభుత్వాలది కూడాను. నేడు మత దురహంకారం, కుల దురహంకారం మరింత పెచ్చరిల్లుతున్నాయి. భావితరాల భవిష్యత్తు మీద చావు గీతలు గీస్తున్నాయి. ఫలితంగా నేటికీ కుల రక్కసి కోరల్లో విలవిలలాడుతున్నది మాత్రం అమాయక ప్రజలే. అందుకే అంబేద్కర్ నాడే ' కులం పునాదుల మీద ఒక జాతిని కాని, నీతిని కాని నిర్మించలేం' అన్నారు. కుటుంబాలకు కుటుంబాలను ఊరి నుంచి వెలివేస్తున్న కులమెంత క్రూరమైనదో కదా..!

పశ్చిమ దేశాలలో ప్రజాస్వామ్యపు వికృత రూపం



ప్రభాత్ పట్నాయక్

రెండవ ప్రపంచ యుద్ధానంతర కాలంలో పశ్చిమ సంపన్న దేశాలలో కొనసాగుతున్న ప్రజాస్వామ్య వ్యవస్థ ఏనాడూ చూడనంత వికృత స్థాయికి ప్రస్తుతం దిగజారిపోయింది. ఓటర్ల అభీష్టానికి అనుగుణంగా ఉండే విధా నాలను అనుసరించడమే ప్రజాస్వామ్యం అని భావి స్తాం. అయితే, ప్రభుత్వాలు ఓటర్లను ముందుగా అడిగి వారి అభీష్టాలేమిటో తెలుసుకుని ఆ తర్వాత విధానాలను రూపొందించడం అనేది ఎక్కడా జరగదు. బూర్జువా ప్రజా స్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాలు పాలక వర్గాల ప్రయోజ నాలకు అనుగుణంగా విధానాలను రూపొంది స్తాయి. ఆ తర్వాత తమ ప్రచార యంత్రాంగం ద్వారా ఆ విధానాలు చాలా మంచివి అని ప్రజలను ఒప్పిస్తాయి. ఆ విధంగా తాము అనుసరించే విధానాలకు ప్రజానుకూలతను పొందడానికి ప్రయత్నిస్తాయి. అంటే, పాలక వర్గాలకు అను కూలంగా ఉండే విధానాలను అనుసరిస్తూనే వాటిని ప్రజలు అంగీకరించేలా ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేస్తాయి.

కాని ఇప్పుడు పాశ్చాత్య పెట్టుబడిదారీ దేశాల్లో జరుగుతున్నది వేరు. పాలకుల ప్రచారం ఎంతగా ఊదర గొట్టినా, అక్కడ ప్రజలు పాలక వర్గాలు అనుసరిస్తున్న విధానాలకు పూర్తి భిన్నంగా ఉండే విధానాలను కోరుతున్నారు. ఐనా, పాలకులు మాత్రం తమకు అనుకూలంగా ఉండే విధానాలను మాత్రమే అమలు చేస్తున్నారు. అనేక రకాల రాజకీయ పార్టీలను తమ విధానాలకు అనుకూలంగా ఉండేట్టు చేసి మెజారిటీ ప్రజానీకం వ్యతిరేకిస్తున్నా పట్టించు కోకుండా తమ విధానాలనే అమలు చేస్తున్నారు. ఆ విధంగా, ప్రస్తుత పరిస్థితిలో అక్కడ రెండు లక్షణాలు మనకు గోచరిస్తున్నాయి. మొదటిది: అత్యధిక రాజకీయ పార్టీలలో విధానాల పట్ల ఒక విశాల ఐక్యత. రెండవది: ఈ పార్టీలన్నీ ఆమోదించే విధానాలకి, ప్రజానీకం కోరుకుంటున్నదానికి ఏ మాత్రమూ పొంతన లేకపోవడం. బూర్జువా ప్రజా స్వామ్యంలో గతంలో ఎన్నడూ ఇటువంటి పరిస్థితి ఏర్పడలేదు. పోనీ ఆ విధానాలేమైనా చిన్న చిన్న అంశాలకో, అం తగా ప్రాధాన్యత లేని అంశాలకో సంబంధించినవేమో అని అనుకుందామంటే అదీ కాదు. అత్యంత ముఖ్యమైన యుద్ధం, శాంతి వంటి అంశాలకు సంబంధించినవి.

అమెరికానే తీసుకోండి. అక్కడ ప్రజల్లో మెజారిటీ ఇజ్రాయిల్ పాలస్తీనాపై యుద్ధం పేరుతో సాగిస్తున్న మానవ హననాన్ని తీవ్రంగా ఏవగించుకుంటున్నారని అన్ని ప్రజాభిప్రాయ సర్వేలూ వెల్లడిస్తున్నాయి. ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరాను వెంటనే నిలుపుచేసి, అమెరికా ఆ యుద్ధాన్ని కొనసాగనివ్వకుండా చర్యలు తీసుకోవాలని మెజా రిటీ అమెరికన్లు బలంగా కోరుతున్నారు. కాని అమెరికన్ ప్రభుత్వం మాత్రం ఇందుకు పూర్తి వ్యతిరేక దిశలో నడు స్తోంది. ఈ యుద్ధం మొత్తం గల్ఫ్ దేశాలన్నింటికీ విస్తరించే ప్రమాదం దాపురిస్తున్నా పట్టించుకోకుండా దాన్ని మరింత ఎగదోస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం విషయంలో కూడా అమెరికన్ ప్రజల అభిప్రాయం యుద్ధం కొనసాగడానికి అను కూలంగా లేదు. ఆ యుద్ధాన్ని నిలుపుచేసి, సంప్రదింపుల ద్వారా శాంతి నెలకొల్పేందుకు పూనుకోవాలని వారు కోరుతున్నారు. కాని అటువంటి శాంతియుత ఒప్పందం కుదిరేందుకు ఉన్న అన్ని అవకాశాలనూ అమెరికన్ ప్రభుత్వం, (బ్రిటన్‌తో జట్టు కట్టి) చెడగొట్టింది. రష్యాకు, ఉక్రెయిన్‌కు నడుమ గతంలో మిన్స్క్‌లో కుదిరిన ఒప్పందాలేవీ తమకు ఆమోదయోగ్యం కాదని అప్పటి బ్రిటిష్ ప్రధాని బోరిస్ జాన్సన్ ద్వారా ఉక్రెయిన్‌కు సందేశం పంపి యుద్ధం మొదలవడానికి దారి తీసింది అమెరికాయే. ఇప్పుడు కూడా పుతిన్ శాంతి స్థాపనకు దోహదం చేసే కొన్ని ప్రతిపాదనలు చేసినప్పుడు వాటిని తోసిరాజని, కుర్స్క్ ప్రాంతం మీద దాడికి పూనుకునేలా ఉక్రెయిన్‌ను ఎగదోసి శాంతి స్థాపనకు గల అవకాశాలను చెడగొట్టింది అమెరికాయే.

ఇక్కడ మనం గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఒకటుంది. అమెరికాలోని మెజారిటీ ప్రజలు శాంతిని కోరుతున్నా, ఉక్రెయిన్ పాల్పడుతున్న దుందుడుకు చర్యలు అణుయుద్ధం జరిగే దిశగా పరిస్థితులను దిగజార్చుతు న్నాయని ఆందోళన చెందుతున్నా, అమెరికాలోని ప్రధాన రాజకీయ పార్టీలు రెండూ, అటు రిపబ్లికన్లు, ఇటు డెమా క్రాట్లు నెతాన్యాహుకు, జెలెన్‌స్కీకి ఆయుధాలను సరఫరా చేసే విషయంలో ఏకాభిప్రాయంతోటే ఉన్నాయి.

ఈ విధంగా మెజారిటీ ప్రజలు కోరుతున్నదానికి (వారిని పాలకులు ఎంతగా ప్రచారార్భాటంతో ముంచెత్తినప్పటికీ), పూర్తి భిన్నంగా అక్కడ పాలక పార్టీల ఆచరణ ఉండడం మనకి అన్ని పశ్చిమ సంపన్న దేశాలలోనూ కనిపి స్తుంది. కాని తక్కిన దేశాలలో కన్నా ఈ తేడా మనకు జర్మనీలో కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. తక్కిన ఏ పశ్చిమ సంపన్న దేశాన్నీ ఇబ్బంది పెట్టనంత ఎక్కువగా ఉక్రెయిన్ యుద్ధం జర్మనీని ఇబ్బందులలో పడేసింది. తన ఇంధన అవసరాలకు పూర్తిగా రష్యా నుండి సరఫరా అయే సహజ వాయువు మీద జర్మనీ ఆధారపడి వుంది. యుద్ధాన్ని కారణంగా చూపి రష్యా మీద విధించిన ఆంక్షల ఫలితంగా ఆ సహజ వాయువుకు జర్మనీలో కొరత ఏర్పడింది. దానికి బదులుగా అమెరికా నుండి దిగుమతి చేసుకుంటున్న సహజ వాయువు బాగా ఖరీదు ఎక్కువ కావడంతో జర్మనీలో ఇంధన ధరలు విపరీతంగా పెరిగిపోయి అక్కడి కార్మికుల బతుకులను దెబ్బ తీస్తున్నాయి. అందుచేత తక్షణమే ఉక్రెయిన్- రష్యా నడుమ సాగుతున్న యుద్ధాన్ని నిలుపుచేయాలని ఆ కార్మికులు బలంగా కోరుతున్నారు. కాని, ఇటు జర్మనీలో అధికారంలో ఉన్న కూటమి (ఇందులో సోషల్ డెమాక్రాట్లు, ఫ్రీ డెమాక్రాట్లు, గ్రీన్స్ పార్టీ ఉన్నాయి) గాని, అటు ప్రతి పక్షంలో ఉన్న కూటమి (ఇందులో క్రిస్టియన్ డెమాక్రాట్లు, క్రిస్టియన్ సోషలిస్టులు ఉన్నారు) గాని శాంతియుత పరిష్కారం సాధించే విషయంలో ఏ పాటి శ్రద్ధనూ కనపరచడం లేదు. పైగా రష్యన్ సైన్యాలు జర్మనీ మీదకు మోహ రించి వున్నాయని, ఎప్పుడైనా వచ్చి మీద పడవచ్చునని జర్మన్ ప్రజల్లో భయాందోళనలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. నిజానికి రష్యా సరిహద్దుల మీద లిధువానియా దగ్గర జర్మనీ సైన్యాలే మోహరించి వున్నాయి!

ఎలాగైనా యుద్ధానికి ముగింపు పలకాలన్న ఆతృతతో ఉన్న జర్మన్ కార్మికులు ఇప్పుడు నయా ఫాసిస్టు పార్టీ అయిన ఎఎఫ్‌డికి అనుకూలంగా మారుతున్నారు. ఆ పార్టీ తాను యుద్ధానికి వ్యతిరేకమని ప్రస్తుతానికి అంటోంది. కాని ఒకసారి అధికారానికి గనుక సమీపంగా వస్తే అది తన హామీలను గాలికొదిలేస్తుందని అందరికీ తెలుసు. ఆ పార్టీతోబాటు జర్మన్ కార్మికులు సహ్రా వేజెన్‌నెక్ట్ నాయకత్వంలోని నయా లెఫ్ట్ పార్టీ వైపు కూడా మొగ్గుచూపుతున్నారు. ఈ పార్టీ తన మాతృ సంస్థ డై లింక్ అనే లెఫ్ట్ పార్టీ నుండి చీలిపోయింది. యుద్ధం విషయంలో తలెత్తిన భేదాభిప్రాయం కారణంగానే ఆ చీలిక ఏర్పడింది.

గాజాలో కొనసాగుతున్న మారణకాండ విషయంలో కూడా జర్మనీలో ఇదే పరిస్థితి ఉంది. ప్రజానీకం అందరూ ఇజ్రాయిల్ దురాగతాన్ని వ్యతిరేకిస్తుంటే, జర్మన్ ప్రభుత్వం మాత్రం ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా జరిగే ప్రదర్శ నలను, సభలను నిషేధించింది. అటువంటి కార్యకలాపాలు యూదు వ్యతిరేకతను వ్యక్తం చేస్తాయనే సాకుతో ఆ నిషేధాలను అమలు చేస్తోంది. యానిస్ వరూఫకిస్ వంటి ప్రముఖ అంతర్జాతీయ మేధావులు వక్తలుగా హాజరవు తున్న ఒక సదస్సును జర్మన్ ప్రభుత్వం భగ్నం చేసింది. ఇజ్రాయిల్ దురాగతాలను ఖండించే కార్యక్రమాలను అడ్డుకోడానికి "యూదు



> ఇజ్రాయిల్ దురాగతాలను ఖండించే కార్యక్రమాలను అడ్డుకోడానికి "యూదు వ్యతిరేకత" అనే సాకును చూపించడం ఇప్పుడు అన్ని పశ్చిమ సంపన్న దేశాలకూ మామూలై పోయింది. బ్రిటన్‌లో ఒకప్పుడు లేబర్ పార్టీ నాయకుడుగా ఉన్న జెరెమీ కోర్బిన్‌ను ఆ పార్టీనుండి బయటకు వెళ్ళగొట్ట డానికి కూడా అతగాడు "యూదు వ్యతిరేకత"ను రెచ్చగొడుతున్నాడనే సాకునే చూపించారు. నిజానికి అతడు బాధిత పాలస్తీనా ప్రజానీకానికి అండగా నిలబడ్డాడు. అమెరికాలో వివిధ యూనివర్సిటీల క్యాంపస్‌లలో ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా విస్తృతంగా చెలరేగుతున్న నిరసనలను అణచివేయడానికి కూడా ఈ "యూదు వ్యతిరేకత"నే సాకుగా చూపిస్తున్నారు.

వ్యతిరేకత" అనే సాకును చూపించడం ఇప్పుడు అన్ని పశ్చిమ సంపన్న దేశాలకూ మామూలై పోయింది. బ్రిటన్‌లో ఒకప్పుడు లేబర్ పార్టీ నాయకుడుగా ఉన్న జెరెమీ కోర్బిన్‌ను ఆ పార్టీనుండి బయటకు వెళ్ళగొట్ట డానికి కూడా అతగాడు "యూదు వ్యతిరేకత"ను రెచ్చగొడుతున్నాడనే సాకునే చూపించారు. నిజానికి అతడు బాధిత పాలస్తీనా ప్రజానీకానికి అండగా నిలబడ్డాడు. అమెరికాలో వివిధ యూనివర్సిటీల క్యాంపస్‌లలో ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా విస్తృతంగా చెలరేగుతున్న నిరసనలను అణచివేయడానికి కూడా ఈ "యూదు వ్యతిరేకత"నే సాకుగా చూపిస్తున్నారు.

ఈ విధంగా ప్రజాభిప్రాయాన్ని తుంగలో తొక్కి వ్యవహరించడం అనేది తేలికగా జరగాలంటే యుద్ధం, శాంతి వంటి ప్రధాన సమస్యలకు రాజకీయ చర్చలలో చోటు లేకుండా చేయడం ఒక మార్గంగా పాలక పార్టీలు ఎంచుకున్నాయి. త్వరలో అమెరికాలో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరగబోతున్నాయి. ఇటు కమలాహారిస్, అటు డొనాల్డ్ ట్రంప్, ఇద్దరూ ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరాకు అనుకూలమే. అందుచేత అధ్యక్ష ఎన్నికల సందర్భంగా జరిగే చర్చల్లో గాని, ప్రచారంలో గాని యుద్ధం, శాంతి వంటి ప్రధానమైన అంశం అసలు ఎక్కడా కనిపించదు. వారిద్దరికీ అంగీకారం కుదరని ఇతర, అప్రధాన అంశాల మీద చర్చ, వాదప్రతివాదాలు నడుస్తాయి కాని ప్రజలం దరినీ కలవర పరుస్తున్న ముఖ్యమైన సమస్య మాత్రం ఎక్కడా కనిపించదు.

ఇజ్రాయిల్ దూకుడుకు అమెరికన్ రాజకీయ పార్టీల నుండి ఇంత మద్దతు లభించడానికి ఒక కారణం ఆ పార్టీలకు ఇజ్రాయిల్-అనుకూల దాతల నుండి ఉదారంగా విరాళాలు లభించడమే. ఆగస్టు 21న డెల్ఫీ ఇనీషియేటివ్ అనే పత్రిక వెల్లడించిన ప్రకారం, ఇటీవల బ్రిటన్‌లో జరిగిన ఎన్నికలలో గెలిచి అధికారం చేపట్టిన కీర్ స్టార్మర్ ప్రభుత్వంలోని సగం మందికి పైగా మంత్రులకు ఇజ్రాయిల్-అనుకూల దాతల నుండి భారీగా విరాళాలు ముట్టాయి. ఆ సహాయంతోటే వారు అధికారంలోకి రాగలిగారు. అదే పత్రిక, అదే రోజున వెల్లడించిన మరొక అంశం ఏమంటే బ్రిటిష్ పార్లమెంట్‌లో ఉన్న కన్సర్వేటివ్ పార్టీ (ప్రతిపక్షం)లోని ఎంపీలలో మూడో వంతుకు ఇజ్రాయిల్-అనుకూల దాతల నుండి విరాళాలు అందాయి. అంటే ఇజ్రాయిల్-అనుకూల దాతల నుండి ఇటు పాలక పక్షానికి, అటు ప్రతి పక్షానికి కూడా విరాళాలు అందుతున్నాయి! అందుచేతనే ఇరుపక్షాలూ ఇజ్రాయిల్‌ను సమర్థిస్తున్నాయి.

ఇంకొక పక్క పాలస్తీనాను సమర్థించేవారి గతి ఏమౌతుందో తెలియడానికి రెండు ఉదాహరణలు ఉన్నాయి. అమెరికన్ పార్లమెంటులో (అమెరికన్ కాంగ్రెస్) సభ్యులుగా ఉన్న జమాల్ బౌమన్, కోరీ బుష్ అనే ఇద్దరు నల్లజాతి ప్రతినిధులు పాలస్తీనాకు అనుకూలంగా వైఖరి అవలంబించి ఇజ్రాయిల్ దురాగతాలను తీవ్రంగా విమర్శించారు. ఇద్దరూ అభ్యుదయవాదులే. ఇజ్రాయిల్‌కు అనుకూలంగా వ్యవహరించే ఒక సంస్థ ఎ.ఐ.పి.ఎ.సి (అమెరికన్- ఇజ్రా యిల్ పబ్లిక్ అఫైర్స్ కమిటీ) జోక్యం చేసుకుని కోట్ల డాలర్లను కుమ్మరించి వారిద్దరినీ ఎన్నికలలో ఓడించేందుకు ప్రయత్నించింది. బౌమన్‌ని ఓడించడం కోసం ఒక కోటి డెబ్బై లక్షల డాలర్లు, కోరీ బుష్‌కు వ్యతిరేకంగా ఇచ్చిన ప్రకట నలకు 90 లక్షల డాలర్లు ఈ సంస్థ ఖర్చు చేసినట్టు ఆగస్టు 31న డెల్ఫీ ఇనీషియేటివ్ పత్రిక బైటపెట్టింది. ఐతే కోరీ బుష్‌కు వ్యతిరేకంగా ఇచ్చిన ప్రకటనలలో గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న దురాగతాల గురించి నేరుగా ప్రస్తావించ లేదు. దాంతో వారి ప్రయత్నం ఫలించలేదు. ఈ వివరాలన్నీ చూస్తే పశ్చిమ సంపన్న దేశాల ప్రభుత్వాలు, ప్రధాన రాజకీయ పార్టీలు ప్రజాభిమతానికి వ్యతిరేకంగా యుద్ధం, శాంతి వంటి ప్రధాన అంశాలమీద సైతం వ్యవహరించ గలుగుతున్నాయి అన్నది స్పష్టమవుతోంది. దాని వెనుక కొన్ని లాబీల, స్వప్రయోజనపరుల భారీ విరాళాలు ఉన్నాయి.

గతంలో పాలక వర్గాలు ప్రచారం ద్వారా ప్రజల్లో తలెత్తే ప్రతికూలతను తారుమారు చేసే ఎత్తుగడలను అనుసరించాయి. కాని, ఇప్పుడు ఆ మాదిరి ప్రచారం ప్రజాభిప్రాయాన్ని మార్చలేక పోతున్నది. కాని రాజకీయ వ్యవస్థ లను ధనబలంతో తనకు అనుకూలంగా మార్చుకోగలుగుతున్నది. ఇది ప్రజాస్వామ్యాన్ని నీరుగార్చే ప్రక్రియలో ఒక కొత్త దశ.రాజకీయ వ్యవస్థలు నైతికంగా పతనమౌతున్న ధోరణి ఈ దశలో కనిపిస్తున్నది. ఇటువంటి నైతిక పతనం ఫాసిజం బలపడడానికి దోహదపడుతుంది. ప్రస్తుతం పశ్చిమ సంపన్న దేశాలలో ఫాసిజం వాస్తవంగా అధికారంలోకి రాకపోయినప్పటికీ, ఆ దేశాలలో ఇప్పటికే ప్రజల అధికారాలను గతంలో ఎన్నడూ లేనంత తీవ్రంగా హరించడం జరుగుతోంది.

(స్వేచ్ఛానుసరణ)

> గతంలో పాలక వర్గాలు ప్రచారం ద్వారా ప్రజల్లో తలెత్తే ప్రతికూలతను తారుమారు చేసే ఎత్తుగడలను అనుసరించాయి. కాని, ఇప్పుడు ఆ మాదిరి ప్రచారం ప్రజాభిప్రాయాన్ని మార్చలేక పోతున్నది. కాని రాజకీయ వ్యవస్థ లను ధనబలంతో తనకు అనుకూలంగా మార్చుకోగలుగుతున్నది. ఇది ప్రజాస్వామ్యాన్ని నీరుగార్చే ప్రక్రియలో ఒక కొత్త దశ.రాజకీయ వ్యవస్థలు నైతికంగా పతనమౌతున్న ధోరణి ఈ దశలో కనిపిస్తున్నది. ఇటువంటి నైతిక పతనం ఫాసిజం బలపడడానికి దోహదపడుతుంది. ప్రస్తుతం పశ్చిమ సంపన్న దేశాలలో ఫాసిజం వాస్తవంగా అధికారంలోకి రాకపోయినప్పటికీ, ఆ దేశాలలో ఇప్పటికే ప్రజల అధికారాలను గతంలో ఎన్నడూ లేనంత తీవ్రంగా హరించడం జరుగుతోంది.

భూగర్భ జలాలు తరిగితే!?

ప్రకృతి ద్వారా ఏర్పడిన సహజ వనరుల తోనే ప్రాణికోటి మనుగడ సుసాధ్యమన్న విషయం తెలియనిది కాదు. గాలి, నేల, నీరు ఈ మూడు అత్యుత్తమ వనరులగా కొలిచే సంస్కృతి మనది. కానీ నేటి ఆధునిక కాలంలో నీరు ప్రాణాధారమయ్యింది. ఎక్కడ చూసినా నీటి సమస్య ప్రజల్ని వెంటాడుతున్నది. నానాటికీ తరిగిపోతున్న ఉపరితల జలరాశు లను కళ్లారా చూస్తున్న మనిషి ముందు జాగ్రత్తలు తీసుకోవడం లేదు. పారిశుద్ధ్య, పరిశ్రమలు, వ్యవసాయం, పర్యావరణ వ్యవస్థలు, వాతావరణ మార్పులకు భూగర్భ, ఉపరితల జలాలు ఆధారమనే విషయం గుర్తించకపోతే భవిష్యత్‌లో ప్రమాదాలు ఎదుర్కోక తప్పదు. భూగర్భ జలనిధులు తరిగిన కొద్దీ నీటి కొరత పెరిగి, నీటి నాణ్యత తగ్గుతుంది. 2023-24లో నిర్వహించిన



"యూయన్ వాటర్ కాన్ఫరెన్స్" నేపథ్యంలో భూగర్భ జల అంశానికి మరోసారి ప్రాధాన్యత సంతరించుకున్నది. ప్రజల్లో అవగాహన పెరిగేందుకు18 సెప్టెంబర్ "వరల్డ్ వాటర్ మానిటరింగ్ డే"గా కూడా నిర్వహించింది. ప్రపంచ దేశాల్లో ప్రధానంగా భూగర్భ జలాల మీద ఆధారపడిన దేశం మనది. 2017లో 248.69 బిలియన్ క్యూబిక్ మీటర్స్ నీరు అందుబాటులో ఉండగా, ఇండియా భూగర్భ నీటినిధుల్లో 89 శాతం వ్యవసాయ రంగానికి, తొమ్మిది శాతం గృహ అవసరాలకు, రెండు శాతం పారిశ్రామిక అవసరాలకు వినియోగిస్తున్నది. నీటి నిల్వల్లో సాగరాలు, సరస్సులు, చెరువులు, ఆనకట్టలు, భూగర్భ జలాలు, ఉపరితల జలాలు, మంచుకొండలు, గ్లేసియర్లు లాంటివి ప్రముఖంగా వస్తాయి.ఉపరితల జల నిధులు, భూగర్భ జల సంపదలతోనే సకల జీవరాశులు జీవిస్తాయి. భూఉపరితల జలాలతో పాటు భూగర్భ జలవనరులను కాపాడుకోవడానికి వేర్వేరు మార్గాలను అనుసరించాల్సి ఉంటుంది. ఈ జలనిధులు పెరిగితేనే భూగర్భ జలాలు సమృద్ధిగా పెరిగి, వ్యవసాయ బావుల్లో నీళ్ల చేరి పంటలు సస్యశ్యామలమవుతాయి.

'సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్' అంచనాల ప్రకారం వార్షికంగా అందుబాటులో ఉండే భూగర్భ జలాల్లో డెబ్బయి శాతం వరకు మాత్రమే వాడుకోవచ్చని నిర్ణయించింది. ఇండియా 2004లో 58 శాతం, 2017లో 63 శాతం వరకు భూగర్భ జలాలను వినియోగించడం గమనించింది. దేశంలోని పంజాబ్, రాజస్థాన్, హర్యానా, ఢిల్లీ, చండీఘర్, హిమాచల్, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాలు దాదాపు డెబ్బయిశాతం వరకు వాడు కోవడం జరిగింది. భారతంలోని 22 రాష్ట్రాలు/యూటీల్లోని 534 జిల్లాల్లోని 202 జిల్లాలు దాదాపు 71 నుంచి 385 శాతం వరకు విని యోగించుకోవడం మరింత భయానికి కారణమవుతున్నది. 2030 నాటికి దేశంలోని అన్ని జిల్లాలు డెబ్బయి శాతం వరకు మాత్రమే వాడుకునేలా చర్యలు తీసుకోవడం ప్రారంభమైంది. భూగర్భ జలాలను అధికంగా తోడినపుడు జలంలో ప్రమాదకర ఫ్లోరైడ్, ఐరన్, లవణ ధర్మం, నైట్రేట్స్, ఆర్సెనిక్ పరిమాణాలు పెరిగి ప్రజారోగ్యం సంక్షోభంలో పడవచ్చని నిపుణుల హెచ్చరిక. 2006లోనే 109 జిల్లాలో నైట్రేట్ సమస్యలను ఎదుర్కోగా నేడు 335 జిల్లాల నీటి నాణ్యతలు ప్రమాదపు అంచున నిలబడినట్టు రిపోర్టు ద్వారా వెల్లడయింది.

ప్రస్తుత 'సెంట్రల్ వాటర్ కమిషన్'తో పాటు 'సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు'లను ఏకం చేస్తూ భూగర్భ, ఉపరితల జలాల నియంత్రణకు నడుం బిగించాలని 2016లోనే 'మిహిర్ షా కమిటీ' సిఫార్సు చేయడం కూడా గుర్తు చేసుకోవాలి. స్థానిక వనరులను దృష్టిలో ఉంచుకొని వర్షం నీరు, ఉపరితల జలం, నేలలో నీరు (సాయిల్ వాటర్), భూగర్భ జల లభ్యతలను పరిగణనలోకి తీసుకొని అవసర ప్రణాళికలు రూపొందించాలి. భూగర్భ జలాలతో ఉపరితల జలాలను అనుసంధానం చేయడానికి ప్రాంతాల వారీగా చొరవ తీసుకోవాలి. ఉపరితల, భూగర్భ జలాల లభ్యతల ఆధారంగానే వ్యవసాయ పంటల ను, పంటల సాంద్రతలను నిర్ణయించు కోవాలి. భూగర్భ జలాలతో నీటి ఎద్దడి, శుష్క భూములు, పాక్షిక శుష్క ప్రాంతాల అవసరాలు తీరడానికి ప్రభుత్వాలు చట్టాలకు మరింత పదును పెట్టాలి. భూగర్భ జలాల లభ్యతతో సామాజిక-పర్యావరణ సవాళ్లు ముడిపడి ఉన్నాయి. జలంతో జీవనం, జీవనంతోనే ఆరోగ్యం సిద్ధిస్తాయనేది తెలుసుకోవాలి. భూగర్భ, ఉపరితల జల వనరులను అమూల్య జాతి సంపదగా గుర్తించి కాపాడుకోవాలి.

- డా: బుర్ర మధుసూదన్ రెడ్డి,
9949700037

మణిపూర్ బాధ్యతలకు కేంద్రం తిలోదకాలు



PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

మణిపూర్‌లో జాతి ఘర్షణలు ప్రజ్వరిల్లి ఇప్పటికి పదహారు నెలలు గడచిపోయాయి. వీటిలో 250 మందికి పైగా మరణించగా మరి ఎంతోమంది హింసాకాండలో గాయపడ్డారు. 60వేల మంది ప్రజలు నివాసాలు కోల్పోయి శరణార్థులుగా బతుకుతున్నారు. కేంద్ర ప్రభుత్వం, బిజెపి రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘర్షణకు దారి తీసిన మౌలిక సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైనాయి. పరిస్థితి మరింత దిగజారి జాతి విభజన మరింత తీవ్రం కావడానికి దారి తీశాయి. కేవలం కుకీ ప్రాబల్యం గల కొండ ప్రాంతాలకూ, మెయితీలు ప్రధానంగా ఉన్న లోయ ప్రాంతానికి మధ్య ఒక రక్షిత ప్రాంతాన్ని ఏర్పాటు చేయడానికే 60వేల మంది కేంద్ర పోలీసు బలగాలు పనికి వస్తున్నాయి. గత 15 రోజుల్లో పరిస్థితి గణనీయంగా దిగజారింది. పశ్చిమ జిల్లాలో మెయితీలు ప్రధానంగా వుండే ప్రాంతం కొత్రక్‌లో సెప్టెంబర్ ఒకటవ తేదీన ఇద్దరు వ్యక్తులు చంపివేయబడగా డ్రోన్ దాడిలో తొమ్మిది మంది గాయపడ్డారు. ఈ దాడి వెనుక కొందరు కుకీ తీవ్రవాదులు ఉన్నారని సందేహాలు న్నాయి. అలాగే మరో ప్రాంతంలో ఒక రాకెట్ దాడి కూడా జరిగింది. సెప్టెంబర్ ఆరున జిరిబాం జిల్లాలో ముగ్గురు సాయుధ తీవ్రవాదులతో సహా ఐదుగురు చంపబడ్డారు. రెండు రోజుల తర్వాత పశ్చిమ ఇంపాల్ జిల్లాలోని మెయితీ ప్రాంతం దాటి మధ్యంతర ప్రదేశంలోకి ప్రవేశించినందుకు కుకీ మూలాలు గల ఒక మాజీ సైనిక ఉద్యోగిని కొట్టి చంపారు.

అసలు సమస్య

వాస్తవం ఏమంటే ఒకరికి సంబంధించిన ప్రాంతంలోకి మరొకరు అడుగు పెట్టే పరిస్థితే లేదు. తాజాగా ఈ హింసా ప్రజ్వలన తర్వాత ఇంపాల్ తదితర జిల్లాల్లో తీవ్ర స్థాయిలో విద్యార్థుల నిరసనలకు కారణమైంది. భద్రత సలహాదారును, డిజిపి ని తొలగించాలని విద్యార్థులు కోరుతున్నారు. కుకీ తీవ్రవాదులతో ఆపరేషన్ నిలుపుదల ఒప్పందాన్ని (ఎజఒ) రద్దు చేయాలనే ఉమ్మడి కమాండ్ కంట్రోల్‌ను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని వారు కోరుతున్నారు. పోలీసులతో ఘర్షణలు ఇంపాల్ తూర్పు పశ్చిమ జిల్లాలలో కర్ఫ్యూ విధించడానికి దారితీశాయి. ఇంటర్నెట్, మొబైల్ డేటా కూడా నిలిపివేయ బడ్డాయి. ఇరుపక్షాలతో సంప్రదింపులు, చర్చలు జరిపి రాజకీయ సమస్యను పరిష్కరిం చడంలో వైఫల్యంతో శాంతిభద్రతల పరిరక్షణకు, అలాగే చీలికల మధ్య శాంతిని కాపాడటానికి భద్రత బలగాలపై అతిగా ఆధారపడక తప్పని పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల కేంద్ర పోలీస్ బలగాలు ప్రత్యేకించి అస్సాం రైఫిల్స్ ఒక అనివార్యమైన స్థానంలోకి వచ్చాయి. మెయితీ రాజకీయ పక్షాలు అస్సాం రైఫిల్స్‌ను, ఇతర కేంద్ర బలగాలను ఉపసంహరించాలని కోరుతున్నాయి. కుకి తీవ్రవాదులు డ్రోన్లను, రాకెట్లను ప్రయోగించటం వల్ల బయటి శక్తులు చొరబడుతున్నాయనే ఆందోళన మరింత పెరిగింది. ఇది జాతీయ భద్రతకు ముప్పు అవుతుంది.

ముఖ్యమంత్రి పాక్షిక వైఖరి

కుకీ మిలిటెంట్ గ్రూపులతో ఆపరేషన్ల నిలుపుదల ఒప్పందం రద్దు చేయాలనే డిమాండ్ ముఖ్యమంత్రి ఎన్.బిరేన్ సింగ్ నుంచి కూడా రావడం వల్ల కొండ ప్రాంతాల్లో మరోసారి తిరుగుబాటు కార్యక్రమాలు మొదలవవచ్చు.. తిరుగుబాటును అణచివేయటానికి సైన్యాన్ని మొహరించే పరిస్థితీ రావచ్చు. మెయితీ తెగ వారికి గిరిజన ఎస్టీ ప్రతిపత్తి కల్పించాలనే కోర్కెతో మొదలైన ఆందోళన, దానికి కుకీ-జో తెగల వారి నుంచి వచ్చిన ప్రతికూల స్పందన, ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ పాక్షిక పాత్ర వహించడం వల్ల మరింత తీవ్రతరమైంది. ఆయన కొన్ని మెయితీ తీవ్రవాద సంస్థల పట్ల సానుకూల సహాయ పాత్ర వహిస్తున్నారు. ఇటీవలనే బయిటకు వచ్చిన ఒక ఆడియో ఫైల్‌ను అల్లర్లపై దర్యాప్తు జరుపుతున్న విచారణ కమిషన్‌కు సమర్పించారు. ముఖ్యమంత్రి తన అధికార నివాసం నుంచి మాట్లాడుతున్నట్టు పోలీసు ఆయుధాగారం నుంచి వేలాది ఆయుధాలు కొల్లగొట్టిన వారి పట్ల ఆయన అనుకూలంగా ఉన్నట్లు ఆ వ్యాఖ్యలు సూచిస్తున్నాయి. బిరేన్ సింగ్ ముఖ్యమంత్రిగా నిష్పాక్షిక వైఖరి అనుసరించకపోవటమే సమస్యకు మూల కారణం.

కేంద్రం, బీజేపీ బాధ్యతా రాహిత్యం

మోడీ ప్రభుత్వం, బీజేపీ కేంద్ర నాయకత్వం.. ముఖ్యమంత్రి పాక్షిక పాత్ర పూర్తిగా తెలిసి కూడా అతన్నే పదవిలో కొనసాగిస్తున్నారు. రాజకీయ స్థాయిలో చూస్తే బీజేపీ-ఆరెస్సెస్‌లు మెయితీ తీవ్రవాద జాతిదురభి మానానికి మరింత ఆజ్యం పోయడానికే పాల్పడుతున్నాయి. ఈ తీవ్రవాద సంస్థ వ్యవస్థాపకుడైన టెంగోల్ ఎల్ సనజోబాను రాజ్యసభ సభ్యుడిని చేయటమే ఇందుకు నిదర్శనం. ఈ సుదీర్ఘమైన ప్రతిష్టం భన అన్ని తరగతుల వారిలోనూ తీవ్రవాదాన్ని మరింత బలోపేతం చేయడానికి కారణమైంది. ప్రధాని నరేంద్ర మోడీ గత పదహారు నెలల్లో ఒక్కసారి కూడా మణిపూర్ సందర్శించలేదంటే మణిపూర్ పట్ల కేంద్ర బాధ్యతను విస్మరించటం ద్వారా మరింత పచ్చిగా కనిపిస్తోంది. కేంద్ర ప్రభుత్వం నేరుగా రంగంలోకి దిగాలి. ప్రధాన జాతుల గ్రూపులతో రాజకీయ సంప్రదింపుల ప్రక్రియ ప్రారంభించటం జరగాలి. శాంతియుత సాధారణ పరిస్థితులను సృష్టించే వాతావరణం కావాలి. అన్ని జాతుల, పౌరుల హక్కులు రక్షించబడాలి. మణిపూర్‌లో ఈ రోగగ్రస్త భాగాన్ని శస్త్ర చికిత్సతో దేహం నుంచి తొలగించకపోతే అది మొత్తం ఈశాన్య భారతంలోనే చాలా తీవ్రమైన పర్యవసానాలకు దారితీస్తుంది.

> మోడీ ప్రభుత్వం, బీజేపీ కేంద్ర నాయకత్వం.. ముఖ్యమంత్రి పాక్షిక పాత్ర పూర్తిగా తెలిసి కూడా అతన్నే పదవిలో కొనసాగిస్తున్నారు. రాజకీయ స్థాయిలో చూస్తే బీజేపీ-ఆరెస్సెస్‌లు మెయితీ తీవ్రవాద జాతిదురభి మానానికి మరింత ఆజ్యం పోయడానికే పాల్పడుతున్నాయి. ఈ తీవ్రవాద సంస్థ వ్యవస్థాపకుడైన టెంగోల్ ఎల్ సనజోబాను రాజ్యసభ సభ్యుడిని చేయటమే ఇందుకు నిదర్శనం. ఈ సుదీర్ఘమైన ప్రతిష్టం భన అన్ని తరగతుల వారిలోనూ తీవ్రవాదాన్ని మరింత బలోపేతం చేయడానికి కారణమైంది. ప్రధాని నరేంద్ర మోడీ గత పదహారు నెలల్లో ఒక్కసారి కూడా మణిపూర్ సందర్శించలేదంటే మణిపూర్ పట్ల కేంద్ర బాధ్యతను విస్మరించటం ద్వారా మరింత పచ్చిగా కనిపిస్తోంది.

(సెప్టెంబర్ 11 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

టీవీవీపీ ఆస్పత్రుల ఉద్యోగుల్లో ఆందోళన

ఏండ్లుగా సీపీఎఫ్, టీఎస్‌జీఎల్‌ఐసీ, జీపీఎఫ్ చెల్లింపుల్లేవు

- అడిగితే డిప్యూటేషన్ వేస్తూ బెదిరింపులు
- రూ.ఐదారు కోట్ల కుంభకోణం
- సమగ్ర విచారణ కోరుతున్న ఉద్యోగులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రస్థాయిలో పర్యవేక్షణ లోపిస్తే క్షేత్రస్థాయిలో దోపిడీకి అంతు లేకుండా పోతున్నది. అక్రమార్కులు రెచ్చిపోయి ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ చేతివాటం ప్రదర్శించడం షరామామూలే. చివరకు ప్రభుత్వాస్పత్రుల్లో పని చేసే రెగ్యులర్, కాంట్రాక్ట్ ఉద్యోగులు పదవీ విరమణ తర్వాత పొందేందుకు వీలుగా ప్రతి నెలా కూడబెట్టుకునేందుకు ఉన్న సీపీఎఫ్, టీఎస్‌జీఎల్‌ఐసీ, జీపీఎఫ్‌లకు ఏండ్లుగా చెల్లింపులు చేయకపోవడంతో ఉద్యోగుల్లో ఆందోళన నెలకొన్నది. ముఖ్యంగా వరంగల్, హన్మకొండ జిల్లాల్లోని వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో ఈ దారుణ పరిస్థితి నెలకొన్నట్టు తెలుస్తున్నది. వరంగల్ జిల్లాలో నర్సంపేట, వర్ధన్నపేట, హన్మకొండ జిల్లా పరిధిలోని కమలాపూర్ పరకాల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లకు సంబంధించి ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్, కో ఆర్డినేటర్, ఆఫీస్ సిబ్బంది లీలలపై ఉద్యోగులు జోరుగా చర్చించుకుంటున్నారు.



రెగ్యులర్ ఉద్యోగులు డాక్టర్స్ మొదలు 4వ తరగతి ఉద్యోగుల వరకు సీపీఎఫ్, టీఎస్‌జీఎల్‌ఐసీ, జీపీఎఫ్ కోసం వారి జీతాల నుంచి కట్ చేసుకుంటున్నారు. అయితే గత కొన్నేండ్లుగా వాటిని కట్టడం లేదని ఉద్యోగులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయంపై కొంత మంది ఉద్యోగులు కో ఆర్డినేటర్‌ను అడిగితే డిప్యూటేషన్స్ పేరుతో బెదిరిస్తున్నట్టు చెబుతున్నారు. ఇప్పటి వరకు రెగ్యులరైజేషన్ కాని ఉద్యోగులకు క్రమబద్ధీకరణ కాకుండా చూస్తానని బెదిరిస్తున్నట్టు సమాచారం. రెగ్యులర్ ఉద్యోగులకైతే ఐదేండ్ల నుంచి టీఎస్‌జీఎల్‌ఐసీ నెంబర్ లేకపోవడం గమనార్హం. అయితే ఇన్నేండ్లుగా ఇలాంటి పరిస్థితి నెలకొన్నా ఆడిట్ చేస్తున్న రాష్ట్రస్థాయి అధికారులు ప్రశ్నించకపోవడం పట్ల ఉద్యోగులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

రెగ్యులర్ ఉద్యోగుల బేసిక్ పే నుంచి 10 శాతాన్ని సీపీఎఫ్ అమౌంట్‌గా కట్ చేస్తారు. టీఎస్జీఎల్ఐసీ కోసం కూడా కట్ చేస్తారు. అయితే తమ జీతాల నుంచి కట్ అవుతున్న అమౌంట్ వ్యక్తిగత ఖాతాల్లో జమ కావడం లేదని ఉద్యోగులు వాపోతున్నారు. ఇలాగే కొనసాగితే పదవీ విరమణ అనంతరం తాము నష్టపోతామనే ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇప్పటికే పలువురు ఉద్యోగులు స్థానికంగా ఆస్పత్రుల సూపరింటెండెంట్లకు తమ జీతాల నుంచి మినహాయించిన సొమ్మును తమ వ్యక్తిగత ఖాతాల్లో వేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రాలను సమర్పించినట్టు తెలుస్తున్నది. ఉద్యోగుల వ్యక్తిగత ఖాతాల్లో కట్టకుండా ఆ డబ్బులు ఎక్కడికి వెళ్లాయో విజిలెన్స్ సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని వారు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

సీపీఎఫ్, టీఎస్‌జీఎల్‌ఐసీ సొమ్మును ఖాతాల్లో వేయాలి : బైరపాక శ్రీనివాస్



ఉద్యోగుల జీతాల నుంచి సీపీఎఫ్, టీఎస్ జీఎల్‌ఐసీ కోసం మినహాయించిన సొమ్మును వారి ఖాతాల్లో వేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) వైద్య విధాన పరిషత్ విభాగం కార్యదర్శి బైరపాక శ్రీనివాస్ డిమాండ్ చేశారు. అకౌంట్ లేని వారికి అకౌంట్ క్రియేట్ చేయాలని కోరారు. లేకపోతే యూనియన్ తరపున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.



బాడీబిల్డర్ ఇలియా యెఫిమ్చిక్ మృతి

గుండెపోటుతో మరణించిన బెలారస్ బీస్ట్

మిన్స్ సిటీ (బెలారస్) : అభిమానులు ముద్దుగా పిలుచుకునే 'బెలారస్ బీస్ట్', 'ది మ్యూటంట్' బాహుబలి బాడీబిల్డర్ ఇలియా యెఫిమ్చిక్ అకస్మికంగా మరణించారు. ప్రతి రోజు ఏడు సార్లు భోజనం చేసే ఇలియా.. ఒక్క రోజులోనే 16500 కేలరీల ఆహారం తీసుకునేవారు. ఇలియా డైట్‌లో జపాన్ ప్రత్యేక వంటకం సుషి, 2.5 కేజీల మాంసం సాధారణం. ఆరడుగుల ఎత్తు, 61 అంగుళాల ఛాతి, 25 అంగుళాల బైసెప్స్‌తో బీస్ట్‌ను తలపించే దేహధారుడ్యం ఇలియా సొంతం. ప్రొఫెషనల్‌గా ఎటువంటి క్రీడా పోటీల్లో ఇలియా పోటీపడలేదు. కానీ విలక్షణ బాడీబిల్డర్‌గా ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియాలో విశేష అభిమానులను సంపాదించుకున్నాడు. 600 పౌండ్ల బెంచ్ ప్రెస్, 700 పౌండ్ల డెడ్‌లిఫ్ట్‌లతో రోజు జిమ్ విడియోలు చేసే ఇలియా సోషల్ మీడియాలో బాడీబిల్డింగ్‌పై ఆసక్తి చూపించే యువతకు స్ఫూర్తిగా నిలిచారు. టీనేజర్‌గా బాడీబిల్డింగ్‌పై ఆసక్తి పెంచుకున్న ఇలియా 70 కేజీల బరువు నుంచి 160 కేజీల బరువుకు పెరిగాడు. కఠోర ట్రైనింగ్, క్రమశిక్షణ, ఫిజియా లజీ, న్యూట్రిషన్‌పై చక్కటి అవగాహనతో ఇలియా ప్రపంచం లోనే మేటి బాడీబిల్డర్‌గా ఎదిగాడు. 36 ఏండ్ల వయసులోనే ఇలియా గుండెపోటుతో మరణించటం బాడీబిల్డింగ్ యువతను షాక్‌కు గురి చేసింది.

'నా శరీర రూపాంతరం కొన్నేండ్ల పాటు కఠిన సాధన, క్రమశిక్షణతో కూడిన ట్రైనింగ్ ఫలితం. ఫిజియాలజీ, న్యూట్రి షన్‌పై మంచి అవగాహన కలిసొచ్చింది. యువతలో వర్క్ ఎథిక్స్‌ను నింపటంతో పాటు తమను తాము మార్చుకునే ప్రక్రియలో, ఏదైనా సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో చవిచూసే భయాలను అధిగమించేలా చేయటమే నా బాడీబిల్డింగ్ మిషన్ లక్ష్యం' అని ఇటీవల ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇలియా పేర్కొన్నాడు. సెప్టెంబర్ 6న ఇంట్లో ఉండగా ఇలియా గుండెపోటుతో ఇబ్బంది పడగా.. అతడి భార్య అనా సీపీఆర్ చేసినా ప్రయోజనం లేకపోయింది. ఆసుపత్రికి తీసుకెళ్లిన తర్వాత గుండె స్పందించినా ఇలియా బ్రెయిన్ డెడ్ అయ్యారని వైద్యులు ధృవీకరించారు. సెప్టెంబర్ 11న ఇలియా ఆకస్మిక మరణం చెందారని రష్యా పత్రికలు తెలిపాయి.

కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం



(మొదటిపేజీ తరువాయి)

సాదుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఐద్వా మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు సూర్ణపు సావిత్రమ్మ సంస్మరణ సభలో తమ్మినేని వీరభద్రంతో పాటు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, పాలడుగు భాస్కర్ తదితరులు పాల్గొని ఆమెకు నివాళి అర్పించారు. అనంతరం తమ్మినేని మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లాలో కొనసాగిన భూ పోరాటాల్లో మహిళలను సమీకరించడంలో సూర్ణపు సావిత్రమ్మ కృషి ఎనలేనిదని తెలిపారు. సావిత్రమ్మ సంస్మరణ సభకు వచ్చిన అశేష జనవాహినిని చూస్తుంటేనే ఆమె పట్ల వారికున్న ఆత్మీయత అర్థమవుతోందని అన్నారు. ఆమె మరణం బాధాకరమని, ఆమె ఆశయసాధన కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

దేశంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా కార్పొరేట్లకు ఆస్తులు సమకూర్చేందుకే పనిచేస్తున్నాయని అన్నారు. నేడు దేశంలో విద్యా వైద్యం, ఉద్యోగం వ్యాపారమయం అయ్యాయని, సంపన్నులకే తప్ప సామాన్యులకు దక్కని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అని చెప్పి గతంలో అధికారంలోకి వచ్చిన కేసీఆర్.. వాటిని అమలు చేయలేదన్నారు. వీటి అమలుపై తాము ప్రశ్నించినప్పుడు.. రేట్లు పెరిగిపోవడంతో భూమి కొనే పరిస్థితి లేదని చెప్పారని తెలిపారు. భూస్వాముల నుంచి లాక్కొని పంచాల్సిన భూమిని, కొని ఎలా ఇస్తారని ప్రశ్నించారు. భూమి అతి ఖరీదైన వస్తువుగా మారిందన్నారు. నాటి రైతాంగ సాయుధ పోరాటం మొదలు నేటి గుడిసెలు, భూ పోరాటాల వరకు ప్రజల చూపు భూమిపైనే ఉన్నదని, భూమి ఉంటేనే పేదలకు జీవనోపాధి దక్కుతుందని, దానికోసం పార్టీ శ్రేణులు పోరాడాలన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగిపోయాయని, పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు, కూలి రేట్లు పెరగడం లేదని వాపోయారు. ప్రజలకు సమానత్వం, సామాజిక న్యాయం దక్కాలంటే అది కమ్యూనిస్టులతోనే సాధ్యమన్నారు.

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య మాట్లాడుతూ.. సావిత్రమ్మ మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. పార్టీకి అమ్మలాగా పనిచేశారని, ఇంటికి వచ్చిన వారందరికీ అన్నం వడ్డించి ఆదరించారని తెలిపారు. పాలకుల విధానాల మూలంగా పేదరికం పెరిగిపోతున్నదని, ప్రజలు తిరగబడే రోజు దగ్గర ఉందన్నారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య మాట్లాడుతూ.. సోమయ్య, సావిత్రమ్మ దంపతులు ప్రజా పోరాటాల్లో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. సమానత్వం, సమన్యాయం, సమాజ మార్పు కోసం తీవ్రంగా కృషి చేశారని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలు.. మానుకోట నుంచి ఢిల్లీ వరకు ఉన్నారని, గుడిసెల పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు మాట్లాడుతూ.. ఓటమి ఎరుగని నేతగా సీపీఐ(ఎం) నాయకులు, కౌన్సిలర్ సూర్ణపు సోమయ్య ఐదు సార్లు గెలుపొందడంలో సావిత్రమ్మ అనునిత్యం అండగా నిలిచారని అన్నారు. ఆమె మరణానంతరం అంతిమయాత్రలో పాల్గొన్న అశేష జనవాహిని, నేడు సంస్మరణ సభకు హాజరైన ప్రజల నీరాజనాలు.. ఆ కుటుంబం ప్రజలకు చేసిన సేవలకు నిదర్శనమని కొనియాడారు. కాగా, జిల్లావ్యాప్తంగా వచ్చిన సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ(న్యూ డెమోక్రసీ), కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ నేతలు, వ్యాపార, వాణిజ్య వేత్తలు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సైలాబ్‌బాబు, సీనియర్ నాయకులు జి.రాములు, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కందునూరి కవిత, గాడిపల్లి ప్రమీల, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మారినేని వెంకన్న, ప్రజాసంఘాల నాయకులు, సోమయ్య-సావిత్రమ్మ దంపతుల కొడుకు-కోడలు సూర్ణపు శ్రావణ్-దివ్య, కూతుళ్లు-అల్లుళ్లు గుడివాడ స్వప్న, సీతారామారాజు, మొండ్రు స్వరాజ్య, శ్రీల్ తదితరులు పాల్గొన్నారు.

గాడ్సే వారసుల చేతుల్లో భారత్

(మొదటిపేజీ తరువాయి)


చేసిన నిరసన కార్యక్రమంలో ఆయనతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. గాడ్సే వారసులు దేశాన్ని పరిపాలిస్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని లెక్కచేయకుండా తీవ్రవాదుల్లా బీజేపీ నాయకులు మాట్లాడుతుంటే ప్రధాని మోడీ, మంత్రి అమిత్ షా.. చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ఆషామాషీ వ్యక్తి కాదని, ప్రధాని కావాల్సిన వ్యక్తిని పట్టుకొని.. నాలుక కోస్తా అనడమే కాక, టెర్రరిస్టుగా ముద్రవేయడం దారుణమన్నారు. ఆనాడు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వాళ్ళ సొంత ప్రయోజనాలు, పార్టీ ప్రయోజనాల కోసం ప్రాణాలు త్యాగం చేయలేదని, టెర్రరిస్టులను అదుపుచేసే క్రమంలో తమ ప్రాణాలనే పణంగా పెట్టారని గుర్తు చేశారు. మోడీ ఏ రోజైన దేశం కోసం జైలుకు వెళ్లిన దాఖలాలున్నాయా అని ప్రశ్నించారు. దేశంలో రాహుల్‌కి వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేక బీజేపీ ఇలాంటి కుట్రలకు తెరలేపిందని విమర్శించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరా గాంధీని అవమానిం చడమే కాక, రాహుల్ గాంధీని ఇందిరాగాంధీకి పట్టిన గతే పడుతుందని హెచ్చరించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా పరిగణిస్తుందని అన్నారు. బీజేపీ ఎంపీలు ఉగ్రవాదుల్లా మాట్లాడుతుంటే ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

ఇప్పటికైనా బీజేపీ ఎంపీలు తమ వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని రాహుల్ గాంధీకి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, మేయర్ గుండు సుధారాణి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు రహీమున్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు హైకోర్టులో ఎదురు దెబ్బ

రూ.లక్ష జరిమానా విధింపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ భవనం కూల్చివేతకు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలంటూ ఆ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టి వేసింది. ఇదే అభ్యర్థనపై గతంలో పిటిషన్ దాఖలు చేస్తే హైకోర్టు జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. సంబంధిత వ్యవస్థల వద్ద ఈ అంశాన్ని లేవనెత్తుకోవచ్చునని స్పష్టం చేసింది. అయితే ఆ పార్టీ మరోసారి అదే అంశంపై పిటిషన్ దాఖలు చేయడంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు సమయాన్ని వృధా చేసినందుకు రూ. లక్ష జరిమానా చెల్లించాలని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ డి.వినోద్‌కుమార్ బుధవారం తీర్పు చెప్పారు. చట్ట ప్రకారమే కూల్చివేత నోటీసులు జారీ చేసినట్టు కార్పొరేషన్ న్యాయవాది చెప్పారు. కూల్చివేత ఉత్తర్వులు విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలని ఆ పార్టీ తరపున పిటిషన్ దాఖలు చేసిన మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీందర్ తరపు న్యాయవాది కోరారు. భవన నిర్మాణ క్రమబద్ధీకరణ ఉత్తర్వులకు కార్పొరేషన్ నిరాకరించిందని చెప్పారు. కూల్చివేత ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన హైకోర్టు, సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇక్కడ వర్తించవని స్పష్టం చేసింది.

కార్డెన్ సెర్చ్‌లో స్టేకు హైకోర్టు నిరాకరణ

మిషన్ చబుత్రా, ఆపరేషన్ రోమియో, అర్ధరాత్రి కౌన్సిలింగ్.. ఇలా పలు పేర్లతో హైదరాబాద్ సిటీ పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ చేయడానికి సవాల్ చేసిన కేసులో స్టే ఉత్తర్వులు జారీ చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. అయితే ఆయా కార్యకలాపాలపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేస్తూ ఆ లోగా కౌంటర్ దాఖలు చేయాలని స్పష్టం చేసింది ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. పోలీసులు ఇష్టానుసారంగా సోదాలు చేయడంపై సోషల్ వర్కర్ మక్సూద్ పిటిషన్ దాఖలు చేశారు. డీజీపీ, హైదరాబాద్ సీపీకి నోటీసులు జారీ చేసిన హైకోర్టు తదుపరి విచారణ వాయిదా వేసింది.

కౌంటర్... ఎన్‌కౌంటర్

బీఆర్ఎస్‌కు దీటుగా కాంగ్రెస్ వ్యూహం

వారానికి రెండుసార్లు అందుబాటులో మంత్రులు

సందడిగా మారనున్న గాంధీభవన్

విజ్ఞప్తులు స్వీకరించనున్న అమాత్యులు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ సర్కారుపై ఒంటికాలిపై లేస్తున్న బీఆర్ఎస్‌కు గట్టి కౌంటర్ ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతున్నది. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీల నేతల కౌంటర్లకు, అధికార పక్షం ఎన్‌కౌంటర్లు విసరనుంది. అడపాదడపా కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తున్నప్పటికీ డోస్ సరిపోవడం లేదని భావిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే గులాబీ నేతలు కాంగ్రెస్‌పై విమర్శల స్వరం పెంచుతున్నారు. అసెంబ్లీ వేదికగా ఆ రెండు పార్టీల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పర ట్వీట్లతో రాజకీయాన్ని వేడెక్కిస్తున్నారు. తమ ప్రభుత్వంలో ఇలా చేశామంటూ బీఆర్ఎస్ నేతలు...అధికారంలో ఉండి బీఆర్ఎస్ ప్రజలకు ఏమీ చేయలేదంటూ గులాబీ నేతలపై సీఎం, మంత్రులు ఎదురుదాడి చేస్తున్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు అదే స్థాయిలో ప్రతిదాడి చేస్తున్నారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా రాష్ట్ర సర్కారుపై విమర్శల బాణం ఎక్కుపెట్టింది. లేనిది, ఉన్నట్టు, ఉన్నది లేనట్టు ప్రచారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలకు తెరదించాలని కాంగ్రెస్ భావిస్తున్నది. తొమ్మిది నెలలుగా కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ విమర్శలను పట్టించుకోని కాంగ్రెస్...బీజేపీ, బీఆర్ఎస్ దుష్ప్రచారాలను తిప్పికొట్టేందుకు సిద్ధమవుతున్నది. విమర్శలకు ప్రతి విమర్శల ద్వారా సమాధానం చెప్పేందుకు ప్లాన్ రెడీ చేస్తున్నది. టీపీసీసీ అధ్యక్షులుగా మహేష్‌కుమార్‌గౌడ్ బాధ్యతలు చేపట్టిన రోజే అందుకు శ్రీకారం చుట్టారు. ఆయా ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న లోపాలను ఎత్తిచూపుతున్న బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు ఆయా శాఖ మంత్రులతో దీటుగా సమాధానం చెప్పించేందుకు నూతన టీపీసీసీ అధ్యక్షులు వ్యూహరచన చేసినట్టు తెలిసింది. ముల్లును ముల్లుతోనే తీయాలన్న ఉద్దేశంలో బీఆర్ఎస్ మాజీ మంత్రులకు తాజా మంత్రులను ప్రయోగిస్తున్నారు. అందుకనుగుణంగా వారానికి రెండుసార్లు మంత్రులు గాంధీభవన్‌కు రావాలని పార్టీ ఆదేశించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం నుంచి మంత్రులు గాంధీభవన్‌కు వచ్చేలా ప్రణాళికలు రూపొందించారు. ఆ మేరకు విధి విధానాలను, మంత్రుల షెడ్యూల్‌ను రూపొందించాలని గాంధీ భవన్ సిబ్బందికి టీపీసీసీ చీఫ్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన మహేష్‌కు స్థానిక సంస్థల ఎన్నికలు పెద్ద సవాల్ కానున్నాయి. త్వరలో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. తాము ప్రజాపాలనను అందిస్తున్నామనీ, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని కాంగ్రెస్ చెబుతున్నది. మరోవైపు కాంగ్రెస్ పాలనపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలు దుమ్మెత్తిపోస్తున్న పరిస్థితి ఉన్నది. ఈ నేపథ్యంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవడం మహేష్ ముందున్న అతిపెద్ద సవాల్‌గా చెప్పుకోవచ్చు.



వికలాంగుల కోసం ప్రత్యేక పాలసీ తేవాలి

- అక్టోబర్ 25-27 తేదీల్లో ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర నాలుగో మహాసభలు
- హాజరుకానున్న 350 మంది ప్రతినిధులు : ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.వెంకట్, ఎం.అడివయ్య

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వికలాంగుల సంక్షేమం, అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పాలసీని తీసుకురావాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షులు కె.వెంకట్, కార్యదర్శి ఎం. అడివయ్య డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో అక్టోబర్ 25,26,27 తేదీల్లో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర నాలుగో మహాసభలు నిర్వహించనున్నట్టు ప్రకటించారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆ సంఘం రాష్ట్ర కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహాసభలో 33జిల్లాల నుంచి 350 మంది ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. మహాసభలను పురస్కరించుకుని అక్టోబర్ 20-24 తేదీల్లో ప్రతి ఊరిలోనూ సంఘం జెండాలను ఆవిష్కరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా సెమినార్లు నిర్వహిస్తామని తెలిపారు. మహాసభలో వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నేటికీ సమాజంలో వికలాంగుల పట్ల వివక్ష కొనసాగుతున్నదన్నారు. తమ కోసం ఉన్న చట్టాలు కూడా సక్రమంగా అమలు కావడం లేదని వాపోయారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పింఛన్ పెంపు కోసం వికలాంగులు ఎదురుచూస్తున్నారన్నారు. వికలాంగుల విద్య కోసం ప్రత్యేక విద్య పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎన్‌పీఆర్‌డీ కేంద్ర కమిటీ సభ్యులు ఆర్.వెంకటేష్, జె.రాజు, రాష్ట్ర ఆఫీస్ బేరర్లు బి.స్వామి, అరిఫా, ఉపేందర్, గణేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎ.లింగన్న, వి.వెంకన్న, ఎ.భుజంగరెడ్డి, ఎస్.ప్రకాష్, పి.చందు, శశికళ, నగేష్, లలిత, షాహిన్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

జేపీ ఆస్పత్రిలో యువకుడు మృతి

- తలకు ఆపరేషన్ అనంతరం ఘటన
- వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఆందోళన
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడలో ఘటన



నవతెలంగాణ-బోడుప్పల్

ఆస్పత్రిలో తలకు ఆపరేషన్ అనంతరం ఓ యువకుడు మృతిచెందాడు. అయితే, వైద్యుల నిర్లక్ష్యం వల్లే అలా జరిగిందంటూ బంధువులు ఆందోళన చేశారు. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ జేపీ ఆస్పత్రిలో బుధవారం జరిగింది. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ పట్టణానికి చెందిన అజయ్(32) తండ్రి పంజాల రవి రెండు నెలల కిందట మృతిచెందాడు. అప్పటి నుంచి అజయ్ మానసికంగా ఇబ్బందులు పడుతున్నాడు. దాంతో ఘటకేసర్ మండలం కాచవాని సింగారం ముత్వేల్లిగూడెంలో నివాసం ఉంటున్న సోదరి ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో ఈనెల 15న బాత్ రూంకు వెళ్తున్న సమయంలో కండ్లు తిరిగి పడిపోవడంతో కుటుంబ సభ్యులు పీర్జాదిగూడలోని శబరి గార్డెన్ సమీపంలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అతనికి తలకు సంబంధించిన సమస్య ఉందని, వెంటనే పీర్జాదిగూడలోని జేపీ ఆస్పత్రికి వెళ్లాలని డాక్టర్లు సూచించారు. అక్కడ పరీక్షలు నిర్వహించి.. ఆపరేషన్ చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని.. ఏమీ కాదని జేపీ ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ భార్గవ్ అజయ్ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అనంతరం న్యూరో సర్జన్ డాక్టర్ బ్రహ్మ ప్రసాద్ నేతృత్వంలోని అజయ్‌కి ఆపరేషన్ చేశారు. అందుకుగాను కుటుంబసభ్యులు సుమారు 3 లక్షలు రూపాయల బిల్లు కట్టారు. అంతాబాగానే ఉందన్న వైద్యులు.. బుధవారం ఉదయం గుండెపోటుతో అజయ్ మృతిచెందాడని చెప్పారు. కుటుంబ సభ్యులు లబోదిబోమంటు గుండెలు బాదుకున్నారు. తాము వేరే ఆస్పత్రికి తీసుకెళ్తామని చెప్పినా.. ఇక్కడ అన్ని రకాల వైద్యులు ఉన్నారని ఆందోళన వద్దని చెప్పి ఇప్పుడు మృతిచెందాడని చెప్పటం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు నెలల కిందటే భర్తను కోల్పోయిన మృతుడి తల్లి.. ఇప్పుడు ఎదిగిన కొడుకు కూడా దూరమవ్వడంతో గుండెలు బాదుకుంటూ ఏడ్చింది. అజయ్ మృతికి వైద్యులే కారణమంటూ బంధువులు ఆస్పత్రి ముందు ఆందోళన చేపట్టారు.

అతన్ని కాపాడే ప్రయత్నం చేశాం..డాక్టర్ ఉదయ్, మత్తు ఇంజక్షన్ వైద్యులు, జేపీ ఆస్పత్రి

అజయ్ మెదడులో రక్తస్రావం సమస్యతో తమ ఆస్పత్రికి వచ్చాడు. అప్పటికే అతను అపస్మారక స్థితిలో ఉన్నాడు. పరీక్షించిన వైద్య బృందం అతని సమస్యను కుటుంబ సభ్యులకు వివరించింది. అతన్ని కాపాడేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేశాం. ఆపరేషన్ అనంతరం అతనికి గుండెపోటు రావడంతోనే మృతిచెందాడు.

నర్సుల నిర్లక్ష్యం.. శిశువు మృతి !

- కాలుతో పొట్టపై నొక్కి బలవంతంగా బిడ్డను తీశారని బాధితుల ఆరోపణ
- పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

సూర్యాపేట జిల్లా, హుజూర్‌నగర్ పట్టణంలోని ఏరియాస్పత్రిలో దారుణం జరిగింది. రాత్రి వేళ పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణికి సాధారణ ప్రసవం చేయగా.. అనంతరం శిశువు చనిపోయాడు. డ్యూటీలో ఉన్న నర్సులు, సిబ్బంది నిర్లక్ష్యం మూలంగానే తమ బిడ్డను కోల్పోయామని బాధితులు హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం రాత్రి ఫిర్యాదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ మండలం, ఆళ్లగడప గ్రామానికి చెందిన నాగరాజు తన భార్యను ప్రసవం కోసం ఈ నెల 15న హుజూర్‌నగర్ ప్రభుత్వాస్పత్రిలో చేర్పించాడు. సోమవారం తెల్లవారుజామున పురిటి నొప్పులు రావడంతో సాధారణ ప్రసవం చేస్తామని నర్సులు చెప్పారు. అయితే, నర్సులు కాలుతో పొట్టపై నొక్కి శిశువును బలవంతంగా బయటకు తీశారు. అనంతరం శిశువును సూర్యాపేట జిల్లా కేంద్ర ఆస్పత్రికి పంపించారు. మంగళవారం ఉదయం శిశువు మృతిచెందింది. దీంతో సిబ్బంది నిర్లక్ష్యంతోనే తన బిడ్డ చనిపోయిందని నాగరాజు హుజూర్‌నగర్ ఏరియాస్పత్రికి వచ్చి ఆందోళన చేశారు. సిబ్బంది ముందే చెప్పి ఉంటే ఏదో ఒక ప్రయివేట్ ఆస్పత్రికి తీసుకెళ్లి తన భార్యకు కాన్పు చేయించుకునేవాడినని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ల నిర్లక్ష్యం మూలంగానే బిడ్డను కోల్పోయానని ఆవేదన వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

డాక్టర్ సమక్షంలోనే ప్రసవం..
ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్

సోమవారం ఉదయం డ్యూటీ డాక్టర్ గైనకాలజిస్ట్ సంధ్య ఆస్పత్రిలోనే ఉన్నారు. ఆమె సమక్షంలోనే కాన్పు జరిగింది. బాబు పుట్టిన వెంటనే ఏడవకపోవడంతో పరీక్షించి మెరుగైన వైద్య సేవల కోసం జిల్లా ఆస్పత్రికి పంపించాం. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మరణించాడు. ఇందులో తమ నిర్లక్ష్యం ఏమీ లేదు.

ఆర్‌ఆర్‌ఆర్ అలైన్‌మెంట్ మార్చాలి

- మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి : మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి
- యాదాద్రి కలెక్టరేట్ ఎదుట నిర్వాసితుల ధర్నా



నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

చౌటుప్పల్ మండలం గుండా వెళ్తున్న రీజనల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను మార్చి మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు చౌటుప్పల్ మండలానికి సంబంధించిన రీజనల్ రింగ్ రోడ్డు బాధితులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మునుగోడు ఎమ్మెల్యే, జిల్లా మంత్రి బాధ్యత వహించి నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రీజినల్ రింగ్ రోడ్డుకు సంబంధించి మిగతా చోట్ల ఔటర్‌రింగ్ రోడ్డుకు 42 కిలోమీటర్ల దూరాన భూసేకరణ చేస్తుంటే యాదాద్రి భువనగిరి జిల్లాలో మాత్రం 28 కిలోమీటర్ల దూరాన్ని ఎంచుకోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.

ఎకరానికి మార్కెట్‌లో మండలంలో రూ. రెండు కోట్లు, మున్సిపల్ పట్టణంలో రూ.నాలుగు కోట్లు ధర పలుకుతుంటే.. రూ.లక్షల్లో నష్టపరిహారం ఇస్తే బాధిత కుటుంబాలు ఏమవ్వాలని ప్రశ్నించారు. వారంతా రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు.

ప్రజల అవసరాల కోసం చేపడుతున్న రీజనల్ రింగ్ రోడ్డు పనులకు తాము వ్యతిరేకం కాదని, అదే సమయంలో భూములు కోల్పోతున్న రైతులకు భూమికి బదులు భూమి లేదా మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ హనుమంతు కె.జెండగేకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేక అశోక్‌రెడ్డి, మాటూరి బాలరాజుగౌడ్, రైతు ఐక్యవేదిక నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, చింతల దామోదర్‌రెడ్డి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గంగాదేవి సైదులు, బండారు నరసింహ, ఢిల్లీ మాధవరెడ్డి, పొట్ట శ్రీను, మాజీ జెడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ గోపగాని లక్ష్మణ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, కొండే శ్రీశైలం పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెరగాలి

ఏఐకేఎస్ జాతీయ ఉపాధ్యక్షులు , ఎంపీ అమ్రారామ్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెరగాలని ఏఐకేఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, ఎంపీ అమ్రారామ్ డిమాండ్ చేశారు. డిజిటలైజేషన్ పేరుతో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల చేతుల్లో పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిణామం రైతాంగ జీవనోపాధికి ముప్పుగా పరిణమించిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల వ్యవసాయ విధానాలకు వ్యతిరేకంగా సమైక్యంగా ఉద్యమించాలనిమ పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్, సహాయ కార్యదర్శి మూడ్ శోభన్‌తో కలసి ఆయన విలేకరులతో మాట్లాడారు.

కేంద్ర ప్రభుత్వం డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ (డీఏఎం)కు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని చెప్పారు. అంతర్జాతీయ ఆర్థిక పెట్టుబడిదారుల డిమాండ్లకు అనుగుణంగా భారత వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేసేందుకే ఈ ప్రాజెక్టును తెచ్చారని వివరించారు. వ్యవసాయ పరిశోధనను ఆధునీకరించేందుకేనంటూ ప్రకటించిన ఈ పథకంలో స్వేచ్ఛా మార్కెట్ ప్రవృత్తి స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. దేశంలో అత్యధికంగా చిన్న, సన్నకారు, భూమి లేని కౌలు రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. నయా ఉదారవాద నూతన విద్యా విధానం (ఎన్‌ఈపీ)కు అనుగుణంగా వుండేలా వ్యవసాయ రంగ పరిశోధనను ఆధునీకరిస్తున్నామని పేర్కొన్నదనీ, దీనివల్ల ప్రభుత్వ పెట్టుబడులు వ్యవసాయ రంగంలో మరింత తగ్గిపోతాయన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా ఎజెండాకు రూపమివ్వడంలో డిజిటల్, వ్యవసాయ కార్పొరేషన్ల ప్రభావం ఎక్కువవుతుందని అన్నారు. బేయర్, సింజెటా, అమెజాన్ సహా బహుళ జాతి కార్పొరేట్ కంపెనీలను భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్)తో ఒప్పందాలపై సంతకాలు చేయడం ద్వారా పెద్ద ఎత్తున దేశ వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న నేపథ్యంలో వీటిని చూడాల్సి ఉంటుందన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరించేందుకు బీజేపీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం పాల్పడుతున్న నీచపుటెత్తుగడల పట్ల జాగ్రత్తగా ఉండాల్సిందిగా రైతులకు చెప్పారు. దేశవ్యాప్తంగా రైతులందరూ ఐక్యతతో కార్మికులను, ఇతర ప్రజలను కలుపుకుని ఈ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెంచాలని డిమాండ్ చేశారు. సేకరణకు హామీ కల్పిస్తూ సిటు ప్లస్ 50శాతంతో కనీస మద్దతు ధర ఇవ్వాలనీ, వ్యవసాయ ఉపకరణాలన్నింటిపై జీఎస్టీని ఉపసంహరించాలని కోరారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలనీ, రైతుల రుణ భారాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎంఎస్ఎంఈలు బాగుపడేనా..?

- ఆదుకోని కేంద్ర 'స్టాండఫ్ ఇండియా పథకం'
- ఆగిన ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల ప్రోత్సాహక పథకం
- నూతన పాలసీ కలిసోచ్చేనా..?
- 10 పారిశ్రామిక పార్కుల్లో 5 ఎంఎస్ఎంఈలే..
- ఆర్థిక వనరులు, ముడి సరుకు, మార్కెట్, టెక్నాలజీ ఇబ్బందులు


(ఫైల్)

దేశ ఆర్థిక వ్యవస్థలో ముఖ్య పాత్ర పోషించిన మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ కరోనా తర్వాత చతికిల పడ్డాయి. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం.. ఎంఎస్ఎంఈలకు తగిన ప్రోత్సాహకాలు కల్పించడంలో విఫలమవ్వడం వల్లనే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు నష్టపోతూ వచ్చాయనే అభిప్రాయం ఉంది. తగిన ఆర్థిక వనరులు, భూమి, ముడి సరుకులు, సాంకేతికత, మార్కెట్ సదుపాయం వంటి సమస్యలెదురవ్వడంతో ఎంఎస్ఎంఈలు కునారిల్లుతున్నాయి. ఎంఎస్ఎంఈలను బలోపేతం చేసేందుకు కేంద్రం ఆర్భాటంగా ప్రకటించిన 'స్టాండఫ్ ఇండియా పథకం' ఆచరణలో ఆదుకోలేకపోయింది. ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించిన ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల ప్రోత్సాహక పథకం సైతం నిధుల్లేక నీరసించింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్ఎంఈల కోసం 2024-పాలసీని రూపొందించింది. 40 ప్రతిపాదనలతో రూపకల్పన చేసిన పాలసీ ద్వారానైనా ఎంఎస్ఎంఈలు గాడిన పడతాయన్న ప్రశ్నలు, సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఎస్సీ, ఎస్టీలు, మహిళలు శ్రామికులుగానే మిగిలిపోకుండా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు అవకాశాలు కల్పిస్తున్నామంటూ పాలకులు చెబుతూ వస్తున్నారు. దేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆర్థిక పరిపుష్టి, గణనీయమైన స్థాయిలో ఉపాధిని సృష్టించడం వంటి జాతీయ అవసరాలు తీర్చడానికి మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్‌ల అభివృద్ధి ఎంతో అవసరముంది. అందులో ఎస్సీ, ఎస్టీ, మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు వీలుగా స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకునేందుకు ప్రభుత్వాలు వివిధ రకాల రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలి. మహిళలు, ఎస్సీ, ఎస్టీల్లో పరిశ్రమలు స్థాపించేందుకు తగిన ప్రోత్సాహం అందించాలి. వస్తు తయారీ, సేవలు, వ్యాపార, వ్యవసాయ అనుబంధ రంగాల్లో నిలదొక్కుకునేందుకు అవసరమైన రాయితీలు కల్పించాలి.

ఒడిదుడుకుల్లో ఎంఎస్ఎంఈలు

మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్‌లు అనేక ఒడిదుడుకుల్లో చిక్కుకున్నాయి. ముఖ్యంగా కరోనా లాంటి విపత్కర పరిస్థితులు ఏర్పడిన తర్వాత మనుగడ సాధించలేక మూతపడ్డాయి. కొన్ని అనేక ఇబ్బందుల మధ్య నెట్టుకొస్తున్నాయి. నేషనల్ సాంపిల్ సర్వే ప్రకారం తెలంగాణలో 26,05,000 మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్‌లున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో 56 శాతం, పట్టణాల్లో 44 శాతం ఉన్నాయి. పదేండ్లలో 19954 యూనిట్లు ఏర్పాటయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా టీజీఐఐసీ ద్వారా 30 ఇండస్ట్రీయల్ పార్కులను ఏర్పాటు చేయగా 2700 ఎకరాల భూమిని ఎంఎస్ఎంఈలకు ఇచ్చారు. ఆరు కొత్త పార్కులు ఏర్పాటు చేయగా మరో 12 పార్కులు అప్‌గ్రేడ్ చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న ఎంఎస్ఎంఈలల్లో లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారు. ముఖ్యంగా సర్వీస్ సెక్టార్‌లోని ఎంఎస్ఎంఈల్లో 32.67 లక్షల మంది, ఫుడ్ ప్రాసెస్ యూనిట్లలో 10.10 లక్షల మంది, మినరల్ అండ్ హుడ్‌లో 4.44 లక్షలు, ఇంజనీరింగ్, టెక్స్‌టైల్స్, హెల్త్ అండ్ లైఫ్‌సైన్స్, ఎఫ్ఎంసీజీ వంటి వాటిల్లోనూ లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారు. రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలు ఆరు ప్రధాన ఆటంకాలను ఎదుర్కొంటున్నాయి. వీటికి ప్రభుత్వం శాశ్వతమైన త్వరితగతిన పరిష్కారాలు చూపితే తప్ప ఎంఎస్ఎంఈలు మనుగడను సాధించలేవని పారిశ్రామిక వేత్తలు అంటున్నారు. కరోనా కాలంలో రాష్ట్రంలో వేల సంఖ్యలో ఎంఎస్ఎంఈలు మూతపడ్డాయి. కొన్ని తర్వాత తెరిచినా నడపలేని పరిస్థితిలో ఉన్నాయి.

ఆదుకోని కేంద్రం 'స్టాండఫ్ ఇండియా పథకం'

అట్టడుగు స్థాయిలో వ్యవస్థాపకుల్ని ప్రోత్సహించేందుకు 'స్టాండప్ ఇండియా' పథకాన్ని కేంద్రం 2016 ఏప్రిల్ 5న మోడీ ప్రారంభించారు. 2020-25 వరకు స్టాండప్ ఇండియా పథకాన్ని 15వ ఆర్థిక సంఘం కాలానికి అనుగుణంగా పొడిగించారు. ఇండియా వేగంగా అభివృద్ధి చెందుతున్న కొద్దీ పెద్ద సంఖ్యలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా మహిళలు, ఎస్సీ, ఎస్టీల ఆశలు, ఆకాంక్షలు పెరుగుతాయని కేంద్రం భావించింది. ఈ ఎనిమిదేండ్ల కాలంలో అరకొర మందికే స్టాండఫ్ ఇండియా పథకంలో అవకాశం దక్కింది. ఇటీవల జరిగిన 73వ ఇండియన్ ఫార్మాస్యూటికల్ కాంగ్రెస్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. ఏఐ ఆధారిత ఫార్మా హెల్త్‌కేర్ ఐటీ హబ్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పినా ఆచరణకు నోచలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టిన ఎస్సీ, ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల పథకం కొంతకాలం సవ్యంగా సాగినా ఆతర్వాత సబ్సిడీ నిధులు విడుదల కాలేదు. తెలంగాణలోనూ ఆ పథకాన్ని కొనసాగించినా పాత బకాయిలు, కొత్త యూనిట్లకు నిధులివ్వలేదు. గత ప్రభుత్వంలో తెలంగాణ ఇండస్ట్రీయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) ఏర్పాటు చేసినా ఎంఎస్ఎంఈలకు అందిన ప్రోత్సాహం ఏమీలేదు.

ఎంఎస్ఎంఈ 2024-పాలసీ

రాష్ట్ర ప్రభుత్వం 2024 ఎంఎస్ఎంఈల కోసం నూతన పాలసీని రూపకల్పన చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు బుధవారం పాలసీని విడుదల చేశారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా పారిశ్రామిక వేత్తలకు లబ్ధి చేకూర్చేందుకు 40 ప్రతిపాదనలతో సరికొత్తగా రూపకల్పన చేశారు. మైక్రో, స్మాల్, మీడియం పరిశ్రమలు గట్టెక్కేందుకు, వాటి స్థాయిని పెంచేందుకు పలు ప్రోత్సాహలు కల్పించాలని ప్రభుత్వం భావించింది. ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న ఆరు అంశాలను పరిష్కరించాలని ప్రతిపాదన చేశారు. సరమైన ధరలకు భూమి ఇవ్వడం, ఆర్థిక వనరులు(ఫైనాన్స్ రిసోర్స్)ను అందుబాటులో ఉంచడం, ముడి సరుకులు లభించేలా చూడటం, నైపుణ్యం కలిగిన కార్మికుల కోసం ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌గా అభివృద్ధి చేయడం, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తేవడం, ఏఐని అనుసంధానం చేయడం, మార్కెట్‌తో అనుసంధానం చేయడం వంటి ఆంశాల్లో సర్కార్ తగిన ప్రోత్సాహకం అందిస్తున్నదని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసే 10 పారిశ్రామిక పార్కుల్లో 5 ఎంఎస్ఎంఈల పార్కులుంటాయి. ప్రతి ఎంఎస్ఎంఈల్లో 5 శాతం ప్లాట్లు మహిళా పారిశ్రామిక వేత్తలకు, 15 శాతం ప్లాట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు కేటాయిస్తారు. ఇవి ప్రగతిని సాధించేందుకు నిరంతర పర్యవేక్షణ కోసం ఉన్నత స్థాయి స్టీరింగ్ కమిటీ వేయాలని కూడా ప్రతిపాదించారు.



సీఎం సహాయనిధికి భారీగా విరాళాలు

- రూ.2.5 కోట్ల చెక్కు ఇచ్చిన నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు సింధూర శరణి, ఈడీ పునీత్
- కుమారీ ఆంటీ సహాయం రూ.50 వేలు
- కోటి రూపాయల చెక్కు ఇచ్చిన శ్రీరామ్ చిట్స్ ప్రయివేట్ లిమిటెడ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వరద బాధితుల సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి బుధవారం హైదరాబాద్‌లో వేర్వేరు కార్యక్రమాల్లో పలువురు భారీ ఎత్తున విరాళాలు అందించారు. నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్లు సింధూర శరణి, ఈడీ పునీత్ రూ.2.5 కోట్ల చెక్కును సీఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు. యూట్యూబ్ ద్వారా ఫేమస్ అయిన కుమారీ ఆంటీ తన వంతుగా రూ.50 వేలు అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. శ్రీరామ్ చిట్స్ ప్రయివేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వైఎస్ చక్రవర్తి కోటి రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును సీఎంకు అందజేశారు. ఎమ్ఎస్ఎమ్ఈ పాలసీ-2024 ఆవిష్కరణ సభలో సీఎం రేవంత్‌రెడ్డికి అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రైజెస్ ఆఫ్ ఇండియా(ఏఎల్ఈఏపీ) తరపున ఆ సంఘం అధ్యక్షులు కన్నెగంటి రమాదేవి, ఉపాధ్యక్షులు అడుసుమిల్లి దుర్గాభవాని, సంయుక్త కార్యదర్శి పల్లవి జోషి ఐదు లక్షల రూపాయల విరాళం అందజేశారు. జూబ్లీహిల్స్ నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డిని టెక్నో పెయింటర్స్ డైరెక్టర్లు ఆకునూరి శ్రీనివాస్‌రెడ్డి, సీవీఎల్ఎన్ మూర్తి, అనిల్ కొండోతులు కలిసి రూ.20 లక్షల చెక్కును అందజేశారు. వరద బాధితుల సహాయం కోసం సీఎం సహాయ నిధికి తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మెన్ వై.శోభ రూ.50 లక్షల విరాళాన్ని సీఎం రేవంత్‌రెడ్డికి ఇచ్చారు. మోల్డ్‌టెక్ ఇండస్ట్రీస్ ఉపాధ్యక్షులు రాణా ప్రతాప్ రూ.25 లక్షల చెక్కును సీఎంకు అందజేశారు.

మంత్రి హామీతో టీవీవీపి ఆస్పత్రుల్లో సమ్మె వాయిదా

- ఏఐటీయూసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మంత్రి హామీతో టీవీవీపి ఆస్పత్రుల్లో గురువారం నుంచి తలపెట్టిన సమ్మెను వాయిదా వేస్తున్నట్టు ఏఐటీయూసీ తెలిపింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో చర్చించిన అనంతరం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండి యూసుఫ్, ఎం.నరసింహ ఒక ప్రకటన విడుదల చేశారు. కార్మికులకు ఏడు నెలల జీతాలు పెండింగ్ ఉన్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే ఆర్థికశాఖ అధికారులతో మాట్లాడి బడ్జెట్ విడుదల చేయించినట్టు తెలిపారు. జీవో 60 ప్రకారం జీతాలిచ్చేలా రాబోయే టెండర్లలో జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించినట్టు చెప్పారు. డిమాండ్లను ఆమోదించినందుకు మంత్రికి, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. చరించారు.

అందరి సహకారంతో గణేశ్ నిమజ్జనం విజయవంతం

- నెల రోజులుగా అన్ని శాఖల సమన్వయం : మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- శానిటేషన్‌పై దృష్టి పెట్టాలి : కమిషనర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో గణేశ్ నిమజ్జనం అధికారులు, ప్రజలందరికీ సహకారంతో విజయవంతమైందని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం మేయర్ విలేకరులతో మాట్లాడారు. ఈసారి 1.15లక్షలకుపైగా విగ్రహాలను నిమజ్జనం చేశారని చెప్పారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటుచేసుకోకుండా అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిమజ్జనం ప్రశాంతంగా జరిగిందన్నారు. నెల రోజుల నుంచి జీహెచ్ఎంసీ అధికారులు, శానిటేషన్ కార్మికులు, సిబ్బంది, ఉద్యోగులు అహర్నిశలూ రాత్రింబవళ్లు తేడా లేకుండా పని చేశారన్నారు. అందరి కృషితో నిమజ్జనం ప్రశాంతంగా ముగిసిందని, అందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూచనలు, సలహాలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, పోలీస్, హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్ శాఖల సమన్వయంతో ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరిగాయన్నారు. శానిటేషన్ కార్మికులు షిఫ్ట్ సిస్టమ్‌లో 24 గంటలపాటు పనిచేశారన్నారు. గణేష్ ఉత్సవాల కోసం జీహెచ్ఎంసీ 73 వివిధ పాండ్స్, చెరువుల వద్ద అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. మొత్తం 465 స్టాటిక్, మొబైల్ క్రేన్‌లు ఏర్పాటు చేశామన్నారు. సిబ్బంది ఎప్పటికప్పుడు వ్యర్థాలను ఎప్పటికప్పుడూ తొలగించారన్నారు. రెండోరోజు నెక్లెస్ రోడ్డు, పీపుల్స్ ప్లాజా తదితర ప్రాంతాల్లో టిఫిన్, భోజనాన్ని ఉచితంగా అందించామని తెలిపారు. క్రేన్ ఆపరేటర్లు, వారి సహాయకులు, గణేష్ మండపాల నిర్వహకులతోపాటు దాదాపు 2000మందికి టిఫిన్స్, 4000 మందికి భోజనాలు అందించామన్నారు.

శానిటేషన్‌పై దృష్టి : జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట

గణేశ్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన పక్రియ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని, ఇక శానిటేషన్‌పై దృష్టి పెడతామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా క్షేత్ర స్థాయిలో డిప్యూటీ కమిషనర్‌లు, యూబీడీ, యూసీడీ, పోలిస్, విద్యుత్ విభాగాల అధికారులు, నిర్వాహక మండలి ప్రతినిధుల సూచనలు, సలహాలతో ముందుకెళ్లామన్నారు. ఇందులో భాగంగానే రోడ్ల మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగించడం, విద్యుత్ దీపాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెండో రోజు కూడా నిమజ్జనం ప్రశాంతంగా జరిగిందన్నారు. నిమజ్జనం పూర్తయిన ప్రాంతంలో శానిటేషన్‌పై దృష్టి సారించాలని జోనల్ కమిషనర్‌లకు సూచించారు.

ఐస్ క్రీంలో గాజు ముక్కలు

- వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు



నవతెలంగాణ-బోడుప్పల్

ఐస్ క్రీం కొనుగోలు చేసిన ఓ వ్యక్తికి చేదు అనుభవం ఎదురైంది. ఐస్ క్రీంలో గాజు ముక్కలు వచ్చాయి. ఈ ఘటన మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో బుధవారం జరిగింది. వివరాల్లోకెళ్తే.. బోడుప్పల్ కార్పొరేషన్ వీరారెడ్డి నగర్‌లో నివాసం ఉంటున్న విజయ్ కుమార్‌గౌడ్ పిల్లల కోసం సమీపంలోని మహాలక్ష్మి కిరాణం స్టోర్‌లో ఐస్ క్రీం (క్వాలిటీ వాల్స్)లు మూడు కొనుగోలు చేశాడు. అయితే, వాటిని తింటుండగా గాజు పెంకులు బయటపడ్డాయి. దీంతో కొనుగోలుదారుడు వెంటనే షాప్ యజమానిని ప్రశ్నించగా.. తనకేమీ తెలియదని, మీరు కొనుగోలు చేసిన ఐస్ క్రీం కంపెనీ టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించాడు. విజయ్ వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేశాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏది పడితే అది కొనుగోలు చేసి తినకూడదని, తాను పిల్లల కోసమని ఐస్ క్రీం కొనుగోలు చేస్తే గాజు పెంకులు వచ్చాయని అన్నారు. ఒకవేళ అవి చూడకుండా తింటే తమ పిల్లలకు ఇబ్బందులు ఎదురయ్యేవని ఆందోళన వ్యక్తం చేశారు. తిండి పదార్థాల తయారీలో నిర్లక్ష్యం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు.

వరదల్లో వారణాసి

(మొదటిపేజీ తరువాయి)

దశాబ్దాల తర్వాత పరిస్థితి చేయి దాటిపోతుంది. నది అదృశ్యమై, చిన్నపాటి వర్షాలకు వారణాసి మొత్తం మునిగిపోయినా ఆశ్చర్యపోవాల్సినవసరం లేదు" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

పౌర్ణమి అన్నప్రసాద వితరణలో ఉప్పల శ్రీనివాస్ గుప్త



నవతెలంగాణ- నాగోల్

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సికింద్రాబాద్ జోన్ ఆధ్వర్యంలో వారాసిగూడలో నిర్వహించిన పౌర్ణమి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్య నిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది అని, పది మందికి అన్న ప్రసాదం చేస్తే ఎంతో పుణ్యఫలం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ సికింద్రబాద్ జోన్ అధ్యక్షుడు బెలిధే రవి కుమార్ గుప్త, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ గుప్త, కోశాధికారి శ్రీనివాస్ గుప్త, ప్రధాన కార్యదర్శి బుషెట్టి శ్రీనివాస్ గుప్త, ప్రాజెక్ట్ చైర్మెన్ వెంకటేశ్వర్ రావు గుప్త, బాలిష్వర్ గుప్త, సుధాకర్ గుప్త పాల్గొన్నారు.

బాలాపూర్ భజన మండలికి ఘన సన్మానం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ గణనాథుని సన్నిధిలో నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా నిత్యం భజనలు చేస్తూ.. భక్తులను అలరించిన బాలాపూర్ భజన మండలి సభ్యులను బాలాపూర్ భారీ గణనాథుని పాలకమండలి సభ్యులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి, స్వామి వారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముంగటి ప్రభాకర్ రెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, రాజు రెడ్డి, బాలాపూర్ భజన మండలి సభ్యులు కోలన్ జగన్ రెడ్డి, గుండోజీ వెంకట్ చారి, కొంతం నరసింహారెడ్డి, శివారెడ్డి, పాల్వాయి శ్రీకాంత్, నేరుడు నాగేష్, ముత్యాల వినోద్, బాల్ రెడ్డి, డోలక్ ప్లేయర్ కప్పాటి జగన్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్ ఉదారత





నవతెలంగాణ- బడంగ్‌పేట్

ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు స్వీపర్లకు బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్ మానవతా హృదయంతో తన సొంత నిధుల నుండి రూ.24వేల రూపాయల చెక్కులను వారికి బుధవారం అందజేశారు. మహేశ్వరం నియోజక వర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెండు నెలలుగా స్లీపర్స్‌కు జీతం రాకపోవడంతో డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్ స్పందించి.. తన సొంత నిధుల నుండి రూ.24 వేల రూపాయల చెక్కును లక్ష్మమ్మ, ఝాన్సీలకు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లా డుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్స్‌ను రెగ్యులరైజేషన్ చేసి జీతాలు సకాలంలో అందజేయాలని కోరారు. కార్పొరేషన్ నుండి కూడా స్కూళ్లకు నిధులు కేటాయించడం జరిగిందని, కొన్ని కారణాల వలన స్వీపర్లకు కేటాయించడంలో ఆలస్యం జరిగిందన్నారు. మున్సిపల్ నుండి స్వీపర్లకు జీతం వచ్చే విధంగా తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

అంతర్జాతీయ ఇన్నోవేటివ్

స్పైన్ సర్జరీ టెక్నాలజీ వార్షిక సదస్సు

నవతెలంగాణ-సిటీబ్యూరో

27వ న్యూరో-స్పైన్ సర్జన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వార్షిక సమావేశం, 450 కుపైగా స్పైన్ సర్జరీ నిపుణులను ఒకచోట చేర్చి ఈ రంగంలో అన్వేషితమైన అభివృద్ధులను పరిశీలిం చనుంది. ఈ సమావేశం హైదరాబాద్‌లో జరుగనుండగా, కిమ్స్ హాస్పిటల్, సికింద్రాబాద్‌లో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. ఈ సంవత్సరపు థీమ్, "స్పైన్ సర్జరీని ఆప్టిమైజ్ చేయడం", సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణల ద్వారా శస్త్రచికిత్సా ఫలితాలను మెరుగుపరచడంపై దృష్టి సారిస్తుంది. ఈ సమావేశంలో కొరియన్ స్పైనల్ న్యూరోసర్జరీ సొసైటీ, బ్రిటీష్ అసోసియేషన్ ఆఫ్ స్పైన్ సర్జన్స్, బ్రెజిలియన్ స్పైన్ సొసైటీతో ప్రముఖ భాగస్వా మ్యాలు ఉండనున్నాయి. ముఖ్యంగా రోబోటిక్-అసిస్టెడ్, నావిగేషన్-గైడెడ్ స్పైన్ సర్జరీలు, ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీలు, కట్టింగ్-ఎడ్జ్ ఇమేజింగ్ టెక్నాలజీల గురించి చర్చించనున్నారు. ఈ సమావేశాన్ని కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఎండీ అండ్ చైర్మెన్ డాక్టర్ బి.భాస్కర్‌రావు, న్యూరో సర్జరీ రంగంలో పేరు ప్రఖ్యాతి గాంచిన ప్రొఫెసర్ పి.ఎస్.రమణి, ప్రొఫెసర్ కె.వి.ఆర్ శాస్త్రి, ప్రొఫెసర్ బటుక్ ప్రారంభించనున్నారు. ఈ సదస్సు ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి





● మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాల్సిన అవసరం ఉందని, అప్పుడే వారికి జన్మించే పిల్లలు ఆరోగ్యంగా ఉంటా రని మేయర్ చిగిరింత పారిజాత నర్సిం హారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్‌లో అంగన్‌వాడీ హయత్ నగర్ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన పోషణ అభియాన్ (పోషణ మాసం) పంపిణీ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొ రేషన్ మేయర్ చిగి రింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ...గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవడం వల్లనే వారికి జన్మించే బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని, గర్భిణీ స్త్రీలు పోషకా హారాలు ఉన్న పదార్థాలు ఎక్కువ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, సీడీపీవో రేణుక, ఎన్ఆం"హెచ్ఎం జిల్లా కో ఆర్డినేటర్ ఆశ్రిత, జిల్లా కో ఆర్డి నేటర్ శ్రీనివాస్, సూపర్ వైసర్ అనిత, అంగన్‌వాడీ టీచర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ఏఐటీయూసీ' వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్ద అంబర్‌పేట్

పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీ-2 సీపీఐ పార్టీ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఈ నెల 23, 24వ తేదీల్లో తుక్కుగూడలో రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహించనున్నట్టు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఆటో కార్మికులకు నెల వారీగా 12,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్క కార్మికుడికి రాష్ట్ర ప్రభుత్వం పదిలక్షల ఇన్సూరెన్స్, డబుల్ బెడ్ రూమ్, 50 సంవత్సరాలు దాటిన కార్మికునికి పెన్షన్ నెలకు 5000 రూపాయల చొప్పున ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల సమస్యలు పరిష్కరించే వరకూ పోరాడుతామని అన్నారు. అనంతరం ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ అజ్మీర హరి సింగ్ నాయక్ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ముత్యాల యాదిరెడ్డి, ఏఐటీయూసీ అబ్దుల్లాపూర్మెట్టు మండల అధ్యక్షులు దాసరి ప్రసాద్, ఏఐటీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేతరాజు,వేషాల నరసింహ, పుల్లయ్య, నారాయణ, నరసింహ, ఈశ్వరయ్య, రాములు, శ్రీనివాస్ సాగర్, మల్లెపల్లి రవి, శ్రీనివాస్ సాగర్, నన్నేసాఫ్, అంజి, నోకియా నాయక్, తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య సమర యోధులు

గోపాల్ రెడ్డిని సన్మానించిన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ - ఎల్బీనగర్

స్వాతంత్ర్య సమరయోధులు మన్నే గోపాల్ రెడ్డిని సీపీఐ(ఎం) నాయకులు సన్మానించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో, వెట్టి చాకిరీకి, బానిసత్వానికి వ్యతిరేకంగా ఎర్ర జెండా ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాలలో పాల్గొని జైలు జీవితం గడిపిన మన్నే గోపాల్ రెడ్డిని బుధవారం సీపీఐ(ఎం) నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నైజం రాజు రజాకార్ల అరాచకాలపై తిరుగు బాటు చేసిన గోపాల్ రెడ్డిని అప్పటి జ్ఞాపకాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాలం పాటు జైల్లో ఉన్నానని తెలిపారు. ఏడు నెలల కాలం పాటు ఔరంగాబాద్ జైల్లో నిర్బంధించారని గుర్తు చేశారు. తనతో పాటు ధర్మ భిక్షం మరి కొంతమంది కామ్రేడ్స్ జేమ్స్‌ను జైల్లో నిర్బంధించారని చెప్పారు. గుడిమల్కాపురంలోని వడ్ల పాపయ్య, అవసలి రామాచారి గుడి మల్కాపురం గ్రామంలో నిర్బంధించి జైల్లో తోచారని తెలిపారు.

మొదటి సారి చంచల్‌గూడ జైల్లో పెట్టారని, అనంతరం ఔరంగాబాద్ జైలుకు తరలించారని అన్నారు. ఔరంగాబాద్ జైలులో మన్నే గోపాల్ రెడ్డికి తీవ్ర అస్వస్థతకు గురి అయితే ఒక రోజు పాటు మొత్తం ఖైదీలతో దీక్ష చేసి జైల్లో ఉన్న ఖైదీలకు డాక్టర్ని పిలిపించి వైద్య సేవలు అందించారని అప్పటి జ్ఞాపకాలు గుర్తు చేశారు. ధర్మబిక్షం నిరాహార దీక్షలు చేయగా జైలు సూపరిండెంట్ పిలిపించి అనారోగ్యం గురైన ఖైదీల అందరికీ వైద్యం చేయించారని చెప్పారు. ఔరంగాబాద్ జైల్లో కోమటి నరసయ్య సూర్యాపేట నుండి ఇద్దరు కామ్రేడ్స్ ఎర్రబోతు రామిరెడ్డి, 14 మంది జైల్లో ఉన్నారని, వారందరినీ 1949 సెప్టెంబర్ 17న విడుదల చేస్తే కొంత మందిని 18న విడుదల చేశారని గోపాల్ రెడ్డి చెప్పారు. గోపాల్ రెడ్డి తండ్రికి అన్నకు తెలవకుండా రాత్రి వేళలో ఆంధ్ర మహాసభలో కమ్యూనిస్టు పార్టీలో కార్యక్రమాలు నిర్వహించారని పేర్కొన్నారు. ఒక దాడికి వెళ్ళగా ఆ దాడిలో గోపాల్ రెడ్డిని చూసి తన తండ్రికి, అన్నకి తెలిసింది అన్నారు. అనేక కష్టాలు ఎదురుకొని ఎర్రజెండా వెలుగులో అనేక గ్రామాలను సందర్శించి, అనేక గ్రామాలలో భూస్వాములను తరిమికొట్టామని వివరించారు. గోపాల్ రెడ్డికి ఐదుగురు అన్నదమ్ములు మన్నె సత్యనారాయణ రెడ్డి, మన్నె నారాయణరెడ్డి, మన్నే రామకృష్ణారెడ్డి, మన్నే మోహన్ రెడ్డి, సోదరులు ఉన్నారని, అక్కలు చల్లూరి అరుణ, చిమ్ముల కరుణ, కొమురెల్లి అనురాధ, ఉన్నారని చెప్పారు. రజాకార్ సైన్యము దయ్యాల మర్రి వద్ద నారాయణపురానికి పోయి వచ్చే వాళ్ళని అడ్డుకొని వారి మెడలో ఉన్న తాళిబొట్లు ఇతర ఆభరణాలను దోచుకునేవారని అన్నారు. అంతేకాదు తర్వాత మహిళల మీద అఘాయిత్యం, పురుషులను కొట్టడం ఇలాంటి చర్యలకు రజాకార సైన్యం పాల్పడేదని వెల్లడించారు. దయ్యాల మర్రి వద్ద రజాకార్లను ముగ్గురిని రక్షణ దళంతో కలిసి చంపి వేశామని చెప్పారు. ఈ పోరాటంలో పేద, ధనిక తేడా లేకుండా నిజాం సైన్యం దొరల పెత్తందారి విధానాలకు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేసినట్టు పేర్కొన్నారు. ఆ పోరాటంలో కొంతమంది మా ప్రాంతం నాయకులు కూడా బలి అయ్యారని చెప్పారు. గుత్తా సీతారాం రెడ్డి లాంటి వారిని చంపేశారని అన్నారు.

నేటి యువత ప్రశ్నించే తత్వంతో ఉండాలని సూచించారు. సమాజంలో జరుగుతున్న అక్రమాలు, అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాజకీయ చైతన్యం కలిగి ఉండాలన్నారు. సీపీఐ(ఎం) నాయకులు చంద్ర మోహన్ మాట్లాడుతూ పేదల కోసం, వెట్టి చాకిరికి, దోపిడీలకు వ్యతిరేకంగా ఎర్ర జెండా ఆధ్వర్యంలో అనేక పోరాటాలు జరగడంతో గ్రామాలల్లోని ప్రజలకు స్వేచ్ఛ లభించిందని అన్నారు. కమ్యూనిస్టుల వలనే బానిస బ్రతుకులకు విముక్తి లభించిందని అన్నారు. దేశం కోసం, ప్రజల కోసం పోరాడింది కమ్యూనిస్టులే అన్నారు. మన్నె గోపాల్ రెడ్డిని సన్మానించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం చంద్రమోహన్, జిల్లా కమిటీ సభ్యులు కీసరి నర్సిరెడ్డి, సర్కిల్ కమిటీ సభ్యులు చింతపల్లి కృష్ణయ్య, కుంభం జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

పలు చోట్ల లడ్డూ వేలం పాట







నవతెలంగాణ - మలక్‌పేట్

మలక్‌పేట్ ఆనంద నగర్‌లోని వినాయకుడికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి లడ్డు వేలం పాట వేశారు. మొదటి లడ్డు ఎల్‌బి శాస్త్రి రూ.47,000లకు, రెండో లడ్డు రూ.50,000లకు బొట్ల సత్తయ, మూడో లడ్డు రూ.26,201లకు సుబ్బారావులు దక్కించుకున్నారు.అనంతరం వినాయకుడిని ఊరేగించి హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేశారు.



నవతెలంగాణ - పెద్దఅంబర్‌పేట్

పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధి 23వ వార్డులోని శిల్పి కాలనీలో గణపతి మండపం వద్ద మంగళవారం రాత్రి నిర్వహించిన వేలం పాటలో రూ.62,500లకు లడ్డూను కలందర్ రెడ్డి, అక్షయ దంపతులు దక్కించుకున్నారు. అలాగే పూజ కలశంను గోవింద్ రెడ్డి పద్మ దంపతులు వేలం పాటలో దక్కించుకున్నారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రాయింగ్ కాంపిటీషన్లో చిన్నారులకు అసోసియేషన్ సభ్యులు బహుమతులు అందజేశారు.



నవతెలంగాణ - చంపాపేట్

యాకత్‌పురా నియోజకవర్గం ఐఎస్‌సదన్ డివిజన్ పరిధి లక్ష్మి నగర్ కాలనీలోని సాయి బాబా ఆలయంలో వినాయకుడి లడ్డు వేలం పాటలో మొదటి లడ్డును కల్యాణి చంద్రశేఖర్ రూ.లక్షా 10వేలకు, రెండో లడ్డును కృష్ణస్వామి రూ.76వేలు, మూడో లడ్డును శశికిరణ్ రూ.11 వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, చైర్మెన్ ప్రసాద్ రావు, అభిమానులు పాల్గొన్నారు.

వైర్‌మెన్ సూపర్‌వైజర్ అప్లికేషన్ల తేదీలను పొడిగించండి



● సాంకేతిక విద్యా శిక్షణా మండలి కార్యదర్శి పులయ్యకు వినతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

వైర్‌మెన్ సూపర్‌వైజర్ అప్లికేషన్ల తేదీలను పొడిగించాలని తెలంగాణ ప్రయివేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం సాంకేతిక విద్యా శిక్షణా మండలి కార్యదర్శి ఎ.పుల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. స్పందించిన కార్యదర్శి ఈ నెల 23వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు తెలిపారు. సూపర్‌వైజర్ పరీక్ష తేదీలో ఎలాంటి మార్పు ఉండదని ఎలక్ట్రీషన్ ప్రతినిధులకు తెలిపారు. అలాగే ఎలక్ట్రీషన్ అసోసియేషన్ ప్రతినిధులు తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ ఇన్ బోర్డ్ కార్యదర్శి టి.కాంతారావుకు కూడా వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పరీక్షల కోసం ఈ మధ్య కాలంలో సెలవులు ఎక్కువగా రావడం వల్ల, ఆన్‌లైన్ అప్లై కావడం వల్ల పరీక్ష రాసే అభ్యర్థులకు తెలియకపోవడం వల్ల ఇబ్బందులకు గురైనట్టు ఎలక్ట్రీషన్ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో తెలంగాణ ఎలక్ట్రికల్ లైసెన్స్ బోర్డు సభ్యుడు నేమాల బెనర్జీ, కందుకూరి మహేష్, వినోద్‌రావు, సత్యనారాయణ, రామ్‌రెడ్డి, ఎం.నరేంద్రచారి, సుధాకర్, దేశాయేగౌడ్, చింతల రాము, ఊరు పక్క నరేష్, కె.నాగయ్య, రాష్ట్ర అధ్యక్షుడు నక్క యాదగిరి ఉన్నారు.

వారం రోజులపాటు శిక్షణా తరగతులు

వైర్‌మాన్ సూపర్‌వైజర్ పరీక్షలు రాసే అభ్యర్థుల కోసం ఈనెల 23వ తేదీ నుంచి వారం రోజులపాటు ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు నక్క యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాల కోసం 7989349899 నెంబర్ సంప్రదించాలని కోరారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



నవతెలంగాణ-హస్తినాపురం

హస్తినాపురం డివిజన్‌లో చేపడుతున్న డివైడర్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ కాంట్రాక్టర్‌కు సూచించారు. సాగర్ రింగ్ రోడ్ నుంచి బొబ్బిలి దామోదర్ రెడ్డి గార్డెన్ సర్కిల్ వరకు మరియు సాగర్ రింగ్ రోడ్డు నుంచి టీకేఆర్ కాలేజ్ కమాన్ వరకు నిర్మిస్తున్న డివైడర్ నిర్మాణ పనులను కార్పొరేటర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ 1.80 కోట్లతో డివైడర్ నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్య రాకుండా నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు.

డివిజన్‌లో క్రీడారంగానికి ప్రాధాన్యత..

క్రీడా రంగానికి ప్రాధాన్యతనిస్తూ జీహెచ్ఎంసీ నిధులతో సాగర్ రింగ్ రోడ్డుపై ఓవర్ కింద సుమారుగా రూ1.80 కోట్లతో పలు రకాల క్రీడలకు సంబంధించిన నిర్మాణాలు త్వరలో చేపడతామని కార్పొరేటర్ సుజాత నాయక్ తెలిపారు. షటిల్ కోర్ట్, ఓపెన్ జిమ్ నెట్, క్రికెట్, వాలీబాల్ ఆడుటకు మరియు ఉద్యానవనం నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరైనట్లు కార్పొరేటర్ తెలిపారు. అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కార్పొరేటర్ వెంట ఏ.ఈ మల్లికార్జున గౌడ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, బిక్కు నాయక్, స్థానిక కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పేదలకు ఇచ్చిన

ఇంటి స్థలాలను క్రమబద్ధీకరణ చేస్తాం



● కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

గతంలో పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలను క్రమబద్ధీకరణ చేసి ఆదుకుం టామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్‌పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ స్థానికులు బుధవారం కేఎల్ఆర్‌తో తుక్కుగూడ కార్యాలయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు స్వర్గీయ మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ పేద ప్రజలకు ఇచ్చిన ఇంటి స్థలాలను వారికే ఇవ్వడం జరుగుతుందన్నారు. వారికి అన్యాయం జరగదు అని చెప్పారు.పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలను క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. జిల్లెలగూడ గ్రామపంచాయతీగా ఉన్నప్పుడు 1986లో ఇంటి స్థలాలను ఇచ్చారని... నాటి భూమి కోర్టు పరిధిలో ఉండడం వల్ల పోజిషన్ ఇవ్వలేదని కేఎల్ఆర్ దృష్టికి పలువురు తీసుకొచ్చారు. గత పాలకుల చుట్టు తిరిగినా న్యాయం జరగలేదని వాపోయారు. స్పందించిన లక్ష్మారెడ్డి... తప్పకుండా కోర్టు కేసు పూర్వాపరాలు పరిశీలించి.. న్యాయ నిపుణులతో చర్చించి పేదలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అవసరమైతే కోర్టు కేసులకు అయ్యే ఖర్చును భరిస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. ప్రస్తుత ఇందిరమ్మ రాజ్యంలో ఎవరికీ అన్యాయం జరగదని అన్నారు. ఈ సమావేశంలో మీర్‌పేట్ ప్రజాప్రతినిధులు భాస్కర్ రెడ్డి, రామచంద్రయ్య, మదన్ పాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సత్కారాలతో మరింత బాధ్యత పెరుగుతుంది : చంద్ర శేఖర్ గుప్త



నవతెలంగాణ-ఎల్బీనగర్

సత్కారాలతో మరింత బాధ్యత పెరుగుతుందని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, అష్టలక్ష్మీ దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మెన్ గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్త అన్నారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని వాసవీ కాలనీ నివాసుల సంక్షేమ సంఘం మహ గణపతి నవరాత్రి ఉత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిశాయి. దానిలో భాగంగా సుదీర్ఘకాలంగా వాసవీ కాలనీ అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేసిన అష్టలక్ష్మీ దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మెన్ గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తను బుధవారం గణేష్ ఉత్సవ కమిటీ చైర్మన్ చిలుక ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ, కాలనీ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా చంద్రశేఖర్ గుప్త మాట్లాడుతూ సత్కారాలతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. సమాజ, ఆధ్యాత్మిక సేవకు వయస్సుతో సంబంధం లేకుండా అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
గురువారం | సెప్టెంబర్ 19, 2024 | www.navatelangana.com

ఘట్ కేసర్ నుంచి సికింద్రాబాద్‌కు మెట్రో డీలక్స్ బస్సులు



- చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత

నవతెలంగాణ-బోడుప్పల్

ఘటకేసర్ నుంచి సికింద్రాబాద్ వరకు రద్దీ సమయాలలో అదనంగా మెట్రో డీలక్స్ బస్సులను ప్రవేశపెట్టినట్టు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో బుధవారం ఆమె మాట్లాడుతూ ఘట్ కేసర్ బస్టాండ్ నుంచి ఉదయం 7:45 నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు, సికింద్రాబాద్ నుంచి ఉదయం 6.40 నుంచి సాయంత్రం 5.25 వరకు ప్రతి 30 నిమిషాలకు మెట్రో డీలక్స్ బస్సు సౌకర్యం ఉంటుందన్నారు. ఘట్ కేసర్ నుంచి సికింద్రాబాద్ వరకు ప్రతి 8 నిమిషాలకు ఆర్డినరీ బస్ సౌకర్యం ఉందని, అదనంగా రద్దీ వేళలలో నడుస్తున్న మెట్రో డీలక్స్ బస్సులను ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి



నవతెలంగాణ- మేడ్చల్

సిమెంటు రెడీమిక్స్ లారీ ఢీకొట్టడంతో మహిళ మతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.బుధవారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న జాతీయ రహదారి 44పై ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న భార్య భర్తలను వెనుక నుండి రెడీమిక్స్ లారీ ఢీ కొట్టింది. రత్నం అనే మహిళ(55) లారీ వెనక టైర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటనలో రత్నం భర్తకు గాయాలయ్యాయి. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే



- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. సాగర్

నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. సాగర్ అన్నారు. సీపీఐ(ఎం) కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ సభను కాప్రా సర్కిల్ కార్యదర్శి జి. శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాటాన్ని ఎలాంటి పోరాట చరిత్ర లేని కొందరు వక్రీకరిస్తున్నారని తెలిపారు. దీనిని రెండు మతాల మధ్య కొట్లాటగా చిత్రీకరిస్తున్నారన్నారు. ఈ పోరాటంలో మొదట బలిదానమైంది దొడ్డి కొమరయ్య అన్నారు. అలాగే తాను పండించిన పంటను అక్రమంగా దోచుకు వెళ్తుంటే తిరగబడి ఎదురొడ్డి పోరాడిన వీర వనిత చిట్యాల ఐలమ్మ అన్నారు. ఈ సాయుధ పోరాటం ప్రపంచవ్యాప్తంగా ప్రభావితమైనదని చెప్పారు. ఈ పోరాట స్ఫూర్తితోనే భూసిలింగా చట్టాన్ని తీసుకొని వచ్చి సమగ్ర కౌలు దారి చట్టాన్ని అమలు చేశారని తెలిపారు.

రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ఆర్ఎస్ఎస్ బీజేపీ ప్రస్తుతం ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. వీటి ప్రయత్నాలను తిప్పి కొట్టాలని అన్నారు. పోరాట స్ఫూర్తితో రాబోయే కాలంలో హక్కుల కోసం పోరాటం చేయవలసిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి, కాప్రా సర్కిల్ కార్యదర్శి జి. శ్రీనివాసులు, కమిటీ సభ్యులు పి. గణేష్, బి.వి సత్యనారాయణ, సిహెచ్ ప్రసాదు, వెంకటాచారి, కే.వెంకట్,శివ నారాయణ, నాగరాజు, నాయకులు యాదగిరిరావు, శ్రీమన్నారాయణ,టి.నరసింహ, జి.వి రావు, ఎమ్మెస్ రావు తదితరులు పాల్గొన్నారు.

సఫిల్‌గూడ రైల్వే నూతన భవనం జాతికి అంకితం

- సఫిల్ గూడ నూతన రైల్వే స్టేషన్ భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్ ఎమ్మెల్యే మర్రి

నవతెలంగాణ-నేరేడ్ మెట్

మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సఫిల్ గూడా రైల్వేస్టేషన్ లో నూతనంగా నిర్మించిన కాన్కోర్స్ ప్రాంతంతో బుకింగ్ కార్యాలయం, ప్లాట్ ఫారం, పార్కింగ్, సర్క్యులేటింగ్, దివ్యాంగజన సౌకర్యాలు, విజ్ కౌంటర్, ర్యాంప్, ఇంటర్ ట్రాన్స్‌ఫార్ ప్లాట్ ఫారం.. రూ.2. 23 కోట్లతో నిర్మించిన భవనాలను బుధవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ లు శ్రవణ్, క్యాసం రాజ్యలక్ష్మి, సునీత శేఖర్ యాదవ్, మేకల సునీత రాము యాదవ్, రైల్వే అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ 25 ఏండ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, ప్రతిపక్షంలో ఉంటే నిధులు రావు అనే బాధ అప్పట్లో లేకుండేనన్నారు. ఇక్కడి ప్రభుత్వం లెక్క కేంద్ర ప్రభుత్వం ఆలోచించి ఉంటే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను రూ. 750 కోట్లు పెట్టి ఎందుకు ఆధునీకరిస్తుందని



ప్రశ్నించారు. గతంలో సున్నాలు వేశారు తప్ప ఇన్ని డబ్బులు ఎప్పుడూ పెట్టలేదని... ఒకప్పుడు పందికొక్కులు, కంపువాసన ఉండేదని... ఇప్పుడు విమానాశ్రయాల లెక్క తళతళలాడుతున్నాయని తెలిపారు.

990 కిలోమీటర్ల కొత్త రైల్వేలైన్లు 34 వేల కోట్ల రూపాయలతో నిర్మించారని తెలిపారు.. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఉన్న రైల్వే స్టేషన్లు, రైల్వే లైన్లు అన్నీ పరిశీలించానని. గుండ్లపోచంపల్లిలో బ్రిడ్జ్ పనులు చివరిలో ఆగిపోయి ఉన్నాయన్నారు. ఎందుకని అడిగితే రూ. 70 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని, పనులు ఆగిపోయాయని చెప్పారన్నారు. ఎవరి డబ్బు అయినా ప్రజలదే... కేంద్ర డబ్బులతోనే చేయండి అని చెప్పి చేయిస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు, సమన్వయం లేదని కేంద్రమంత్రి దష్టికి తీసుకొని వెళితే వందశాతం నిధులు కేంద్రమే ఇస్తుందని హామీ ఇచ్చారు. తుర్కపల్లి నగర్, వాజ్ పేయి నగర్ బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలని, ఎంఎంటీఎస్ పెంపు, రైల్వే స్టేషన్ పెంపు, స్టేషన్ ఆధునీకరణ పనులు అన్నీ చేపించే బాధ్యత తమదన్నారు.

నియోజకవర్గం పరిచయం కావాలని ఐదు నెలలుగా పక్షి లెక్క తిరుగుతున్నా అన్నారు. అయినా తనకు టైం సరిపోవట్లేదని, నేను ఫ్యూర్ పొలిటికల్ లీడర్ నని, తిరగడమే నా పని, మా తపన పదవి ఎన్నిరోజులు ఉంది అనేది కాదు.ప్రజలకు ఏం చేశాం, ఎంత దగ్గర ఉన్నాం అనేది ముఖ్యమన్నారు. ఫ్లెక్సీలమీద, శిలాఫలకాల మీద పేరు కోసం ఆరాటపడే వాళ్లం కాదనీ, కానీ ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు, ఎంపీలకు తగిన గౌరవం ఇవ్వాలని సూచించారు. మల్కాజిగిరి చరిత్రలో మళ్ళీ ఇంత మెజారిటీ రాకపోవచ్చు అన్నారు. ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నానని తెలిపారు.

ఖాళీ స్థలంలో వాకింగ్ పార్కు ఏర్పాటు చేయాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వినతిపత్రం

నవతెలంగాణ-ఘట్కేసర్

ఔటర్ రింగ్ రోడ్డుని అనుకోని ఉన్న ఖాళీ స్థలంలో వాకింగ్ పార్కు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) నాయకులు చింతల యాదయ్య మండల కార్యదర్శి సబిత కోరారు. వారి ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్‌కు, కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ ఘటకేసర్ మున్సిపల్ పరిసర ప్రాంతాలలో ప్రజలకు వాకింగ్ చేసుకోవడానికి ఒక పార్క్ స్థలం కూడా లేదని తెలిపారు. ఘటకేసర్ హైదరాబాద్‌కు ఆనుకోని ఉండడంతో జనాభా విపరీతంగా పెరిగిందని, గతంలో ఉన్న గ్రామ పంచాయతీలు ప్రస్తుతం మున్సిపాలిటీలో విలీనం అయ్యాయని కాబట్టి ఆరోగ్య రిత్యా రోజు ఉదయం సాయంత్రం వాకింగ్‌కు వెళ్లేవారి కోసం పార్కును ఏర్పాటు చేయాలని కోరారు. వాకింగ్‌కు వెళ్లేవారు రోడ్డుపైన నడుస్తుంటే యాక్సిడెంట్ అయ్యే అవకాశం ఉందన్నారు. కాబటి ఖాళీ స్థలాన్ని హెచ్ఎండీఏ ఔటర్ రింగ్ రోడ్డు అధికారులు



పార్క్‌కు కేటాయించి అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని కోరారు. ఈ మేరకు మున్సిపల్ బాడీలు పార్టీలకు అతీతంగా తీర్మానం చేసి హెచ్ఎండీఏ అధికారాలకు ప్రణాళికను పంపాలని కోరారు. హెచ్ఎండీఏ అధికారులు మన ప్రాంతంలో అనుమతి పేరిట కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నారు కానీ ఎలాంటి అభివద్ధి కార్యక్రమాలు చేయడం లేదని ఆరోపించారు. అందుకే ఈ స్థలాన్ని పార్క్ కు కేటాయించాలని మున్సిపల్ సమావేశంలో తీర్మనించి హెచ్ఎండీఏ అధికారులకు ప్రణాళికను అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు చంద్ర మోహన్ , కడమంచి యాదగిరి, ఇనహ్యత్ ఖాస్, తెలంగాణ ఉద్యమకారులు బాబు చరి తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి



- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్ మెట్

పార్టీలకు అతీతంగా మల్కాజిగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సఫిల్ గూడ రైల్వే స్టేషన్ లో నూతనంగా నిర్మించిన రైల్వే భవనం ప్రారంభోత్సవం సందర్భంగా బుధవారం ఎంపీ ఈటల రాజేందర్‌తో కలసి ఎమ్మెల్యే ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ రైల్వే అధికారుల దృష్టికి ఇదివరకే పలు సమస్యల పరిష్కారం కోసం సంప్రదించానని, మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో మున్ముందు మల్కాజిగిరి నియోజక వర్గ అభివృద్ధికి కలసి పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మేకల సునీత రాము యాదవ్, శ్రవణ్, రాజ్యలక్ష్మి, రాము యాదవ్, డీఆర్ఎం విష్ణోయి, రైల్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత కల్పించండి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- ప్రెస్ అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-కాప్రా

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత కల్పించాలని ప్రెస్ అకాడమీ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం బుధవారం బూర్గుల రామకష్ణారావు భవన్‌లోని ప్రెస్ అకాడమీ ఛాంబర్ లో ప్రెస్ అకాడమీ చైర్మెన్‌ను ఎమ్మెల్యే కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు పెండింగ్‌లో ఉన్న ఇండ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత వంటి సౌకర్యాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దష్టికి తీసుకెళ్లాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తాను ముందుండి పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ పాల్గొన్నారు.

6 గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలి

- ఐద్వా మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వినోద

నవతెలంగాణ-కాప్రా

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని ఐద్వా మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వినోద డిమాండ్ చేశారు. బుధవారం ఐద్వా కాప్రా మండల మహాసభ నిర్వహించారు. ముందుగా వీరనారి మల్లు స్వరాజ్యం, చిట్యాల ఐలమ్మ, ఎస్ ఎస్ లక్ష్మీదేవిల చిత్ర పటాలకు పూలమాలవేసి 3వ మహాసభను ప్రారంభించారు. ఈ సందర్భంగా వినోద మాట్లాడుతూ చాలామంది ఇంటి అద్దెలు కట్టలేక, జీరో కరెంట్ బిల్లు రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్యాస్ సిలిండర్లు రూ. 2500 ఊసే లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చేదాకా పోరాటం ఆగదని తీర్మానం చేశారు. మహిళలపై పెరుగుతున్న లైంగికదాడులు, హత్యలు దాడులు అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయాలన్నారు 33 శాతం రిజర్వేషన్ కాగితాలకే పరిమితమైందని.. అమల్లోకి తీసుకరావాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ వచ్చినప్పటి నుంచి మహిళలపై హింస, దాడులు పెరిగాయని, మహిళలకు రక్షణ కరువైందన్నారు. ఎందరో మహిళలు సాయుధ పోరాటంలో, స్వాతంత్ర ఉద్యమంలో ముందుండి పోరాటం చేశారని గుర్తు చేశారు.

సీఐటీయూ జిల్లా నాయకులు కోమటి రవి, జి శ్రీనివాస్ మాట్లాడుతూ చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు దేశంలో సగభా



గంలో ఉన్నారని.. మహిళలు లేకుంటే సృష్టి లేదన్నారు. వారికి రక్షణ భద్రత కల్పించే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదని తెలిపారు. మద్యం, గంజాయి, డ్రగ్స్ అరికట్టాలని మహాసభల సందర్భంగా తీర్మానం చేశారు. రాష్ట్ర మహాసభలను, జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు పి మంగ మాట్లాడుతూ అనేక హక్కులు పోరాటం చేసి సాధించుకున్నామన్నారు.జిల్లా నాయకురాలు ఎన్ పద్మ శారద హాజరయ్యారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నూతన కమిటీని ఈ సందర్భంగా ఎన్నుకున్నారు. 19 మందితో కమిటీ వేశారు. గౌరవ అధ్యక్షులుగా జి సుభాషిణి, అధ్యక్షురాలుగా పి నాగమణి, ప్రధాన కార్యదర్శి సపియ సుల్తానా, కోశాధికారిగా నూర్జహాన్, ఉపాధ్యక్షులుగా ఎ.ప్రమీల, ఎస్.మణమ్మ సునీత, సుగుణ,సహాయ కార్యదర్శి గీత, విజయ, మౌనిక, ఎండీ మాసంబి, కమిటీసభ్యులుగా నాగలక్ష్మి, ప్రియాంక, ఎర్రోళ్ల లక్ష్మి, టి.కవిత, శశికళ రాణి, సుశీలలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఇద్దరి గొంతు కోసిన దుండగులు

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో ఇద్దరు వారి ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తుతెలియని దుండగులు గొంతు కోశారు.ఇందులో ఒకరు పరిస్థితి విషమంగా ఉంది.మరొకరు తీవ్రంగా గాయపడ్డారని మేడ్చల్ సీఐ సత్యనారాయణ తెలిపారు. బీహార్ కు చెందిన పవన్ కుమార్,సంతోష్ కిష్టాపూర్ గ్రామంలో నివాసం ఉంటున్నారు.ఈ ఘటన బుధవారం ఉదయం తెల్లవారుజామున జరిగింది.సంతోష్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆయనను వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

హెచ్‌సీఏ అవకతవకలను సీఎం దృష్టికి తీసుకెళ్తా



- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అండర్ 19 క్రికెట్‌లో అవకతవకలు జరిగాయని, ప్రతిభ కలిగిన క్రీడాకారులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి హెచ్‌సీఏ సభ్యులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నష్టపోయిన క్రీడాకారుల బంధువులు ఎంపీ దష్టికి తీసుకురావడంతో బాధితులకు మద్దతుగా బుధవారం ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియనికి ఎంపీ విచ్చేసి హెచ్‌సీఏ సెక్రెటరీ దేవ్ రాజ్‌ను కలిశారు. రెండేండ్ల నుంచి జరిగే టోర్నీలలోని క్రీడాకారుల డేటా, వారి ప్రతిభ గురించి అడిగారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. హెచ్‌సీఏ అండర్19 క్రికెట్‌లో అసలైన క్రీడాకారులకు ప్రాధాన్యత లేకుండా సెలెక్షన్స్ జరిగాయని బాధితులు తమ దష్టికి తీసుకొచ్చారని తెలిపారు. మంచి ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అనైతిక కారణాలను చూపి సెలక్షన్స్ నుండి తొలగించారన్నారు. హెచ్‌సీఏలో కీలక పాత్రగా వ్యవహరించాల్సిన సెక్రెటరీ స్థానంలో ప్రెసిడెంట్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. హెచ్‌సీఏను ప్రక్షాళన చేయాలని, ఇక్కడ జరుగుతున్న విషయాలపై సీఎం రేవంత్ రెడ్డి దష్టికి తీసుకెళ్తానన్నారు. క్రీడాకారుల ఎంపికలో హెచ్‌సీఏ అవకతవకలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



రూ. 55 వేలకు లడ్డూ కైవసం

నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిదిలోని శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం తొమ్మిది రోజులు స్వామి వారి పూజలు అందుకున్న లడ్డూను వేలం పాటలో రూ.55 వేలకు పిన్నపురెడ్డి స్వప్న మనోహర్ రెడ్డి దంపతులు దక్కించుకున్నారు. వారికి 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి చేతుల మీదుగా గణపతి లడ్డూను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండగలను కాలనీవాసుల కలిసి జరుపుకోవడంతోనే పండగ వాతావరణం ఉంటుందని తెలిపారు. అలా కాకుండా ఎవరి ఇంట్లో వారు ఉండేది మన సాంప్రదాయం కాదని అన్నారు. వినాయక చవితి పండగ వచ్చిందంటే పిల్లలకు,పెద్దలకు ఎనలేని ఆనందం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీ కుటుంబ సభ్యులు,ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దశల వారీగా అభివృద్ధి పనులు చేస్తాం...

- మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-కీసర

దశల వారీగా ప్రజలకు అభివృద్ధి పనులు చేస్తామని దమ్మాయిగూడా మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు.బుధవారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో 13వ వార్డు నర్సయ్య కాలనీ లో రూ.7 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, 14వ వార్డు ఎంఎల్ఆర్ కాలనీ లో రూ , 18 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం, మొత్తం రూ. 25 లక్షలు మున్సిపల్ సాధారణ నిధులతో అభివద్ధి పనులకు చైర్‌పర్సన్ శంకుస్థాపన చేశారు.అనంతరం ఆమె మాట్లాడుతూ దమ్మాయిగూడా మున్సిపాలిటీలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పాలకవర్గం



నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగమణి, కౌన్సిలర్ వసుపతి రమేష్ గౌడ్, ప్రజా ప్రతినిధులు కాలనీ ప్రెసిడెంట్ లు, మహిళలు ,కాలనీ వాసులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కుక్కలకు వ్యాక్సినేషన్ చేయించాలి



- నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి

నవతెలంగాణ-కీసర

కుక్కలకు ఫ్రీ వ్యాక్సినేషన్ చేయించాలని నాగారం మున్సిపల్ చైర్మెన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం నాగారం లో రాబీస్ ఫ్రీ తెలంగాణ బ్లూ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ , మిషన్ రాబీస్ సామూహిక రాబిస్ టీకా శిబిరంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ నాగారం పురపాలక సంఘ పరిధిలో మార్కెట్ నందు కుక్కలకు ఫ్రీ వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందని మీ పెంపుడు జంతువుల కుక్కలకు టీకాలు వేయించి నాగారంను రాబిస్ ఫ్రీ మున్సిపాలిటీగా మార్చడంలో మాకు సహాయ పడగలరని కోరారు. కుక్కల ఉత్పత్తిని తగ్గించే దిశగా నాగారం పురపాలక సంఘంలో జంతు జన నియంత్రణ కేంద్రాలను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి రాజేంద్ర కుమార్, 14వ వార్డ్ కౌన్సిలర్ బీజ్జా శ్రీనివాస్ గౌడ్, 18 వ వార్డ్ కౌన్సిలర్ పంగ హరిబాబు, మున్సిపల్ సిబ్బంది కాలనీ వాసులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



- మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ - జవహర్ నగర్

పర్యావరణాన్ని పరిరక్షించి, మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం జవహర్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది శానిటేషన్ పనులను నిర్వహించారు.కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన భారతదేశానికి తోడ్పడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్, మున్సిపల్ సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజామొయినుద్దీన్, నర్సింహా గౌడ్, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కుక్కలకు తప్పనిసరిగా టీకాలు వేయించండి.

ఇటీవల కాలంలో కుక్కల బెడద ఎక్కువ ఉన్నందున కుక్కలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం ప్రపంచ రాబిస్ డే సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు మున్సిపల్ పరిధిలోని పెంపుడు కుక్కలకు, వీధి కుక్కలకు బ్లూ క్రాస్ సంస్థ వారు వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతందని, ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకోగలరని కోరారు.

వినాయకునికి ఎమ్మెల్యే పూజలు

నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ బిఎన్‌రెడ్డినగర్ కాలనీలో వీబీ యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ పజురి పావనిరెడ్డి, అసోసియేషన్ సభ్యులతో కలసి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మూడు వేల మందికి అన్నదాన్నం చేశారు. గత 35 సంవత్సరాలుగా యూత్ అధ్వర్యంలో బిఎన్‌రెడ్డి నగర్‌కాలనీలో వినాయక పూజలు నిర్వహిస్తున్నమని నిర్వహకుడు కర్నెల్ల రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేమూర్ మహేష్ గౌడ్, నేమలి అనిల్, యూత్ సభ్యులు తిలకన్, సిద్ధు, నంగప్ప, శ్రీనివాస్, హన్మంత్, నంగమేష్, బలవంత రెడ్డి, శర్లప్ప, ప్రవీన్, విశాల్, అనంద్, శివకుమార్, భనుప్రకాష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.





మైనంపల్లి స్ఫూర్తితో పేదలకు ఆర్థిక సహాయం

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిట్టల నాగరాజు

నవతెలంగాణ-నేరేడ్ మెట్

కాప్రాలో నివాసం ఉంటున్న ఒక నిరు పేద కుటుంబం పెండ్లి ఖర్చు నిమిత్తం, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న కాంగ్రెస్ వినాయక్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు పిట్టల నాగరాజు బుధవారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు స్ఫూర్తితో మెదక్ ఎమ్మెల్యే రోహిత్ సూచనల మేరకు ఆ కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ పెండ్లి అనేది నూరేండ్ల బంధమని, ఆ బంధం ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆగిపోకూడదనే మంచి ఉద్దేశంతో వారికి ఆర్థికసహాయం చెయ్యడం జరిగిందని తెలిపారు. ఆ దేవుని ఆశీర్వాదం ఉండగా తనకు ఉన్నంతలో ప్రజలకు సేవ చేస్తానన్నారు.

సఫిల్ గూడలోని లేక్‌కు మల్కాజిగిరిలో ప్రతిష్ఠించిన మండపంలోని వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలివెళ్లాయి. ఈ సందర్భంగామాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావు సహచరులతో కలిసి స్వాగతం పలికారు.
నవతెలంగాణ-నేరేడ్ మెట్





శ్రీరామసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక లడ్డూ వేలంలో రూ.22,500కు లడ్డూను దక్కించుకున్న ఏం.యాదయ్య, ఏం సదానంద్, కే బాలరాజ్ ,రాకేష్ ,అనిల్ తదితరులు..
నవతెలంగాణ-సుల్తాన్ బజార్


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
9
హైదరాబాద్
గురువారం | సెప్టెంబర్ 19, 2024 | www.navatelangana.com



నాంపల్లి,గాంధీభవన్, పటేల్ నగర్ లోని సాయికృపా అపార్ట్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన మహా గణపతి లడ్డు వేలంపాటలో రూ.51వేలకు కైవసం చేసుకున్న లక్ష్మణ్ బ్రదర్స్...లడ్డు కైవసమ్ చేసుకున్న లడ్డు గ్రైతలను సన్మానించి లడ్డు అందించిన అసోసియేషన్ సభ్యులు నర్సింహ రావు,పాల్, ప్రేమ్ కుమార్, మల్లేష్, కిషోర్, వరుణ్, నరేష్, యశవంత్, గిరీష్, ఆకాష్, పదం తదితరులు..
నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రెండోరోజూ కొనసాగిన నిమజ్జనం





ఊపిరిపీల్చుకున్న పోలీసులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మహానగరంలో గణేశ్ నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మంగళవారం ప్రారంభమైన ప్రధాన శోభయాత్ర బుధవారం అర్ధరాత్రి కొనసాగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. 11రోజులపాటు భక్తుల చేత పూజలందుకున్న గణనాథుల నిమజ్జనం తుదిఘట్టానికి చేరుకో వడంతో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.. మంగళవారం ప్రధాన నిమజ్జనం సందర్భంగా హైదరాబాద్, రాచకొండ రెండు కమిషనరేట్ల పరిధిల్లో దాదాపు 25వేల మందితో భద్రతను కట్టుదిట్టం చేశారు. గణేష్ నిమజ్జన ప్రధాన ర్యాలీ బాలాపూర్ నుంచి మొదలై, ఆలీయాబాద్ మీదుగా చార్మినార్, మదీనా, అఫ్జల్ గంజ్, ఎంజే మార్కెట్, ఆబిడ్స్, లిబర్టీ నుంచి ట్యాంక్ బండ్‌కు చేరుకుంది. గ్రేటర్‌లో మొత్తంలో 358 కిలోమీటర్ల మేర శోభయాత్ర కొనసాగింది. నిమజ్జనాన్ని తిలకించేందుకు నగరంతోపాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. ఇదిలావుండగా నిమజ్జనం ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు పోలీసులు అమలు చేసిన వ్యూహాలు ఫలించాయి. గణేష్ నిమజ్జనంపై ప్రత్యేక దృష్టి సారించిన పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ముందస్తు చర్యలో భాగంగా ప్రత్యేక బారికేడ్లను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ ఆంక్షలను అమలు చేశారు. సమస్యాత్మక ప్రాంతాలు, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ప్రశాంత వాతావరణంలో శోభయాత్ర పూర్తి కావడంతో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు నిర్వాహకులకు, నగరవాసులు, అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఆలస్యంగా నిమజ్జన ప్రక్రియ : నగర సీపీ

గతంలో కంటే ఈ ఏడాది 3,4 గంటలు ఆలస్యంగా నిమజ్జన ప్రక్రియ జరిగినట్టు నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. పలు వాహనాలు బ్రేక్ డౌన్ అవ్వడంతో ఆలస్యమైందన్నారు. బుధవారం ఉదయం 10:30గంటల నుంచి అన్ని జంక్షన్లను, ఫ్లై ఓవర్ల నుంచి ట్రాఫిక్‌ను అనుమతించినట్టు తెలిపారు. గత పది రోజుల నుంచి హుస్సేన్ సాగర్‌లో లక్షకు పైగా గణనాథులను నిమజ్జనం చేసినట్టు పేర్కొన్నారు. నిన్న ఒక్కరోజే సుమారు 20 వేలదాకా నిమజ్జనం చేసినట్టు తెలిపారు.

ప్రతి రోజూ 6 నుంచి 8 మెట్రిక్ టన్నులకుపైగా చెత్త సేకరణ...



నగరంలో గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. రెండు రోజుల పాటు జరిగిన వినాయక నిమజ్జనంలో భాగంగా జీహెచ్ ఎంసీ సుమారు 12 వేల మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించారు. బాలాపూర్ నుంచి హుస్సేన్ సాగర్‌తోపాటు గ్రేటర్‌లో వివిధ మార్గాలల్లో దాదాపు 358 కిలోమీటర్ల మేర కొనసాగిన శోభ యాత్రలో భారీఎత్తున చెత్తాచెదారం, వ్యర్థాలను భక్తులు రోడ్లపై వేశారు. ఈ క్రమంలో నిమజ్జన రూట్లలో ఎప్పటికపుడు చెత్తను సేకరించేందుకు 10 వేల 500 మంది కార్మికులను ఈ చెత్తను సేకరించినట్లు వెల్లడించారు. హుస్సేన్ సాగర్ చుట్టూ బుధవారం అర్ధ రాత్రి వరకు కార్మికులు చెత్త సేకరణ, స్వీపింగ్ విధులు నిర్వహించారు. దీంతో పాటు వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం జీహెచ్‌ఎంసీ శాశ్వత, తాత్కాలిక, ఎక్సవేటర్ పద్ధతుల్లో ఏర్పాటు చేసిన 73 నిమజ్జన కొలనుల నుంచి వెయ్యి మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించినట్లు అధికారులు తెలిపారు. ఇందుకు గాను రెగ్యులర్ గా వినియోగించే 330 వాహనాలతో పాటు అదనంగా మరో 97 వాహనాలు, అలాగే రెగ్యులర్ గా వినియో గించే 40 జేసీబీలకు అదనంగా మరో 70 జేసీబీలను వినియోగించి ఈ చెత్తను తీసినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 7న శనివారం 8,337.96 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించగా, 16వ తేదీ వరకు 6,008.52 మెట్రిక్ టన్నుల నుంచి 17వ తేదీ వరకు ప్రతిరోజు యావరేజీగా 8,130.73 మెట్రిక్ టన్నుల చెత్తను కార్మికులు సేకరించారు. ఎప్పటికప్పుడు 572 వాహనాలతో శివారులోని జవహర్ నగర్ దంపింగ్ యార్డుకు చెత్తను తరలించినట్టు జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపారు.

పంచాయతీ సిబ్బంది వేతనాలపై బీఆర్ఎస్ మాట్లాడటమా..



- గ్రామ పంచాయతీ కారోబార్ అండ్ సిబ్బంది అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వంగా రవీందర్

నవతెలంగాణ-ముషీరాబాద్

గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల కోసం బి.ఆర్.ఎస్ నాయకులు మాట్లాడడం విడ్డూరం అని గ్రామ పంచాయతీ కారోబార్ అండ్ సిబ్బంది అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వంగా రవీందర్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రామ పంచాయతీ కారోబార్ సిబ్బంది జీతాలు పెంచాలని సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వంగా రవీందర్ హాజరై మండల ఇన్చార్జి లకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ. గత కేసీఆర్ పాలనలో గ్రామపంచా యతీ కారోబార్ సిబ్బందుల జీతాలు పది నుంచి 12 నెలల జీతాలు పెండింగ్‌లో ఉండెనని, అటువంటి పెండింగ్ జీతాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రత్యేక నిధుల కింద 150 కోట్లు కేటాయించి మా గ్రామపంచాయతీ కారోబార్ అండ్ సిబ్బందిలకు పెండింగ్‌లో ఉన్న జీతాలు ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఇచ్చారని తెలిపారు. గడిచిన 10 సంవత్సరాలలో కేసీఆర్ ప్రభుత్వంలో హరీష్ రావుని ఎన్నిసార్లు కలిసి జీతాల కోసం మొరపెట్టుకున్నా పట్టించుకోలేదని, ఇప్పుడు హరీష్ రావు గ్రామపంచాయతీ సిబ్బంది జీతాల కోసం మా తరపున మాట్లాడడం విడ్డూరంగా ఉందని, హరీష్ రావు మోసపూరిత మాటలకు ఇంకా మేము మోస పోమని, ఇకనైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు మాను కోవాలని, కల్లబొల్లి మాటలు మాట్లాడితే రాష్ట్రంలో నమ్మే వాళ్ళు ఎవరూ లేరని తెలియజేశారు.

10 ఏండ్లకు తెలంగాణ తల్లి విగ్రహం గుర్తుకువచ్చిందా..?



- కాంగ్రెస్ అధికార ప్రతినిధి గౌరీ సతీష్

నవతెలంగాణ-ముషీరాబాద్

బీఆర్ఎస్ పార్టీకి 10 ఏండ్ల తర్వాత తెలంగాణ తల్లి విగ్రహం గుర్తుకు రావడం హాస్యాస్పదం అని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ అన్నారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలోని కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గౌరీ సతీష్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ గత పది ఏండ్లుగా ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏనాడు తెలంగాణ తల్లి విగ్రహం గుర్తుకు రాలేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అగ్రభాగాన ఉన్నటువంటి కొండ లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ గురించి గానీ ఏనాడు ఆలోచించని బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు సెక్రటరీ ముందు మేము పెడదామనుకున్నాం.. మా మనసులోనే దాచుకున్నాం.. అనే విధంగా ఆలోచన చేయడం ఎంతవరకు సోచనేము ఒక్కసారి ఆలోచన చేయాలి అన్నారు. దాంతో పాటుగా దేశానికి సాంకేతికతను పరిచయం చేసి దేశంలో ఉన్నటువంటి యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించినటువంటి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తే దాన్ని మేము కొలుస్తామని అనడం ఎంతవరకు సమంజసం తెలపాలన్నారు. పది సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఎప్పుడు కూడా తెలంగాణ తల్లి విగ్రహం గురించి ఆలోచించని వారు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిపాలన కేంద్రంలో డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరిస్తామంటే ఓర్వలేక విమర్శలు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా మారకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

'గల్ఫ్ బాధిత కార్మికుల సంక్షేమం కోసం జీవోను తీసుకురావడం హర్షణీయం'



- సామాజిక కార్యకర్త తోకల తిరుమల్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

గల్ఫ్ బాధిత కార్మికుల సంక్షేమం కోసం సీఎం ఎ.రేవంత్ రెడ్డితో చర్చించి ప్రత్యేక జీవో నెంబర్.205ను తీసుకువచ్చిన వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు సామాజిక కార్యకర్త తోకల తిరుమల్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం హైదర్ గూడలోని ఎన్ఎస్-ఎస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం తోకల తిరుమల్ మాట్లాడుతూ తెలంగాణలోని లక్షలాది మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో వివిధ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, ఈ క్రమంలో అనేక మంది ఏజెంట్ల చేతుల్లో మోసాలకు గురవుతూ, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ జైళ్ళలో మగ్గుతున్నారని, గల్ఫ్ దేశాలలో కార్మికుల ఇబ్బందులను చూసిన ఆది శ్రీనివాస్ ఇటీవల సీఎం ఎ.రేవంత్ రెడ్డితో చర్చించి వారి సంక్షేమం కోసం ప్రత్యేకంగా జీవో 205ను తీసుకురావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఇందుకు సంబంధించి వారు రాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు వారు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య అధ్యక్షులు గొల్లపల్లి దయానంద్, భీం సైనిక్ దళ్ ఫౌండేషన్ అధ్యక్షులు కలకోటి సత్యనారాయణ, సినీ నిర్మాత మెరుగు అజయ కుమార్, రాజేశ్వర్ రావు, ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజలందరికీ మెరుగైన వైద్యం..

- హూమియోపతి వైద్యాన్ని సద్వినియోగించుకోవాలి
- హూమియోపతి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రజలకు మెరుగైన హూమియోపతి వైద్యాన్ని అంది స్తున్నామని నాంపల్లి ఏరియా ఆస్పత్రి ఆవరణలో గల ప్రభుత్వ హూమియోపతి డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి అన్నారు. బుధవారం నాంపల్లి ఏరియా ఆస్పత్రి ఆవరణలో గలహూమియోపతి డిస్పెన్సరీలోని ఆమె చాంబర్‌లో మాట్లాడుతూ... హూమియోపతి వైద్యం అన్ని రకాల వ్యాధులను నయం చేస్తుందన్నారు. ప్రజలు కాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, జ్వరం, చికున్ గున్యా వ్యాధులకు మందులను ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ వైద్యం రోగులలో ఇమ్యూనిటీ పెంచుతుందన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న రోగులు ఈ వైద్యంతో సులభం గా వాళ్ళ వ్యాధులను తగ్గించుకోవచ్చని సూచించారు. తమ డిస్పెన్సరీ పరిధిలోని అన్ని ప్రభుత్వ స్కూళ్లలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. వృద్ధాప్యం వైద్య శిబిరాలు కూడా నిర్వహించి వైద్య పరీక్షలు చేసి వృద్ధులకు ఉచితంగా మందులను అందించామన్నారు. హూమియో పతి వైద్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు యువత తమ జీవనశైలి మార్చు కోవాలని, జంక్ ఫుడ్ జోలికి వెళ్లకూడదని సూచించారు. బలమైన ఆహారం పండ్లు, కూరగాయలు, పాలు, ఆకుకూరలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. బీపీ, షుగర్ రోగులను పరీక్షించి మందులను అందిస్తున్నామ న్నారు. ప్రతిరోజు 9 నుంచి 4 గంటల వరకు వైద్యం అందిస్తామన్నారు. హూమియోపతి వైద్యాన్ని ప్రజలం దరూ సద్వినం చేసుకోవాలని కోరారు.

మహేష్ గౌడ్ సన్మాన సభను విజయవంతం చేయాలి



- తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ

నవతెలంగాణ-ముషీరాబాద్

ఇటీవల కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేసిన బొమ్మ మహేష్ గౌడ్ సన్మాన సభ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఓబీసీ ఎంపీల ఫోరం కన్వీనర్ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో... నేడు రవీంద్రభారతిలో జరుగుతుందని ఈ సన్మాన సభను విజయవంతం చేయాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం చిక్కడపల్లి లోని తెలంగాణ గౌడ కల్లు గీత సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో కమిటీ చైర్మెన్ బాలగౌని బాలరాజు గౌడ్, రాష్ట్ర కన్వీనర్ ఆయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మెన్ ఎల్లికటే విజయ్ కుమార్ గౌడ్,లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ కాంగ్రెస్ టీపీసీసీ నూతన అధ్యక్షులుగా బాధ్యత చేపట్టిన బొమ్మ మహేష్ గౌడ్‌కు ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమానికి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. మహేష్ గౌడ్ కు టీపీసీసీ అధ్యక్ష పదవి దక్కడం గౌడ కులస్తులకు దక్కిన గౌరవం అన్నారు. గత 30 సంవత్సరాలుగా ఏ ఒక్కరు గౌడ కులస్తులను పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ పార్టీ లో గౌడ కులస్తులకు అరుదైన గౌరవం దక్కిందన్నారు. ఈ సన్మాన సభకు దళిత బహుజనులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఆనందం,ఉపదేశం రెండూ ఉండాలి: డా. వాడ్రేవు వీరలక్ష్మి దేవి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సాహిత్య ప్రయోజనం ఆనందమా ఉపదేశమా అనే విషయంలో వాదోపవాదాలు ఎన్ని ఉన్నా సాహిత్యం ఆనందం కలిగించడంతోపాటు సామాజిక ప్రయోజనాన్ని సాధించేదిగా కూడా ఉండాలని ప్రముఖ రచయిత్రి, విమర్శకురాలు డాక్టర్ వాడ్రేవు వీరలక్ష్మీ దేవి అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో సాగుతున్న పరిణత వాణి ప్రసంగ పరంపరలో ఆమె బుధవారం తమ జీవితం, సాహిత్యాన్ని గురించి ప్రసంగించారు. అసమానతలు ఉన్న సమాజాన్ని సంస్కరించడం కూడా సాహిత్య ప్రయోజనాల్లో ఒకటని ఆమె తెలిపారు. మంచి రచయితలుగా ఎదగడానికి సాహిత్య అధ్యయనం చాలా ముఖ్యమని, అయితే ఇప్పటి రచయితలు అధ్యయనానికి ఎక్కువగా ప్రాధాన్యం ఇవ్వటం లేదని వీరలక్ష్మీ అన్నారు. చిన్నప్పటి నుంచి తమ తండ్రి చెప్పిన కథలు, చదివించిన పుస్తకాలతో పాటు గురువుల ప్రేరణ, సాహిత్య అధ్యయనం తనను సాహితీవేత్తగా మలిచాయని వివరించారు. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి ప్రసంగిస్తూ పరిణతవాణి ప్రసంగాలను పుస్తక రూపంలో అందిస్తున్నామని, ఇవి చదివిన వారికి ఎంతో స్ఫూర్తిని కలిగిస్తాయని చెప్పారు. ఇప్పటివరకు 110 మందికి పైగా ప్రసంగాలు చేశారని, అవి తెలుగు భాషా సాహిత్యాల గొప్పదనాన్ని చాటి చెబుతాయని వివరించారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ డాక్టర్ వీరలక్ష్మీ దేవి కథ, నవల, సాహిత్య విమర్శ, అనువాదం వంటి అనేక ప్రక్రియలలో అద్భుతమైన రచనలు చేశారని తెలిపారు. ఏ ప్రక్రియ చేపట్టినా రచన పరిణతి ఆమెలో కనిపిస్తుందని అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఏ. సిల్మా నాయక్ సమావేశకర్తగా పాల్గొన్నారు.

మేదర కులస్తుల సంక్షేమం కోసం ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- సబ్సిడీ పైన వెదురును సరఫరా చేయాలి
- జంట నగరాల మహేంద్ర సంఘం అధ్యక్షులు రేషం మల్లేష్



నవతెలంగాణ-ముషీరాబాద్

మేదర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 1000 కోట్లతో మేదర ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి మేదర కులస్తులకు సబ్సిడీ పైన వెదురును సరఫరా చేయాలని జంట నగరాల మహేంద్ర సంఘం అధ్యక్షులు రేషం మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం చిక్కడపల్లిలో జంట నగరాల మహేంద్ర సంఘం కార్యాలయంలో జంట నగరాల మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో.. ప్రపంచ వెదురు దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సంఘం అధ్యక్షులు రేషం మల్లేష్ మాట్లాడుతూ. రాష్ట్రంలోని బీడు భూములను వెదురు పెంచేందుకు ప్రతి కుటుంబానికి 5 ఎకరాలు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. ఉచితంగా వెదురు మొక్కలను సరఫరా చేయాలని పేర్కొన్నారు. వెదురు సహకార సంఘాలను పునర్ నిర్మించాలని కోరారు. మేదర కులస్తులకు ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలి నియమించాలని ఇందులో మెదర కులస్తులకే ఆకాశం కల్పించాలని కోరారు. రాబోయే అన్ని ఎన్నికల్లో మేదర కులస్తుల జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలని కోరారు. హైదరాబాదులో ని ఉప్పల్ బాగాయతులో మేదర ఆత్మగౌరభవనానికి కేటాయించిన స్థలంలో భవనం నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. మేదర కులస్తులకు వెదురు అల్లికల పైన ఉచిత శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లి గురుమూర్తి, కోశాధికారి కైలాష్ కుమార్, ఉపాధ్యక్షులు పిల్లి రాంకుమార్, ప్రచార కార్యదర్శి కే నర్సింగరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పాతకోటి సూర్య ప్రకాష్, సంయుక్త, కార్యదర్శి పి.రామకృష్ణ, సభ్యులు జే శ్యామ్ కుమార్ కె రమేష్, ఏ.ప్రసాద్, పి.రాజగోపాల్, సత్యనారాయణ, పి.మహేందర్, జె.చందర్, వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం..



- కాంగ్రెస్ సీనియర్ నాయకులు తేజ గౌడ్

నవతెలంగాణ-ముషీరాబాద్

కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీపై కేంద్ర మంత్రి రవనీత్ సింగ్ బిట్టూ చేసిన వ్యాఖ్యల ను తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తేజ గౌడ్ అన్నారు. ఈ మేరకు బుధవారం ముషీరాబాద్ లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తేజ గౌడ్ మాట్లాడుతూ. రాహుల్ గాంధీకి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీపై తన్వీందర్ సింగ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై పీఎం మోడి తక్షణమే స్పందించి పార్టీపరమైన వేటు వేయాలని లేనిపక్షంలో దేశ ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పార్టీగా బీజేపీని బావిస్తామని హెచ్చరించారు. రాహుల్ గాంధీ పై విషం చల్లుతున్న మాటలపై బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి మాట్లాడకుండా ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కాలని చూస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఇందిరాగాంధీకి పట్టిన గతే పడుతుందని అనడం విజ్ఞత లేని మాటలని కొట్టిపరేశారు. నరేంద్ర మోడీ స్పందించకపోతే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీజేపీ మంత్రులను నాయకులను తిరగనివ్వమని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్, రవి కిరణ్, మెహబూబ్, పాల్గొన్నారు.

'రాహుల్ గాంధీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను ఓర్వలేకే బీజేపీ నేతల అనుచిత వ్యాఖ్యలు'..



హిమాయత్ నగర్ : దేశ వ్యాప్తంగా లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి రోజు రోజుకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను ఓర్వలేకే పదే పదే బీజేపీ నేతలు ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆరోపించారు. రాహుల్ గాంధీపై బీజేపీ నేత తన్వీందర్ సింగ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బుధవారం నారాయణగూడ చౌరస్తాలో ఎన్ఎస్ యూఐ కార్యకర్తలు తన్వీందర్ సింగ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ మాట్లాడుతూ రాహుల్ గాంధీపై బీజేపీ నేత తన్వీందర్ సింగ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. బీజేపీ నేతలు ప్రజా సమస్యలను పట్టించు కోకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఇష్టం వచ్చినటు గా వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.రాహుల్ గాంధీపై వ్యాఖ్యలు చేసిన వారిపై వెంటనే అటెంప్ట్ మర్డర్ కింద కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.బీజేపీ నేతలు రాహుల్ గాంధీకి వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ దేశ ప్రధాని అవుతారనే ఉద్దేశంతోనే బీజేపీ నేతలు ఓర్వలేక అలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.ఇకనైనా ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బీజేపీ నేతలు మానుకోవాలని, లేకపోతే బీజేపీ నేతలను తిరగనివ్వమని, వారి ఇండ్లను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యూఐ రాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, పృథ్వీ, శ్రీకర్, అభిజిత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛత హీ సేవా



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపల్ పరిధిలో ,"స్వచ్ఛత హీ సేవ 2024" కార్యక్రమంలో భాగంగా స్కూల్స్ లయందు స్కూలు పిల్లలతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించినారు. స్కూలు పిల్లలతో స్వచ్ఛత మానవహారం నిర్మించారు. అదేవిధంగా స్కూలు పిల్లలతో స్వచ్ఛత ర్యాలీని చేయించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ కే.సత్యనారాయణ రావు అక్టోబర్ 2 "స్వచ్ఛత హి సేవ 2024" వరకు జరగబోయే కార్యక్రమాల గురించి వార్డ్ ఆఫీసర్స్ అందరికి మీటింగ్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఎస్.సునంద, టీపీఓ సంజన, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి.సాత్విక్, సానిటరీ ఇన్‌స్పెక్టర్స్ రామచందర్, అంజయ్య, అన్ని వార్డుల వార్డ్ ఆఫీసర్స్, జవాన్లు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డ్ మానక్ నామినేషన్ల గడువు పొడిగింపు

- డీఈవో రోహిణి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఇన్‌స్పైర్ అవార్డ్స్ మానక్ నామినేషన్లకు గడువు అక్టోబర్ 15వరకు పొడిగించినట్టు డీఈవో ఆర్ రోహిణి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలలు తమ పాఠశాల నుంచి తప్పనిసరిగా 5 ప్రాజెక్టులు దరఖాస్తు చేయాలని చెప్పారు. ఎంపికైన విద్యార్థులకు ప్రాజెక్టు రూపకల్పనకు రూ.10వేలు ప్రభుత్వం అందజేస్తుందనీ, ఈ అవకాశాన్ని అన్ని యాజమాన్యాల పాఠశాలలు వినియోగించుకోవాలని ఆమె కోరారు. 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రతి పాఠశాల నుంచి అయిదు ఉత్తమ వినూత్న ఆలోచనలను నామినేషన్ల ద్వారా పంపించాలని అన్ని యాజమాన్యాలకు ఆదేశించినట్టు తెలిపారు. ఇందుకోసం డిప్యూటీ ఈవోలు, ఐవోఎస్‌లు, ప్రధానోపాధ్యాయులు, గైడ్ టీచర్స్ కృషి చేయాలన్నారు. మరిన్ని వివరాలకు సందేహాలకు జిల్లా సైన్స్ అధికారి సి. ధర్మేందర్ రావ్‌ను 7799171277పై సంప్రదించాలని సూచించారు.

లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తికి రిమాండ్



నవతెలంగాణ-బోడుప్పల్

ఇతరులతో సన్నిహితంగా మాట్లాడేటప్పుడు తెలియకుండా ఫోటోలు, వీడియోలు తీసి బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన యువకుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. మేడిపల్లి సీఐ ఆర్.గోవింద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 16 న బోడుప్పల్‌లో నివాసం ఉంటున్న 15 ఏండ్ల బాలిక తన స్నేహితుడితో మాట్లాడు తుండగా అదే కాలనీలో ఉంటున్న ఎ. కేశవరెడ్డి దొంగ చాటుగా ఫోటోలు, వీడియోలు తీశాడు. అనం తరం అక్కడి నుంచి తన స్నేహితుడ్ని పంపించేసి బాలికను తన గదిలోకి తీసుకెళ్ళి తన కోరిక తీర్చాలని లేకపోతే తన వద్ద మీరు సన్నిహితంగా ఉన్న ఫోటోలను మీ కుటుంబ సభ్యులకు చూపిస్తానని బ్లాక్ మెయిల్ చేసి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు.అక్కడి నుండి బయటకు వచ్చిన బాలిక జరిగిన విషయం తన కుటుంబ సభ్యులకు చెప్పడంతో వారు మేడిపల్లి పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. బుధవారం కేశవరెడ్డిని రిమాండ్ కు తరలించారు.



ప్రజల పక్షాన సీపీఐ(ఎం)

- సీపీఐ(ఎం) ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే. వెంకన్న

నవతెలంగాణ-ఓయూ

ప్రజల పక్షాన సీపీఐ(ఎం) ఉంటుందని పార్టీ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే. వెంకన్న అన్నారు. పార్టీ హబ్సిగూడ శాఖ మహాసభను బుధవారం పీఅండ్‌టీ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ. హబ్సిగూడ ప్రాంతంలో పార్టీ అభివద్ధికి ఈ మహాసభ తోడ్పాటు కావాలని తెలిపారు. భవిష్యత్తు మూడు సంవత్సరాలకు ప్రణాళికను రూపకల్పన చేయడం జరిగిందన్నారు. ఈ మహాసభలో శాఖ కార్యదర్శిగా జే ఉపేందర్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమరయ్య, గౌరమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



విలీనం ముందుకు సాగదు ..

- ఎన్నికలు లేక నాలుగు సంవత్సరాలు..
- పాలకమండలి లేక ఆమడ దూరం అభివృద్ధి
- తీరని ఉద్యోగుల సమస్యలు
- ఇది కంటోన్మెంట్ బోర్డు పరిస్థితి

ఎన్నికలు నిర్వహించరు



నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులో రోజు రోజుకీ అభివృద్ధి కుంటి పడుతోంది. అటు రక్షణ శాఖ బోర్డుకి ఎన్నికలు నిర్వహించకపోవడం.. రాష్ట్ర ప్రభుత్వం విలీన ప్రక్రియను వేగవంతం చేయకపోవడంతో అభివృద్ధి కుంటు పడుతోంది. ప్రస్తుతం.. కేంద్ర ప్రభుత్వం నియమించిన నామినేటెడ్ సభ్యులు ఉన్నప్పటికీ తూతుమాత్రంగానే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. కంటోన్మెంట్ వాసులు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికలు నిర్వహిస్తే వార్డుకో ప్రజా ప్రతినిధి ఉంటాడని అభివృద్ధి వేగవంతం జరుగుతుందని ప్రజలు అంటున్నారు. అయితే ప్రస్తుతం నామినేటెడ్ సభ్యుడు ఉండటంవల్ల ఎనిమిది వార్డులలో ఆశించిన అభివృద్ధి జరగటం లేదంటూ ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు గతంలో పాలకమండలి ఉన్నప్పుడు వార్డుకో ప్రజాప్రతి నిధి ఉండేవారని ఏ సమస్య వచ్చినా ఆయన దృష్టికి తీచిపోయి పరిష్కరించుకునే వాళ్లమంటూ ఇక్కడ ప్రజలు చెబుతున్నారు. కాగా నామినేటెడ్ సభ్యుడు 8 వార్డులు సమానమైన అభివృద్ధి చేయలేకపోతున్నారంటూ కూడా తీవ్రంగా ఆరోపణలు ఉన్నాయి.

కేంద్ర ప్రభుత్వం విలీనం విషయంపై ప్రత్యేక శ్రద్ధ చూపకపోవడం. ఎన్నికలు నిర్వహించే విషయంపై కేంద్ర ప్రభుత్వ రక్షణ శాఖ కూడా నింపాదిగా ఉంటుందని కంటోన్మెంట్ ప్రజలు విమర్శిస్తున్నారు ఇప్పటివరకు తీసుకోకపోవడంతో కంటోన్మెంట్ బోర్డులో పరిస్థితి ఆగమగౌ చర్యంగా ఉందని రాజకీయ నాయకులు కూడా చెప్పకనే చెప్తున్నారు. అయితే విలీనం జరగటం వల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ ఉండదని ఒక బిల్డింగ్ నిర్మాణంలో కొంత ఊరట తప్ప మిగతాదంతా కంటోన్మెంట్లు మాదిరిగానే ఉంటుందని కొంతమంది సీనియర్ నాయకులు చెబుతున్నారు. ఇప్పటికే మున్సిపల్ కార్పొరేషన్ లో సిబ్బందికి వేతనాలు వేయలేని పరిస్థితి ఉందని అదే కంటోన్మెంట్ ఎన్నికలు లేకపోయినా ఎంతో కొంత అభివృద్ధి జరుగుతోందని మరి కొంతమంది నాయకులు అంటున్నారు.

ఇదిలా ఉండగా మరోవైపు కంటోన్మెంట్ సిబ్బంది విషయాన్ని కూడా ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం కాని కేంద్ర ప్రభుత్వం కానీ తెలుపలేదు. విలీనం జరుగుతోంది విలీనం జరుగుతోంది అంటూ ప్రచారాలు చేసుకుంటున్నారు, అంటూ సిబ్బంది కూడా విమర్శిస్తున్నారు. అయితే ఒకవేళ విలీనం జరిగితే కంటోన్మెంట్ లో బోర్డు విశ్రాంతి ఉద్యోగుల సమస్య ఏవిధంగా తీరుస్తారన్న విషయాన్ని కూడా తేల్చడం లేదని వారు అంటున్నారు. ఉద్యోగులకు పెద్ద సమస్య ఉంటుందని వారు కూడా ఆందోళన చెందుతున్నారు. పైగా సిబ్బంది జీత భత్యాలు ఏ విధంగా ఉంటాయో కూడా ఒక నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తీసుకోలేదని సిబ్బంది ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో జీహెచ్ఎంసీ వారి సిబ్బందికి సరియైన సమయంలో వేతనాలు ఇవ్వలేని పరిస్థి తులలో ఉందని కంటోన్మెంట్ సిబ్బందిలో అనుమానాలు ఉన్నాయి. ఈ అనుమానాలు రాష్ట్ర ప్రభుత్వం కూడా నివృత్తి కూడా చేయలేకపోతున్నాయని కొంతమంది సిబ్బంది గగ్గోలు పెడుతున్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా విలీనం అయితే బోర్డు సిబ్బంది సమస్య త్వరిత గతిన పరిష్కరించాలని కోరుతున్నారు. ఇప్పటికే బోర్డు యూనియన్ ప్రధాన కార్యదర్శి పరశురాం ఆధ్వర్యంలో సిబ్బంది అనేకమార్లు ఢిల్లీకి వెళ్లి వారి సమస్యలను అక్కడ అధికారులకు మంత్రులకు వెలిబిచ్చుకున్నారు. ఆయన ఆ సమస్య పరిష్కారం కాకపోగా విలీనం ఎన్నికల విషయాని కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీర్చలేక పోతున్నాయని. స్థానికులు రాజకీయ నాయకులు ఆందోళన చెందుతున్నారు ఇటు విలీనము చేయక.. అటు ఎన్నికలు నిర్వహించక జాప్యం చేస్తున్నారని కొంతమంది ప్రముఖ నాయకులు విమర్శిస్తున్నారు. కేంద్ర రక్షణ శాఖలో వెంటనే ఈ ఎన్నికల విషయంపై కానీ విలిన విషయంపై కానీ తక్షణ చర్యలు చేపట్టకపోతే రానున్న రోజుల్లో కంటోన్మెంట్ బోర్డులో అభివృద్ధి పూర్తిగా కుంటి పడుతుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నీటి వనరుల పునరుద్ధరణకు సమన్వయంతో పని చేయాలి

- జల శక్తి అభియాన్ సీఎన్‌వో సుశీల్ కుమార్ సింగ్

నవతెలంగాణ-సిటీబ్యూరో



నీటి వనరుల పునరుద్ధరణ, పరిరక్షణకు కేంద్ర, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని జల శక్తి అభియాన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ సుశీల్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జల శక్తి అభియాన్ క్యాచ్ ది రెయిన్-2024 నారిశక్తి సే జలశక్తి అనే ఇతివృత్తంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎన్‌వో మాట్లాడుతూ నీటి సంరక్షణ, నిర్వహణలో మహిళలు కీలక భూమిక నిర్వహించాలని, నీటి సంరక్షణ, ప్రాముఖ్యత, భూగర్భ జలాలు, నాణ్యమైన నీటి సరఫరా, స్వచ్ఛమైన నీటి వనరుల ప్రాముఖ్యత ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జనసాంద్రత చాలా ఎక్కువగా ప్రాంతాలలో నీటి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంలోని అన్ని శాఖల సమన్వయంతో పని చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం బృందం రాష్ట్రపతి నిలయం, బన్సీలాల్ పేట బావిని సందర్శించి ప్రాజెక్టు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాను జలశక్తి అభియాన్‌లో భాగంగా నీటి సంరక్షణ ద్వారా హైదరాబాద్‌ను రోల్ మోడల్ గా తీర్చిదిద్దుటకు కృషి చేస్తానని తెలిపారు. హైదరాబాద్ జిల్లా సరస్సుల భూమి అని, ఇక్కడ వేయికి పైగా సరస్సులు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 691 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో సివిల్ వర్క్స్ రెయిన్ హార్వెస్టింగ్ నిర్మాణాలు నిర్మించబడినవని తెలిపారు. నీటి పునరుద్ధరణకు వాటర్ రీఛార్జ్ గుంతలను ఏర్పాటు చేశామన్నారు. చట్ట విరుద్ధంగా బోర్ వెల్‌లను ఏర్పాటు చేయకుండా వాల్టా చట్టం అమలు చేయడం జరుగుతుందన్నారు. 200 మీటర్లు ఎక్కువ ప్లాట్లు కలిగిన నివాసితులు నీటి కనెక్షన్లను మంజూరు చేసే ముందు హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి, జీడబ్ల్యూ అనుమతితో నీటి హార్వెస్టింగ్ నిర్మాణాలు కలిగి ఉండాలన్నారు. నీటి వనరుల పునరుద్ధరణ తోపాటు , వనరులను రక్షించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జడ్జ్ శక్తి అభియాన్ జిల్లా నోడల్ అధికారి కే జగన్నాథరావు, డిఈవో ఆర్.రోహిణి, డాక్టర్ ఎం.సుధీర్ కుమార్, పి.సంధ్యారాణి, జీహెచ్ఎంసీ ఈఈ ఏ.నారాయణ, హెచ్ఎం డబ్ల్యూఎస్ఎస్‌బీ సీజీఎం ఎస్. పద్మజ, సర్కిల్ మేనేజర్ జి జ్యోత్స్న ప్రియదర్శిని, ఎన్జీవో కల్పనా రమేష్, బి పుష్పలత, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్, డెంటల్ కాలేజీలకు డీమ్డ్ యూనివర్సిటీల హెూదాను తక్షణమే రద్దు చేయాలి

- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి గౌడ్

నవతెలంగాణ-ఓయూ



మెడికల్ ,డెంటల్ , కాలేజీలకు డీమ్డ్ యూనివర్సిటీ ల హెూదా ను గుర్తింపు రద్దు చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి గౌడ్ డిమాండ్ చేశారు. ఆయన ఆధ్వర్యంలో బుధవారం మంత్రి దామోదర రాజనర్సింహను రాష్ట్ర సచివాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వామి గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న డీమ్డ్ యూనివర్సిటీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ, వికలాంగుల రిజర్వేషన్లను అమలు చేయకుండా విచ్చలవిడిగా మేనేజ్ మెంట్ కోటా ద్వార సీట్లు అమ్ముకొని దోపిడీకి అనుమతులను యూజీసీ ద్వారా ఇవ్వడం ద్వారా ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు మెడికల్ ఉన్నత విద్యను దూరం చేసే కుట్ర అన్నారు. ఈ డీమ్డ్ యూనివర్సిటీల అనుమతులను తక్షణమే రద్దు చేయాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో వినోద్, బాలరాజు, మహేష్,సందీప్ లు పాల్గొన్నారు.

'మల్లారెడ్డి, నీలిమ మెడికల్ కాలేజీల డీమ్డ్ యూనివర్సిటీ హెూదా రద్దు చేయాలి'



రాష్ట్రంలోని మల్లారెడ్డి, నీలిమ మిగతా మూడు ప్రయివేటు మెడికల్ కాలేజీల డీమ్డ్ హెూదాను రద్దు చేయాలని టీవీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు హరీష్ గౌడ్ యుజిసిని డిమాండ్ చేశారు. కాళోజి యూనివర్సిటీ, ప్రభుత్వం అనుమతి లేకుండా ప్రత్యేక కేటగిరి కింద డీమ్డ్ టు యూనివర్సిటీ హెూదాను యూజీసీ ఇవ్వడం వల్ల రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల మెరిట్ విద్యార్థులు నష్ట పోతారని, రూ. 60 వేలు ఉండాల్సిన కన్వీనర్ ఫీజు రూ.18-19 లక్షలకు చేరుతుందని తెలిపారు. అలాగే స్థానిక కోటా అనేది లేకుండా పోతుందని మేనేజ్మెంట్ కోటాలో 85 శాతం లోకల్‌కు ఇవ్వాల్సి ఉండగా ఇప్పుడు మొత్తం ఎవరికైనా తీసుకునే విధంగా యూజీసీ మల్లారెడ్డి మెడికల్ కాలేజీకి వెసులుబాటు కల్పించిం దన్నారు. దీనివల్ల మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, కేఎన్ఆర్ హెల్త్ యూనివర్సిటీ అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టి డీమ్డ్ హెూదాను రద్దు చేసేందుకు ప్రయత్నం చేయాలన్నారు.యూజీసీ తన ఏకపక్ష నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని విద్యార్థులకు న్యాయం చేసే విధంగా ఉండాలని సూచించారు. రద్దు చేయకపోతే ఢిల్లీలోని యూజీసీ కార్యాలయం ముందు విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.

ఓయూలో బీజేపీ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-ఓయూ

బీజేపీ నాయకులు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పై చేస్తున్న అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం ఉస్మానియా యూనివర్సిటీలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో బీజేపీ నేత దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఎన్ఎస్‌యూఐ ఓయూ అధ్యక్షుడు మేడ శ్రీను మాట్లాడుతూ. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని నడపాల్సిన బీజేపీ నాయకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా చట్టాలను గౌరవించకుండా రాహుల్ గాంధీ పైన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన పని చేయాల్సిన ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రభుత్వ కార్యక్రమాలు పైన, ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా వారి దగ్గరికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని చట్టసభల్లో ప్రజల గొంతుకగా ప్రశ్నిస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీపై ప్రజాదారణ చూసి ఓర్వలేక బీజేపీ నాయకులు రౌడీల కంటే దారుణంగా బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారి పైన సుప్రీంకోర్టు సుమోటోగా కేసు తీసుకొనికఠినమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వికాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్, వెంకట్ ముదిరాజ్ , మోహన్ , శంకర్ , అభిలాష్ , సురేష్ , ప్రవీణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాల గొంతుకగా మీడియా ఉండాలి



- టీయూడబ్ల్యూజే అధ్యక్షులు విరహత్ అలీ

నవతెలంగాణ-బంజారా హిల్స్

అట్టడుగు వర్గాల గొంతుకగా ఉండాల్సిన మీడియా, ఆర్థికతకు ప్రాధాన్యత ఇవ్వడం సమంజసం కాదని టీయూడబ్ల్యూజే అధ్యక్షులు విరహత్ అలీ అన్నారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో పీపుల్స్ మీడియా పాయింట్ బ్రోచర్లు, లోగోను నిర్వాహకుడు సంపత్ రెడ్డితో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వరహత్ అలీ మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా పనిచేయడమే ఫోర్త్ ఎస్టేట్ మీడియా ప్రధాన లక్ష్యం అన్నారు.భావ ప్రకటన స్వేచ్ఛకు సైతం పరిమితులు ఉన్నాయని, కొన్ని సామాజిక మాధ్యమాల్లో 50 శాతం మంచి జరిగితే 50 శాతం చెడు అభిప్రాయలనూ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్ళి నష్టం జరిగేలా చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ కిరణ్, సామాజిక వేత్త కృష్ణ మోహన్, అనిత తదితరులు పాల్గొన్నారు.

పాస్ బుక్‌లు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

- గ్రీన్ ఫీల్డ్ ప్లాట్ల యజమానులు

నవతెలంగాణ-బంజారాహిల్స్



ప్రభుత్వ భూమిని ప్రయివేటు వ్యక్తుల పేరిట పాస్ బుక్‌లు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గ్రీన్ ఫీల్డ్ ప్లాట్ల యజమానులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి , జీవీవీఎస్ మూర్తి, నాగేశ్వరరావులు మాట్లాడారు. మల్కాజ్ గిరి జిల్లా ఆల్వాల్ మండలం కానాజిగూడ గ్రామం లలోని 62. 16ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన గ్రీన్ ఫీల్డ్స్ వెంచర్‌లో తాము ప్లాట్లు కొనుగోలు చేశామని తెలిపారు. అయితే సదరు భూమిపై వివాదాలు నెలకొనడంతో కొంతమంది కోర్టుకు వెళ్లి ఓఆర్‌సీ తెచ్చుకున్నారని చెప్పారు. జాయింట్ కలెక్టర్ రద్దు చేయగా దాని సవాల్ చేస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించారని తెలిపారు. చివరకు సుప్రీంకోర్టు సైతం జాయింట్ కలెక్టర్ రద్దును సమర్థించిందని అన్నారు. అప్పటి నుండి స్టేటస్ కో లో ఉన్న భూమిని తమకు రెగ్యులరైజ్ కోసం నమోదు చేసుకోగా 2023 లో 385 సర్వే నెంబర్‌లో ఐదు ఎకరాల భూమికి అధికారులు పాస్ బుక్ ఇచ్చారని తెలిపారు. ఇక అప్పటి నుండి తమకు వేధింపులు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా పాస్ బుక్‌లు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

ఏబీవీపీ గుండాలు దాడిని ఖండిస్తున్నాం

- ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-ఓయూ

ఓయూలో ఎన్ఎస్‌యూఐ, టీఎస్‌ఏ విద్యార్థి సంఘాల నాయకులు వికాస్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, పల్లపుచందులపై ఏబీవీపీ గుండాలు భౌతికంగా దాడి చేసి గాయపరిచి రక్తం వచ్చేలాగా కొట్టడం దుర్మార్గమని..దీనిని ఖండిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ ఓయూ కమిటీ తెలిపింది. యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు ఏబీవీపీ అప్రజాస్వామిక దిక్కుమాలిన చర్యల వలన భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. విచక్షణ రహితంగా, నీతిమాలిన పిచ్చి సంస్కృతిని విశ్వవిద్యాలయాల్లో ప్రోత్సహిస్తున్న ఏబీవీపీ నాయకుల పైన రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


గాయపడ్డ విద్యార్థులకు పరామర్శ



నవతెలంగాణ-ఓయూ

ఏబీవీపీ దాడిలో గాయపడిన విద్యార్థులు శ్రీకాంత్ యాదవ్, చందులను బుధవారం పలువురు విద్యార్థి సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నేతలు కలసి పరామర్శించారు. ప్రజా గాయకురాలు విమలక్క, రిటైర్డ్ ప్రొఫెసర్ ఇటుకల పురుషోత్తం ,టీపీసీసీ సీనియర్ నేత కోటూరి మానవత రాయ్, టీపీసీసీ నేత చనగాని దయాకర్, శరత్ చమర్, వలిగొండ నరసింహ, మెడ శ్రీను ,సుమంత్, శంకర్, సురేష్ ,మోహన్, అభిలాష్ ,నల్గొండ అంజి, యం.అరుణ్ కుమార్‌లు వేరు వేరుగా విద్యార్థులను పరామర్శించారు. 24 గంటల్లో దాడి చేసిన వారిపై ఓయూ రిజిస్ట్రార్ చర్యలు చేపట్టాలని లేదంటే జరిగే పరిణామాలకు రిజిస్ట్రార్‌యే బాధ్యత వహించాల్సి ఉంటుందని పలువురు హెచ్చరించారు. ఇక బాధితులను రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. రియాజ్ పరామర్శించారు. బాధిత విద్యార్థి నాయకులతో టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌తో మాట్లాడించారు.





సనత్‌నగర్ నియోజకవర్గంలో డీఎస్ఎమ్ కాలనీలో 200 కంటే ఎక్కువ ఇండ్లల్లో కలుషిత తాగునీటి సమస్య ఏర్పడింది. నీళ్లలో కాలువ నీరు కలవడంతో ఈ సమస్య ఏర్పడిందని స్థానికులు చెబుతున్నారు. మంగళవారం హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ఎస్‌బీ ద్వారా తాగునీటి సరఫరా పొందారు. వారు నీటి నల్లా నుంచి నల్లని నీరు రావడం గమనించి అధికారులకు, కాంగ్రెస్ సనత్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ కోటా నీలిమకు తెలియజేశారు. దాంతో కోటా నీలిమ బుధవారం హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్-ఎస్‌బీ బందంతో కలిసి ప్రాంతాన్ని సమగ్రంగా పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ స్థానికులకు తాగునీరు ట్యాంకర్ల ద్వారా అందించాలని కోరారు. సంబంధిత శాఖలతో కలిసి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుని సమస్యలను లేకుండా చూస్తామని తెలిపారు. అధికారులు, డీఎస్ఎమ్ కాలనీ స్థానిక నాయకులు ఈ సమస్యను నివారించడానికి సహకరించారు.. -బేగంపేట

సొసైటీ స్థలాన్ని జలమండలికి కేటాయించడమేంటి..?



- శ్రీర్యాధికా కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యుడు రవికాంత్

నవతెలంగాణ-బంజారాహిల్స్

యథాతథస్థితి కొనసాగించాలని హైకోర్టు తీర్పునిచ్చిన తర్వాత కూడా రెవెన్యూ అధికారులు తమ సొసైటీ స్థలాన్ని జలమండలికి కేటాయించడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్టు శ్రీర్యాధికా కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కమిటీ సభ్యుడు రవికాంత్ తెలిపారు. బుధవారం బంజారాహిల్స్ రోడ్ నెం. 10లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బంజారాహిల్స్ రోడ్ నెం. 10లోని తట్టికాన వాటర్ సెక్షన్ పక్కన తాము 1982లో పుక్‌రాజ్, వెంకటరెడ్డి నుంచి 10 ఎకరాల పట్టా స్థలాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. శ్రీ రాధికా హౌసింగ్ సొసైటీ పేరుతో సర్వే నెంబర్ ఓల్డ్ 129/90లో ధ్రువపత్రాలన్నీ తమవైపే ఉన్నాయని చెప్పారు. అయితే గత రెండు వారాల నుంచి రెవెన్యూ అధికారులు తమ స్థలంలోకి వచ్చి జలమండలికి స్థలం కేటాయించినట్టు తెలిసిందని ఈ మేరకు జలమండలి ప్రహరీ నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నదని.. ఇది కోర్టు ధిక్కరణ కిందికే వస్తుందన్నారు. తక్షణమే నిర్మాణాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ స్థలానికి సంబంధించి కబ్జాదారుల ఆగడాలను అరికట్టాలని ఇప్పటికే తాము బంజారాహిల్స్ ఏసీపీకి, బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశామని జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్లామని బుధవారం షేక్‌పేట మండల తహసిల్దార్‌కు కూడా తమ సొసైటీకి సంబంధించిన పత్రాలను అందజేసినట్టు తెలిపారు. వెంటనే ఇక్కడ నిర్మాణాలు ఆపాలని లేకపోతే కోర్టు ధిక్కరణ కిందకు ఈ వ్యవహారం వస్తుందని హెచ్చరించారు. తమ ఆధీనంలో ఉన్న స్థలంలోకి ఇప్పటికే కబ్జాదారులు చొచ్చుకొస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేయడమే కాకుండా న్యాయస్థానాన్ని ఆశ్రయించామని వెల్లడించారు.

రాహుల్ మిశ్రా.. దేశంలో రిటైల్ నెట్‌వర్క్‌తో హైదరాబాద్‌లో ముందడుగు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ సాంస్కృతిక జిల్లాలో సరికొత్త కీలకమైన / ఫ్లాగ్‌షిప్ స్టోర్ - బంజారాహిల్స్‌లో విస్తరింపజేశారు. ఇది రాహుల్ మిశ్రా అభిరుచితో కూడిన, వినియోగదారుడి కొలతల మేరకు రుపొందిచబడిన దుస్తులు ఏఎఫ్ఈడబ్ల్యూ రాహుల్ మిశ్రాను అమ్మకాలకు వృద్ధికి దోహదం చేస్తుంది. భారతదేశంలో గ్లోబల్ డిజైన్ హౌస్ ఉనికిని విస్తరింపజేస్తూ హైదరాబాద్‌లోని టోనీ బంజారాహిల్స్‌లో తన తాజా ఫ్లాగ్‌షిప్ స్టోర్‌ను ప్రారంభించినట్టు రాహుల్ మిశ్రా ఆనందంగా ప్రకటించారు. అమిత్ ఛబ్రా రూపొందించిన ఈ కొత్త, మొదటి-రకం రిటైల్ స్పేస్‌తో, రాహుల్ మిశ్రా ఇప్పుడు ముంబై, న్యూఢిల్లీ, హైదరాబాద్‌తో సహా దేశవ్యాప్తంగా 4 స్టోర్‌లను కలిగి ఉన్నారు.

రాహుల్ మిశ్రా హైదరాబాద్: ది స్టోర్

ఆధునిక, బలమైన, పదునైన మరియు బలీయమైన స్టోర్ ఫ్రంట్ బ్రాండ్‌కు పర్యాయపదంగా ఉండే దైవత్వం తడిసిన పుష్ప, ఆకుల ప్రేరేపిత క్రియేషన్‌లకు పూర్తి విరుద్ధంగా ఉంది. కాబట్టి స్టోర్ రాహుల్ అతీంద్రియ, రొమాంటిక్ క్రియేషన్‌లను పదే పదే సబ్‌లిమేట్ చేసే బ్లూమ్‌లను విక్రయించే శక్తివంతమైన మరియు ఉబెర్-చిక్ ఫ్లవర్ షాప్‌గా కూడా చూడవచ్చు.

రాహుల్ మిశ్రా మాట్లాడుతూ "ఏ దుకాణం అయినా విక్రయించగలిగే అత్యంత అందమైన వస్తువు పూలు అని నేను అనుకుంటున్నాను. మన బయోలాజికల్ ఇంజినీరింగ్ అద్భుతాలన్నింటిలో పువ్వులు అతిపెద్ద డిజైన్. పువ్వులు అన్ని పర్యావరణ వ్యవస్థలను, ప్రతిదానిని నిలబెట్టుకుంటాయి. కాబట్టి, పూల దుకాణం అనేది జరిగే ఏకైక అత్యంత అందమైన విషయం. స్టోర్ కూడా, మీరు ప్రవేశించినప్పుడు, ఒక పూల దుకాణం వలె కనిపిస్తుంది. ఆ పువ్వులు కూడా ఒక లెహంగాకు జీవాన్ని ఇస్తాయి లేదా ప్రదర్శనలో ఉన్న ప్రతిదాన్ని ఉత్కృష్టంగా మారుస్తాయి. దివ్య, నేను ఈ ప్రాజెక్ట్ కోసం చాలా సంతోషంగా మరియు కృతజ్ఞతతో ఉన్నాము.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
గురువారం | సెప్టెంబర్ 19, 2024 | www.navatelangana.com

కూతురిని స్కూల్ వద్ద వదిలి తిరిగివస్తూ..



- రోడ్డు ప్రమాదంలో తల్లి మృతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

కూతురిని స్కూల్ దగ్గర వదిలిన తల్లి తిరిగి వచ్చే క్షణంలో హెవీ వెహికల్ చక్రాల కింద పడి తల్లి దుర్మరణం చెందిన ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రోజు వెళ్లే స్కూల్ బస్సు ఒక్క క్షణం ఇంటి వద్ద ఆగలేకపోయినందుకు నీత అనే మహిళ తమ కూతురిని ద్విచక్ర వాహనం (యాక్టివా) పై నాచారం లో జాన్సన్ గ్రామర్ స్కూల్ లో దింపింది. తిరిగి వచ్చే సమయంలో అదే నాచారం మెయిన్ రోడ్డు హెచ్ఎంటీనగర్ కమాన్ వద్ద గ్యాస్ సిలిండర్ హెవి వెహికల్ చక్రాల కింద పడి మృతి చెందింది.

ఎస్టీయూటీఎస్ షేక్‌పేట్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎస్టీయూ షేక్‌పేట్ మండలం నూతన అధ్యక్షులుగా ఎన్.విట్టల్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ వాజిదుద్దీన్‌లను ఎన్నుకున్నారు. బుధవారం షేక్‌పేట్ మండలంలో ఎస్టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి.. మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇష్తాకారుద్దీన్, రామసుబ్బారావు ,రాష్ట్ర బాధ్యులు కరుణాకర్ రెడ్డి, మహమ్మద్ అలీ, అనిత, మురళీధర్ రెడ్డి, పృథ్వి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సివిల్ సర్వీస్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి



- అదనపు కలెక్టర్ వెంకటాచారి

నవతెలంగాణ-సిటీబ్యూరో

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంతంగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఈ. వెంకటాచారి అన్నారు. బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షల నిర్వహణపై కోఆర్డినేటింగ్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 708 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారన్నారు. మెయిన్ పరీక్ష జరిగే 20,21,22,28,29 తేదీల్లో రెండు సెషన్స్‌లలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటలకు, సాయంత్రం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నామని తెలిపారు. యూపీఎస్సీ మార్గదర్శకాలకు అనుగుణంగా పరీక్షలను నిర్వహించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని తెలిపారు. అభ్యర్థులు ఈ-అడ్మిట్ కార్డ్‌తో ముందుగానే పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని తెలిపారు. ఈ సమావేశంలో యూపీఎస్సీ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్, రూట్ ఆఫీసర్లు , లైన్ డిపార్టుమెంట్ పోలీస్, పోస్టల్, ఎలక్ట్రిసిటీ అధికారులు, కో-ఆర్డినేటింగ్ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



పీఆర్టీయూ టీఎస్ ఖైరతాబాద్ నూతన మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సిటీబ్యూరో

పీఆర్టీయూటీఎస్ ఖైరతాబాద్ మండల కమిటీ అధ్యక్షుడిగా ఎం. చంద్రారావు, ప్రధాన కార్యదర్శిగా ఎస్. సురేందర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో ఈ మేరకు మండల కమిటీని ప్రకటించారు అసోసియేట్ అధ్యక్షురాలిగా పి.వి.దుర్గాదేవి, మహిళా ఉపాధ్యక్షురాలుగా శ్రీదేవి, కార్యదర్శిగా రాముడు, మహిళా కార్యదర్శిగా కె.నాగమణి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఐఎస్ఎస్ఆర్ శ్రీనివాసన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని నూతన మండల కమిటీని అభినందించారు.

కార్మికుల సంక్షేమ పథకాలు ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దు..



- కార్మిక సంఘాల జేఏసీ
- కలెక్టర్ కు వినతి పత్రం

నవతెలంగాణ - ధూల్ పేట్

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు ప్రయివేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చే విధానాన్ని ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో డీఆర్‌ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కందుల జంగయ్య , రాజు , ఐఎఫ్టీయు నాయకులు అనురాధ , స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు చంద్రమౌళి, చంద్రయ్య లు మాట్లాడారు. ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు కార్మికులకు నేరుగా అందించాలన్నారు. 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం, 1979 వలస కార్మికుల చట్టాలను, రాష్ట్ర వెల్ఫేర్ బోర్డును రక్షించాలన్నారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో నియమించాలని కోరారు. బోర్డు నిధులు దుబారా కాకుండా, కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని, ఇతర శాఖలకు మళ్ళించిన నిధులు తిరిగి బోర్డులో అమలు చేయాలన్నారు. కోటి రూపాయల పైన వ్యయంతో నిర్మించే నిర్మాణాలపై 2 శాతం సెస్సు వసూలు చేయాలన్నారు. గత ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటార్ సైకిళ్లను కార్మికులకు అందించేందుకు నిబంధనలు రూపొందించాలన్నారు. ప్రమాద మరణానికి రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.5 లక్షలు, దహన సంస్కారాల ఖర్చు, ప్రసూతి, వివాహ కానుకలను రూ. లక్షకు పెంచాలన్నారు. ఖాళీగా ఉన్న ఏఎల్, ఏసీఎల్, డీసీఎల్, జూనియర్, సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్, పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, గృహవసతి, అడ్డాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. 2009లో నమోదు చేసుకున్న కార్మికుల కార్డులు యుద్ధ ప్రాతిపదికన రెన్యూవల్ చేయాలన్నారు. ఈశ్రమ్ గుర్తింపు కార్డులను భవన నిర్మాణ కార్మికులందరికీ అందజేయాలని, ప్రమాదాలకు గురైన కార్మికులకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. ప్రాజెక్టులు, రోడ్లు, పెద్ద పెద్ద కంపెనీలు, ఇటుక బట్టీల్లో పనిచేసే కార్మికులు, వలస కార్మికులందరి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బోర్డులో నమోదు చేసి సంక్షేమ పథకాలను వర్తింపజేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న వేలాది క్లైమ్స్‌ను వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుపాకీ ఆంజనేయులు , నెమ్మది గోపాల్ , పి.భాగ్యమ్మ , కె. హన్మంతు , సి. బాల్ రాజు , సిహెచ్.భారతి , బి. కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

గణపతులకు ఘన స్వాగతం పలికిన మైనంపల్లి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

మల్కాజిగిరి సర్కిల్ సఫీల్ గుడా చౌరస్తాలో వినాయక నిమజ్జనం సందర్భంగా మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గణపతులకు స్వాగత స్టేజ్ ప్రోగ్రాంను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మైనంపల్లి రోహిత్ బాబు లు హాజరై నిమజ్జనానికి వస్తున్న గణపతులను స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, బీబ్లాక్ అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్, సీనియర్ నాయకులు జీఎస్‌వీ సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, గుండా నిరంజన్, ఎస్ఆర్ ప్రసాద్, సంతోష్ రాందాస్, కే చిన్నారెడ్డి, జీడి సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్, వినోద్ యాదవ్, బాబు, సత్యనారాయణ, ఉమేష్ సింగ్, పిట్టల నాగరాజు, సురేష్ సింగ్, కన్నెమల్ల నాగరాజు, ఎం రామచందర్, శిరిగిరి రాజు, ధర్మేష్ యాదవ్, సందీప్ గౌడ్, రఘుయాదవ్, చంకు శ్రీనివాస్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు సాఫీగా నిమజ్జనం
















ఎగ్జిబిషన్లతో మహిళలకు ఉత్సాహం

- మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ సీహెచ్ ప్రీతిరెడ్డి
- సత్యసాయి నిగమాగమంలో 9 రోజుల లైవ్ హ్యాండ్లూమ్ ఎక్స్‌పో

నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశవ్యాప్తంగా మహిళలను ఆకర్షించే అన్ని రకాల ఉత్పత్తుల హ్యాండ్లూమ్ ఎక్స్‌పో శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్యసాయి నిగమాగమంలో ప్రారంభమైంది. ఈ లైవ్ హ్యాండ్లూమ్ సిల్క్ ఎక్స్‌పో తొమ్మిది రోజుల పాటు కొనసాగనుంది. ఈ ఎక్స్‌పోను బుధవారం మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ సీహెచ్ ప్రీతిరెడ్డి ప్రారంభించారు. ఆసియా పసిఫిక్, షో కోచ్, సోషలిస్ట్ సుధా జైన్, లైవ్ హ్యాండ్లూమ్ సిల్క్ ఎక్స్‌పో వ్యవస్థాపకురాలు శైలజా యముసామి సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రీతిరెడ్డి మాట్లాడుతూ ఎగ్జిబిషన్లు ఎల్లప్పుడూ మహిళలకు ఉత్సాహాన్ని కలిగిస్తాయన్నారు. ఇక్కడ ప్రతి స్టాల్ ప్రత్యేకంగా ఉందనీ, ప్రతి స్టాల్ వివిధ రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబిస్తుందని తెలిపారు. లైవ్ హ్యాండ్లూమ్ సిల్క్ ఎక్స్‌పో వ్యవస్థాపకురాలు శైలజా యముసామి మాట్లాడుతూ బెంగాల్, గుజరాత్, మధ్యప్రదేశ్, చందేరి, ఒరిస్సా, తెలంగాణ తదితర రాష్ట్రాలతో సహా భారతదేశ వ్యాప్తంగా 60 మంది ఎగ్జిబిటర్లు తమ చేనేత ఆధారిత ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని తెలిపారు. చీరలు, నగలు, డ్రెస్ మెటీరియల్‌లు, బెడ్‌షీట్‌లు, బనారసీ చీరలు, చందేరీ, ఇక్కత్ చీరలు, కాంటా వర్క్ చీరలు, గుజరాతీ వర్క్ చీరలు, ఈ ఉత్పత్తులన్నీ నేరుగా నేతన్నల నుంచి, మధ్యవర్తులు లేకుండా ఉంటాయని తెలిపారు. చీర కస్టమైజ్ చేయబడిందనీ, రిపీట్ డిజైన్లు లేవనీ, ఇది తమ ప్రదర్శన ప్రత్యేకత అని తెలిపారు.ఎక్స్‌పో ఈ నెల 26వ తేదీ వరకు, ప్రతి రోజూ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటుందని తెలిపారు.



పోలీసు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సలహాదారుడిగా అబ్దుల్ రహీం

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర పోలీసు రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం సలహాదారుడిగా రిటైర్డ్ పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మహమ్మద్ అబ్దుల్ రహీం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఈ మేరకు ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అబ్దుల్ రహీం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యతతో గొప్ప విజయాలు సాధించవచ్చని ఆకాంక్షించారు. ఈ సమవేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అయోధ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ గాలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



వినాయక మండపాలను సందర్శించిన కార్పొరేటర్

నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్‌లోని వివిధ బస్తీలు, కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపాలను కార్పొరేటర్, జీహెచ్ఎంసీ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ సందర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నంపాలి శేఖర్, అడుల కొండల్ రెడ్డి , కౌ జగన్ తదితరులున్నారు.

ఎల్‌ఓసీ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో కూకట్‌పల్లి డివిజన్ దయార్ గూడాకు చెందిన బి.రమీలాకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరు అయిన.. రూపాయలు లక్ష పది వేల చెక్కును కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అందజేశారు.



ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయనగర్ కాలనీలోని కమాన్, టి జంక్షన్ వద్ద పదహారు లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి కుమార్, విష్ణు, వెంకట్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మౌలిక సదుపాయాలకు కృషి



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జర్నలిస్ట్ కాలనీలో అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తా అని కుత్బుల్లాపూర్ స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి జర్నలిస్ట్ కాలనీకి చెందిన వారు బుధవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని కలిసి కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే జర్నలిస్టు కాలనీలో రోడ్లు, డ్రయినేజీ, వీధి దీపాలు, మంచినీటి సరఫరా వంటి వసతులను కల్పించామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణము, పిల్లల పార్కు, చెర్ల ఎల్లమ్మ దేవాలయానికి రోడ్డు వంటి అభివృద్ధి పనులను చేపట్టి జర్నలిస్ట్ కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆస్కాని మారుతి సాగర్, జర్నలిస్టులు లాలయ్య, దేవేందర్, కృష్ణారావు, మారుతి కుమార్, గోవిందరావు, గణేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది..

132 - జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎన్ క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు బుధవారం కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ను కలిశారు.

ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులంతా ఐకమత్యంగా ఉంటూ.. అసోసియేషన్ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దండమూడి ఎన్‌క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షులు కిరణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ వేణు గోపాల్, కోశాధికారి నాగరాజు పుప్పాల, ఇందిరా రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వినయ్ మిశ్రా, స్వరూప పాల్గొన్నారు.



'మధ్యాహ్న భోజనం' అమలయ్యేనా..?

- జూనియర్ కాలేజీల్లో అమలు చేస్తామన్న గత ప్రభుత్వం
- నేటికీ ఆచరణకు నోచుకోని పథకం
- ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని వేడుకోలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కలగానే మారింది. ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మాదిరిగానే ప్రభుత్వ జూనియర్, మోడల్ కాలేజీల్లో ఇంటర్ విద్యార్థులకు, డిగ్రీ, డీఎడ్, బీఎడ్, ఎడ్, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉంది. ప్రభుత్వ కళాశాలల్లో చదుపుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేసే ప్రతిపాదనకు గత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా కార్యరూపం దాల్చలేదు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా అమలు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

విద్యార్థుల సంఖ్యను పెంచడానికి...

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 5 ప్రభుత్వ జూనియర్, నాలుగు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, ఒక ఎయిడెడ్ కాలేజీ, రెండు పాలిటెక్నిక్ కాలేజీలు, ఒక ప్రభుత్వ డైట్ కాలేజీ, నాలుగు ఐటీఐ కాలేజీలు, ఒక తెలంగాణ స్పోర్ట్స్ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ఈ కాలేజీల్లో దాదాపు 20 వేల మంది వరకు విద్యార్థులు చదువుతున్నారు. ఈ విద్యార్థుల్లో అధికంగా ప్రభుత్వ జూనియర్, మోడల్, డిగ్రీ, పాలిటెక్నిక్, డైట్ కళాశాలల్లో చదువుతున్న వారే ఉన్నారు. ఏటేటా తగ్గిపోతున్న విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని గత రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చినా అమలుకు నోచు కోని విషయం తెలిసిందే. అప్పుడు అమలుకు నోచుకోక, కాంగ్రెస్ ప్రభుత్వం లోనూ అమలు అవుతుందో..? లేదో తెలియని పరిస్థితి ఉంది.

ఉదయం నుంచి సాయంత్రం వరకు..

ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉదయం 9:30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుండగా, డిగ్రీ కళాశాలల తరగతులు ఉదయం 10 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు జరుగుతున్నాయి. కాలేజీలకు వచ్చే విద్యార్థుల్లో కొందరు భోజనం చేసి మధ్యాహ్ననానికి లంచ్ బాక్స్ తీసుకుని వస్తుండగా, మరికొందరు ఉదయం తమ ఇండ్ల వద్ద భోజనం చేసి వస్తున్నారు. బాక్స్ తెచ్చుకోని విద్యార్థులు కళాశాల ముగిసే వరకు ఆకలితోనే అలమటిస్తున్నారు. మధ్యాహ్నం భోజనం చేయక ఆకలికి అలమటించే విద్యార్థులు అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలను సక్రమంగా అర్థం చేసుకోలేకపోతున్నారు. అంతే కాకుండా ఎదిగే వయస్సుకు సరిపడా పోషకాలు పొందక బలహీనంగా మారుతున్నారు. ఉదయం వస్తే ఇంటికి వెళ్లేంత వరకు పస్తులు ఉండాల్సి వస్తోందని పలువురు విద్యార్థులు వాపోతున్నారు.

పేద విద్యార్థులకు ప్రయోజనం

ప్రభుత్వ కళాశాలల్లో చదువు.తున్న విద్యార్థుల్లో చాలా వరకు పేద విద్యార్థులే ఉన్నారు. వివిధ ఏరియాల నుంచి వచ్చే విద్యార్థుల్లో కొందరు తమ వెంట లంచ్ బాక్స్ తెచ్చుకుంటే, మరికొందరు భోజనం తెచ్చుకోకుండా కళాశాలలకు హాజరవుతున్నారు. లంచ్ బాక్స్ తెచ్చుకొని విద్యార్థులు సాయంత్రం వరకు తమ కడుపు మాడ్చుకుని పాఠాలు వింటున్నారు. కొందరు విద్యార్థులు భోజనం చేసే సమయంలో కర్రీపఫ్, సమోసా వంటివి తిని ఆకలిని కొంత వరకు నియంత్రించుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తే ఎంతో మంది పేద విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటే పేద విద్యార్థులకు ప్రయోజనం కలగడమే కాకుండా ప్రభుత్వ కళాశాలలకు ఆదరణ పెరిగే అవకాశం కూడా ఉంది.

మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, ఎయిడెడ్, మోడల్, పాలిటెక్నిక్, ఐటీఐ కాలేజీల్లో చదువుతున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థినీ, విద్యార్థులకు కాంగ్రెస్ సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి. ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులు ఉదయాన్నే ఇంటి దగ్గర టిఫిన్ చేసి కళాశాలలకు బాక్స్ తీసుకురాక మధ్యాహ్నం భోజనం చేయకుండానే మళ్లీ తిరిగి ఇంటికి వెళ్లే పరిస్థితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వమైనా స్పందించి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసి పేద విద్యార్థుల కడుపు నింపాలి.

-రాథోడ్ సంతోష్, ఎస్ఎఫ్ఐ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి

నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్



నవతెలంగాణ-దుండిగల్

మైసమ్మగూడలోని నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ పై అంతర్గత పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా.ఏ మోహన్ మాట్లాడుతూ.. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ అనేది దేశం ఎదుర్కొంటున్న కొన్ని ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడానికి విద్యార్థులకు ఒక వేదికను అందించడానికి భారత ప్రభుత్వం ప్రారంభించిన దేశవ్యాప్త కార్యక్రమం అన్నారు. ఇది రెండు ఫార్మాట్లలో నిర్వహించబడుతుంది.. సాఫ్ట్‌వేర్ ఎడిషన్: వివిధ సవాళ్ల కోసం సాఫ్ట్‌వేర్ పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెడుతుంది. హార్డ్‌వేర్ ఎడిషన్: విభిన్న సమస్య ప్రకటనల కోసం హార్డ్‌వేర్ ప్రోటోటైప్‌లు పరిష్కారాలను రూపొందించడంవంటివి. ఈ పై రెండిటిలో ఏదైనా ఒక ఫార్మాట్‌ను ఎంచుకుని విద్యార్థులు దాని పై పని చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకోసం ముందుగా కళాశాల స్థాయిలో ప్రదర్శన ఇవ్వాలి ఉంటుంది. దీని దృష్ట్యా కళాశాలలో అంతర్గత పోటీలు నిర్వహించామనరు. ఈ పోటీలో అందుకు 120 జట్లు పాల్గొన్నారు. వీరందరూ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ నిర్దేశించిన వివిధ అంశాల సమస్యలకు పరిష్కారలను సూచిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్లు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమం అందరూ ఉపయోగించుకోవాలని, తద్వారా వారి మేధ సంపత్తి పెరుగుతుందని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ లోకనాథం మాట్లాడుతూ నూతన ఆవిష్కరణలకు స్మార్ట్ ఇండియా హకదన్ ఒక వేదిక అని, అందుకు విద్యార్థులు తదనుగుణంగా నూతనంగా ఆలోచించాలని తెలిపారు. అలాంటి నూతన ఆవిష్కరణల వల్ల సమాజం ఎదురుకుంటున్న ఎనో సమస్యలకు పరిష్కారం లభించగలదని తెలిపారు. అనంతరం కార్యక్రమ సమన్వయకర్త డా.ఎం శోభన్ మాట్లాడుతూ,స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ప్రాముఖ్యతను వివారిస్తూనే, ఇలాంటి కార్యక్రమాల వల్ల ఉద్యోగావకాశాలను మెరుగు పరిచే మంచి మార్గామని తెలిపారు. అందుకు ప్రతి విద్యార్థి ఎల్లప్పుడూ నూతన ఆలోచనలతో సమాజాభివృద్ధి కొరకు పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి , కోశాధికారి త్రిలోక్ రెడ్డి, కార్యక్రమ సమన్వయకర్త డా. ఎం శోభన్, పలు విభాగాధిపతులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పరాంకుశం నారాయణరావు ఆకస్మిక మృతి

- నారాయణ రావు మరణ వార్తతో యూనివర్సిటీలో విషాద ఛాయలు



నవ తెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పరాంకుశం నారాయణరావు అశోక్ నగర్ లోని తన ఇంటిలో గుండెపోటుతో మృతి చెందారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామంలో 1965 జన్మించిన నారాయణరావు ఉద్యోగరీత్యా హైదరాబాద్‌లో స్థిరపడ్డాడు. బీఏ, బీఈడి తెలుగు పండిట్‌ను పూర్తిచేసిన నారాయణరావు పలు పాఠశాలలో తెలుగు టీచర్‌గా పని చేశారు. 1990 నుండి 2006 వరకు అశోక్ నగర్‌లోని ఫాదర్ స్కూల్లో తెలుగు పండిట్‌గా పనిచేశారు. 2006 నుండి 2009 ఎల్లంకి కాలేజ్ లో పనిచేశారు. తాను ఎక్కడ ఉద్యోగం నిర్వర్తించినా పాఠశాలలోని పిల్లలతో పాటు పలువురి మన్ననలను పొందటం ఆయన ప్రత్యేకత... నారాయణరావు తెలిసిన వారితో పాటు బంధువులలో పలువురికి సహాయపడే మనస్తత్వం గలవాడిగా పేరుపొందారు. నారాయణరావు ఆల్ ఇండియా రేడియోలో ఎన్నో కథనాలు, కవితలతో శ్రోతలను ఆకట్టుకున్నారు. పరాంకుశం నారాయణ రావు జేఎన్‌టీయూ యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా 15 సంవ త్సరాల నుంచి విధులను నిర్వర్తిస్తున్నారు. అనతి కాలంలోనే నారాయణరావు యూనివర్సిటీలో పలువురి ప్రశంసలను పొందారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే నారాయణరావు మరణ వార్త విని జేఎన్‌టీయూ సిబ్బంది దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన మరణ వార్తను పలువురు జీవించుకోలేక పోతున్నారు. అటూ తన స్వగృహమైన జక్కేపల్లి గ్రామంలోనూ.. యూనివర్సిటీ లో విషాదఛాయలు అలుముకున్నాయి. అధ్యాపకులు, విద్యార్థులు నారాయణ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నారాయణరావు దహన సంస్కరణ కార్యక్రమాలు శేర్లింగంపల్లి పాపి రెడ్డి కాలనీలో జరుగుతాయని, గురువారం ఉదయం 9 గంటల నుంచి అశోక్ నగర్‌లోని తన నివాసం నుంచి ప్రారంభం అవుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

చరిత్ర హీనులలా మాజీ ఎమ్మెల్యే గురించి మాట్లాడేది



- నోటికొచ్చినట్టు వాగితే ప్రజలే భూస్థాపితం చేస్తారు
- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

చరిత్ర హీనులుగా చరిత్రలోకెక్కిన మీరా మా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలంగౌడ్, కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడేదని ఐ.ఎన్.టి.యు.సి.రాష్ట్ర కార్యదర్శి గుంజా శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీవ్రస్థాయిలో ఆక్రోషం వ్యక్తం చేశారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్, గాజులరామారంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో పేద, బడుగు బలహీన వర్గాల గుండెచప్పుడు, మచ్చలేని నాయకులు కూన శ్రీశైలంగౌడ్ పై బీఆర్ఎస్ కార్పొరేటర్లు వ్యాఖ్యలను ఖండిస్తూ.. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై, మా నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ పై, కాంగ్రెస్ పార్టీపై మరోసారి నోటికొచ్చినట్టు మాట్లాడితే ప్రజలే భూస్థాపితం చేస్తారని విమర్శించారు. ఇప్పుడున్న కార్పొరేటర్లంతా శ్రీశైలం గౌడ్ పెట్టిన రాజకీయ భిక్షతో బతికి, ఇవాళ ఆయననే విమర్శిస్తారా ఆరోపించారు. కుత్బుల్లాపూర్‌లో 190 పైగా అంగన్వాడి కేంద్రాలు, 60 రేషన్ షాపులు, ఇండ్లపట్టాలు, ఇందిరమ్మ ఇండ్లు, పేదలకు రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కూన శ్రీశైలంగౌడ్ దే అని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ వల్ల బతికిన ఫ్యామిలీ ప్రస్తుత ఎమ్మెల్యే వివేకానంద్ దని అన్నారు. ఆయా డివిజన్లోని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కార్పొరేటర్లు.. ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ప్రజాసేవకు ముందుండాలని వారు హెచ్చరించారు.అసెంబ్లీ ఎన్నికల సమయంలో వివేకానంద్ కు టికెట్ రాకుండా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు టికెట్ వస్తుందని చెప్పిన కార్పొరేటర్లు ,ఎమ్మెల్యే నుండి ప్యాకేజీలు రాగానే బలవంతంగా పనిచేశారని ప్రజలకు తెలవదా అని వ్యాఖ్యానించారు. హైడ్రా కూల్చివేతలకు భయపడేది కేవలం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేబీఆర్ఎస్ కార్పొరేటర్లు,నాయకులు మాత్రమేనని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ పై భవిష్యత్తులో నోటికొచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బలం ఏంటో చూపిస్తాం బిడ్డా.. ఖబడ్దార్ అంటూ ఘాటుగా హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్‌లు, టి.లక్ష్మారెడ్డి, కే.జయరాం, మాజీ కార్పొరేటర్లు బొడ్డు వెంకటేశ్వరరావు, పాల కృష్ణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ బొబ్బా రంగారావు, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్, పాల్గొన్నారు.

రాందేవ్ రావ్ హాస్పిటల్‌కు అరుదైన పురస్కారం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఎన్ఏబీహెచ్ డిజిటల్ హెల్త్ స్టాండర్డ్స్‌లో రాందేవ్ రావ్ హాస్పిటల్‌కి ఇండియాలోనీ మొదటి వంద హాస్పిటల్స్ లో ప్రముఖ స్థానం దక్కింది. తెలంగాణలోనే మొదటి నాలుగు హాస్పిటల్స్‌లో రాందేవ్ రావ్ హాస్పిటల్‌కు అరుదైన స్థానం సాధించింది. ఢిల్లీలోని అశోక్ హెూటల్ లో నిర్వహించిన ఈవెంట్లో ఈ అరుదైన పురస్కారాన్ని ఎన్ఏబీహెచ్ సీఈఓ చేతుల మీదుగా రాందేవ్ రావు హాస్పటల్ క్వాలిటీ జనరల్ మేనేజర్ క్రాంతి కుమార్ అందుకున్నారు. ఈవెంట్లో భారతదేశం మొత్తం లో మొదటి వంద ఆస్పత్రులను ప్రశంసించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, సీఈవో డాక్టర్ యోబులు మాట్లాడుతూ తెలంగాణ నుంచి కేవలం నాలుగు ఆసుపత్రులు మాత్రమే ఈ గుర్తింపును సాధించాయన్నారు. అందులో కూకట్‌పల్లిలో రాందేవ్‌రావు హాస్పిటల్ రజిత పతకం సాధించడం గర్వం గా ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇంతటి అరుదైన గుర్తింపును పొందడం ఎంతో గర్వించ తగిన విషయం అని హాస్పటల్ యాజమాన్యం విక్రమ్ దేవ్ రావు, మీరా రావు, అపర్ణ, ప్రశాంత్ రావులు తెలిపారు. హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబు మాట్లాడుతూ ఇంతటి అరుదైన గుర్తింపును పొందటానికి సహకరించినటువంటి హాస్పటల్ యాజమాన్యానికి క్వాలిటీ కంట్రోల్ టీం జనరల్ మేనేజర్ క్రాంతికుమార్‌కి, భారతికి, ఐటీ సర్వీస్ మేనేజర్ రవీందర్‌కి, గోపి కృష్ణకి, ఉమశంకర్ కి , ఆస్పత్రి సిబ్బంది ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

గణనాథుని సన్నిధిలో అన్నదానం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గణనాయకుని నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్, మైసమ్మ నగర్ (ఏ) బ్లాక్ ప్రాంతంలో స్థానిక సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన వినాయకుడికి బీజేపీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువ నాయకులు సిరసాని మహేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు బ్రహ్మాచారి, ముఖేష్ నాయకులు వివేక్ నౌడియాల్, పోకల్కార్ మనోజ్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బెంగళూరులో ఓ కార్యక్రమానికి హాజరైన కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ రామ్‌నాథ్ ఠాకూర్‌ను ప్రతినిధులు రాజన్న, శ్రీకాంత్, నామ్‌దేవ్, వృత్తి నిపుణుల సమాఖ్య కన్వీనర్ సూర్యనారాయణ తదితరులు.. కలిసి ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

జిల్లా పరిషత్ హై స్కూల్‌లో హిందీ దివస్ వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి


కూకట్ పల్లి జిల్లా పరిషత్ పాఠశాల హిందీ విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 14 హిందీ దివస్ పురస్కరించుకొని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, హిందీ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా 14 సెప్టెంబర్ 1949 భారత రాజ్యాంగం ప్రకారం, హిందీ భాషను రాజభాషగా, జాతీయ భాషగా గుర్తించడం జరిగింది. హిందీ భాషకు ఉన్నటువంటి ప్రాముఖ్యతను అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డి తెలుపుతూ.. భిన్నత్వంలో ఏకత్వం ఐకమత్యాన్ని పెంపొందించడంలో, భారత స్వాతంత్రం సమరంలో కూడా హిందీ భాష ఎంతో ప్రాముఖ్యతను సంతరిచుకుందని పేర్కొన్నారు. స్వతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ భాషల్లో క్రింది ఒక్కటే ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతాన్ని కలిసి, ఉంచి ఐక్యమత్యాన్ని పెంపొందించడంలో అత్యంత ప్రాముఖ్యతను కలిగి ఉందని తెలిపారు. ఈ భాష వల్ల ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో ఎన్నో అవకాశాలను ప్రస్తుత యువత కూడా అందిపుచ్చుకొని ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించడం జరుగుతుందని తెలియచేసారు. అదేవిధంగా పాఠశాలలు సీనియర్ హిందీ ఉపాధ్యా యులు వి.ఎస్.ఎస్.శర్మ మాట్లాడుతూ హిందీ నేర్చుకోవ డం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని ఒక ప్రాంతం వారి సంస్కృతిని మరో ప్రాంతం వారు సులువుగా తెలుసు కోవడం నేర్చుకోవడం జరుగుతుందన్నారు. ఏక్ భారత్ శ్రేష్ట భారత్ అభియాన్‌ని ముందుకు తీసుకోవడంలో హిందీ భాష కీలకంగా పనిచేస్తుందని తెలియజేశారు. అంతేకాదు హిందీ మాట్లాడిన, చదివిన నేర్చుకున్న, రాసిన దేశానికి సేవ చేసినట్లే కాబట్టి హిందీ ఒక దేశభాషగా, రాజ్ భాషగా, జాతీయ భాషగా నేర్చుకోవడం ఎంతో ముఖ్యం అన్నారు. హిందీ దివస్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాలలో వ్యాసరచన, వక్తృత్వం, ఉపన్యాసం, చిత్ర లేఖనం, కవిత్వం లాంటి పోటీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలలో బహుమతులు గెలుచుకున్న వారికి, బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు తమ తమ సందేశాలను తెలియజేశారు. సీనియర్ ఉపాధ్యాయులు నజీముద్దీన్ మల్లారెడ్డి, గాయత్రి, సత్యనారాయణ రెడ్డి శంకరప్ప, ప్రవీణ్, మాణిక్యం, రామ్మోహన్, భాగ్యమ్మ తక్కుబాయి, డార్కస్, తదితరులు పాల్గొన్నారు. పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు సుజాత కార్యక్రమాన్ని నిర్వహించగా.. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్వేతా రెడ్డి పర్యవేక్షిస్తూ, కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

శ్రీ వినాయక నవరాత్రోత్సవాల సందర్భంగా బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని స్వాన్ లేక్ అపార్ట్‌మెంట్స్‌లో నెలకొల్పిన లంబోధరుని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వాన్ లేక్ అపార్ట్ మెంట్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్.. గణేష్ లడ్డు రూ.70 వేలకు పాడిశెట్టి సతీష్ గౌడ్ దక్కించుకున్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. ఉద్యమకారుడు రాములు గౌడ్ ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గణనాథుడికి కాలనీ వాసులు కుటుంబ సమేతంగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కీళ్ల నొప్పులకు చెక్

ప్రస్తుతం కీళ్లనొప్పులు సర్వసాధారణంగా మారిపోయి. ఒకప్పుడు వయసు మళ్లిన వారిలో మాత్రం కనిపించే ఈ నొప్పులు ప్రస్తుతం తక్కువ వయసులో ఉన్న వారిని సైతం వేధిస్తున్నా యి. దీంతో నడవడానికి ఇబ్బంది పడుతున్నారు. అర్థరైటిస్ సమస్య ఎక్కువవు తోంది. అయితే తీసుకునే ఆహారం ద్వారా కీళ్ల నొప్పులకు చెక్ పెట్టొచ్చని నిపుణులు చెబుతున్నారు. మూడు రకాల పండ్లను నిత్యం ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు సమస్య దరిచేర కుండా ఉంటుందని సూచిస్తున్నారు. ఇంతకీ ఆ మూడు పండ్లు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం..

ద్రాక్షలో పాలీఫెనాల్స్ అనే ప్రత్యేక యాంటీ ఆక్సిడెంట్ పుష్కలంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కాబట్టి ద్రాక్షను రోజూ తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది.

స్ట్రాబెర్రీలలో చక్కెర తక్కువగా ఉంటుంది. ఇందులో విటమిన్ సి ఎక్కువ మొత్తంలో ఉంటుంది. స్ట్రాబెర్రీలను తినడం వల్ల అధిక రక్తపోటు, షుగర్ అలాగే కీళ్ల నొప్పులను నియంత్రించవచ్చు. రోజుకు 2 స్ట్రాబెర్రీలను తినే వారి శరీరంలో సి-రియాక్టివ్ ప్రోటీన్ తక్కువగా ఉంటుందని ఒక అధ్యయనంలో తేలింది. ఫలితంగా కీళ్లనొప్పులు అదుపులోకి వస్తాయి.

అవకాడో కూడా అర్థరైటిస్ సమస్యతో బాధపడుతున్న వారికి దివ్యౌషధంగా పని చేస్తుంది. వీటిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. దీనివల్ల మధుమేహం, అధిక రక్తపోటు, కీళ్ల నొప్పులు వంటి దీర్ఘకాలిక వ్యాధుల నుంచి ఉప శమనం పొందొచ్చు. వీటితో పాటు ఆర్థరైటిస్ నొప్పుల నుంచి బయటపడాలంటే వ్యాయామాలు అలవాటు చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.



గోధుమ పిండిలో ఉండే పీచు, విటమిన్లు, పోషకాలు అనేక చర్మ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. భారతీయుల ప్రధాన ఆహార పదార్థాలలో ఒకటైన గోధుమ పిండిలో చాలా ఆరోగ్యకరమైన గుణాలు ఉన్నాయి. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి లభిస్తుంది. బలవర్ధకమైన, ఆరోగ్యకరమైన గోధుమపిండి, రవ్వతో చేసే కొన్ని రెసిపీలు నేటి మానవిలో...

వీట్‌తో వావ్..



డ్రై ఫ్రూట్స్ బిస్కెట్స్

ఇంట్లో తయారు చేసుకునే బిస్కెట్స్ అనగానే చాలా మందికి గుర్తొచ్చేవి మైదా పిండితో చేసేవి. కానీ గోధుమ పిండితో రుచికరమైన బిస్కెట్లు తయారు చేసుకోవచ్చు. అంతేకాదు వీటిల్లో డ్రై ఫ్రూట్స్ కూడా మిక్స్ చేయవచ్చు. సాధారణంగా బిస్కెట్లు అంటే పిల్లలకు చాలా ఇష్టం. ఇలా ఇంట్లోనే హెల్దీగా తయారుచేసి పిల్లలకు ఇస్తే.. ఆరోగ్యంగా ఉంటారు. అంతేకాదు ఇవి నిల్వ కూడా ఉంటాయి. చాలా తక్కువ సమయంలోనే తయారు చేసుకోవచ్చు. మరి హెల్దీ అండ్ టేస్టీగా ఉండే ఈ గోధుమ పిండి బిస్కెట్లను ఎలా తయారు చేస్తారు? వీటికి కావాల్సిన పదార్థాలు ఏంటో ఇప్పుడు చూద్దాం.

కావలసిన పదార్థాలు: గోధుమ పిండి, టూటీ ఫ్రూటీ, బాదం పప్పు, జీడిపప్పు, యాలకుల పొడి, పాలు, పంచదార లేదా బెల్లం పొడి, బటర్ లేదా నెయ్యి. ఉప్పు, వంట సోడా, ఆయిల్.



తయారీ విధానం: ముందుగా ఒక ప్లేట్‌లోకి డ్రై ఫ్రూట్స్, ట్రూటీ ఫ్రూటీలను తీసుకుని చిన్నగా కట్ చేసుకోవాలి. ఇప్పుడు ఒక బౌల్ తీసుకుని ఇందులో పాలు, పంచదార, యాలుకల పొడి, బటర్ వేసి బాగా కలపాలి. ఆ తర్వాత ఇందులో ఉప్పు, వంట సోడా, గోధుమ పిండి, డ్రై ఫ్రూట్స్ కూడా వేసుకొని చపాతీ పిండిలా కలుపుకోవాలి. ఆ తర్వాత ఈ పిండిపై మూత పెట్టి ఓ అరగంట నాననివ్వాలి. బాగా నానిన పిండిని ముద్దలుగా చేసుకొని మందంగా ఉండే చపాతీలా చేసుకోవాలి. దీన్ని కావాల్సిన షేప్‌లో బిస్కెట్లుగా కట్ చేయాలి. ఇప్పుడు వీటిని కడాయిలో వేసుకుని.. ఆయిల్‌లో ఎర్రగా అయ్యేంత వరకూ వేయించి.. పక్కకు తీసుకోవాలి. అంతే ఎంతో టేస్టీగా ఉండే గోధుమ పిండి డ్రై ఫ్రూట్స్ బిస్కెట్లు సిద్ధం. వీటిని గాలి తగలకుండా నిల్వ చేస్తే.. పది రోజుల వరకూ ఉంటాయి.

లడ్డూలు

కావలసిన పదార్థాలు : గోధుమపిండి - అరకప్పు, బెల్లం తురుము - ఒక కప్పు, నెయ్యి - పావు కప్పు, కొబ్బరి తురుము - నాలుగైదు స్పూన్లు, జీడిపప్పు - గుప్పెడు, బాదం - గుప్పెడు, కిస్ మిస్ -గుప్పెడు. ఉప్పు - చిటికెడు, యాలకుల పొడి - అర స్పూను

తయారీ విధానం : స్టవ్ మీద కళాయి పెట్టి అందులో కొద్దిగా నెయ్యి వేసుకోవాలి. నెయ్యి కాగిన తర్వాత గోధుమ పిండిని వేయించుకోవాలి. అది ఉండలు కట్టకుండా చూసుకోవాలి. పచ్చివాసన పోయి కాస్త రంగు మారేవరకు వేయించుకోవాలి. తర్వాత ఆ పిండిని ఒక గిన్నె లోకి తీసుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు అదే కళాయి లో బెల్లం తురుమును వేసి తీగపాకం రానివ్వాలి. అందులో ముందుగా రెడీ చేసి పెట్టుకున్న గోధుమ పిండిని కూడా వేసి బాగా కలపాలి. అలాగే బాదం పప్పులు, కిస్‌మిస్‌లు, తరిగిన జీడిపప్పులు, కొబ్బరి తురుము, యాలుకల పొడి కూడా వేసి బాగా కలుపుకోవాలి. ఈ మొత్తం మిశ్రమం కాస్త గట్టిపడేదాకా కలుపుతూ ఉండండి. ఆ తర్వాత పావు కప్పు నెయ్యిని అందులో వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని చల్లారే వరకు అలా వదిలేయాలి. తర్వాత దాన్ని ఉండలుగా చుట్టుకొని గాలి చొరబడని డబ్బాలో వేసుకోవాలి. అవి 15 నుంచి 20 రోజుల వరకు నిల్వ ఉంటాయి. వీటిని తినడం వల్ల పిల్లల్లో రక్తహీనత సమస్య రాకుండా ఉంటుంది.

క్రిస్పీ దోశలు..



కావాల్సిన పదార్థాలు : గోధుమ పిండి - అరకప్పు, బియ్యం పిండి - పావు కప్పు, ఉప్పు - తగినంత, ఇంగువ -చిటికెడు, జీలకర్ర - అర టీస్పూన్, కరివేపాకు - 1 రెబ్బ, పచ్చిమిర్చి - 2, అల్లం - అంగుళం, ఉల్లిపాయ - 1 పెద్దది, పెరుగు - 1 టేబుల్ స్పూన్

తయారీ విధానం : ఉల్లిపాయ, అల్లం, పచ్చిమిర్చిని బాగా కడిగి సన్నగా తురిమి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు మిక్సింగ్ బౌల్ తీసుకుని దానిలో గోధుమ పిండి, బియ్యం పిండి, ఉప్పు, ఇంగువ వేసి బాగా కలపాలి. దానిలో పచ్చిమిర్చి, కరివేపాకు, జీలకర్ర, ఉల్లిపాయ, అల్లం వేసి బాగా కలపాలి. ఇందులో కొద్దికొద్దిగా నీళ్లు వేసుకుంటూ ఉండలు లేకుండా పిండిని బాగా కలపాలి. దోశల బ్యాటర్‌ను సిద్ధం చేసుకునేందుకు అవసరమైన నీటిని వేయాలి. పిండిలో ఉండలు లేకుండా బాగా కలిపాలి. దానిలో పెరుగు కూడా వేసి కలిపి ఓ పది నిమిషాలు పక్కన పెట్టండి. ఇప్పుడు స్టౌవ్ వెలిగించి దానిపై దోశ పాన్ పెట్టండి. అది వేడి అయ్యాక నూనె వేసి ముందుగా సిద్ధం చేసుకున్న దోశ మిశ్రమాన్ని తీసుకోండి. పిండిని మరోసారి బాగా కలిపి దోశలు పోసుకోండి. అంచులకు కాస్త నూనె వేసి మీడియం మంట మీద దోశలను వేయండి. ఒక వైపు ఉడికిన తర్వాత దోశను మరోవైపు తిప్పి కాల్చండి. దీని అంచులు గోల్డెన్ కలర్, క్రిస్పీగా మారినప్పుడు దోశను తిప్పితే మంచిది. ఇలా చేస్తే కనుక రెండో వైపు కాల్చాల్సిన పని ఉండదు. ఇలా తయారు చేసుకున్న గోధుమ దోశలను... కొబ్బరి లేదా పల్లీ చట్నీలతో తింటే చాలా రుచిగా ఉంటాయి.

ఇడ్లీ

ఇడ్లీ పిండి లేనప్పుడు మార్నింగ్ టిఫిన్ తయారు చేయాలనుకుంటే గోధుమ రవ్వతో ఇలా చేయండి. సైడ్ డిష్‌గా కొబ్బరి చట్నీ, టమోటా చట్నీ, సాంబార్ మరింత అద్భుతంగా ఉంటుంది.

కావలసిన పదార్థాలు : గోధుమ రవ్వ - ఒక కప్పు, పెరుగు - పావు కప్పు, పచ్చిమిర్చి - సన్నగా తరిగినది పావు కప్పు, కరివేపాకు - కొద్దిగా, తురిమిన క్యారెట్ - రెండు టేబుల్ స్పూన్లు, సన్నగా తరిగిన బీన్స్- రెండు టేబుల్ స్పూన్లు, కొత్తిమీర - కొద్దిగా, ఉప్పు - ఒక టేబుల్ స్పూన్, నూనె - కావలసినంత.

తయారీ విధానం: ముందుగా పెరుగును ఒక స్పూన్‌తో మిక్స్ చేసుకోవాలి. తర్వాత స్టౌ మీద పాన్ పెట్టి అందులో రెండు టీస్పూన్ల నూనె పోసి వేడయ్యాక ఆవాలు, శెనగపప్పు, ఇంగువ పొడి వేసి తాలింపు వేయాలి. తర్వాత అల్లం, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి వేయించాలి. అందులో గోధుమ రవ్వ వేసి మీడియం మంట మీద కొద్దిసేపు వేయించి చల్లారనివ్వాలి. చల్లారాక, గోధుమ రవ్వను పెరుగులో వేసి, రుచికి సరిపడా ఉప్పు వేసి, అవసరమైతే కొన్ని నీళ్ల పోసి బాగా కలపాలి. తర్వాత తురిమిన క్యారెట్, బీన్స్ మరియు కొంచెం కొత్తిమీర వేసి బాగా కలపాలి 3-5 నిమిషాలు నాననివ్వండి. చివరగా పిండిని కలిపి ఇడ్లీ ప్లేట్‌లో పోసి 10-12 నిమిషాలు ఉడకబెడితే రుచికరమైన గోధుమ రవ్వ ఇడ్లీ రెడీ.

సమోస

కావలసిన పదార్థాలు : గోధుమపిండి - అర కప్పు, ఉప్పు - తగినంత, నూనె డీప్ ఫ్రైకి సరిపడా, స్టఫింగ్ కోసం : ఆవాలు - ఒక స్పూను, జీలకర్ర - ఒక స్పూను, క్యారెట్ తురుము - కప్పు, ఉల్లి తరుగు - ఒక కప్పు, క్యాప్సికం తరుగు - ఒక కప్పు, అల్లం వెల్లుల్లి పేస్టు - ఒక స్పూను, రెండు పచ్చిమిర్చి, కరివేపాకు, కొత్తిమీర కొద్దిగా.

తయారీ విధానం : ఒకపాత్రలో గోధుమపిండి, ఉప్పు, తగినన్ని నీళ్ల పోసి చపాతీ పిండిలా కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. స్టౌవ్ మీద బాండీలో కొద్దిగా నూనె వేసి ఆవాలు, జీలకర్ర వేసి వేయించాలి. అందులో ఉల్లి తరుగువేసి ఎర్రగా వేయించుకోవాలి. అల్లంవెల్లుల్లి పేస్టు వేసి పచ్చివాసన పోయే వరకు కొద్దిసేపు వేగనివ్వాలి. తర్వాత క్యారెట్ తురుము, క్యాప్సికం, ఉప్పు, కొత్తిమీర తరుగు వేసి కొద్దిగా వేగాక దింపేయాలి. చపాతీ ముద్దను చిన్న చిన్న ఉండలుగా చేసుకొని చిన్న చపాతీలుగా చేసుకోవాలి. అందులో వండి పెట్టుకున్న క్యారెట్, క్యాప్సికం కూరను స్టఫింగ్ చేసుకొని సమోసా ఆకారంలో చుట్టుకోవాలి. స్టౌమీద బాండీలో డీప్ ఫ్రైకి సరిపడా నూనెవేసి బాగా కాగాక వీటిని వేసి బంగారు రంగులోకి వచ్చేలా వేయించుకోవాలి.

కార్మిక సంక్షేమ స్కీంలను ప్రయివేటుకు ఇవ్వొద్దు

(మొదటిపేజీ తరువాయి)

పెద్దఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. బుధవారం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట చేపట్టిన ధర్నా అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఆర్‌వో సంగీతకు అందజేశారు. తమ సమస్యలను విన్నవించారు. డీఆర్‌వో స్పందిస్తూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ యూనియన్(సీఐటీయూ) రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.కుర్మయ్య రామ్మోహన్ మాట్లాడారు. కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పుకోవాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి నిధులను దారి మళ్లించకుండా.. కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని కోరారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా ప్రభుత్వమే కార్మికులకు సంక్షేమ పథకాలను వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేయాలన్నారు. 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం, 1976 వలస కార్మికుల చట్టాలను, రాష్ట్ర వెల్ఫేర్ బోర్డును రక్షించాలన్నారు. వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో నియమించాలని డిమాండ్ చేశారు. బోర్డు నిధులు దుబారా కాకుండా కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలన్నారు. ఇతర శాఖలకు మళ్లించిన నిధులను తిరిగి బోర్డులో జమ చేయాలన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన ప్రకారం లక్ష మోటార్ సైకిల్స్‌ను కార్మికులకు అందించేందుకు వెంటనే నిబంధనలు రూపొందించాలని కోరారు. ప్రమాద మరణానికి రూ.10లక్షలు, సహజ మరణానికి రూ.5లక్షలు, దహన సంస్కారాల ఖర్చు, వివాహ కానుకలకు రూ.లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ యూనియన్ గౌరవ అధ్యక్షులు పెద్యాల బ్రహ్మయ్య, స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రవి, తదితరలు పాల్గొన్నారు.ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కార్మిక సంఘాల ప్రాతినిధ్యంతో బోర్డు అడ్వైజర్ కమిటీ ఏర్పాటు చేసి.. ప్రభుత్వమే బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు కార్మికులకు అందజేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ అన్నారు. సెప్టెంబర్ 23న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలకు వ్యతిరేకంగా, వెల్ఫేర్ బోర్డు పరిరక్షణ కోసం జరిగే ఈ పోరాటాల్లో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఆసిఫాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతిపత్రం అందజేశారు.

హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు కందుల జంగయ్య, రాజు మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చే నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట భవన నిర్మాణ కార్మికులు ధర్నా నిర్వహించారు. 1996 చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు ద్వారానే నిధులను కార్మికులకు అందించాలని నాయకులు కోరారు.

జమ్మూకాశ్మీర్‌లో ప్రశాంతంగా పోలింగ్

శ్రీనగర్: జమ్మూకాశ్మీర్ లో అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. దాదాపు 59శాతం పోలింగ్ నమోదైనట్టు ఎన్నికల ముఖ్య కమిషనర్ పీకే పోలె వెల్లడించారు. కిశ్త్‌వాడ్‌లో అత్యధికంగా 77శాతం, పుల్వామాలో అత్యల్పంగా 46శాతం పోలింగ్ నమోదైందని తెలిపారు. అన్ని చోట్లా ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందన్న ఆయన.. ఎక్కడా రీపోలింగ్ నిర్వహించాల్సిన అవసరం లేదని తెలిపారు. జమ్మూకాశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా..తొలి దశలో 24 స్థానాల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. 24 అసెంబ్లీ స్థానాల్లో దాదాపు 23లక్షల మంది ఓటర్లు 219 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఈవీఎంలలో నిక్షిప్తం చేశారు. సెప్టెంబరు 25 రెండో విడత, అక్టోబరు 1న మూడో విడత పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబర్ 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

రాహుల్ గాంధీ హత్యకు కుట్ర

న్యూఢిల్లీ :కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హత్యకు కుట్ర జరుగుతోందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈమేరకు పలువురు బీజేపీ నేతలపై బుధవారం ఢిల్లీలోని తుగ్లక్ రోడ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అలాగే ఈ ఫిర్యాదును కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అజయ్ మాకెన్ కేంద్ర ఎన్నికల సంఘానికి పంపారు."రాహుల్ గాంధీని ఉగ్రవాది అని సంభోదిస్తూ పలువురు ఎన్డీఏ నేతలు వారి మిత్రపక్షాలు ఆయనపై దాడి చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. రాహుల్ పేదలు, దళితులు, మహిళలు, విద్యార్థుల సమస్యలపై కేంద్రాన్ని నిరంతరం ప్రశ్నిస్తున్నారు. వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. ఇది బీజేపీకి, దాని మిత్రవర్గాలకు నచ్చడం లేదు. అందుకే వారు రాహుల్‌పై ఇలాంటి విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రజల్లో అశాంతి నెలకొనేలా చేయడానికి కుట్రలు పన్నుతున్నారు" అని ఫిర్యాదులో పేర్కొన్నారు. సెప్టెంబరు 11న రాహుల్‌పై బహిరంగ బెదిరింపులకు పాల్పడిన బీజేపీ నేత తర్విందర్ సింగ్ మార్వా, రైల్వే సహాయ మంత్రి రవ్‌నీత్ బిట్టు, శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్‌ల పేర్లను ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు.మరోపక్క కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాలుకను ఎవరైనా కోస్తే వారికి రూ.11లక్షల రివార్డు అందిస్తానంటూ ఇటీవల మహారాష్ట్రలోని బుల్దానా నియోజకవర్గ శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో రిజర్వేషన్ల వ్యవస్థను తొలగించాలనే ఆలోచనలో ఉన్నట్టు విదేశీ పర్యటనలో రాహుల్ వ్యాఖ్యానించారని, దీన్నిబట్టి కాంగ్రెస్ అసలు రూపం బయటపడిందని గైక్వాడ్ ఆరోపించారు. గైక్వాడ్ వ్యాఖ్యలను కాంగ్రెస్ ఖండించింది. మనసంతా ద్వేషం నిండిన సేవకులే అలాంటి వ్యాఖ్యలు చేస్తారని, వారే నిజమైన ఉగ్రవాదులని అభివర్ణించింది. దీంతో రాహుల్ గాంధీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు అతడిపై కేసు నమోదైంది. కాంగ్రెస్ శ్రేణుల ఫిర్యాదుతో బుల్దానా నగర పోలీస్ స్టేషన్‌లో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

రాహుల్‌కు రక్షణ కల్పించాలి: స్టాలిన్

రాహుల్ గాంధీకి హత్య బెదిరింపులు వస్తున్నాయని కాంగ్రెస్ ఫిర్యాదు చేయడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్పందించారు. "రాహుల్ గాంధీపై పలువురు బీజేపీ నాయకులు, వారి మిత్రపక్షాలు చేస్తున్న బెదిరింపు వ్యాఖ్యలను చూసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యా. ప్రజల్లో రాహుల్‌కు పెరుగుతున్న మద్దతు కొంతమందికి నిద్ర లేకుండా చేస్తుంది. అందువల్లే వారు ఇలాంటి నీచమైన బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈనేపథ్యంలో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడికి రక్షణ కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవాలి. ప్రజాస్వామ్య దేశంలో బెదిరింపులకు, హింసకు తావు లేదని నిరూపించాలి" అని డీఎంకే అధినేత స్టాలిన్ సోషల్ మీడియా వేదికగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎంఎస్‌ఎంఈలకు రూ.4 వేల కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ప్రతీ ఏడాది లక్ష మంది ఇంజినీరింగ్ విద్యార్థులు బయటకు వస్తున్నారనీ, వారందరికీ ఈ యూనివర్సిటీ ద్వార నైపుణ్యంలో శిక్షణ అందిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించేలా పరిశ్రమలను ప్రోత్సహిస్తామన్నారు. వ్యవసాయం దండగ కాదు.. పండగ అనేది తమ ప్రభుత్వ నినాదమన్నారు. అలాగని ఇంట్లోని అందరూ వ్యవసాయంపైనే ఆధారపడితే పెద్దగా ఆదాయాలు రావని పేర్కొన్నారు. ఇంట్లో ఒకరిద్దరు వ్యవసాయం పని చేయాలనీ, మిగితా వారు ఉపాధి, వ్యాపార అవకాశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. దాంతో కుటుంబ ఆదాయాలు పెరుగుతాయని పేర్కొన్నారు. వ్యవసాయానికి చేయూత అందించేందుకు రూ.18వేల కోట్ల నిధులు విడుదల చేసి రైతుల రుణాలు తీర్చామని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు..

దళిత పారిశ్రామికవేత్తలకు మద్దతు

దళితులు, గిరిజనలు, మహిళలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆయా తరగతుల కోసం ప్రభుత్వ పాఠశాలలను కూడా ఎంతో మెరుగుపరుస్తున్నామని చెప్పారు. పరిశ్రమలకు సబ్సిడీ, యూనిట్ల ఏర్పాటుకు భూమిని కేటాయిస్తామని చెప్పారు. రాష్ట్రం ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారాలంటే ఎంఎస్‌ఎంఈలు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ రంగంపై వ్యయాలను తాము ఖర్చుగా భావించడం లేదనీ, పెట్టుబడిగా పరిగణిస్తున్నామన్నారు. ప్రస్తుతం రూ.3 లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్ర బడ్జెట్‌ను 2028 నాటికి రూ.7 లక్షల కోట్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే భారీ పరిశ్రమలు: భట్టి

కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రంలో బీహెచ్‌ఈఎల్, ఐడీపీఎల్ లాంటి భారీ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. వాటికి అనుబంధంగా ఎన్నో ఎంఎస్‌ఎంఈలు నెలకొల్పారని చెప్పారు. తద్వారా లక్షలాది మంది ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు.

ఈ క్రమంలోనే తమ పార్టీ యువనేత రాహుల్ గాంధీ ఆలోచనలతో ఎంఎస్‌ఎంఈ నూతన పాలసీ తీసుకొచ్చామని పేర్కొన్నారు. చాలా రాష్ట్రాల్లో చిన్న పరిశ్రమలు మూతపడ్డా తెలంగాణలో మాత్రం అలాంటి పరిస్థితి రాలేదన్నారు.

జిల్లాల అభివృద్ధే లక్ష్యం : మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ తో సమానంగా జిల్లాలు అభివృద్ధి చెందాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఇందుకోసం పారిశ్రామిక పార్కులను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో మౌలిక వసతులతో ప్లాట్ ఫ్యాక్టరీస్‌ను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. కొత్తగా క్లస్టర్లను ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తాము తీసుకొచ్చిన పాలసీ వల్ల రాష్ట్రంలోని ఎంఎస్‌ఎంఈలు తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

పాలసీని చట్టబద్ధం చేయాలి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పారిశ్రామిక పాలసీ భేషుగ్గా ఉందనీ, అయితే దాన్ని చట్టరూపంలో తెచ్చి, బడ్జెట్ కేటాయింపులు చేస్తేనే ప్రయోజనం ఉంటుందని ఫెడరేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైనర్స్ (ఎఫ్ఎస్ఎమ్ఈ) జాతీయ అధ్యక్షులు ఏపీకే రెడ్డి చెప్పారు. పాలసీలో పేర్కొన్న అంశాలు, క్షేత్రస్థాయిలో దాని అమలు వేర్వేరుగా ఉంటాయనీ, చట్టబద్ధత కల్పిస్తే అమలు చేయక తప్పదనీ స్పష్టం చేశారు. బుధవారం హైటెక్స్‌లో సీఎం ఏ రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు పారిశ్రామిక పాలసీని ఆవిష్కరించిన కార్యక్రమంలో ఆయన కూడా పాల్గొన్నారు. అనంతరం పాలసీపై ఎఫ్ఎస్ఎమ్ఈ అభిప్రాయాల ను తెలిపారు. గడచిన పదేండ్లలో పరిశ్రమలకు దాదాపు రూ.3,900 కోట్ల ప్రోత్సాహకాలు పెండింగ్ లో ఉన్నాయనీ, వాటిని దశలవారీగా ఇస్తామనీ సీఎం ప్రకటించారని చెప్పారు. అయితే దాన్ని విడతలవారీ గా ఇవ్వకుండా, ఆయా పరిశ్రమల విద్యుత్, సేల్స్‌ట్యాక్స్ రాయితీల్లో బుక్ అడ్జస్ట్‌మెంట్ చేస్తే సరిపోతుందని సూచించారు. అలాగే పరిశ్రమలకు ప్రభుత్వ గ్యారెంటీతో పావలా వడ్డీ రుణాలు ఇస్తే నిరర్థక ఆస్తుల (ఎన్‌పీఏ) సంఖ్య గణనీయంగా తగ్గుతుందన్నారు. మూడ్నెల్లకోసారి జరిగే రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం (ఎస్ఎల్‌బీసీ)లో తప్పనిసరిగా పరిశ్రమల శాఖ మంత్రి, ముఖ్య కార్యదర్శి కూడా పాల్గొంటే, అనేక సమస్యలకు అక్కడే పరిష్కారం లభిస్తుందని సూచించారు. టాస్క్‌ఫోర్స్ ఏర్పాటును స్వాగతిస్తున్నామన్నారు. ప్రధానంగా పరిశ్రమల శాఖలో సుదీర్ఘకాలంగా రిక్రూట్‌మెంట్లు లేవనీ, అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వం తొలుత దీనిపై దృష్టిపెట్టి, ఖాళీలు భర్తీ చేయాలన్నారు. ఆ శాఖకు చెందిన కార్యాలయాల్లో కనీస మౌలిక సౌకర్యాలు కూడా లేవని గుర్తుచేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబుకు వినతిపత్రాలు అందచేశామని తెలిపారు.

నాలుక కోస్తే రూ.11 లక్షల రివార్డు

ముంబై: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై మరో బీజేపీ నేత వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్ రద్దు చేయాలని విదేశాల్లో మాట్లాడిన ఆయన నాలుకను కోయడం బదులు కాల్చాలని అన్నారు. బీజేపీ రాజ్యసభ సభ్యుడు అనిల్ బోండే మాట్లాడిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. రిజర్వేషన్ వ్యవస్థను రద్దు చేయడంపై అమెరికాలో మాట్లాడిన రాహుల్ గాంధీ నాలుక కోసిన వారికి 11 లక్షల రివార్డ్ ఇస్తానని మహారాష్ట్ర సీఎం షిండే వర్గానికి చెందిన శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ ఇటీవల ప్రకటించారు. ఇది రాజకీయ వివాదానికి దారి తీసింది. కాగా, శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ వ్యాఖ్యలపై మహారాష్ట్రకు చెందిన బీజేపీ రాజ్యసభ సభ్యుడు అనిల్ బోండే స్పందించారు. రాహుల్ గాంధీ నాలుకను కోసే బదులు కాల్చివేయాలని అన్నారు. మంగళవారం అమరావతిలో మీడియాతో అనిల్ బోండే మాట్లాడారు. రిజర్వేషన్లపై రాహుల్ గాంధీ మాట్లాడిన మాటలు ప్రమాదకరమని విమర్శించారు. అయితే నాలుక నరకాలన్న భాష సరికాదని తెలిపారు. 'ఎవరైనా విదేశాలలో ఏదైనా అసంబద్ధంగా మాట్లాడితే, అతడి నాలుకను కత్తిరించడం కంటే కాల్చి వాతలు పెట్టాలి. అది రాహుల్ గాంధీ, జ్ఞానేష్ మహారావు, శ్యామ్ మానవ్, లేదా బహుజనులు, మెజారిటీ ప్రజల మనోభావాలను గాయపరిచిన ఎవరైనా సరే' అని అన్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ అనిల్ బోండే వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తాయి.

జానీ మాస్టర్‌పై పోక్సో కేసు నమోదు

నవతెలంగాణ-గండిపేట్

ప్రముఖ డ్యాన్సర్ జానీ మాస్టర్‌పై నార్సింగి పోలీసులు బుధవారం పోక్సో కేసు నమోదు చేశారు. తనపై జానీ మాస్టర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని మహిళా కొరియోగ్రాఫర్ రాయదుర్గంలో ఫిర్యాదు చేయగా అక్కడ జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు కేసును నార్సింగి పీఎస్‌కు బదిలీ చేసిన విషయం తెలిసిందే. అయితే జానీ మాస్టర్ తనను గతంలో సాంగ్ కొరియోగ్రఫీ కోసం ముంబయికి తీసుకెళ్లారని, అక్కడ హొటల్‌లో తనపై లైంగికదాడికి పాల్పడ్డారని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఆ సమయంలో తాను మైనర్‌నని తెలిపింది. అలాగే హైదరాబాద్‌లోనూ, ఇతర అవుట్ డోర్ షూటింగ్స్ సమయా ల్లోనూ తనపై లైంగికదాడికి పాల్పడినట్టు యువతి తెలిపింది. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని జానీ మాస్టర్ బెదిరించారని ఆరోపించింది. అయితే మైనర్‌పై లైంగికదాడికి పాల్పడిన నేపథ్యంలో జానీ మాస్టర్‌పై నార్సింగి పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే ప్రస్తుతం జానీ మాస్టర్ పరారీలో ఉన్నారు. అతన్ని పట్టుకోవడం కోసం నాలుగు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్టు పోలీసులు తెలిపారు. త్వరలోనే అతన్ని అదుపులోకి తీసుకుని పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని వెల్లడించారు.

2,050 స్టాఫ్‌నర్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖలో ఆరోగ్య శాఖలో 2,050 స్టాఫ్‌నర్సు పోస్టుల భర్తీకి వైద్యారోగ్య సేవల నియామక మండలి బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా డీహెచ్, డీఎంఇ, కుటుంబ సంక్షేమ విభాగంలో 1,576, టీవీవీపీలో 332, ఆయుష్‌లో 61, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో 80, ఐపీఎంలో ఒక పోస్టును భర్తీ చేయనున్నారు. ఈ ఖాళీల్లో మార్పులు ఉండొచ్చనీ, ఖాళీలు పెరిగితే వాటిని జోడించడం, తగ్గించడం చేయొచ్చని ఆ ప్రకటనలో స్పష్టం చేశారు. అర్హులైన వారు ఈ పోస్టుల కోసం అక్టోబర్ 10 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అక్టోబర్ 16న ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎడిట్‌కు అవకాశమిచ్చారు. నవంబర్ 17న ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహిస్తారు.

టీఎన్ఏ హర్షం

నర్సింగ్ ఆఫీసర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల పట్ల తెలంగాణ (ప్రభుత్వ) నర్సెస్ అసోసియేషన్ (టీఎన్ఏ) హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం అసోసియేషన్ ఒక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ధన్యవాదాలు తెలిపింది.

షెడ్యూల్ ప్రాంత రక్షణ కోసం పోరాటం

జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలి

- సీతారాం ఏచూరి మృతి పీడిత వర్గాలకు తీరని లోటు : టీఏజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ మిడియం బాబూరావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

షెడ్యూల్ ప్రాంత పరిరక్షణ కోసం, అడవి బిడ్డల హక్కుల కోసం, జీవో నెంబర్ మూడు పునరుద్ధరణ కోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ఆదివాసీ సంఘాలతో ఉమ్మడి పోరాటం చేస్తామని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపీ మిడియం బాబూరావు చెప్పారు. హైదరాబాద్‌లో జరుగుతున్న టీఏజీఎస్ రాష్ట్ర కమిటీ సమావేశాలు బుధవారం ముగిశాయి. అందులో సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం మీడియాతో బాబూరావు మాట్లాడారు. ఏచూరి మరణం పీడీత వర్గాల ప్రజలకు తీరని లోటు అన్నారు. దేశ వ్యాప్తంగా ఆదివాసీ హక్కుల పరిరక్షణకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మహత్తర పోరాటాలను నిర్మించడంలో ఆయన చేసిన కృషిని గుర్తుచేశారు. షెడ్యూల్ ప్రాంతాన్ని ఎత్తివేసేందుకు కేంద్రంలోని బీజేపీ చేస్తున్న కుట్రను తిప్పికొడతామనీ, ఆ ప్రాంత పరిరక్షణ కోసం పోరాటాలు చేస్తామని తెలిపారు. ఐదో షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల భర్తీలో ఉన్న జీవో నెంబర్ 3ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

పెండింగ్‌లో ఉన్న పోడు భూముల పట్టాలను వెంటనే ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. తునికాకు సేకరణ బోనస్‌ను తక్షణమే కూలీల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తొడసం భీంరావు, సున్నం గంగ, బండారు రవి కుమార్, కారం పుల్లయ్య, సహాయ కార్యదర్శులు తనుష్, తొడసం శంభు, పొలం రాజేందర్, ఎర్మ పున్నం తదితరులు పాల్గొన్నారు

ఆరోగ్యమిత్రలతో మంత్రి చర్చలు వాయిదా

సమ్మె యధాతథం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆరోగ్య మిత్రలతో వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం జరిపిన చర్చలు శుక్ర వారానికి వాయిదా పడ్డాయి. 17 ఏండ్లుగా విధులు నిర్వహిస్తున్న ఆరోగ్యమిత్రలు తమ వేతనాలు పెంచాలని గత ఆరు నెలలుగా వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో ఆగస్టు ఆరున సమ్మె నోటీస్ ఇచ్చారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుండటంతో అనివార్యంగా బుధవారం నుంచి సమ్మె ప్రారంభించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో సమ్మెలో వందలాది మంది ఉద్యోగులు పాల్గొన్నారు. యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భూపాల్, ఆరోగ్యశ్రీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఎమ్. కుమార్, వివిధ జిల్లాల నాయకులు నాగరాజు విష్ణు, కిషోర్, రాజు, వజ్ర, దేవేందర్, ప్రణీత శ్రీదేవి, జయరాం,సంపత్,సుమన్, చిరుమయ్య తదితరులు నాయకత్వంలో హైదరాబాద్‌లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ భవన్‌ను వందలాది మంది ఉద్యోగులు ముట్టడించి బైఠాయించారు. దీంతో ఆరోగ్యమిత్ర ప్రతినిధులతో చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చింది. బుధవారం సాయంత్రం హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో భూపాల్ తదితర నాయకులు మంత్రి దామోదర రాజనర్సింహ చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు ఆరోగ్యమిత్రలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి న్యాయమైన డిమాండ్లను మంత్రి ముందుపెట్టారు. అనంతరం శుక్రవారం చర్చిద్దామని మంత్రి చెప్పడంతో నాయకులు సమ్మెను యధాతథంగా కొనసాగించనున్నట్టు వెల్లడించారు.

జానీ మాస్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

- ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర కౌన్సిల్ డిమాండ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టాలీవుడ్ మహిళా కొరియోగ్రాఫర్‌ను లైంగికంగా వేధించిన జానీ మాస్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్ (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. సినీ పరిశ్రమలో లైంగిక, మానసిక వేధింపులపై పిర్యాదులు వచ్చినా పరిశ్రమ మద్దతూ లేకపోవడంతో పోలీసులు కేసులు నమోదు చేయలేక పోతున్నారని ఆసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, అధ్యక్షురాలు సజన, వర్కింగ్ ప్రెసిడెంట్ సదాలక్ష్మి బుధవారంనాడొక పత్రికా ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్‌లో లైంగిక వేధింపుల ఫిర్యాదుల ప్యానల్ ఉన్నప్పటికీ, సంఘటనలు పెరుగుతూనే ఉన్నాయనీ, ఆ ప్యానల్ మహిళలకు ధైర్యం కల్పించడంలో విఫలం అయ్యిందని విమర్శించారు. పోలీసులు జానీ మాస్టర్‌పై పోక్సో కేసు పెట్టి, భాదితురాలికి అండగా ఉండాలని డిమాండ్ చేశారు.

2024 టీ20 ప్రపంచకప్‌తో ఐసీసీ టైటిల్ దాహం తీర్చుకున్న టీమ్ ఇండియా.. ఇక ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియనషిప్ టైటిల్‌ను సొంతం చేసుకోవటంపై దృష్టి సారించనుంది. స్వదేశంలో ఐదు టెస్టులు ఆడనున్న భారత్ అందులో భాగంగా నేడు బంగ్లాదేశ్ చెపాక్‌లో సమరానికి సై అంటోంది. పాకిస్థాన్‌పై చారిత్రక టెస్టు సిరీస్ క్లీన్‌స్వీప్ విజయం సాధించిన బంగ్లాదేశ్ అదే ఉత్సాహంలో భారత్‌ను ఢీకొట్టేందుకు సిద్ధమైంది. భారత్, బంగ్లాదేశ్ తొలి టెస్టు చెన్నై చెపాక్ వేదికగా నేటి నుంచి ఆరంభం.

భారత్‌కు ఎదురుందా?

- నేటి నుంచి బంగ్లాదేశ్‌తో తొలి టెస్టు
- ఉత్సాహంతో ఉరకలేస్తున్న బంగ్లా పులులు
- క్లీన్‌స్వీప్ విజయంపై కన్నేసి బరిలో మనోళ్లు

ఉదయం 9.30 నుంచి జియో సినిమాలో..

నవతెలంగాణ-చెన్నై

అత్యుత్తమ బ్యాటర్లు, నాణ్యమైన పేసర్లు, ప్రపంచ శ్రేణి స్పిన్నర్లు జోరు మీద ఉండగా.. బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌లో టీమ్ ఇండియా హాట్ ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుని ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానం పదిలం చేసుకునే దిశగా రోహిత్‌సేన అడుగులు వేస్తోంది. సుదీర్ఘ విరామం తర్వాత టీమ్ ఇండియా టెస్టు క్రికెట్ ఆడనుండటంతో ఇటు అభిమానుల్లో, అటు ఆటగాళ్లలో ఆసక్తి కనిపిస్తోంది. చీఫ్ కోచ్ గౌతం గంభీర్‌కు సైతం స్వదేశంలో ఇదే తొలి సవాల్ కావటంతో సిరీస్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. చెన్నైలోని ఎం.ఏ చిదంబరం స్టేడియం వేదికగా భారత్, బంగ్లాదేశ్ తొలి టెస్టు నేటి నుంచి ఆరంభం కానుంది. ఉదయం 9.30 గంటలకు టెస్టు సమరం షురూ అవుతుంది.



బ్యాటర్లు మెరిసేనా?

స్వదేశి, విదేశీ పిచ్ అనే తేడా లేకుండా మనోళ్లు అప్రతిహత ప్రదర్శన చేస్తున్నారు. కానీ స్వదేశీ పిచ్‌లపై మన బ్యాటర్లు జోరు కాస్త తగ్గింది. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ పరుగుల వేటలో వెనుకంజ వేయటమే అందుకు కారణం. ఈ ఇద్దరు స్థాయికి తగ్గ ఇన్నింగ్స్‌లు ఆడితే భారత్ భారీ స్కోరు చేయటం లాంఛనమే. యువ బ్యాటర్లు యశస్వి జైస్వాల్, శుభమన్ గిల్ మంచి ఫామ్‌లో ఉన్నారు. ఇంగ్లాండ్‌పై కండ్లుచెదిరే ఇన్నింగ్స్‌లు నమోదు చేశారు. రిషబ్ పంత్, కెఎల్ రాహుల్ సైతం మిడిల్ ఆర్డర్‌లో జత కలవనున్నారు. దీంతో భారత బ్యాటింగ్ లైనప్ మరింత దుర్భేద్యంగా ఉండనుంది. రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్ రూపంలో ఇద్దరు ఆల్‌రౌండర్లు జట్టులో ఉండనున్నారు. జశ్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. బౌలింగ్ విభాగంలో ఐదో స్థానం కోసం కుల్దీప్ యాదవ్, యశ్ దయాల్ పోటీపడుతున్నారు. పిచ్, పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని తుది జట్టు కూర్పు చేయనున్నారు.

బంగ్లాతోనే జాగ్రత్త

బంగ్లాదేశ్ పసికూన.. ఇది ఒకప్పటి మాట. బంగ్లాదేశ్ ఇక నుంచి అన్ని ఫార్మాట్లలోనూ బెబ్బులిగా గర్జించనుంది. ఇటీవల ఆ జట్టు ప్రదర్శనలు చూస్తే ఎవరైనా ఇది అనాల్సిందే. పాకిస్థాన్‌ను వారి గడ్డపైనే ఓడించి నయా చరిత్ర సృష్టించిన బంగ్లాదేశ్ అదే ఉత్సాహంలో భారత్‌తో సమరానికి సై అంటోంది. పాకిస్థాన్, భారత్‌లో పరిస్థితులు, పిచ్ స్వభావం దాదాపుగా ఒకేలా ఉంటాయి. కానీ పాక్‌లో కోకాబురా బాల్‌ను వాడితే.. మన దగ్గర ఎస్‌జీ బాల్‌ను వినియోగిస్తారు. ఎస్‌జీ బంతి పాతబడిన తర్వాత పరుగుల వేట కష్టతరం అవుతుంది. పేసర్లు రివర్స్ స్వింగ్, స్పిన్నర్లు టర్న్‌తో రెచ్చిపోతారు. ఎస్‌జీ బంతిని ఎదుర్కొని బంగ్లాదేశ్ లోయర్ ఆర్డర్ విలువైన పరుగులు చేయటం కఠిన సవాల్. స్పిన్, పేస్ పరంగా బంగ్లాదేశ్ గొప్పగా కనిపిస్తోంది. నహిద్ రానా ఈ సిరీస్‌లో బంగ్లాదేశ్ తురుపుముక్క కానుండగా.. తైజుల్ ఇస్లామ్, టస్కిన్ అహ్మద్, మెహిది హసన్ మిరాజ్, షకిబ్‌లు ప్రమాదకర బౌలర్లు. లిటన్ దాస్, నజ్ముల్ శాంటో, ముష్ఫీకర్ రహీమ్, షకిబ్‌లు బ్యాట్‌తో బంగ్లాదేశ్‌కు కీలకం.

పిచ్, వాతావరణం

అంచనాలకు భిన్నంగా చెపాక్ పిచ్ పేసర్లకు అనుకూలించనుంది. భారత్, బంగ్లాదేశ్ తొలి టెస్టు కోసం క్యూరేటర్ ఎర్రమట్టితో చేసిన పిచ్‌ను సిద్ధం చేశారు. ఐదు రోజుల పాటు పేసర్లకు అనుకూలత ఉండనున్నా.. అధిక ఉష్ణోగ్రతల కారణంగా మ్యాచ్ సాగుతున్న కొద్ది స్పిన్నర్లకు సైతం టర్న్ దక్కనుంది. టాస్ నెగ్గిన తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంది.

తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, శుభమన్ గిల్, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, కుల్దీప్ యాదవ్/యశ్ దయాల్, మహ్మద్ సిరాజ్, జశ్‌ప్రీత్ బుమ్రా.

బంగ్లాదేశ్ : నజ్ముల్ శాంటో (కెప్టెన్), ఇస్లాం, జేకర్ అలీ, ముష్ఫీకర్ రహీమ్, లిటన్ దాస్ (వికెట్ కీపర్), షకిబ్ అల్ హసన్, మెహిది హసన్ మిరాజ్, నహిద్ రానా, తైజుల్ ఇస్లాం, టస్కిన్ అహ్మద్, నయీం హసన్.

పంజాబ్ కోచ్‌గా పాంటింగ్



న్యూఢిల్లీ : ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ ఐపీఎల్ 2025 సీజన్ నుంచి పంజాబ్ కింగ్స్ చీఫ్ కోచ్‌గా వ్యవహరించనున్నాడు. ఈ మేరకు రికీ పాంటింగ్ పంజాబ్ కింగ్స్ యాజమాన్యంతో నాలుగేండ్ల కాంట్రాక్టు కుదుర్చుకున్నారు. ఏడు సీజన్ల పాటు ఢిల్లీ క్యాపిటల్స్‌కు చీఫ్ కోచ్‌గా పని చేసిన రికీ పాంటింగ్ మూడు సీజన్లు ఆ జట్టును ప్లే ఆఫ్స్‌కు చేర్చారు. పంజాబ్ కింగ్స్ ఐపీఎల్‌లో తొలి టైటిల్ కోసం ఎదురుచూస్తుండగా.. పాంటింగ్ శిక్షణ సారథ్యంలో సరికొత్త పంజాబ్ కింగ్స్‌ను చూస్తారని ఆయన అన్నారు.

కళింగ పర్యటనలో శాట్ బృందం



భువనేశ్వర్ : తెలంగాణ క్రీడా సంస్థలను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతామని శాట్ చైర్మన్ కే.శివసేనా రెడ్డి తెలిపారు. శాట్ ఎండీ సోనీ బాలాదేవి, కోచ్ రవి కుమార్‌తో కలిసి శివసేనారెడ్డి భువనేశ్వర్‌లోని కళింగ స్పోర్ట్స్ యూనివర్శిటిని సందర్శించారు. అక్కడి మౌళిక సదుపాయాలు, శిక్షణలో అమలు చేస్తున్న పద్ధతులు, క్రీడాకారుల ఎంపిక కొలమానాలు సహా పలు అంశాలపై శాట్ బృందం పరిశీలించింది. స్పోర్ట్స్ యూనివర్శిటి, స్పోర్ట్స్ అకాడమీలను ఉన్నత ప్రమాణాలతో మెరుగుపరచడానికి ప్రణాళికలు రూపొందిస్తామని శివసేనారెడ్డి అన్నారు.

సెలక్షన్స్‌లో అవకతవకలు

హెచ్‌సీఏపై ఎంపీ కిరణ్ కుమార్ ఆగ్రహం



హైదరాబాద్ : హెచ్‌సీఏ అండర్-19 క్రికెటర్ల ఎంపికలో ప్రతిభావంతులైన, గ్రామీణ క్రికెటర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. అండర్-19 ప్రాబబుల్స్‌కు ఎంపికలో అన్యాయం జరిగిందిన క్రికెటర్ల తల్లిదండ్రులు ఎంపీని సంప్రదించగా.. ఆయన బుధవారం ఉప్పల్‌లోని స్టేడియానికి వెళ్లారు. సెలక్షన్‌లో జరిగిన పొరపాట్లను సరిదిద్ది, ప్రతిభావంతులకు చోటు కల్పించాలని హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్‌ను డిమాండ్ చేశారు.

నవచిత్రం



విశ్వక్‌సేన్, మీనాక్షి చౌదరి

ఓ.. పిల్లో

యువ కథానాయకుడు విశ్వక్ సేన్ నటిస్తున్న మాస్ యాక్షన్, కామెడీ ఎంటర్‌టైనర్ 'మెకానిక్ రాకీ'.
రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై రామ్ తాళ్లూరి నిర్మిస్తున్నారు.
ఫస్ట్ లుక్, ఫస్ట్ గేర్, ఫస్ట్ సింగిల్ ఇలా ప్రతి ప్రమోషనల్ మెటీరియల్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మ్యూజికల్ ప్రమోషన్లలో భాగంగా మేకర్స్ సెకండ్ సింగిల్- ఓ పిల్లో.. సాంగ్‌ని రిలీజ్ చేశారు. ఇటీవలే 'సరిపోదా శనివారం' కోసం బ్లాక్‌బస్టర్ ఆల్బమ్‌ని అందించిన జేక్స్ బెజోయ్ ఈ సాంగ్ సిట్యువేషన్‌కి పర్ఫెక్ట్ నెంబర్ అందించారు. ఈ పాట రాకీ, ప్రియగా కనిపించిన లీడ్ యాక్టర్స్ లవ్ స్టోరీని అద్భుతంగా ప్రజెంట్ చేసింది.
బీటెక్ సమయంలో ప్రేమికురాలికి తన ప్రేమను ప్రపోజ్ చేసే ఛాన్స్ మిస్ చేసుకున్న హీరో మళ్లీ ఆమెతో కలిసే అవకాశం రావడంతో ఆనంద పడతాడు. కృష్ణ చైతన్య రాసిన లిరిక్స్ హీరో లవ్ పై ఉన్న ఫీలింగ్స్‌ని ప్రజెంట్ చేస్తోంది. నకాష్ అజీజ్ ఈ పాటను అద్భుతంగా పాడారు. ఈ పాటలో విశ్వక్ సేన్, మీనాక్షి చౌదరి బ్యూటీఫుల్‌గా కనిపించారు. విజువల్స్ ప్లజెంట్‌గా ఉన్నాయి. శ్రద్ధా శ్రీనాథ్ మరో హీరోయిన్‌గా కనిపిస్తున్న ఈ చిత్రానికి మనోజ్ కటసాని సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. దీపావళి కానుకగా ఈ సినిమా అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది.

యూనిక్ పాయింట్..



ఉపేంద్ర

ఉపేంద్ర స్వీయ దర్శకత్వం వహిస్తున్న చిత్రం '# యూఐ ది మూవీలి. లహరి ఫిల్మ్, జి మనోహరన్, వీనస్ ఎంటర్టైనర్స్, పతాకాలపై కేపీ శ్రీకాంత్ నిర్మాతలుగా, నవీన్ మనోహరన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. యూనిక్ టీజర్‌తో వీక్షకులను ఫాంటసీ వరల్డ్‌లోకి తీసుకెళ్ళారు ఉపేంద్ర.
ఉపేంద్రకు బర్త్ డే విషెస్ అందిస్తూ పవర్ ఫుల్ పోస్టర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. హార్స్ రైడ్ చేస్తూ కనిపించిన ఉపేంద్ర ఇంటెన్స్ లుక్ అదిరిపోయింది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీ అక్టోబర్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటివరకూ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. యూట్యూబ్, సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచాయి. ఉపేంద్ర కెరీర్‌లోనే హై బడ్జెట్, క్రేజీ ప్రాజెక్ట్‌గా దీన్ని గ్రాండ్‌గా తెరకెక్కించారు మేకర్స్. ఈ చిత్రంలో రీష్మా నానయ్య (లీడ్ యాక్టర్), నిధి సుబ్బయ్య, మురళీ శర్మ, పి రవిశంకర్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు అని చిత్ర యూనిట్ తెలిపింది. ఈ చిత్రానికి మ్యూజిక్ : కాంతార ఫేమ్ అజనీష్ బి లోక్నాథ్, ఆర్ట్ డైరెక్టర్: శివ కుమార్ జె, సినిమాటోగ్రఫీ : వేణుగోపాల్, విఎఫ్ఎక్స్: నిర్మల్ కుమార్.



మ్యాడ్ స్క్వేర్ సందడి షురూ..

యువ నటీనటులు, సాంకేతిక నిపుణులతో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ రూపొందించిన 'మ్యాడ్' చిత్రం గతేడాది విడుదలై, ఎంతటి విజయాన్ని సాధించిందో తెలిసిందే. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ వినోదాత్మక చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకొని, భారీ బ్లాక్ బస్టర్‌ను సాధించింది.
కొన్ని నెలల క్రితం 'మ్యాడ్'కి సీక్వెల్‌గా 'మ్యాడ్ స్క్వేర్'ని రూపొందిస్తున్నట్లు ప్రకటించిన చిత్ర బృందం, వైభవంగా ప్రారంభ వేడుకను నిర్వహించింది. కేవలం ప్రకటనతోనే ఈ సినిమాపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.
ముఖ్యంగా యువత ఈ మ్యాడ్ మ్యాక్స్ ఎంటర్‌టైనర్ కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో నిర్మాతలు ఒక తీపి కబురు చెప్పారు. ఈ చిత్రం నుంచి మొదటి గీతాన్ని ఈనెల 20వ తేదీన విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా సాంప్రదాయ దుస్తులలో ఉన్న మ్యాడ్ గ్యాంగ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ని చిత్ర బృందం విడుదల చేసింది.
ఈ పోస్టర్‌లో వారి వేషధారణ, శైలి మొదటి భాగానికి భిన్నంగా ఉంది. మ్యాడ్ గ్యాంగ్‌ను సరికొత్తగా పరిచయం చేస్తున్న ఈ పోస్టర్ అందర్నీ ఆకట్టుకుంటోంది. ఈ పోస్టర్‌ని చూడగానే 'మ్యాడ్' అభిమానులు ప్రేమలో పడిపోతారు అనడంలో సందేహం లేదు అని మేకర్స్ చెబుతున్నారు.
మొదటి భాగానికి భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన పాటలన్నీ చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. ఇప్పుడు రెండో భాగంలో అంతకుమించిన చార్ట్‌బస్టర్ పాటలు ఉంటాయని, అందరూ మెచ్చుకునేలా 'మ్యాడ్' చిత్రాన్ని రూపొందించిన రచయిత, దర్శకుడు కళ్యాణ్ శంకర్.. సీక్వెల్‌ను మరింత వినోదాత్మకంగా మలిచే పనిలో ఉన్నారు. మొదటి భాగాన్ని ఇష్టపడిన ప్రతి ఒక్కరూ, రెండో భాగాన్ని మరింత ఇష్టపడతారని, రెట్టింపు వినోదంతో, రెట్టింపు విజయాన్ని ఖాతాలో వేసుకుంటామని నిర్మాతలు దీమా వ్యక్తం చేస్తున్నారు.
శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నిర్మాత సూర్యదేవ నాగవంశీ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. నార్నే నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి రచన, దర్శకత్వం: కళ్యాణ్ శంకర్, సమర్పణ: సూర్యదేవ నాగవంశీ, నిర్మాతలు: హారిక సూర్యదేవర, సాయి సౌజన్య సంగీతం: భీమ్స్ సిసిరోలియో, కూర్పు : నవీన్ నూలి, ఛాయాగ్రహణం : షామ్‌దత్, కళా దర్శకత్వం: శ్రీ నాగేంద్ర తంగాల.

ఊహించిన దానికి మించి..



శ్రీ సింహ కోడూరి, సత్య లీడ్ రోల్స్‌లో రితేష్ రానా దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మత్తువదలరా2'.
మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈ చిత్రాన్ని నిర్మించారు.
ఈనెల13న విడుదలైన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను అలరిస్తూ, సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది.
ఈ సందర్భంగా డైరెక్టర్ రితేష్ రానా మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

- మేం ఊహించిన దాని కంటే సినిమాకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో నాతోపాటు నా టీమ్ అంతా హ్యాపీగా ఉంది.
- ఖుషీ రిఫరెన్స్ తీసుకుని అజయ్ క్యారెక్టర్ చేయాలనే ఐడియా నాదే. ఆ క్యారెక్టర్ గ్రో చూపించాలనేది ఐడియా. ఉన్న మూడు నిమిషాల్లో ఆయన క్యారెక్టర్ ఎస్టాబ్లిష్ చేయాలనుకున్నపుడు ఆయన చేసిన పాత సినిమాలని వాడాలకున్నాను. అలా చూసిన వెంటనే ఆడియన్స్ కనెక్ట్ అవుతారనేది ఆలోచన. ఈ ఆలోచనకి ప్రేక్షకులకు కూడా బాగా కనెక్ట్ అయ్యారు.
- సత్య చేసిన పదహారేళ్ళ వయసు సాంగ్ ముందు ప్లాన్ చేసిందే. అది ఫస్ట్ పార్ట్‌లో తీసింది. అప్పుడు లెంత్ ఎక్కువైయిందని కట్ చేశాం. సెకండ్ పార్ట్‌లో మళ్ళీ అలాంటి సందర్భం వచ్చిందని దాన్ని ప్లేస్ చేశాం. థియేటర్స్‌లో ఈ సాంగ్‌కి మంచి రెస్పాన్స్ వస్తోంది.

> చిరంజీవి, మహేష్‌బాబు లాంటి స్టార్స్ సినిమా చాలా బాగుందని కాంప్లిమెంట్స్ ఇచ్చారు. అలాగే దర్శకుడు రాజమౌళికి సినిమా చాలా నచ్చింది. ఆయన బాగా ఎంజాయ్ చేశారు. వీరితోపాటు ప్రేక్షకులు, మీడియా.. ఇలా ప్రతి ఒక్కరూ సినిమా బాగుందని ప్రశంసించడం ఆనందంగా ఉంది.
>
> - దర్శకుడు రితేష్ రానా

- స్లేవ్ డ్రగ్‌ని ఒక మెటాఫర్‌లా వాడం. మత్తు అనేది కేవలం నార్కోటిక్స్‌నే కాదు. మత్తు చాలా రకాలుగా ఉంది. మత్తు నుంచి బయటపడటం మంచిదని చెప్పడం దాని ఉద్దేశం.
- సింహ, సత్య క్యారెక్టరైజేషన్ గురించి చెప్పాలంటే బాబు, యేసుగా వీరిద్దరి పాత్రలు సమానంగా ఉంటాయి. బాబు లేకపోతే యేసు క్యారెక్టర్ అంతగా పండదు. ఇద్దరూ కాంప్లిమెంట్ చేసుకుని యాక్ట్ చేసే క్యారెక్టర్స్ అవి. ఫరియా కూడా అద్భుతంగా చేశారు. ఆమెని దృష్టిలో పెట్టుకునే క్యారెక్టర్ రాశాను. తను ఈ సినిమాకి ఒక ర్యాప్ సాంగ్ చేశారు. అది మూవీ ప్రమోషన్స్‌కి యూజ్ అయ్యింది. కాల భైరవతో మంచి సింక్ కుదిరిపోయింది. ఇన్ పుట్స్ ఏమీ ఇవ్వను. నేను సినిమా రీల్స్ పంపిస్తా. తను మ్యూజిక్ చేసి పిలుస్తారు. ఆయన మ్యూజిక్ సినిమాకి బాగా ప్లస్ అయ్యింది.
- మా నిర్మాత చెర్రీ వెరీ హ్యాపీ. ఫస్ట్ పార్ట్‌తో పోలిస్తే సెకండ్ పార్ట్‌కి ఎక్కువ బడ్జెట్ అయ్యింది. అయినా ఎక్కడా రాజీపడకుండా సినిమాని నిర్మించారు. దీనికి పార్ట్ 3 కూడా ఉంటుంది. అది కూడా చెర్రీతోనే చేస్తాను.

ఉత్సవానికి విశేష ఆదరణ



దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్‌లో అర్జున్ సాయి రచన, దర్శకత్వం వహించిన చిత్రం 'ఉత్సవం'.
హార్న్‌బిల్ పిక్చర్స్‌పై సురేష్ పాటిల్ నిర్మించారు. ప్రకాష్‌రాజ్, నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషించారు.
ఈనెల 13 ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా అందరినీ అలరించి హార్ట్‌ఫుల్ బ్లాక్ బస్టర్ సాధించింది. అలాగే సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్న నేపథ్యంలో మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సురభి నాటక రంగం కళాకారులను యూనిట్ సత్కరించింది.
హీరో దిలీప్ ప్రకాష్ మాట్లాడుతూ, సినిమాకి చాలా మంచి రివ్యూస్ వచ్చాయి. మొన్న కావలి, సూళ్ళూరు పేట సెంటర్స్‌లో సినిమా హౌస్‌ఫుల్ అయ్యింది. అన్ని చోట్ల నుంచి చాలా మంచి రెస్పాన్స్ వస్తోంది. రేపటి నుంచి సక్సెస్ టూర్ చేస్తున్నాం. మంచి సినిమా ఇది. తప్పకుండా మీ అందరి సపోర్ట్ కావాలి' అని అన్నారు.
'అన్ని కళల్లో నాటకం గొప్ప కళ. అలాంటి నాటకాన్ని బ్యాక్‌డ్రాప్‌గా తీసుకొని నా మొదటి సినిమా చేయడం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. ఇందులో మంచి లవ్ స్టోరీ ఉంది. ఫ్యామిలీ డ్రామా ఉంది. ఈ సినిమా చూసిన వారంతా మంచి సినిమా, గొప్ప ప్రయత్నం అని అభినందిస్తున్నారు. ఈ సినిమాని థియేటర్స్‌లో చూసి మంచి అనుభూతిని పొందుతారని కోరుకుంటున్నాను' అని డైరెక్టర్ అర్జున్ సాయి చెప్పారు.
నిర్మాత సురేష్ పాటిల్ మాట్లాడుతూ,సినిమాకి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రేక్షకుల సపోర్ట్ ఉంటే మరిన్ని సినిమాలు చేస్తాను' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

వడ్డీ రేట్లు తగ్గకపోవచ్చు..!



- ద్రవ్యోల్బణంపైనే ఆర్‌బిఐ దృష్టి : ఎస్‌బిఐ ఛైర్మన్ శెట్టి అంచనా

ముంబయి : రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ప్రస్తుత ఏడాదిలో వడ్డీ రేట్లను తగ్గించకపోవచ్చని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి పేర్కొన్నారు. ఇప్పటికీ నెలకొన్న హెచ్చు ఆహార ద్రవ్యోల్బణ అనిశ్చితి నేపథ్యంలో ఆర్‌బిఐ వడ్డీ రేట్లను సడలించే అవకాశం లేదన్నారు. అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ నాలుగు సంవత్సరాల్లో తొలిసారి రేట్ల కోతకు సంకేతాలు ఇచ్చిందన్నారు. ఇది ఇతర ఆర్థిక వ్యవస్థలలోని సెంట్రల్ బ్యాంకులను అనుసరించడానికి ప్రేరేపించవచ్చన్నారు. అయితే సెంట్రల్ బ్యాంక్‌లు దేశ పరిస్థితులను పరిగణలోకి తీసుకుంటాయన్నారు. ఫెడ్ రేట్ల తగ్గింపు ప్రభావం చూపినప్పటికీ.. ఆర్‌బిఐ మాత్రం దేశీయంగా ఆహార ద్రవ్యోల్బణంపై దృష్టి పెట్టనుందన్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుత ఏడాది వడ్డీ రేట్ల తగ్గింపు ఉండకపోవచ్చన్నారు. 2025 జనవరి - మార్చి త్రైమాసికం వరకు వేచి చూడాల్సి రావొచ్చన్నారు. ఇంతలో ఆహార ద్రవ్యోల్బణం తగ్గుదల ఉంటే తప్పా రేట్లలో తగ్గింపును ఆశించలేమన్నారు. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలోని ద్రవ్య విధాన కమిటీ (ఎంపిసి) అక్టోబర్ 7-9 తేదీల్లో భేటీ కానుంది.

జులైలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.54 శాతం గా ఉండగా.. ఆగస్టులో 3.65 శాతానికి పెరిగింది. ఆర్‌బిఐ లక్ష్యం 4 శాతం కంటే తక్కువగా ఉన్నప్పటికీ.. అహార ద్రవ్యోల్బణం 5.66 శాతంగా చోటు చేసుకుంది. వడ్డీ రేట్ల తగ్గింపునకు తొందరపడబోమని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇటీవల అన్నారు. దీంతో అక్టోబర్‌లో జరగనున్న ఆర్‌బిఐ మానిటరీ పాలసీ సమావేశంలో కీలక వడ్డీరేట్లను తగ్గిస్తారన్న నిపుణులు అంచనాలకు శక్తికాంత తాజాగా చెక్ పెట్టినట్లయ్యింది. తాజాగా ఎస్‌బిఐ చీఫ్ కూడా అదే తరహాలో వ్యాఖ్యలు చేయడంతో రుణగ్రహీతల ఆశలపై మరింత నీళ్ల చల్లినట్లయ్యింది. వరుసగా రెండో నెలలోనూ ద్రవ్యోల్బణం నాలుగు శాతం కంటే తక్కువగా చోటు చేసుకుందని దాస్ గుర్తు చేశారు. అయినప్పటికీ కీలక వడ్డీరేట్ల తగ్గింపు అంశంలో తొందరపాటు నిర్ణయాలు తీసుకోబోమని స్పష్టం చేశారు. పాలసీ విధానకర్తలు ఈ విషయాన్ని గమనించాలన్నారు. దేశంలో అధిక ధరలు నెలకొన్న నేపథ్యంలో హెచ్చు వడ్డీ రేట్లను కొనసాగించాలని ఆర్‌బిఐ ఇటీవల నిర్వహించిన ఎంపిసి భేటీలో నిర్ణయించింది. దీంతో వరుసగా తొమ్మిదో సారి కూడా వడ్డీ రేట్లను యథాతథంగా ప్రకటించింది.

ఇసుజు మోటార్స్ నుంచి కొత్త చాసిస్ వేరియంట్

న్యూఢిల్లీ : ఇసుజు మోటార్స్ ఇండియా తన కొత్త డి-మ్యాక్స్ వాణిజ్య వాహన శ్రేణిలో ఒక కొత్త క్యాబ్ ఛాసిస్ వేరియంట్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. దీని ధరను చెన్నయ్ ఎక్స్‌షోరూం వద్ద రూ.9,99,999గా నిర్ణయించింది. దీని కోసం బుకింగ్స్‌ను తెరిచినట్లు పేర్కొంది. దీంతో తమ వాణిజ్య పికప్ వాహనాల శ్రేణిని విస్తరించినట్లయ్యిందని తెలిపింది.

2025లో ఐపిఒకు ప్యూర్ ఇవి..

- నాలుగేళ్లలో రూ.2వేల కోట్ల టర్నోవర్ లక్ష్యం

హైదరాబాద్ : విద్యుత్ ద్విచక్ర వాహన కంపెనీ ప్యూర్ ఇవి 2025లో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రావడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే నాట్కో ఫార్మా ఫ్యామిలీ ఆఫీస్, లారస్ ల్యాబ్స్ ఫ్యామిలీ ఆఫీస్, హెచ్‌టి వెంచర్స్, బిసిసిఎల్, ఐఐటి హైదరాబాద్ తదితర ప్రముఖ పెట్టుబడిదారుల మద్దతుతో కంపెనీ బలమైన పెట్టుబడిదారుల నమ్మకాన్ని కలిగి ఉందని పేర్కొంది. గత మూడేళ్లుగా నిర్వహణ లాభాలను సాధించిందని తెలిపింది. రాబోయే నాలుగేళ్లల్లో రూ.2000 కోట్ల టర్నోవర్‌ను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ప్యూర్ ఇవి సిఇఒ రోహిత్ వదేరా తెలిపారు.

బెస్కామ్ నుంచి సర్వోటెక్ పవర్‌కు ఆర్డర్

బెంగళూరు: ఇవి చార్జర్ తయారీ సంస్థ సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్‌కు కొత్త ఆర్డర్ దక్కినట్లు తెలిపింది. బెంగళూరు ఎలక్ట్రిసిటీ సప్లై కంపెనీ లిమిటెడ్ (బెస్కామ్) నుంచి 11 ఇవి ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లకు ఒప్పంద కుదరినట్లు పేర్కొంది. ఇందులో భాగంగా కర్నాటకలోని ప్రాంతీయ రవాణా కార్యాలయం (ఆర్‌టిఒ) ప్రాంగణాల్లో సర్వోటెక్ పబ్లిక్ ఎలక్ట్రిక్ వెహికల్ ఛార్జింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయనుంది. ఇవి విద్యుత్ వాహనాల వాడుకను మరింత పెంచుతాయని సర్వోటెక్ సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ లిమిటెడ్ డైరెక్టర్ సారిక భాటియా ఆశాభావం వ్యక్తం చేశారు.

అమెజాన్ ఇండియా హెడ్‌గా సమీర్ కుమార్ నియామకం



న్యూఢిల్లీ : ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా హెడ్‌గా సమీర్ కుమార్ నియమితులయ్యారు. అక్టోబర్ ఒక్కటో తేది నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించనున్నట్లు ఆ కంపెనీ బుధవారం వెల్లడించింది. ప్రస్తుతం ఈ హోదాలో ఉన్న మనీశ్ తివారీ ఆగస్టు 6న రాజీనామా చేశారు. ఆ స్థానంలో సమీర్‌కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు. సమీర్ కుమార్ 1999 నుంచి అమెజాన్‌లో పని చేస్తున్నారు.

తగ్గిన రిలయన్స్ ఇన్‌ఫ్రా రుణాలు

ముంబయి : అనీల్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇన్‌ఫ్రాపై రుణాల భారం తగ్గింది. మొత్తం రుణాలను రూ.3,831 కోట్ల నుంచి రూ.475 కోట్లకు తగ్గించుకున్నట్లు వెల్లడించింది. బకాయిలు తగ్గించుకున్న తర్వాత రిలయన్స్ ఇన్‌ఫ్రా కంపెనీ నికర విలువ రూ.9,041 కోట్లుగా ఉందని ఆ సంస్థ రెగ్యూలేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ఎల్‌ఐసి, ఎడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ, ఐసిఐసిఐ బ్యాంక్, యూనియన్ బ్యాంక్‌తో పాటు ఇతర రుణదాతల బకాయిలను చెల్లించినట్లు తెలిపింది.

ప్రభుత్వ దవాఖాన్లను నాశనం చేసే కుట్రలను మానుకో కేటీఆర్

- మంత్రి దామోదర రాజనర్సింహ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రభుత్వ దవాఖాన్లను నాశనం చేసే కుట్రలను మానుకోవాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కేటీఆర్‌ను హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గాంధీ, ఉస్మానియా వంటి ప్రభుత్వాస్పత్రులను బీఆర్ఎస్ పదేళ్ల పాటు దెబ్బతీశారని విమర్శించారు. గాంధీ వంటి టెర్షియరీ కేర్ హాస్పిటళ్లకు అత్యంత విషమంగా ఉన్న పేషెంట్లు వస్తారు. చివరి నిమిషం వరకూ వాళ్ల రోగాన్ని నయం చేసి, ఎలాగైనా వాళ్లను బ్రతికించేందుకు డాక్టర్లు తమ శక్తిమేర ప్రయత్నిస్తారు. అప్పటికే పరిస్థితి విషమంగా ఉండడం వల్ల కొంత మంది ప్రాణాలు కోల్పోతారు. అందుకే దేశంలోని ఏ టెర్షియరీ కేర్ హాస్పిటల్‌లోనైనా, ప్రతి నెలా పదుల సంఖ్యలో మరణాలు జరుగుతుంటాయని మంత్రి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే మరణాలు జరిగాయంటూ నెంబర్లను భూతద్దంలో పెట్టి చూపించే ప్రయత్నాన్ని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీని నాశనం చేసి, పేషెంట్లను రానీయకుండా చేసి కార్పొరేట్ హాస్పిటళ్లకు లబ్ధి చేకూర్చాలని ఆయన కుట్ర పన్నుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిన ప్రభుత్వ వైద్య వ్యవస్థను గాడిన పెట్టేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్టు మంత్రి తెలిపారు.

గత రెండేళ్ల నుంచి గాంధీ ఆస్పత్రిలో మరణించిన మాతా, శిశువుల వివరాలను మంత్రి వెల్లడించారు. 2022లో 84 మంది, 2023లో 108 ప్రసూతి మరణాలు జరిగితే ఈ ఏడాది ఆగస్టు నాటికి 68 జరిగినట్టు తెలిపారు. 2022లో 416, 2023లో 430 మంది, ఈ ఏడాది ఆగస్టు నాటికి 241 మంది చిన్నారులు చనిపోయినట్టు వివరించారు.

దేవాలయాల్లో వీఐపీ దర్శనాలు

రాయగిరిలో 20 ఎకరాల్లోవేదపాఠశాల : మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలోని దేవాలయాల్లో పర్యాటకశాఖ సహకారంతో మూడు సర్క్యూట్లలో వీఐపీ దర్శన సదుపాయాలు కల్పించనున్నట్టు దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా అమలుచేస్తున్న ఈ కార్యక్రమం విజయవంతమైతే మరిన్ని దేవాలయాలకు దీన్ని విస్తరిస్తామన్నారు. మొదటి సర్క్యూట్‌లో వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కొమురవెల్లి ఉన్నాయనీ, రెండో సర్క్యూట్‌లో మన్యంకొండ, శ్రీరంగపూర్, జోగులాంబ దేవాలయం, అమ్మపల్లి దేవాలయం, మూడో సర్క్యూట్‌లో డిచ్‌పల్లి దేవాలయం, బాసర, కామారెడ్డిలోని ప్రముఖ దేవాలయాలు ఉంటాయని తెలిపారు. ఈ మేరకు అధికారులు ప్రణాళికల్ని ఇచ్చారన్నారు. ఈ ప్యాకేజీలో భక్తులకు సంబంధిత దేవాలయ మొమెంటో అందించి, శాలువాతో సత్కరిస్తారని తెలిపారు. గైడ్, వీడియోగ్రాఫర్, ఫోటోగ్రాఫర్‌లు వీఐపీ భక్తులకు సేవలందిస్తారని వివరించారు. అలాగే రాష్ట్రంలోని దేవాలయాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను బుధవారంనాడామె ఉన్నతాధికారులతో సమీక్షించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత రావు, వైటీడీఏ వైస్ చైర్మెన్ కిషన్‌రావు, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకన్నగౌడ్, డీఈఈ ఐశ్వర్య, వైటీడీఏ ఎస్టేట్ ఆఫీసర్ సంతోష్, కంచి కామకోటి వేదపాఠశాల చైర్మెన్ గోవిందహరి, కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్ సూర్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు. కీసరగుట్ట, యాదాద్రి, భద్రాచలం దేవాలయాల మాస్టర్ ప్లాన్‌లు, చేపడుతున్న పనుల్ని అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనుల్ని అటవీ, దేవాదాయ, పర్యాటక, సాంస్కృతిక, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ తదితర శాఖల సమన్వయంతో పూర్తిచేయాలని సూచించారు. మానిటరింగ్ కమిటీ నివేదిక వచ్చిన తర్వాత యాదగిరిగుట్ట గర్భగుడి విమాన గోపురం స్వర్ణతాపడం, వేదపాఠశాల నిర్మాణ పనులను ప్రారంభిస్తామన్నారు. కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో గోవిందహరి చైర్మెన్‌గా రాయగిరిలో 20 ఎకరాల్లో రూ.43 కోట్ల అంచనా వ్యయంతో వేదపాఠశాలను నిర్మించనున్నట్టు మంత్రి తెలిపారు. యాదాద్రిలో 64 మీటర్ల నెట్వర్క్ ఆర్చ్ బ్రిడ్జ్‌ను మెకలాయ్ స్టీల్‌తో నిర్మిస్తున్నామని చెప్పారు. మహిళాసంఘాల సభ్యులకు దేవాదాయశాఖ తరఫున ఉపాధి కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. చేర్యాల నకాషీ చిత్రకళ, పోచంపల్లి చేనేత, పట్టు వస్త్రాల స్టాళ్లను ఏర్పాటు చేసే దిశగా కళాకారులను ప్రోత్సహించాలని సూచించారు.

కేసిఆర్ పాలనలో ఎంఎస్ఎంఈల అభివృద్ధి

- మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదేండ్ల కేసీఆర్ పాలనలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం అభివృద్ధిలో పరుగులు పెట్టిందని మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. తాము చెబుతున్న లెక్క కాదనీ, స్వయంగా కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారికంగా విడుదల చేసిన తెలంగాణ ఎంఎస్ఎంఈ 24 పాలసీలోని లెక్కలేనని అన్నారు. కేసీఆర్‌పై బురద చల్లాలని తప్పుడు ఆరోపణలు చేసినప్పటికీ లెక్కలు మాత్రం అబద్ధాలు చెప్పవని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తక్కువ చేసి చూపాలని ఎంత ప్రయత్నించినప్పటికీ అది సాధ్యం కాలేదన్నారు. గత పదేండ్లలో వృద్ధి రేటు 11 శాతం నుంచి 15 శాతం ఉందని ప్రభుత్వమే ఒప్పుకుందని అన్నారు. తాము ప్రవేశపెట్టిన టీఎస్ఐపాస్ వంటి ప్రగతిశీల విధానాలు, చిన్న పరిశ్రమలకు ఇచ్చిన ప్రోత్సాహకాలతోనే ఈ అద్భుత ప్రగతి సాధ్యమైందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బీఆర్ఎస్ పాలనలో సాధించిన ఘనతను తమ ఖాతాలో వేసుకుంటూ గొప్పలు చెప్పుకుంటోందని ఎద్దేవా చేశారు.

గ్రామాల విలీనంపై వివరణ ఇవ్వండి

- సర్కార్‌కు హైకోర్టు ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మున్సిపల్ కార్పొరేషన్‌లో శంషాబాద్ మండలానికి చెందిన చిన్న గోల్కొండ, పెద్ద గోల్కొండ, హమీదుల్లానగర్, బహదూర్‌గూడ, రషీద్‌గూడ పలు గ్రామాల విలీనంపై వివరణ ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు ఇచ్చింది. పలు గ్రామాలను విలీనం చేసేలా ప్రభుత్వం ఆర్డినెన్స్ 3/2024 జారీ చేయడాన్ని సవాల్ చేస్తూ శంషాబాద్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావు డివిజన్ బెంచ్ బుధవారం విచారించింది ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చిన హైకోర్టు విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

సమగ్ర కులగణన చేపట్టాలి

- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్
- బీసీ నేతలతో భేటీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సమగ్ర కుల గణన వెంటనే చేపట్టాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. నవంబర్ 10లోగా బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే, ప్రభుత్వంపై పోరాటం తప్పదని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన బీసీ నేతలతో సమావేశమయ్యారు. తెలంగాణ సర్పంచ్‌ల సంఘం, తెలంగాణ ఎంపీటీసీ జిల్లా సంఘం అధ్యక్షులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ గతేడాది నవంబర్ 10న కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలను పక్కన పెట్టిన కాంగ్రెస్ తీరుపై చర్చించామని తెలిపారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని బలహీన వర్గాల పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటాడుతామని హెచ్చరించారు. మాటలకు పరిమితం కాకుండా వెంటనే ఈ ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నవంబర్ 10లోగా 42 శాతం రిజర్వేషన్ల అంశాన్ని తేల్చాలని కోరారు. ఎనిమిది వేల కోట్లు మాత్రమే పెట్టి బీసీలను మోసం చేసిందన్నారు. రానున్న బడ్జెట్‌లో బీసీలకు కనీసం రూ. 25వేల నుంచి రూ.30వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. బీసీలకు వారికి మరిన్ని మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. ఇటీవల 22 మంది పద్మశాలి నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్లు ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వకపోవడం కారణంగానే ఈ ఆత్మహత్యలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేతన్నలను సంక్షేమం నుంచి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేప పిల్లల పంపిణీ ఆపేసి ముదిరాజులకు, గంగపుత్రులకు ప్రభుత్వం అన్యాయం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలోని మత్స్యకారుల పొట్ట కొడుతున్నదని తెలిపారు. బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేసిన గురుకుల విద్యాసంస్థలను పూర్తిగా ప్రమాణాలను దిగజార్చి వారి విద్యా అవకాశాలను దెబ్బ కొడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ విద్యార్థులకు కనీసం సరైన అన్నం పెట్టలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నదని చెప్పారు. 48 మంది పిల్లలు, 14 మంది బాలింతలు ఒక్క ఆస్పత్రిలో మరణించింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో వైరల్ ఫీవర్, డెంగ్యూ విజృంభిస్తున్న నేపథ్యంలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. జమిలి ఎన్నికల విషయంల కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా ముందుకు పోతుందో చెప్పాలని డిమాండ్ చేశారు.

రూ.1.14 లక్షలు లంచం తీసుకుంటూ.. ఏసీబీకి చిక్కిన భద్రాద్రి జిల్లా హార్టికల్చర్ అధికారి

నవతెలంగాణ-పాల్వంచ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హార్టికల్చర్, సెరికల్చర్ అధికారి రూ.1.14 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ సంఘటన బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌లో జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌కు ఓ రైతు డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి సబ్సిడీ పొందేందుకు ఓ కంపెనీకి బిల్స్ సర్టిపై చేయించుకునేందుకు వచ్చాడు. ఆ రైతు పనిచేస్తున్న హార్టికల్చర్, సెరికల్చర్ అధికారి సూర్యనారాయణను కలిసి బిల్స్ గురించి అడగ్గా.. లంచం డిమాండ్ చేశారు. దాంతో రైతు, ఆ కంపెనీ అధికారులు ఏసీబీని ఆశ్రయించారు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్‌కి వచ్చిన రైతు.. అధికారి సత్యనారాయణకు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వెంటనే అతన్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ వై.రమేష్ మాట్లాడుతూ.. హార్టికల్చర్, సెరికల్చర్ అధికారి సూర్యనారాయణ గతంలో మహబూబాబాద్ జిల్లాలో పనిచేసిన సందర్భంలో ఆ కంపెనీ నుంచి రూ.80వేలు, రైతుకు సంబంధించి అదే కంపెనీ రూ.60 వేలు.. మొత్తం రూ.1.40లక్షలు ఇవ్వాల్సి ఉంది. ఈ బిల్లులు పాస్ చేయడానికి లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీని ఆశ్రయించినట్టు చెప్పారు. జిల్లాలో ఏసీబీ చాలా యాక్టివ్‌గా పని చేస్తోందని, చట్టపరంగా చేయాల్సిన పనులకు లంచం అడిగితే సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.

తల్లీబిడ్డల మరణాల లెక్కలను ఎందుకు దాస్తున్నారు? : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఏ తప్పు చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వం తల్లిబిడ్డల మరణాల లెక్కలను ఎందుకు దాస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. బుధవారం ఆయన ట్వీట్ చేశారు. గాంధీ ఆస్పత్రిలో 48 మంది శిశువులు, 14 మంది బాలింతల మరణాలను ఊహించుకుంటేనే ఒళ్లు జలదిరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో మందికి ప్రాణం పోసిన గాంధీ ఆస్పత్రిలో ఇంతటి విషాదానికి పాపమెవరిదని ప్రశ్నించారు. శిశువుల ప్రాణాలకు విలువలేదా?, తల్లుల గర్భశోకానికి జవాబు లేదా? అని నిలదీశారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా?, వ్యవస్థలు పని చేస్తున్నాయా? చెప్పాలంటూ ప్రశ్నించారు. లెక్కలు చెప్పేందుకు ప్రభుత్వం భయపడుతున్నదనీ, ఒక్క గాంధీ ఆస్పత్రిలోనే ఇన్ని మరణాలుంటే రాష్ట్రంలో పరిస్థితి ఏంటని ఆలోచిస్తేనే భయంగా ఉందని తెలిపారు.

గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు, డెలివరీ అయితే కేసీఆర్ కిట్లు, సిజేరియన్ కాకుండా నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యత ఇస్తూ తల్లి, బిడ్డను ఇంటి దగ్గర దిగబెట్టి వచ్చేలా కేసీఆర్ వ్యవస్థలను తయారు చేశారని గుర్తుచేశారు.

వారి వద్ద కల్లు ప్యాకెట్ గుర్తించిన స్టాఫ్ నర్సు

గురుకులంలో ముగ్గురు విద్యార్థుల అదృశ్యం

- మరుసటి రోజు ప్రహరీ దూకి వెళ్లిపోయిన వైనం
- నల్లగొండ జిల్లా దేవరకొండ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో ఘటన





నవతెలంగాణ -దేవరకొండ

నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం కొండ భీమనపల్లి గ్రామ పరిధిలోని తెలంగాణ మైనార్టీ గురుకుల సంక్షేమ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు ముగ్గురు అదృశ్యమయ్యారు. ఈ ఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండ భీమనపల్లి గ్రామ శివారులో ఖాదర్ మెమోరియల్ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో తెలంగాణ మైనార్టీ గురుకుల సంక్షేమ పాఠశాల, బీసీ గురుకుల సంక్షేమ పాఠశాలలను నిర్వహిస్తున్నారు. నేరేడుచర్ల మండలం జాన్‌పహాడ్‌కు చెందినషేక్ తౌఫిక్ ఉమర్, కొండమల్లేపల్లి మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన అబ్దుల్ రహమాన్, అనుముల మండలం హజారిగూడెంకు చెందిన షేక్ ముజీబ్ ఇక్కడ పదో తరగతి చదువుతున్నారు. ఈనెల 16న మిలాదీ నబీ, గణేష్ నిమజ్జనం నేపథ్యంలో సెలవు ఉంది. అదే రోజు పక్కనే ఉన్న బీసీ గురుకుల పాఠశాల ప్రహరీ అవతలి నుంచి గుర్తుతెలియని వ్యక్తులు ముగ్గురు విద్యార్థులకు ఒక ప్యాకెట్ ఇచ్చారు. గమనించిన పాఠశాల స్టాఫ్ నర్స్ జ్యోతి విద్యార్థుల దగ్గరున్న ప్యాకెట్‌ను పరిశీలించి కల్లు ప్యాకెట్‌గా గుర్తించారు. దీంతో విద్యార్థులను మందలించారు. దాంతోపాటు ప్రిన్సిపాల్ అశోక్‌కు సమాచారం ఇచ్చారు. బిర్యానీ ప్యాకెట్ అంటే తీసుకున్నామని, ఇచ్చిన వాళ్లు ఎవరో తెలియదని విద్యార్థులు తెలిపారు. ఉపాధ్యాయులు ఈనెల 16న విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఏమంటారో అనే భయంతో ముగ్గురూ మంగళవారం ఉదయం 8 గంటలకు టిఫిన్ చేసిన అనంతరం ప్రహరీ దూకి పారిపోయారు. ఉదయం ప్రార్థనలో వారు కనిపించకపోవడంతో వెంటనే తల్లిదండ్రులకు తెలియజేశారు. అదే రోజు దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే, పాఠశాల సిబ్బంది విద్యార్థుల సామగ్రి పెట్టెలను వెతకగా ఒక లెటర్ దొరికింది. అందులో.. "ఒత్తిడి చేస్తున్నారని, తమను తల్లిదండ్రులు, మిత్రులు క్షమించాలని, తాము పాఠశాల నుంచి వెళ్లిపోతున్నామని, తమ కోసం ఎవరూ వెతకొద్దని" పేర్కొన్నట్టు సమాచారం.

కల్లు ప్యాకెట్ దొరికిందన్న భయంతోనే..

కల్లు ప్యాకెట్ దొరకడం వల్ల భయంతోనే ముగ్గురు విద్యార్థులు మంగళవారం పాఠశాల కాంపౌండ్ వాల్ దూకి వెళ్లిపోయారని వైస్ ప్రిన్సిపాల్ హనుమంతు అశోక్ ప్రిన్సిపాల్, మైనార్టీ గురుకుల పాఠశాలల రీజినల్ లెవెల్ కోఆర్డినేటర్ విష్ణుమూర్తిగౌడ్ విలేకరులకు తెలిపారు. కాంపౌండ్ వాల్ దూకి వెళ్లినట్టు సీసీ కెమెరాలలో రికార్డు అయినట్టు చెప్పారు. తల్లిదండ్రులు బుధవారం పాఠశాలకు వచ్చారని, జరిగిన విషయం చెప్పామని, దీంతోపాటు పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. విద్యార్థుల వద్ద ఫోను ఉన్నట్టు, చాటింగ్ చేస్తున్నట్టు తోటి విద్యార్థులు తెలిపారన్నారు. విద్యార్థుల మిస్సింగ్‌పై వైస్ ప్రిన్సిపాల్ అశోక్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ నరసింహులు, ఎస్ఐ రమేష్ తెలిపారు.

ఉజ్జయినీలో మంత్రి ఉత్తమ్ దంపతులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆయన సతీమణి కోదాడ శాసనసభ్యురాలు పద్మావతీరెడ్డి మధ్యప్రదేశ్ ఉజ్జయినిలోని మహా కాళేశ్వర జ్యోతిర్లింగ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

రేవంత్ రెడ్డి భాష హానీకరం

- బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న భాష హానీకరమనీ, అందుకే ఆయన మాటలను ప్రసారం చేసే ముందు ఈ భాష హానీకరమని హెచ్చరికను ప్రసారం చేయాలని బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి సూచించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశంలో ఉన్నప్పుడు కంప్యూటర్ ను చంద్రబాబు దేశానికి పరిచయం చేశారని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడేమో రాజీవ్ గాంధీ తెచ్చారని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ తొమ్మిది నెలలైనా ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదని విమర్శించారు. ఎంత మంది రైతుల ఖాతాల్లో డబ్బులు పడ్డాయనేది ప్రకటించలేదని చెప్పారు. ఫిరాయింపులపై రాహుల్ గాంధీది, రేవంత్ రెడ్డిది చెరోదారి అని విమర్శించారు. దృష్టి మళ్లించేందుకే హైడ్రా డ్రామాలను ఆగ్రహం వ్యక్తం చేశారు. హిమాయత్‌సాగర్‌లో ఉన్న ఆనంద కన్వెన్షన్‌ను ఎందుకు కూల్చలేదు? అని ప్రశ్నించారు.

15రోజుల పాటు సేవామహాయజ్ఞం

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.మనోహర్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని అక్టోబర్ రెండో తేదీ వరకు రాష్ట్రంలో సేవా మహాయజ్ఞాన్ని నిర్వహిస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.మనోహర్‌రెడ్డి ప్రకటించారు. అందులో భాగంగానే అన్ని జిల్లా కేంద్రాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించామనీ, అది గురువారం కూడా కొనసాగుతుందని చెప్పారు. 23న జన ఆరోగ్య యోజన కార్డుల కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ నెల 24 వరకు, అక్టోబర్ రెండో తేదీన అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో స్వచ్ఛత అభియాన్ కార్యక్రమం చేపడతామన్నారు. ఈ నెల 25 వరకు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో మెగా హెల్త్ క్యాంపులు నిర్వహిస్తామని చెప్పారు. అక్టోబరు 2 వరకు కరీంనగర్, వరంగల్, హైదరాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో మోడీ సేవా భావన సదస్సులు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 30 వరకు అన్ని జిల్లా కేంద్రాల్లో స్కూల్, కాలేజీ విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ ప్రజెంటేషన్ ప్రోగ్రామ్స్ ఇస్తామని తెలిపారు. అక్టోబర్ 2న హైదరాబాద్ తో పాటు అన్ని జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలను శుభ్రపరిచి అలంకరించాలనీ, జిల్లా, మండల స్థాయి నాయకులు ఖాదీ దుస్తులు కొనుగోలు చేసి వాటిని ధరించాలని సూచించారు. పారాఒలింపిక్స్‌లో తెలంగాణ నుంచి పతకాలు సాధించిన వారికి సన్మానం చేయాలన్నారు. 25న మెగా మెంబర్ షిప్ డ్రైవ్ నిర్వహించాలని పిలుపునిచ్చారు.

దేశాభివృద్ధి కోసమే జమిలీ ఎన్నికలు

- మహిళా సాధికారతపై కేంద్రం కృషి : ఏలేటి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశాభివృద్ధిలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం జమిలీ ఎన్నికల దిశగా అడుగులు వేస్తున్నదని బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని సామాజికతరగతుల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చడమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వ వంద రోజుల పాలన పూర్తయిందని తెలిపారు. మహిళా సాధికారత కోసం ఎంతో కృషి చేస్తున్నదని చెప్పారు. 75 ఏండ్ల పైబడిన ఆరు కోట్ల మందికి హెల్త్ కార్డులు ద్వారా ప్రయోజనం దక్కనున్నదన్నారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని ఈకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక దేశంగా భారత్ నిలబడబోతున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. జమిలి ఎన్నికలతో డబ్బు, సమయం ఆదా అవుతాయని చెప్పారు. దేశంలో నిత్యం ఎన్నికలతో అభివృద్ధి కుంటుపడుతున్నదన్నారు. త్వరలో జమిలి ఎన్నికల బిల్లును పార్లమెంట్ ప్రవేశపెడతారని చెప్పారు. ప్రతిపక్షాలకు అభ్యంతరాలుంటే చర్చలో చెప్పాలని సూచించారు.

హామీలు నెరవేర్చే దిశలో ఎన్‌డీఏ ప్రభుత్వం

- ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశలో ఎన్‌డీఏ ప్రభుత్వం ప్రయాణిస్తున్నదని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కర్నాటక, హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్నికల సమయంలో హామీలిచ్చి ఇప్పుడు మోసం చేస్తున్నదని విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగిడి మనోహర్‌రెడ్డితో కలిసి మోడీ వందరోజుల కాలంలో చేసిన అభివృద్ధి, తీసుకున్న నిర్ణయాలు, సంక్షేమ కార్యక్రమాలపై ప్రోగ్రెస్ రిపోర్టును ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పేద, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పథకాలు, విద్య, వైద్యం, ఆరోగ్యం, మౌలిక సదుపాయాలు, రోడ్లు, రైల్వేలు, భద్రత, ఇంధనం, సాంకేతికత వంటి అనేక రంగాలకు మోడీ ప్రభుత్వం పనిచేస్తున్నదని వివరించారు. మోడీ సుపరిపాలనను మెచ్చి ప్రజలు పట్టం కడుతుంటే కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నదని విమర్శించారు. విదేశాల్లో భారత్‌పై విషం చిమ్మడమేంటని రాహుల్‌గాంధీని ప్రశ్నించారు.